# అథ నవమో௨_ధ్యాయః

## బ్రహ్మాదీనాం నైరన్తర్యేణ వేఙ్కటాచలే స్థితివర్ణనమ్

శ్రీ సూతః :-

అథాతః సమ్ప్రవక్ష్యామి వేఙ్కటాచలవైభవమ్ ।
యుష్మాకం సావధానేన శృణుధ్వం సుసమాహితాః ॥ 1

లక్షకోటిసహస్రాణి సరాంసి సరితస్తథా ।
సముద్రాశ్చ మహాపుణ్యాః వనాన్యప్యాశ్రమా అపి ॥ 2

పుణ్యాని క్షేత్రజాతాని వేదారణ్యాదికాని చ ।
మునయశ్చ వసిష్ఠాద్యాః సిద్ధచారణకిన్నరాః ॥ 3

లక్ష్మ్యా సహ ధరణ్యా చ భగవాన్ మధుసూదనః ।
సావిత్ర్యా చ సరస్వత్యా సహైవ చతురాననః ॥ 4

పార్వత్యా సహ  దేవేశః త్ర్యమ్బకస్త్రిపురాన్తకః ।
హేరమ్బషణ్ముఖాద్యాశ్చ దేవాః సేన్ద్రపురోగమాః ॥ 5

ఆదిత్యాదిగ్రహాశ్చైవ తథా௨_ష్టవసవో ద్విజాః ।
పితరో లోకపాలాశ్చ తథా௨_న్యే దేవతాగణాః ॥ 6

మహాపాతకసఙ్ఘానాం నాశనే లోకపావనే ।
దివానిశం వసన్త్యస్తః వేఙ్కటాచలమూర్ధని ॥ 7

తస్య దర్శనమాత్రేణ బుద్ధిసౌఖ్యం నృణాం భవేత్ ।
తన్మూర్ధని కృతావాసాః సిద్ధచారణయోషితః ॥ 8

పూజయన్తి సదాకాలం వేఙ్కటేశం కృపానిధిమ్ ।
కోటయో బ్రహ్మహత్యానాం అగమ్యాగమకోటయః ॥
అఙ్గలగ్నా వినశ్యన్తి వేఙ్కటాచలమారుతైః ॥ 9





# తొమ్మిదవ అధ్యాయము

## వేంకటాచలమున బ్రహ్మాదుల నిత్యనివాసమును వర్ణించుట

శ్రీ సూతుడు :-

శౌనకాది మహర్షులారా! శ్రీ వేంకటాచల వైభవము నింకను తెలిపెదను. నిర్మల మనస్కులై సావధానముగా వినుడు. 1

లక్షకోటివేల సరస్సులు నదులు మహాపవిత్రములగు సముద్ర ములు, అడవులు, ఆశ్రమములు 2

పుణ్యక్షేత్రముల వలన జన్మించిన పుణ్యములు వేదారణ్యాదులు, వసిష్ఠాది మునీంద్రులు, సిద్ధ, చారణ కిన్నరులు 3

శ్రీ భూదేవులతో శ్రీమన్నారాయణుడు సావిత్రీ, సరస్వతీ దేవులతో బ్రహ్మ. 4

ముక్కంటియు, త్రిపురారియునగు రుద్రుడు పార్వతీదేవితోను, వినాయకుడు కుమారస్వామి మొదలగు ఇంద్రాది దేవతలును 5

సూర్యాది గ్రహములును, ఎనమండుగురు వసువులును, పితృదేవతలు, దిక్పాలకులు, మిగిలిన దేవతలు 6

మహాక్రూరపాపముల సమూహములను నశింపజేయునట్టియు, లోకముల పవిత్రమునొనరించు శ్రీ వేంకటాచలశిఖరమున రాత్రింబవళ్లు నివసించుచున్నారు.

ఆ పర్వత దర్శనమాత్రముననే మనుజులకు మనస్సు నిర్మల మగును. ఆ పర్వతమున నివసించు సిద్ధచారణుల స్త్రీలు 8

అహర్నిశలు శ్రీనివాసుని పూజించుచున్నారు. బ్రహ్మహత్యా పాపములు కోట్ల కొలదియైనను పొందరానివారిని పొందిన పాపములు కోట్లకొలదియు, ఇంకననేక ములై శరీరమున నంటుకొనియున్న పాపములు శ్రీవేంకటాచలమునందలి వాయువులచే నశించి పోవును. 9

## శ్రీ వేఙ్కటాచలారోహణసమయానుసంధానక్రమః

వేంకటాద్రిం గిరిం తన్తు ప్రార్థయే త్పుణ్యవర్ధనమ్ ।
స్వర్ణాచల! మహాపుణ్య సర్వదేవనిషేవిత । ॥ 10

బ్రహ్మాదయోఽపి యం దేవాః సేవన్తే శ్రద్ధయా సహ ।
తం భవన్తమహం పద్భ్యాం ఆక్రమేయం నగోత్తమ! ॥ 11

క్షమస్వ తదఘం మేఽద్య దయయా పాపచేతసః ।
త్వన్మూర్ధని కృతాఽఽవాసం మాధవం దర్శయస్వ మే॥ 12

ప్రార్థయిత్వా నరస్త్వేవం వేఙ్కటాద్రిం నగోత్తమమ్ ।
తతో మృదుపదం గచ్ఛేత్ పావనం వేఙ్కటాచలమ్ ॥ 13

వేఙ్కటాద్రౌ మహాపుణ్యే సర్వపాతకనాశనే ।
స్వామిపుష్కరిణీతీర్థే స్నాత్వా నియమపూర్వకమ్ ॥ 14

పిణ్డదానం తతః కుర్యాత్ అపి సర్షపమాత్రకమ్ ।
శమీదలసమానాన్వా దద్యా త్పిణ్డాన్ పితౄన్ప్రతి ॥
స్వర్గస్థా మోక్షమాయాన్తి స్వర్గం నరకవాసినః ॥ 15

## పాపవినాశనాఖ్య తీర్థమాహాత్మ్యమ్

తతస్తస్యోపరి మహత్ సర్వలోకేషు విశ్రుతమ్ ।
సర్వతీర్థోత్తమం పుణ్యం నామ్నా పాపవినాశనమ్ ॥ 16

అస్తి పుణ్యతమే విప్రాః పవిత్రే వేఙ్కటాచలే ।
యస్య సంస్మరణాదేవ గర్భవాసో న విద్యతే ॥ 17

తత్రప్రాప్య తు నరః స్నాయాత్ స్వామితీర్థస్య చోత్తరే ।
తత్ర స్నానాన్నరా యాన్తి వైకుణ్ఠం నాత్ర సంశయః ॥ 18





## శ్రీ వేంకటాచలము నెక్కునపుడు తలపదగిన పద్ధతి

శ్రీ వేంకటాచలముపై నెక్కునపుడు "బంగారు పర్వతమా । మహాపవిత్రమైనదానా! సకలదేవ సంసేవితా । 10

బ్రహ్మాది దేవతలును నిన్ను శ్రద్ధతో పూజించుచుండగా నేను నా పాదముల నీపై మోపుచున్నాను. 11

పర్వతరాజమా! పాపాత్ముడనగు నా పాపమును దయతో నిపుడు క్షమింపుము. నీ శిఖరమున నివసించుచున్న శ్రీనివాసుని దర్శింపజేయు'మని 12

ప్రార్థించి మెల్లగా నడుగులిడుచు పవిత్రమైన తిరుపతికొండ నెక్కవలెను. 13

మహాపవిత్రమును, సర్వపాపహరమునగు స్వామిపుష్కరిణిలో నియమ పూర్వకముగా స్నానమాచరించి 14

ఆవగింజంతైనను, జమ్మియాకంతైనను, పిండములను పితృ దేవతలకొఱకై యొసంగవలెను. ఇట్లొనరించిన స్వర్గమందున్న పితరులు మోక్షమును, నరకముననుండు పితరులు స్వర్గమును పొందుదురు. 15

## పాపవినాశినీ తీర్థమాహాత్మ్యము

సర్వలోక ప్రసిద్ధమై సకల తీర్థరాజమై, పవిత్రమగు పాపనాశనీ తీర్థము16

పవిత్రమగు వేంకటాచలమున నున్నది. దానిని తలచిన మాత్రముననే పునర్జన్మ కలుగనేరదు. 17

స్వామిపుష్కరిణి కుత్తరముననున్న ఈ నదిలో స్నానమొనరించిన మనుజులు వైకుంఠమును పొందురనుటలో సందియములేదు 18

బుషయః :-

సూత! పాపవినాశాఖ్య తీర్థస్య బ్రూహి వైభవమ్ ।
వ్యాసేన బోధితస్త్వం హి వేత్సి సర్వం మహామునే ॥ 19

శ్రీ సూతః :-

బ్రహ్మాశ్రమపదే వృత్తాం పార్శ్వే హిమవతః శుభే ।
వక్ష్యామి బ్రాహ్మణశ్రేష్ఠాః యుష్మాకన్తు కథాం శుభామ్॥ 20

తదాశ్రమపదం పుణ్యం బ్రహ్మాశ్రమపదం శుభమ్ ।
నానావృక్షసమాకీర్ణం పార్శ్వే హిమవతశ్శుభే ॥ 21

బహుగుల్మలతాఽఽకీర్ణం మృగద్విపనిషేవితమ్ ।
సిద్ధచారణసఙ్ఘుష్టం రమ్యం పుష్పితకాననమ్ ॥ 22

యతిభిర్బహుభిః కీర్ణం తాపసైరుపశోభితమ్ ।
బ్రాహ్మణైశ్చ మహాభాగైః సూర్యజ్వలనసన్నిభైః ॥ 23

నియమవ్రతసమ్పన్నైః సమాకీర్ణం తపస్విభిః ।
దీక్షితైర్యాగశీలైశ్చ యతాఽహారైః కృతాఽత్మభిః॥ 24

వేదాధ్యయనసమ్పన్నైః వైదికైః పరివేష్టితమ్ ।
వర్ణిభిశ్చ గృహస్థైశ్చ వానప్రస్థైశ్చ భిక్షుభిః ॥ 25

స్వాశ్రమాచారనిరతైః స్వవర్ణోక్తవిధాయిభిః ।
వాలఖిల్యైశ్చ బుషిభిః సమన్తాత్పరివేష్టితమ్ ॥ 26

## దృఢమత్యాఖ్య శూద్రవృత్తాన్తః

తత్రాశ్రమే పురా కశ్చిత్ శూద్రో దృఢమతిర్ద్విజాః ।
సాహసీ బ్రాహ్మణాభ్యాసం ఆజగామ ముదాఽన్వితః ॥ 27





బుషులు :-

సూతా! నీకు వ్యాసుని యనుగ్రహమున సర్వము తెలియును. కావున మాకు
పాపవినాశినీతీర్థ వైభవమును తెలుపు'మని బుషులడుగగా సూతుడిట్లు తెలిపెను. 19

శ్రీ సూతుడు :-

హిమవత్పర్వతమునకు పార్శ్వభాగమున బ్రహ్మాశ్రమమున జరిగిన పవిత్ర చరిత్రమును
మీకు తెలిపెదను. 20

ఆ మంగళ ప్రదమైనట్టియు పావనమైనట్టియు బ్రహ్మాశ్రమము హిమవత్పర్వత
పార్శ్వమున అనేక వృక్షములచే వ్యాపింప బడినట్టియు, 21

అనేక చిన్నపొదలు, లతలచే చుట్టుకొనబడినట్టియు, లేళ్లు ఏనుగులచే
సేవింపబడునట్టియు, సిద్ధచారణులచే వ్యాప్తమై, అందముగానున్న, పుష్పించిన
యడవులు కలిగినట్టియు 22

యోగీంద్రులచేతను, అనేకమంది తపశ్శాలురచేతను నిండియు న్నట్టియు,
పూజనీయులు సూర్యునివలె ప్రకాశించు బ్రాహ్మణుల చేతను 23

శాస్త్రోక్తనియమములను వ్రతములనాచరించు తపశ్శాలురచే వ్యాపింపబడినట్టియు,
దీక్షలగొనినవారు, యజ్ఞముల నొనరించువారు, ఆహార నియమముకలవారు.
మనోనిగ్రహము కలవారు. 24

వేదాధ్యయనముతో కూడినవారు, వేదవిహితకర్మల నాచరించు వారుండునట్టియు,
బ్రహ్మచారులు, గృహస్థాశ్రమవాసులు, వానప్రస్థులు, సన్యాసులు 25

తమ తమ ఆశ్రమముల యాచారములయందాసక్తి కలవారు. తమ జాతికి
నిర్ణయించిన ధర్మముల నాచరించువారు నగు వాలఖిల్యాది బుషులచే
వ్యాపింపబడినట్టి బ్రహ్మయొక్క ఆశ్రమముండెను. 26

## దృఢమతియను శూద్రుని వృత్తాంతము

ఒకప్పుడు దృఢమతి యను శూద్రు డతిసాహసముతో నా ఆశ్రమమునందలి
బ్రాహ్మణులవద్దకు సంతోషముతో వచ్చి 27

అగతో హ్యాశ్రమపదం పూజితశ్చ తపస్విభిః ।
నామ్నా దృఢమతిః శూద్రః సాష్టాఙ్గం ప్రణనామ వై ॥ 28

తాన్ స దృష్ట్వా మునిగణాన్ దేవకల్పాన్ మహౌజసః ।
కుర్వతో వివిధాన్ యజ్ఞాన్ సమ్ప్రాహృష్యత శూద్రకః ॥ 29

అథాస్య బుద్ధిరభవత్ తపః కర్తుమనుత్తమమ్ ।
తతోఽబ్రవీత్కులపతిం మునిమాగత్య తాపసమ్॥ 30

దృఢమతిః -

తపోధన! నమస్తేఽస్తు రక్ష మాం కరుణానిధే ! ।
తవ ప్రసాదాదిచ్ఛామి యాగం కర్తుం ప్రసీద మే ॥ 31

ఏవముక్తస్తు శూద్రేణ తమాహ బ్రాహ్మణస్తదా।

## దృఢమతిం ప్రతి కులపత్యాఖ్యమున్యుపదిష్ట శూద్రధర్మాః

కులపతిః :-

యాగే దీక్షయితుం శక్యో న శూద్రో హీనజన్మభాక్॥ 32

శ్రూయతే యది తే బుద్ధిః శుశ్రూషానిరతో భవ ।
ఉపదేశో న కర్తవ్యో జాతిహీనస్య కర్హిచిత్ ॥ 33

ఉపదేశే మహాన్ దోష ఉపాధ్యాయస్య విద్యతే ।
నాధ్యాపయేత్బుధః శూద్రం తథా నైవ చ యాజయేత్ ॥ 34

న పాఠయేత్ తథా శూద్రం శాస్త్రం వ్యాకరణాదికమ్।
కావ్యం వా నాటకం వాఽపి తథాఽలఙ్కార మేవ వా॥ 35

పురాణమితిహాసఞ్చ శూద్రం నైవ తు పాఠయేత్।
యది చోపదిశేద్విప్రః శూద్రస్యైతాని కర్హిచిత్ ॥ 36





తపశ్శాలురచే నాదరింపబడి సాష్టాంగముగ వారికి నమస్కరించెను. 28

దేవలతలతో సమానులై, మహాతేజశ్శాలురై అనేక యజ్ఞముల నాచరించుచున్న మునీంద్రులను జూచి 29

యాతనికిని తపమా చరించవలెనను బుద్ధికలిగెను. అందువలన నాతడు కులపతి యగు తపస్వి వద్దకేతెంచి 30

దృఢమతి :-

తపోధనా! కరుణాసముద్రా! నీకు నమస్కారము, నన్ను రక్షింపుము. నీ అనుగ్రహమున యజ్ఞమును చేయగోరుచున్నాను. నన్ననుగ్రహింపుము. 31

శూద్రుడిట్లడుగగా బ్రాహ్మణు డాతనితో 32

## దృఢమతికి కులపతియను ముని ఉపదేశించిన శూద్రధర్మములు

కులపతి :-

“అధమ జాతియందుద్భవించిన శూద్రుని యాగదీక్ష యందుంచరా”దని వేదమున వినబడుచున్నదికదా! నీ కుత్కృష్ట జన్మయందాశయున్నచో పెద్దల శుశ్రూష యందాశ కలిగి యుండుము. జాతిచే తక్కువవాని కుపదేశమొనరింపరాదు. 33

అట్లుగాక యుపదేశించెనేని ఆ యుపదేశమొనర్చినవానికి గొప్ప దోషము సంభవించును. శూద్రునకు వేదమును చెప్పరాదు. ఆతనిచే యజ్ఞమును చేయించరాదు. 34

వ్యాకరణాది శాస్త్రములనుకాని కావ్యనాటక అలంకారములను గాని శూద్రునిచే చదివింపరాదు. 35

పురాణములనుగాని, రామాయణ భారత ఇతిహాసములనుగాని, శూద్రునిచే చదివింపరాదు. ఏ సమయముననైనను బ్రాహ్మణుడు వీటిని శూద్రున కుపదేశించిన 36

తృజేయుర్బ్రాహ్మణా విప్రం తం గ్రామాద్బ్రహ్మసఙ్కులాత్ ।
శూద్రాయ చోపదేష్టారం ద్విజం చణ్డాలవత్త్యజేత్ ॥ 37

శూద్రం చాక్షరసంయుక్తం దూరతః పరివర్జయేత్ ।
తచ్ఛుశ్రూషస్వ భద్రం తే బ్రాహ్మణాన్ శ్రద్ధయా సహ॥ 38

శూద్రస్య ద్విజశుశ్రూషా మన్వాదిభిరుదీరితా ।
న హి నైసర్గికం కర్మ పరిత్యక్తుం త్వమర్హసి ॥ 39

ఏవముక్తస్స మునినా స శూద్రో௨ చిన్తయత్తదా ।
కిం కర్తవ్యం మయా త్వద్య వ్రతే శ్రద్ధా హి మే పరా ॥ 40

యథా స్యాన్మమ సుజ్ఞానం యతిష్యే௨ హం తథా௨ద్య వై ।
ఇతి నిశ్చిత్య మనసా శూద్రో దృఢమతిస్తదా ॥ 41

గత్వా௨ ௨శ్రమపదాత్ దూరం।కృతవానుటజం శుభమ్।
తత్ర వై దేవతా௨గారం పుణ్యాన్యాయతనాని చ ॥ 42

పుష్పారామాదికఞ్చాపి తటాకఖననాదికమ్ ।
శ్రద్ధయా కారయామాస తపః సిద్ధ్యర్థమాత్మనః ॥ 43

అభిషేకాంశ్చ నియమాన్ ఉపవాసాదికానపి ।
బలిం కృత్వా చ హుత్వా చ దైవతాన్యభ్యపూజయత్ ॥ 44

సఙ్కల్పనియమోపేతః ఫలాహారో జితేన్ద్రియః ।
నిత్యం కన్దైశ్చ మూలైశ్చ పుష్పైరపి తథా ఫలైః ॥ 45

అతిథీన్ పూజయామాస యథావత్సముపాగతాన్ ।
ఏవం హి సుమహాన్ కాలో వ్యతిచక్రామ తస్య వై॥ 46





నా బ్రాహ్మణుని బ్రాహ్మణులచేనిండియున్న గ్రామమునుండి బహిష్కరింతురు. శూద్రున కుపదేశించు బ్రాహ్మణుని చండాలుని వలె విడచివేయవలెను. 37

చదువుకొనిన శూద్రుని దూరముగా విడువవలెను కావున నీకు శుభములు చేకూరుటకై బ్రాహ్మణులకు శ్రద్ధతో సేవల నొనరింపుము. 38

శూద్రునకు బ్రాహ్మణుల నారాధించుటయే కర్తవ్యమని మన్వాదులు వక్కాణించి యున్నారు. స్వభావసిద్ధమగు కర్మను నీవు విడువవలదు. 39

ఇట్లు కులపతియను ముని తెలిపినంతనే శూద్రుడు తన మనస్సులో "నేనిపుడేమి చేయ వలెను? నాకు వ్రతమాచరించుటలో మిక్కిలి యాసక్తికలుగుచున్నది. 40

నాకు చక్కని జ్ఞానోదయమగుటకై నేనిపుడే ప్రయత్నింతు"నని ఆ దృఢాధ్యవసాయము గల శూద్రుడు తలంచి నిశ్చయించి 41

ఆ మునియాశ్రమమునుండి దూరముగానేగి యచ్చట తన తపస్సిద్ధికై దేవపుజా గృహముతోను, పవిత్ర ఆలయములతోను 42

పువ్వులతోటలతోను, చెరువులు నూతులతోను, సుందరమగు పర్ణశాలను శ్రద్ధతో కట్టించెను. 43

స్నానాది నియమములను ఉపవాసాదుల నొనరించుచు, బలులతోను హోమముల తోను దేవతల పూజించెను. 44

చేయుటకు సంకల్పించిన దానియందు నియమముగావుండి ఫలములనే భుజించుచు ఇంద్రియములను జయించి ప్రతిదిన మును దుంపలు, మూలములు, పుష్పములు45

మొదలగువానిచే తనవద్దకేతెంచిన యతిథులను పూజించు చుండెను. ఇట్లాతనికి చాలకాలము గడచెను. 46

## దృఢమతయే సుమత్యాఖ్యవిప్రప్రకాశిత కర్మానుష్ఠానక్రమః

అథాశ్రమమగాత్తస్య సుమతిర్నామ నామతః ।
ద్విజో భర్గకులోద్భూతః సత్యవాదీ జితేన్ద్రియః ॥ 47

స్వాగతైర్మునిమారాధ్య తోషయిత్వా ఫలాదికైః ।
కథయన్వై కథాః పుణ్యాః కుశలం పర్యపృచ్ఛత ॥ 48

ఇత్థం సమ్ప్రతి పాద్యాద్యైః ఉపచారైస్తు పూజితః ।
ఆశీర్భిరభినన్ద్యైనం ప్రతిగృహ్య చ సత్క్రియామ్ ॥ 49

తమాపృచ్ఛ్యప్రహృష్టాత్మా స్వాఽఽశ్రమం పునరాయయౌ ।
ఏవం దినేదినే విప్రః శూద్రేఽస్మిన్ పక్షపాతవాన్॥ 50

ఆగచ్ఛదాశ్రమం తస్య ద్రష్టుం తం శూద్రయోనిజమ్ ।
బహుకాలం ద్విజస్యాభూత్ సంసర్గః శూద్రయోనినా ॥ 51

స్నేహస్య వశమాపన్నః శూద్రోక్తం నాతిచక్రమే ।
అథాఽఽగతం ద్విజం శూద్రః ప్రాహ స్నేహవశీకృతమ్ ॥ 52

హవ్యకవ్యవిధానం మే బ్రూహి త్వం తు గురుర్మతః ।
ఏవముక్తః స శూద్రేణ సర్వమేతదుపాఽఽదిశత్ ॥ 53

కారయామాస శూద్రస్య పితృకార్యాదికం తదా ।
పితృకార్యే కృతే తేన విసృష్టః ద్విజోత్తమః ॥ 54

## శూద్రస్య వైదికకర్మోపదేశేన సుమత్యనుభూతదుర్గతిః

అథ దీర్ఘేణ కాలేన పోషితః శూద్రయోనినా ।
త్యక్తో విప్రగణైః సోఽయం పఞ్చత్వమగమత్ ద్విజః॥ 55





## దృఢమతికి సుమతియను బ్రాహ్మణుడు కర్మలను చేయవలసిన పద్ధతి నెఱింగించుట

ఇట్లుండ నొకనాడు భార్గవ వంశమున జన్మించినట్టియు, సత్యమును పలుకువాడును, ఇంద్రియముల జయించిన వాడునగు సుమతియనుముని దృఢమతి యాశ్రమము విచ్చేసెను. 47

దృఢమతియు నాతనిని స్వాగతవచనములచే పూజించి ఫల మూలాదులచే సంతస పరచి పుణ్యకథలను చెప్పుచు కుశలము నడిగెను. 48

సుమతియు అర్ఘ్యపాద్యాచమనీయాది ఉపచారములచే చక్కగా పూజింపబడి యాతని నాశీర్వదించి యాతడొనరించిన పూజను స్వీకరించి 49

యాతని నుండి యనుజ్ఞబడసి తన ఆశ్రమమునకు తిరిగివచ్చెను. ఈవిధముగా దిన దినమునకు సుమతికి శూద్రునియందభిమానము కలుగసాగెను. 50

శూద్రుని చూచుటకై యాతని యాశ్రమమునకు రాకపోకలు సాగించుటచే శూద్రునితో నా బ్రాహ్మణునకు మిక్కిలి స్నేహము కుదిరెను. 51

స్నేహపాశముచే శూద్రుని మాట నతిక్రమింపజాలకుండెను. అంత నొకనాడు తన స్నేహమునకు వశుడై యున్న బ్రాహ్మణునితో నా శూద్రుడు – 52

"నాకు దేవతలకు పితృదేవతలకీయదగిన హవ్యకవ్యముల నొసంగు విధము నుపదేశింపుము. నీవే నాకాచార్యుడ"వని యడుగగా బ్రాహ్మణుడంతయు నుపదేశించెను. (హవ్యము= దేవతల కొసంగునది, కవ్యము=పితరుల కొసంగునది) తాను స్వయముగా శూద్రునిచే పితృకార్యాదులను చేయించి శూద్రుని యనుమతిని బడసి వెడలిపోయెను. 54

## శూద్రునకు వేదవిహిత కర్మలనుపదేశించుటచే సుమతి దుర్గతినందుట

ఆ బ్రాహ్మణుడు చాలకాలము శూద్రునిచేతనే పోషింపబడుచు బ్రాహ్మణులచే విడువబడి చనిపోయెను. 55

వైవస్వతభటైర్నీత్వా పాతితో నరకేష్వపి ।
కల్పకోటిసహస్రాణి కల్పకోటిశతాని చ ॥ 56

భుక్త్వా క్రమేణ నరకాన్ తదన్తే స్థావరోఽభవత్ ।
గర్దభస్తు తతో జజ్ఞే విడ్వరాహస్తతః పరమ్ ॥ 57

జజ్ఞేఽథ సారమేయోఽసౌ పశ్చాద్వాయసతాం గతః।
అథ చణ్డాలతాం ప్రాప్య శూద్రయోనిమగాత్తతః ॥ 58

గతవాన్ వైశ్యతాం పశ్చాత్ క్షత్రియస్తదనంతరమ్ ।
ప్రబలైర్బాధ్యమానోఽసౌ బ్రాహ్మణో వై తదాఽభవత్ ॥ 59

ఉపనీతః స పిత్రా తు వర్షే గర్భాష్టమే ద్విజః ।
వర్తమానః పితుర్గేహే స్వాచారాధ్యాసతత్పరః ॥ 60

గచ్ఛన్ కదాచిద్గహనే గృహీతో బ్రహ్మరక్షసా ।
రుదన్ భ్రమన్ స్ఖలన్ మూఢః ప్రలపన్ ప్రహసన్నసౌ ॥ 61

శశ్వద్ధాహేతి చ వదన్ వైదికం కర్మ సోఽత్యజత్ ।
దృష్ట్వా సుతం తథాభూతం పితా దుఃఖేన పీడితః ॥ 62

సుతమాదాయ చ స్నేహాత్ అగస్త్యం శరణం యయౌ ।
సువర్ణముఖరీతీరే తపస్యన్తం శివాగ్రతః ॥ 63

భక్త్వా మునిం ప్రణమ్యాఽసౌ పితా తస్య సుతస్య వై।
తస్మై నివేదయామాస స్వపుత్రస్య విచేష్టితమ్ ॥ 64

## అగస్త్యోక్త్యా దుర్గత్యపనోదనార్థం సుమతేర్వేఙ్కటాద్రిగమనమ్

అబ్రవీచ్చ తదా విప్రః కుమ్భజం మునిపుఙ్గవమ్ ।
ఏష మే తనయో బ్రహ్మన్! గృహీతో బ్రహ్మరక్షసా॥ 65





యమకింకరు లాతనిని నరకములలో పడద్రోసిరి, నూర్లకొలది వేలకొలది కోట్లకొలది 56

క్రమముగా నరకములననుభవించి తుదకు నవృక్షపాషాణాది రూపములనందెను. అనంతరము గాడిదగను గ్రామసూకరము గను 57

తదుపరి కుక్కగను పిమ్మట కాకిగను పిదప చండాలుడుగను తదనంతరమున 58

శూద్రుడగు అటుపిమ్మట వైశ్యుడుగను అనంతరము క్షత్రియుడుగను పుట్టిదారుణ దుఃఖములనుభవించి తుదకు బ్రాహ్మణుడాయెను. 59

గర్భములోనున్న మాసములతో కలిపి యెనిమిదవ సంవత్సర మున తండ్రిచే నుపనయనము గావింపబడి తన వర్ణాశ్రమ ధర్మముయందాసక్తి కలిగి తండ్రి గృహమున నివసించుచు 60

ఒకనొకప్పుడడవిలో పయనించుచు బ్రహ్మరాక్షసునిచే నావేశింప బడెను. అందువలన నాతడేమియు నెఱుంగజాలని వాడై ఒకపర్యాయ మేడ్చుచు, నొకతరి తిరుగుచు నొకప్పుడు తొట్రుపడుచు మరియొకమారు జల్పించుచు, నవ్వుచు61

మాటి మాటికి హా! హా! అని పలుకుచు వైదికకర్మలను బొత్తిగా విడచెను, అట్టి పుత్రునిగాంచి తండ్రి మిక్కిలి దుఃఖించుచు 62

ప్రేమతో పుత్రుని తోడ్కొని సువర్ణముఖరీ తీరమున శివున కెదురుగా తప మాచరించుచున్న అగస్త్యముని చెంతకేగి 63

భక్తితోనాతనికి నమస్కరించి పుత్రుని చేష్టలనన్నిటిని విన్నవించెను. 64

### అగస్త్యుని ఆజ్ఞానుసారము సుమతి తన దుర్గతి పోగొట్టుకొనుటకై వేంకటాచలమున కేగుట

పూజ్యుడా! ఈనాపుత్రుని బ్రహ్మరాక్షసుడావహించి యున్నాడు. 65

సుఖం న లభతే బ్రహ్మన్ రక్ష తం కరుణాదృశా ।
నాస్తి మే తనయోఽన్యః పితౄణామృణముక్తయే ॥ 66

తస్య పీడా వినాశార్థం ఉపాయం బ్రూహి కుమ్భజ।
త్వత్సమస్త్రిషు లోకేషు తపశ్శీలో న విద్యతే ॥ 67

త్వాం వినాఽస్య పరిత్రాతా న మే పుత్రస్య విద్యతే।
పుత్రే దయాం కురు గురో! దయాశీలా హి సాధవః। 68

శ్రీ సూతుడు -
ఏవముక్తస్తదా తేన కుమ్భజో ధ్యానమాస్థితః ।
ధ్యాత్వా తు సుచిరం కాలం అబ్రవీత్ బ్రాహ్మణం తతః।। 69

అగస్త్యః -
పూర్వజన్మని తే పుత్రో బ్రాహ్మణోఽయం మహామతే!।
సుమతిర్నామ విప్రోఽయం మతిం శూద్రాయ వై దదౌ।। 70

కర్మాణి వైదికాన్యేష సర్వాణ్యుపదిదేశ వై ।
అతోఽయం నరకాన్ భుక్త్వా కల్పకోటిసహస్రకమ్।। 71

జాతో భువి తదన్తేషు స్థావరాదిషు యోనిషు ।
ఇదానీం బ్రాహ్మణో జాతః కర్మశేషేణ తే సుతః ॥ 72

యమేన ప్రేషితేనాత్ర గృహీతో బ్రహ్మరక్షసా ।
క్రూరేణ పాతకేనాద్య పూర్వజన్మకృతేన వై ॥ 73

ఉపాయం తే ప్రవక్ష్యామి బ్రహ్మరక్షోవినాశనే ।
శ్రుణుష్వ శ్రద్ధయా యుక్తః సమాధాయ చ మానసమ్।। 74





పూజ్యుడా! వీడు బొత్తుగా సుఖము లేకుండనున్నాడు. మీరు చల్లని కటాక్షముచే నీతని రక్షింపుడు. పితృఋణమోచనమునకై నాకింకొక పుత్రుడైననులేడు. 66

వాని పీడతొలగించుటకై ఉపాయమును తెలుపుము. ముల్లోక ములయందును నీతో సమానుడగు తపశ్శాలి యుండబోడు. 67

నీవు తప్ప నాపుత్రు నితరులెవ్వరును రక్షింపజాలరు. వీనియందు దయతలచుము, సజ్జనులు దయామయులుకదా ! 68

శ్రీ సూతుడు -
అని ప్రార్థింపగా అగస్త్యుడు చాలకాలము ధ్యానించి బ్రాహ్మణునితో 69

అగస్త్యుడు -
అయ్యా! పూర్వజన్మమున ఈ నీ పుత్రుడు సుమతియను బ్రాహ్మణుడు తన జ్ఞానమును శూద్రునకై వినియోగించి 70

వైదికకర్మల నన్నిటి నా శూద్రునకుపదేశించుటంజేసి వేయికోట్ల కల్పములు నరకముల ననుభవించి 71

నీచములగు స్థావరాది జన్మలలో పుట్టి ఇపుడు బ్రాహ్మణుడై జన్మించెను. మిగిలిన కర్మననుభవించుటకై 72

యమధర్మరాజుచే పంపబడిన బ్రహ్మరాక్షసునిచే నావహింప బడెను. ఇది యంతమును పూర్వజన్మమున నొనరించిన భయంకర పాపఫలితము 73

బ్రహ్మరక్షస్సుయొక్క నాశనమునకై నీకొక ఉపాయమును తెలిపెదను. మనస్సును పదిలపరచుకొని శ్రద్ధతో వినుము. 74

సువర్ణముఖరీతీరే ఋషిసఙ్ఘనిషేవితే ।
వర్తతే దైవతై స్సేవ్యః పావనో వేఙ్కటాచలః॥ 75

తస్యోపరి మహాతీర్థం నామ్నా పాపవినాశనమ్ ।
అస్తి పుణ్యం ప్రసిద్ధఞ్చ మహాపాతకనాశనమ్॥ 76

భూతప్రేతపిశాచానాం వేతాలబ్రహ్మరక్షసామ్ ।
మహతాఞ్చైవ రోగాణాం తీర్థం తన్నాశకం స్మృతమ్॥ 77

సుతమాదాయ గచ్ఛ త్వం తత్తీర్థం గిరిమధ్యగమ్।
ప్రయతః స్నాపయ సుతం తీర్థే పాపవినాశనే ॥ 78

స్నానేన త్రిదినం తత్ర బ్రహ్మరక్షో వినశ్యతి ।
నైవోపాయాన్తరం తస్య వినాశే విద్యతే భువి ॥ 79

తస్మాచ్ఛీఘ్రం ప్రయాహి త్వం వేఙ్కటాఽహ్వయపర్వతమ్।
తత్ర పాపవినాశాఖ్యే తీర్థే స్నాపయ తే సుతమ్ ॥ 80

మా విలమ్బం కురుష్వాత్ర త్వరయా యాహి వై ద్విజ!।
ఇత్యుక్తః స ద్విజోఽగస్త్యం ప్రణమ్య భువి దణ్డవత్॥ 81

అనుజ్ఞాతశ్చ తేనాసౌ ప్రయయౌ వేఙ్కటాచలమ్ ।
సుతేన సాకం విప్రోఽసౌ గత్వా పాపవినాశనమ్ ॥ 82

## సుమతేః పాపనాశనస్నానేన దుర్గత్యపనోదనమ్

సఙ్కల్పపూర్వం సంస్నాప్య దినత్రయమసౌ సుతమ్।
సస్నౌ స్వయఞ్చ విప్రేన్ద్రః పితా పాపవినాశనే ॥ 83

సమాగతః పపౌ తోయం కృత్వా చాప్యాహ్నికక్రమమ్।
అథ తస్య సుతస్తత్ర విముక్తో బ్రహ్మరక్షసా ॥ 84





ముని సమూహములచే సేవింపబడునట్టియు, దేవతలచే సేవింపబడు సువర్ణముఖరీ తీరమున పవిత్రమగు వేంకటాచలము కలదు. 75

ఆ పర్వతముపై పవిత్రమును, ప్రసిద్ధికెక్కినదియు, మహాపాతక ముల నశింపజేయు 'పాపవినాశన' మను పేరుగల మహాతీర్థ రాజము కలదు. 76

భూత ప్రేతపిశాచములను, భూతాళులను, బ్రహ్మరాక్షసులను, గొప్ప గొప్ప రోగములను ఆ పాపనాశనతీర్థము పారద్రోలును. 77

పర్వత మధ్యముననున్న ఆ తీర్థమునకు నీవు పుత్రుని తోడ్కొని వెళ్ళి అందు స్నానము చేయించుము. 78

మూడు దినములట్లు స్నానమాచరించిన బ్రహ్మరాక్షసుడు విడచును. భూలోకమున నింతకంటె దీనికి మరియొక యుపాయము కానరాదు. 79

కావున నీవు శీఘ్రముగా వేంకటాచలమున కేగుము. అచ్చట పాపవినాశన తీర్థమున నీ పుత్రుని స్నానముచేయించుము. 80

ఆలసింపకుము త్వరపడుమని తెలుపగా నా బ్రాహ్మణుడగస్త్యునకు సాష్టాంగముగా నమస్కరించి 81

అగస్త్యునిచే ననుమతింపబడి వేంకటాచలమునకు పుత్రునితోనేగి పాపవినాశన తీరమున 82

## పాపవినాశమున స్నానమాచరించుటచే సుమతికి దుర్గతి పోవుట

సంకల్ప విధానముగా మూడు దినములు పుత్రుని స్నానము చేయించి తానును అందు స్నానమాచరించి 83

మాధ్యాహ్నిక సంధ్యావందనాది కృత్యముల నాచరించి ఆ నీటిని త్రాగెను. అంత నాతని పుత్రునకు బ్రహ్మరాక్షసుడు వదిలి పోయెను. 84

సమజాయత నీరోగః స్వస్థ స్సున్దరరూపధృక్ ।
సర్వసమ్పత్సమృద్ధోఽసౌ భుక్త్వా భోగాననేకశః ॥ 85

దేహాన్తే ప్రయయౌ ముక్తిం స్నానాత్ పాపవినాశనే ।
పితాఽపి తత్ర స్నానేన దేహాన్తే ముక్తిమాప్తవాన్ ॥ 86

## వైదికకర్మానుష్ఠాతుః దృఢమతేః దుర్గతిప్రాప్త్యపనోదనమ్

తేనోపదిష్టోఽయం శూద్రః సః భుక్త్వా నరకాన్ క్రమాత్।
అనేకాసు జనిత్వా చ కుత్సితాస్వపి యోనిషు ॥ 87

గృధ్రజన్మాఽభవత్పశ్చాత్ వేఙ్కటాచలభూధరే ।
స కదాచిజ్జలం పాతుం తీర్థే పాపవినాశనే ॥ 88

సమాగతః పపౌ తోయం సిషిచే చాత్మనస్తనుమ్ ।
తదైవ దివ్యదేహ స్సన్ సర్వాభరణభూషితః ।
దివ్యం విమాన మారుహ్య ప్రయయావమరాఽలయమ్ ॥ 89

శ్రీ సూతః :-
ఏవం ప్రభావమేతద్వై తీర్థం పాపవినాశనమ్ ।
పాపానాం నాశనాద్విప్రాః పాపనాశాభిధం హి తత్ ॥ 90

ఇత్థం రహస్యం కథితం మునీన్ద్రాః తద్వైభవం పాపవినాశనస్య ।
యత్రాభిషేకా త్సహసా విముక్తౌ ద్విజశ్చ శూద్రశ్చ వినిన్ద్యకృత్యౌ ॥ 91

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే పాపవినాశన
తీర్థమహిమానువర్ణనం నామ నవమోఽధ్యాయః.





రోగముపోయి ఆరోగ్యవంతుడై రూపవంతుడై మిక్కిలి సంపదలుగలిగి భూలోకమున
ననేక విధములగు భోగముల ననుభవించి 85

శరీరము విడిచిన పిమ్మట మోక్షమునందెను. తండ్రియును పాపనాశనతీర్థ
మాహాత్మ్యమున శరీరానంతరము ముక్తిని పొందెను. 86

## వైదికర్మల నాచరించిన దృఢమతికి దుర్గతి రాకుండ పోగొట్టుట

సుమతిచే వైదిక కర్మలుపదేశింపబడిన శూద్రుడగు దృఢమతియు క్రమముగా
నరకముల ననుభవించి నీచజన్మలలో జన్మించి 87

అనంతరము వేంకటాచలమున గ్రద్దయై జన్మించెను, ఆతడొకనాడు పాప వినాశన
తీర్థమున దాహము త్రాగుటకై 88

వచ్చి నీటినిత్రాగిన పిమ్మట తన శరీరమునంతను ఆ నీటిచే తడపుకొనుడు.
వెంటనే దివ్యదేహమును ధరించి అనేకాభరణము లచే నలంకరింపబడి
దివ్యవిమానము నెక్కి స్వర్గమునకేగెను. 89

**శ్రీ సూతుడు :-**
శౌనకాది మహర్షులారా! ఇది పాపవినాశనతీర్థరాజ మాహాత్మ్యము. పాపములను
నశింపజేయుటచే పాపవినాశన మను పేరుకలిగెను. 90

ఏ తీర్థమున స్నానము నాచరించినంతనే నిషిద్ధకర్మల నాచరించిన బ్రాహ్మణుడును
శూద్రుడును పాపము నుండి విడువడిరో యట్టి రహస్యమగు పాపనాశనతీర్థరాజ
వైభవమును మీకు తెలిపితి'నని సూతుడు పలికెను. 91

ఇది స్కాందపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
పాపవినాశన తీర్థమహిమను వర్ణించుటయనెడు
తొమ్మిదవ అధ్యాయము.

# అథ దశమోఽధ్యాయః

## భూయః పాపవినాశన తీర్థమాహాత్మ్యానువర్ణనమ్

శ్రీ సూతః-

పునశ్చాహం ప్రవక్ష్యామి పాపనాశనవైభవమ్ ।
భగవద్భక్తిభావేన శృణుధ్వం సుసమాహితాః ॥ 1

ఇతిహాసం ప్రవక్ష్యామి సర్వపాపవినాశనమ్ ।
యచ్ఛ్రుత్వా సర్వపాపేభ్యో ముచ్యతే నాత్ర సంశయః॥ 2

## భద్రమత్యాఖ్యదరిద్రద్విజవృత్తాన్తః

ఆసీత్పురా ద్విజవరో వేదవేదాఙ్గపారగః ।
దరిద్రో వృత్తిహీనశ్చ నామ్నా భద్రమతిర్ద్విజః ॥ 3

శ్రుతాని సర్వశాస్త్రాణి తేన విప్రేణ ధీమతా ।
శ్రుతాని చ పురాణాని ధర్మశాస్త్రాణి సర్వశః ॥ 4

అభవన్ తస్య షట్ పత్న్యః కృతా సిన్ధుర్యశోవతీ ।
కామినీ మాలినీ చైవ శోభా చైవ ప్రకీర్తితాః ॥ 5

తాసు పత్నీషు తస్యాఽసీత్ పుత్రాణాఞ్చ శతద్వయమ్।
తే సర్వే తస్య పుత్రాద్యాః క్షుధయా పరిపీడితాః ॥ 6

అకిఞ్చనో భద్రమతిః క్షుధార్తానాత్మజాన్ ప్రియాన్ ।
పశ్యన్ ప్రియాః క్షుధార్తాశ్చ విలలాపాఽకులేన్ద్రియః ॥ 7

## దరిద్రస్యదురవస్థా

ధిక్ జన్మ భాగ్యరహితం ధిక్ జన్మ ధనవర్జితమ్ ।
ధిక్ జన్మ కీర్తిరహితం ధిక్ జన్మాతిథ్యవర్జితమ్ ॥ 8





# పదియవ అధ్యాయము

## మరల పాపనాశనతీర్థ మాహాత్మ్యమును వర్ణించుట

శ్రీ సూతుడు -

మునులారా! మరల పాపవినాశనతీర్థ వైభవమును తెలిపెదను. భగవంతుని యందు భక్తికలిగి సావధానమనస్కులై వినుడు. 1

'సర్వపాపములను పారద్రోలు పూర్వచరిత్రను తెలిపెదను. దానిని వినినంతనే పాపములన్నియు నశించిపోవుననుటలో సందియము లేదు' అని సూతుడు మరల చెప్పనారంభించెను. 2

## భద్రమతియను దరిద్ర బ్రాహ్మణుని వృత్తాంతము

పూర్వకాలమున వేదవేదాంగములను చక్కగా నధ్యయన మొనరించి నట్టియు దరిద్రుడై జీవనోపాధిలేని భద్రమతియను బ్రాహ్మణుడు కలడు. 3

ఆ బ్రాహ్మణు డన్ని శాస్త్రములను వినెను. పురాణములను, ధర్మశాస్త్రములనన్నిటి నాకర్ణించెను. 4

ఆతనికి 1) కృతా 2) సిన్ధూ 3) యశోవతీ 4) కామినీ 5) మాలినీ 6) శోభాయను నాలుగురు భార్యలుండిరి. 5

ఆ భార్యలయందాతనికి రెండు వందలమంది పుత్రులు జన్మించిరి. భార్యలును పుత్రులును ఆకలిచే మిక్కిలి పీడింపబడిరి. 6

పుత్రులును భార్యలు నట్లాకలిచే పీడింపబడుచుండగా చూచి ఏమిచేయుటకు నుపాయము తెలియక భద్రమతి కలతచెంది తానును దుఃఖించసాగెను. 7

## దరిద్రుని దురవస్థ

భాగ్యములేని జన్మకు ధిక్కారము, ధనములేని జీవితము వ్యర్థము. కీర్తిలేని జీవితము నిస్సారము. అతిథిని సత్కరింప జాలని జన్మవలదు. 8

ధిక్ జన్మాఽచారరహితం ధిక్ జన్మ జ్ఞానవర్జితమ్ ।
ధిక్ జన్మ యత్నరహితం ధిక్ జన్మ సుఖవర్జితమ్ ॥ 9

ధిక్ జన్మ బన్ధురహితం ధిక్ జన్మ ఖ్యాతివర్జితమ్ ।
నరస్య బహ్వపత్యస్య ధిక్ జన్మైశ్వర్యవర్జితమ్ ॥ 10

అహో గుణాః సౌమ్యతా చ విద్వత్తా జన్మ సత్కులే ।
దారిద్ర్యామ్బుధిమగ్నస్య సర్వమేతన్న శోభతే ॥ 11

విప్రాః! పుత్రాశ్చ పౌత్రాశ్చ బాన్ధవా భ్రాతరస్తథా ।
శిష్యాశ్చ సర్వే మనుజాః త్యజన్త్యైశ్వర్యవర్జితమ్ ॥ 12

ఇతి నిశ్చిత్య మతిమాన్ ధీరో భద్రమతి ర్ద్విజః ।
చణ్డాలో వా ద్విజో వాఽపి భాగ్యవానేవ పూజ్యతే ॥ 13

దరిద్రః పురుషో లోకే శవవల్లోకనిన్దితః ।
అహో సంపత్సమాయుక్తో నిష్ఠురో వాఽప్యనిష్ఠురః ॥ 14

గుణహీనోఽపి గుణవాన్ మూర్ఖో వాపి స పణ్డితః ।
నిష్ఠురో వా గుణీ వాపి ధర్మహీనోఽథ వా నరః ॥ 15

ఐశ్వర్యగుణయుక్తశ్చేత్ పూజ్య ఏవ న సంశయః ।
అహో దరిద్రతా దుఃఖం తత్రాప్యాశాఽతిదుఃఖదా ।
ఆశాభిభూతాః పురుషాః దుఃఖమశ్నువతే క్షణాత్ ॥ 16

ఆశాయా దాసా యే దాసాస్తే సర్వలోకస్య ।
ఆశా దాసీ యేషాం తేషాం దాసాయతే లోకః ॥ 17

సర్వశాస్త్రార్థవేత్తాఽపి దరిద్రో భాతి మూర్ఖవత్ ।
ఆకిఞ్చన్యమహాగ్రాహ గ్రస్తానాం నాస్తి మోచకః ॥ 18





ఆచారములేనట్టియు, జ్ఞానశూన్యమైనట్టియు, ఆత్మోజ్జీవన ప్రయత్నమునొనరించు జ్ఞానములేనట్టియు, సుఖములేనట్టియు జీవితము గర్హింపతగినది. 9

బంధువులులేని, ప్రఖ్యాతిలేని, చాల సంతానముగల దరిద్రుని జీవితమునకు ధిక్కారము, 10

ఎన్ని సద్గుణములున్నను, శాంతియుతుడైనను, పాండిత్యమున్నను, మంచికులమున జన్మించినను దరిద్రసాగరమున మునిగిన మనుజుడు ప్రకాశింపజాలడు. 11

బ్రాహ్మణులు, పుత్రులు, మనుమలు, బంధువులు, సోదరులు, శిష్యులు, మనుజులందరును దరిద్రుని దరిచేరనీయరుకదా! 12

అని ధైర్యశాలియగు భద్రమతి నిశ్చయించి మరల "చండాలుడైనను, బ్రాహ్మణుడైనను భాగ్యముకలవాడే పూజించుటకు తగినవాడు 13

దరిద్రుడు శవమువలె దూరముగా విడువతగినవాడు ధనవంతు డైనవాడు కఠినుడైనను, దయగలవాడైనను 14

సద్గుణములులేనివాడైనను, గుణవంతుడైనను, మూర్ఖుడైనను పండితుడైనను, క్రూరుడైనను, ధర్మహీనుడైనను 15

ఐశ్వర్యముకలవాడైనచో పూజింపబడుననుటలో సందియము లేదు. దారిద్ర్యమే దుఃఖహేతువు. అందునను ఆశమిక్కిలి దుఃఖ హేతువు, దురాశాపరుడు వెంటనే దుఃఖములనే పొందును. 16

ఆశకు దాసులగువారు లోకులందరకును దాసులే. ఆశను లోబరచుకొని దాసిగా నొనరించుకొనిన వారికి లోకము దాస్యము నొనరించును. 17

దరిద్రుడు సర్వశాస్త్రపారంగతుడైనను మూర్ఖునివలెనే కనుపించును. దరిద్రమనెడు గొప్ప మొసలిచే మ్రింగబడినవారిని రక్షించువారులేరు. 18

అహో దుఃఖమహో దుఃఖం అహో దుఃఖం దరిద్రతా।
తత్రా పి పుత్రదారాణాం బాహుల్యమతిదుఃఖదమ్ ॥ 19

ఏవముక్త్వా భద్రమతిః సర్వశాస్త్రార్థపారగః ।
అత్రైశ్వర్యపదం ధర్మం మనసా చిన్తయంస్తదా ।
తూష్ణీం స్థితో భద్రమతిః మహాక్లేశసమన్వితః ॥ 20

## భద్రమతేః కామినీకృత వేంకటాద్రిగమనప్రోత్సాహనమ్

తదానీం తాసు భార్యాసు కామినీ పతిదేవతా ।
భార్యా సాధుగుణైర్యుక్తా పతిం తం ప్రత్యభాషత ॥ 21

కామినీ -
భగవాన్! సర్వధర్మజ్ఞ! సర్వశాస్త్రార్థపారగ ! ।
మమ నాథ! మహాభాగ వాక్యం శృణు మహామతే ॥ 22

సువర్ణముఖరీతీరే ఋషిసఙ్ఘనిషేవితే ।
వర్తతే దైవతై స్సేవ్యః పావనో వేఙ్కటాచలః ॥ 23

తస్మిన్ వేఙ్కటశైలేన్ద్రే సురాసురనమస్కృతే ।
వర్తతే పావనం తీర్థం పాపానాం దాహకం శుభమ్ ॥ 24

తత్ర గత్వా మహాభాగ! పాపనాశే మహామతే! ।
కురు స్నానం ప్రయత్నేన భార్యాపుత్రసమన్వితః ॥ 25

తస్య తీర్థస్య మాహాత్మ్యం నారదేన శ్రుతం మయా ।
బాలభావే మమ పితుః అన్తికే ప్రోక్తవాన్ మునిః ॥ 26

వేఙ్కటాద్రౌ మహాపుణ్యే సర్వపాతకనాశనే ।
సర్వదుఃఖప్రశమనే సర్వసమ్పత్ప్రదాయకే ॥ 27





అయ్యో ! దరిద్రమెంత దారుణమైనది. అందునను చాలమంది భార్యాపుత్రులు గలవారి దుఃఖము వర్ణింపనలవికానిది. 19

అని యిట్లు సర్వశాస్త్రముల చక్కగా నధ్యయనమొనరించిన భద్రమతి పలికి యైశ్వర్యదాయకమార్గమేమికలదాయని మనమున తలపోయుచు మిక్కిలి దుఃఖముతో మిన్నకుండెను. 20

## భద్రమతిని కామినియను భార్య వేంకటాచలమునకేగుమని ప్రోత్సహించుట

అంత భద్రమతి భార్యలలో పతివ్రతయును, మంచిగుణములు కల కామినియను భార్యభర్తతో – 21

కామిని-
పూజ్యుడా! సకల ధర్మముల నెఱింగినవాడా! ధర్మశాస్త్రముల నాసాంతముగ చదివినవాడా! నాస్వామీ! నా మాటను వినుము. 22

ఋషి సంఘములచే సేవింపబడుచున్నట్టియు, దేవతలకును సేవింపదగిన పవిత్రమగు వేంకటాచలము సువర్ణముఖరీ తీరముననున్నది. 23

దేవదానవులచే నమస్కరింపబడు నా వేంకటాచలమున పాపము లను పరిహరింపజేయు పావనమగు తీర్థరాజము కలదు. 24

పూజ్యుడా! మనమందరమచటికేగియందు స్నాన మాచరింతము. 25

ఆ తీర్థరాజ మాహాత్మ్యమును నా బాల్యమున నా తండ్రియొద్ద నారదమహాముని చెప్పగా వింటిని. 26

సకల పాపవినాశకమును, సర్వ దుఃఖసంహారకమును, సకల సంపదలనొసంగు పవిత్ర వేంకటాచలమున కల 27

పాపనాశే మహాతీర్థే స్నాత్వా సఙ్కల్పపూర్వకమ్ ।
అత్యైశ్వర్యప్రదం ధర్మం మనసా చిన్తయంస్తదా ॥ 28

భూమిదానం వినిశ్చిత్య సర్వదానోత్తమోత్తమమ్ ।
ప్రాపకం పరలోకస్య సర్వకామఫలప్రదమ్ ॥ 29

దానానాముత్తమం దానం భూదానం పరికీర్తితమ్ ।
తద్దత్వా సమవాప్నోతి యద్యదిష్టతమం నరః ॥ 30

ఇత్యేవం నారదేనోక్తం శ్రుత్వా మే జనకో ద్విజః ।
సమ్ప్రహృష్టమనా భూత్వా శేషాద్రిం ప్రాప్తవాంస్తదా ॥ 31

తత్ర గత్వా మహాభాగః సర్వసమ్పత్ప్రదాయకమ్ ।
భూదానం విప్రవర్యాయ శ్రోత్రియాయ ప్రదత్తవాన్ । 32

తతో మే జనకో విద్వన్! సర్వభాగ్యసమన్వితః ।
ఇహలోకే సుఖం ప్రాప్య చాన్తే విష్ణుపురం యయౌ ॥ 33

త్వఞ్చ గత్వా మహాభాగ! వేఙ్కటాద్రిం నగోత్తమమ్ ।
కురు దానం ప్రయత్నేన భూదానం సర్వకామదమ్ ॥ 34

### కామినీకథితభూదానప్రశంసా

భూమిదానస్య మాహాత్మ్యం శృణుష్వ సుసమాహితః।
న కోఽపి గదితుం శక్తో లోకేఽస్మిన్ భగవన్! ప్రభో! ॥ 35

భూమిదానాత్ పరం దానం న భూతం న భవిష్యతి।
పరం నిర్వాహణప్నోతి భూమిదో నాత్ర సంశయః ॥ 36

స్వల్పామపి మహీం దత్వా శ్రోత్రియాయాఽహితాగ్నయే।
బ్రహ్మలోకమవాప్నోతి పునరావృత్తివర్జితమ్ ॥ 37





పాపనాశనతీర్థమున సంకల్పముతో స్నానమాచరించి మిక్కిలి సంపదనొసంగు ధర్మమును మనస్సులో నాలోచించుచు 28

అన్నిదానములలోను భూదానమే ఉత్తమమైనది. పరలోకదాయక మైనది. సకల కోరికలనొసంగునది భూదానమేయని నిశ్చయించి 29

దానములలో భూదానమే గొప్పది. గాన భూదానము నొనరించిన మనుజుడు తన యభీష్టముల నొందగలుగు చున్నాడు. 30

ఇట్లు నారదుడు తెలుపగా నా తండ్రి విని మిక్కిలి సంతసించి వేంకటాచలమున కేగి 31

సకల సంపదలనొసంగు భూదానమును వేదమునెఱింగి యాచార నిష్ఠుడగు బ్రాహ్మణున కొసంగెను. 32

అంత నా తండ్రి సకల సంపద్యుక్తుడాయెను. భూలోకమున సుఖముల ననుభవించి తుదకు విష్ణులోకమును పొందెను. 33

కావున స్వామీ! తమరును వేంకటాచలమునకేగి సకల కోరికలనొసంగు భూదానము నొనరింపుము. 34

### కామిని భూదానమును ప్రశంసించుట

భూదాన మాహాత్మ్యమును సావధానముగా వినుము. ఈ లోకమున నెవరును భూదానమాహాత్మ్యమును తెలుపజాలరు. 35

భూదానమును మించిన దానములేదు. భూదాన మొనరించిన వానికి మిక్కిలి సుఖము కలుగును. ఇందు సందేహములేదు. 36

నిత్యమును విడువక అగ్నిహోత్రములను పూజించు వేదవేత్తయగు బ్రాహ్మణునకు కొంచెము భూమినొసంగినను తిరిగిజన్మింపని బ్రహ్మలోకమును (పరమపదమును) పొందును. 37

భూమిదః సర్వదః ప్రోక్తో భూమిదో మోక్షభాక్ భవేత్ ।
భూమిదానం వృషాద్రౌ చ సర్వపాపప్రణాశనమ్ ॥ 38

మహాపాతకయుక్తో వా యుక్తో వా సర్వపాతకైః ।
దశహస్తాం మహీం దత్త్వా సర్వపాపైః ప్రముచ్యతే ॥ 39

సత్పాత్రే భూమిదాతా యః సర్వదానఫలం లభేత్ ।
భూమిదస్య సమో నాన్యః త్రిషు లోకేషు విద్యతే ॥ 40

ద్విజస్య వృత్తిహీనస్య యః ప్రదద్యాన్మహీం శుభామ్।
తస్య పుణ్యఫలం వక్తుం శేషో నార్హః కదాచన ॥ 41

విప్రస్య వృత్తిహీనస్య సదాచారస్య కస్య చిత్ ।
యోఽల్పామపి మహీం దద్యాత్ స విష్ణుర్నాత్ర సంశయః ॥ 42

ఇక్షుగోధూమకేదార పూగవృక్షాదిసంయుతా ।
పృథ్వీ ప్రదీయతే యేన స విష్ణుర్నాత్ర సంశయః ॥ 43

వృత్తిహీనస్య విప్రస్య దరిద్రస్య కుటుమ్బినః ।
స్వల్పామపి మహీం దత్త్వా విష్ణుసాయుజ్యమశ్నుతే ॥ 44

సక్తస్య దేవపూజాసు విప్రస్యాటవికా మహీ ।
దత్తా భవతి గఙ్గాయాం త్రిరాత్రస్నానజం ఫలమ్ ॥ 45

విప్రస్య వృత్తిహీనస్య సదాచారరతస్య చ ।
ద్రోణికాం పృథివీం దత్త్వా యత్ఫలం లభతే శృణు ॥ 46

గఙ్గాతీరేఽశ్వమేధానాం శతాని విధివన్నరః ।
కృత్వా యత్ఫలమాప్నోతి తదాప్నోతి మహత్ఫలమ్ ॥ 47

దదాతి భారికాం భూమిం దరిద్రాయ ద్విజాతయే ।
తస్య పుణ్యం ప్రవక్ష్యామి మన్నాథ! భగవన్! ప్రభో! ॥ 48





భూదాన మొనరించినవాడన్ని దానముల నొసంగినవాడే. భూదాన మొనరించిన వానికి మోక్షము కరతలామలకమగును వేంకటాచలమున భూదానమొనరించిన సకల పాపములు నశించును. 38

మహాపాతకముల నొనరించినను, సమస్త పాపముల నొనరించి నను పది మూరల భూమిని దానమొనరించిన సకలపాపములు నశించును. 39

తగిన పాత్రనెఱింగి భూదానమొనరించిన వానికి అన్ని దానముల ఫలము లభించును. ముల్లోకములయందు భూమి దాన మొనరించిన వానికి సాటియగువారులేరు. 40

జీవనోపాధిలేని బ్రాహ్మణునకు భూదాన మొనరించినవారి పుణ్యఫలమును వక్కాణించుట కొకప్పుడును శేషునికైనను శక్యముకాదు. 41

జీవనోపాధిలేని సదాచారపరాయణుడగు బ్రాహ్మణునకు కొంచెమైనను భూమిని దానముచేయువాడు విష్ణువుతో సమానుడనుటలో సందియములేదు. 42

చెరకు, గోధుమపంటభూములతోను, పోకవృక్షములతోకూడిన భూమిని దానమొనరించు వాడు విష్ణుసమానుడనుటలో సందియములేదు. 43

జీవనోపాధిలేక దరిద్రుడై బహుసంతానవంతుడగు బ్రాహ్మణు నకు కొంచెము భూమిని దానముచేసినను విష్ణుసాయుజ్యమును పొందును. 44

దేవపూజలయందాసక్తి కలిగిన బ్రాహ్మణునకు అరణ్య భూమిని దానమొసంగిన గంగలో మూడు రాత్రులు స్నానమొనరించిన ఫలితమునందగలడు. 45

జీవనోపాధిలేనివాడై సదాచారసంపన్నుడగు బ్రాహ్మణున కొక తూమెడు భూమిని దానమొసంగినను పొందుఫలమును తెలిపెదను వినుము. 46

ఇట్లు దానమొసంగిన మనుజునకు గంగాతీరమున నూరశ్వమేధ యాగములను యథాశాస్త్రముగా నొనరించిన గొప్ప ఫలితము లభించును. 47

నా నాథా! పూజ్యుడా! స్వామీ! దరిద్రుడగు బ్రాహ్మణునకు పుట్టెడు విత్తనములు నాటదగిన భూమిని దానమొసంగిన వానికి కలుగు ఫలితమును తెలిపెదను. 48

అశ్వమేధసహస్రాణి వాజపేయశతాని చ ।
విధాయ జాహ్నవీతీరే యత్ఫలం తల్లభేత సః ॥ 49

భూమిదానం మహాదాన మతిదానం ప్రకీర్తితమ్ ।
సర్వపాపప్రశమనం అపవర్గఫలప్రదమ్ ॥ 50

యచ్ఛ్రుత్వా శ్రద్ధయా యుక్తో భూమిదానఫలం లభేత్।
భార్యాయా వచనం శృత్వా త్వితిహాససమన్వితమ్ ॥ 51

సన్తుష్టో మనసి ధ్యాత్వా శేషాచలనివాసినమ్ ।
గన్తుం ప్రచక్రమే బుద్ధ్వా క్రీడాచలమనుత్తమమ్ ॥ 52

తతో భద్రమతిః సౌమ్యః సర్వధర్మపరాయణః ।
సుశాలిం నామ నగరీం కలత్ర సహితో యయౌ ॥ 53

సుఘోషం నామ విప్రేన్ద్రం సర్వైశ్వర్యసమన్వితమ్ ।
గత్వా యాచితవాన్ భూమిం పఞ్చహస్తాఽయతాం ద్విజః॥ 54

సుఘోషో ధర్మనిరతః తం నిరీక్ష్య కుటుమ్బినమ్ ।
మనసా ప్రీతిమాపన్నం సమభ్యర్చ్యైనమబ్రవీత్ ॥ 55

కృతార్థోఽహం భద్రమతే సఫలం మమ జన్మచ ।
మత్కులఞ్చానఘం జాతం త్వం హి గ్రాహ్యోఽసి మే యతః ॥ 56

ఇత్యుక్త్వా తం సమభ్యర్చ్య సుఘోషో ధర్మతత్పరః ।
పఞ్చహస్తప్రమాణాం తాం దదౌ తస్మై మహామతిః ॥ 57

పృథివీ వైష్ణవీ పుణ్యా పృథివీ విష్ణుపాలితా ।
పృథివ్యాస్తు ప్రదానేన ప్రీయతాం మే జనార్దనః ॥ 58





గంగానదీతీరమున వేయిఅశ్వమేధయాగములను, నూరువాజ పేయయాగములను చేసిన ఫలములను ఆ భూదానముచే పొందును. 49

భూదానము మహాదానముగను, గొప్ప దానమని చెప్పబడుచున్నది. ఈ దానముచే సకలపాపములు నశించి మోక్షము చేకూరును. 50

ఇట్టి భూదానమాహాత్మ్యమును శ్రద్ధతో వినినచో భూదానము నొనరించిన ఫలితమును బడయు"నని పూర్వచరిత్ర నుదహరించి భార్య చెప్పినమాటలను భద్రమతి యాకర్ణించి 51

సంతసించి వేంకటాచలపతిని మనసున ధ్యానించి మనసున శ్రేష్ఠమగు వేంకటాచలమున కేగవలెనని సంకల్పించెను. 52

అనంతరము శాంతస్వభావుడును, సర్వధర్మముల నాచరించుటలో శ్రద్ధగల భద్రమతి భార్యలతో గూడ సుశాలినీనగరికి వెళ్లెను. 53

అచ్చట సకలైశ్వర్యములతో గూడిన సుఘోషుడను బ్రాహ్మణుని అయిదు మూరల నిడివిగల భూమిని యాచించెను. 54

ధర్మనిష్ఠుడగు సుఘోషుడు కుటుంబీకుడగు భద్రమతిని గాంచి మనస్సున సంతసించి యాతనిని పూజించి 55

"భద్రమతీ! నేను కృతార్థుడనైతిని. నా జన్మసార్థకమైనది, నీకు దానమొసంగుటచే నా కులముకూడా పావనమాయెను. 56

అని పలికి యా బుద్ధిమంతుడు యాతని నర్చించి అయిదు మూరల భూమిని57

"ఈ పవిత్రమగు భూమి విష్ణునకు సంబంధించినది. ఇది శ్రీ మహావిష్ణువుచే పాలింపబడుచున్నది. నేనొనరించు భూదానముచే జనార్దనుడు నన్ననుగ్రహించు గాక!" 58

మన్త్రేణానేన విప్రేన్ద్రాః సుఘోషస్తం ద్విజేశ్వరమ్।
విష్ణుబుద్ధ్యా సమభ్యర్చ్య తావతీం పృథివీం దదౌ ॥ 59

స భద్రమతయే విప్రాః ధీమాం స్తాం యాచితాం భువమ్।
దత్తవాన్ హరిభక్తాయ శ్రోత్రియాయ కుటుమ్బినే ॥ 60

సుఘోషో భూమిదానేన కోటివంశసమన్వితః ।
ప్రపేదే విష్ణుభవనం యత్ర గత్వా న శోచతి ॥ 61

## భద్రమతేః పాపనాశనతీరే భూదానార్థం వేంకటాద్రిగమనమ్

విప్రో భద్రమతిశ్చాపి పుత్రదారసమన్వితః ।
గతో వేఙ్కటశైలేన్ద్రం సురాసురనమస్కృతమ్ ॥ 62

గన్ధర్వయక్షశైలాది సేవితం మేరుపుత్రకమ్ ।
వైకుణ్ఠాదాగతం దివ్యం క్రీడాచలమనుత్తమమ్ ॥ 63

తత్ర స్వామిసరస్తోయే నిర్మలే పావనే శుభే ।
దారపుత్రాదిసంయుక్తః స్నాత్వా సఙ్కల్పపూర్వకమ్ ॥ 64

తత్పశ్చిమతటే శ్వేత సూకరం వసుధాధరమ్ ।
నత్వా తత్ర విధానేన శ్రీనివాసాలయం గతః ॥ 65

తత్ర బ్రహ్మాదిదేవైశ్చ సేవితం వేఙ్కటేశ్వరమ్ ।
దృష్టవాన్ సహ పుత్రాద్యైః విష్ణుభక్తో మహామతిః ॥ 66

భక్త్యా ప్రణమ్య దేవేశం శ్రీనివాసం కృపానిధిమ్ ।
పుత్రదారాదిసంయు క్తః పాపనాశనమాయయౌ ॥ 67

తత్ర స్నాత్వా విధానేన కృతధర్మాదిసత్క్రియః ।
కస్మైచిత్ విష్ణుభక్తాయ శ్రోత్రియాయ మహామతిః ।
విష్ణుబుద్ధ్యా స ప్రదదౌ భూదానం మోక్షదం శుభమ్ ॥ 68





అను మంత్రముచే సుఘోషుడు భద్రమతి విష్ణువనుబుద్ధితో నారాధించి భూదానము నొనరించెను. 59

శౌనకాది మహర్షులారా! భద్రమతి యాచించిన భూమిని సుఘోషుడు విష్ణుభక్తుడును. సదాచారవంతుడును, కుటుంబీకుడు నగు భద్రమతికి దాన మొనరించుటచే 60

కోటి వంశములతో గూడ దుఃఖవిదూరమగు విష్ణుభవనమున కేగెను. 61

## భద్రమతి పాపనాశనతీర్థరాజ తీరమున భూదానము నొనరించుటకై వేంకటాచలమునకేగుట

భద్రమతియు పుత్రులతోను భార్యలతోను దేవాసురవందితమగు శ్రీవేంకటాచలమునకేగెను. 62

గంధర్వులచేతను, యక్షులచేతను, పార్శ్వమునందలి పర్వతముల చేతను సేవింపబడు మేరుపుత్రుడును. వై కుంఠమునుండి వచ్చిన క్రీడాపర్వతమును సేవించి 63

నిర్మలమును పవిత్రమునగు స్వామిపుష్కరిణిలో భార్యపుత్రులతో గూడి సంకల్పముతో స్నానమాచరించి 64

దానికి పడమటి తీరముననున్న భూదేవిని ధరించిన శ్వేతవరాహ స్వామిని శాస్త్రోక్తరీతిగా నమస్కరించి శ్రీనివాసుని ఆలయమున కేగెను. 65

అచ్చట నా బుద్ధిశాలియగు హరిదాసుడు బ్రహ్మాది దేవతలచే సేవింపబడుచున్న వేంకటాచలపతినిభార్యాపుత్రులతో దర్శించెను, 66

కరుణాసముద్రుడగు శ్రీనివాసునకు భక్తితో నమస్కరించి పాపనాశనమునకు పయనించెను. 67

అచ్చట స్నానము నాచరించి యథావిధిగ ధర్మాదిపుణ్యకార్యముల నాచరించి విష్ణుభక్తుడును సదాచారపరాయణుడునగు బ్రాహ్మణునకు విష్ణువనెడు బుద్ధితో మోక్షదాయకమును శుభములను చేకూర్చు భూదానము నొనరించెను. 68

## భూదానప్రభావేణ భగవత్సాక్షాత్కారః

తదా ప్రాదురభూద్దేవః శఙ్ఖచక్రగదాధరః ।
వినతానన్దనారూఢో వనమాలావిభూషితః ॥ 69

పాపనాశస్య తీరే తు భూదానస్య ప్రభావతః ।
తదా భద్రమతి స్స్వామ్యః స్తోతుం సముపచక్రమే ॥ 70

నమో నమస్తేఽఖిలకారణాయ
నమో నమస్తేఽఖిలపాలకాయ ।
నమో నమస్తేఽమరనాయకాయ
నమో నమో దైత్యవిమర్దనాయ ॥ 71

నమో నమో భక్తజనప్రియాయ
నమో నమః పాపవిదారణాయ ।
నమో నమో దుర్జననాశకాయ
నమోఽస్తు తస్మై జగదీశ్వరాయ ॥ 72

నమో నమః కారణవామనాయ
నారాయణాయామితవిక్రమాయ ।
శ్రీశార్ఙ్గ చక్రాసిగదాధరాయ
నమోఽస్తు తస్మై పురుషోత్తమాయ ॥ 73

నమః పయోరాశినివాసకాయ
నమోఽస్తు లక్ష్మీపతయేఽవ్యయాయ! ।
నమోఽస్తు సూర్యాద్యమితప్రభాయ
నమో నమః పుణ్యగతాగతాయ ॥ 74

నమో నమోఽర్కేన్దువిలోచనాయ
నమోఽస్తు తే యజ్ఞఫలప్రదాయ ।
నమోఽస్తు యజ్ఞాఙ్గవిరాజితాయ
నమోఽస్తు తే సజ్జనవల్లభాయ ॥ 75





## భూదాన ప్రభావముచే భగవంతుడు ప్రత్యక్షమగుట

శంఖచక్రగదాధారియు, గరుడవాహనారూఢుడును, వనమాలా లంకృతుడునగు శ్రీనివాసుడు 69

భూదాన ప్రభావమున పాపనాశనతీరమున ప్రత్యక్షమాయెను. అప్పుడు భద్రమతి యా దేవుని సందర్శించి యిట్లు స్తుతించుట కారంభించెను. 70

సకల చరాచరములకు కారణమైనవాడా! నమస్కారము, సకల లోకములను పాలించువాడా! దేవాధిదేవా! నమస్కారము. నీకు నమస్కారము. రాక్షససంహారకా! నమస్కారము. 71

భక్తజనుల ననురాగముతో చూచునట్టి స్వామీ! నమస్కారము, పాపముల నిర్మూలింపజేయు ప్రభూ! నమస్కారము. దుష్టజన శిక్షకా! నమస్కారము, జగత్ప్రభూ! నమస్కారము. 72

దేవేంద్రుని కోరిక తీర్చుటయనెడు కారణముచే వామన రూపమును ధరించినవాడ! బహుపరాక్రమశాలీ! శార్ఙ్గమను ధనుస్సును చక్రగదాదుల ధరించినవాడా! పురుషోత్తమా! నమస్కారము. 73

పాలసముద్రమున పవ్వళించినవాడా! శ్రియఃపతే! నాశ రహితా! సూర్యుని మించిన కాంతికలిగినవాడా! పుణ్యకర్మలను మాత్రమాచరించివారిచే పొందబడువాడ! నీకు నమస్కారము. 74

సూర్యచంద్రులు నేత్రములుగాగలవాడా! యజ్ఞఫలముల నిచ్చువాడా! యజ్ఞ రూపమున విలసిల్లువాడా! సాధుజనుల యందు ప్రీతికలిగినవాడా! నమస్కారము. 75

నమో నమః కారణకారణాయ
నమోఽస్తు శబ్దాదివివర్జితాయ ।
నమోఽస్తు తేఽభీష్టసుఖప్రదాయ
నమో నమో భక్తమనోరమాయ ॥ 76

నమో నమస్తే ఽఖిలకారణాయ
నమోఽస్తు తే మన్దరధారకాయ ।
నమోఽస్తు తే యజ్ఞవరాహనామ్నే
నమో హిరణ్యాక్షవిదారకాయ ॥ 77

నమోఽస్తు తే వామనరూపభాజే
నమోఽస్తు తే క్షత్రకులాన్తకాయ ।
నమోఽస్తు తే రావణమర్దనాయ
నమోఽస్తు తే నన్దసుతాగ్రజాయ ॥ 78

నమస్తే కమలాకాన్త నమస్తే సుఖదాయినే ।
శ్రితార్తినాశినే తుభ్యం భూయో భూయో నమో నమః ॥ 79

విప్రేణ సంస్తుతో దేవో భగవాన్ భక్తవత్సలః ।
వాత్సల్యేనాబ్రవీద్వాక్యం శ్రీనివాసో దయానిధిః ॥ 80

తాత! తుష్టోఽస్మి భద్రం తే స్తోత్రేణ మహతా ద్విజ !
సర్వభోగసమాయుక్తః పుత్రపౌత్రాదిభిర్యుతః ॥ 81

ఇహలోకే సుఖం ప్రాప్య దేహాన్తే ముక్తిమాప్నుహి ।
ఇత్యుక్త్వా భగవాన్విష్ణుః తత్రైవాన్తరధీయత ॥ 82

ఏవం వః కథితం విప్రాః పాపనాశనవైభవమ్ ।
తత్తీరే భూప్రదానస్య మాహాత్మ్యఞ్చాపి వర్ణితమ్ ॥ 83

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచల మాహాత్మ్యే పాపవినాశన తీర్థే
భూదాన ఫలానువర్ణనం నామ దశమోఽధ్యాయః.





సృష్టికి కారణభూతమైనవారికిని కారణమైనవాడా! శబ్దాదివిషయ విదూరుడా! కోరిన సుఖముల నొసంగువాడా! భక్తులకు హృద్యమైనవాడా! నమస్కారము. 76

సకలలోకకారణా! మందరపర్వతము నెత్తినవాడా! యజ్ఞవరాహ నామధేయా! హిరణ్యాక్ష సంహారకా! నమస్కారము. 77

సుందర వామనరూపధారీ! రాజలోకమును పూర్తిగానశింపచేసిన పరశు రామావతారుడా! రావణసంహారకా! నందుని కుమారు డగు బలరాముడు అన్నగా కలిగినవాడా! నమస్కారము. 78

శ్రియఃపతీ! సుఖములనొసంగువాడా! ఆశ్రితుల కష్టముల నశింపజేయువాడా! నీకనేక నమస్కారములు. 79

ఈ విధముగా స్తుతింపగా కల్యాణగుణాకరుడును, భక్తులయందు వాత్సల్యము కలవాడును, దయాసముద్రుడగు శ్రీనివాసుడు వాత్సల్యముతో 80

నాయనా! భద్రమతీ! ఈ నీ గొప్ప స్తోత్రముచే సంతసించితిని. సకల భోగములతో గూడి పుత్రులతోను, మనుమలతోను 81

ఈ లోకమున సుఖముల ననుభవించి శరీరావసానమున ముక్తిని పొందుము. భగవంతుడిట్లుపలికి యచ్చటనే యంతర్హి తుడాయెను. 82

శౌనకాది మహర్షులారా! పాపనాశనతీర్థరాజ వైభవమును, దాని తీరమున భూదానము నొనరించిన మాహాత్మ్యమును తెలిపితి నని పలికెను. 83

ఇది శ్రీస్కాందపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
పాపనాశనతీర్థమున భూదానమునొసంగిన ఫలమును వర్ణించుటయనెడు
పదియవ అధ్యాయము.

# అథ ఏకాదశోఽధ్యాయః

## రామానుజాఖ్య ద్విజవృత్తాన్తః

శ్రీ సూతః -

భో! భో! స్తపోధనా స్సర్వే! నైమిశారణ్యవాసినః! ।
ఆకాశగఙ్గాతీర్థస్య! మాహాత్మ్యం ప్రవదామ్యహమ్ ॥ 1

ఆకాశగఙ్గానికటే సర్వశాస్త్రార్థపారగః ।
రామానుజ ఇతి ఖ్యాతో విష్ణుభక్తో జితేన్ద్రియః ॥ 2

తపశ్చకార ధర్మాత్మా వైఖానసమతే స్థితః ।
గ్రీష్మే పఞ్చాగ్నిమధ్యస్థో విష్ణుధ్యానపరాయణః ॥ 3

జపన్నష్టాక్షరం మన్త్రం ధ్యాయన్ హృది జనార్దనమ్ ।
వర్షాస్వాకాశగో నిత్యం హేమన్తేషు జలేశయః ॥ 4

సర్వభూతహితో దాన్తః సర్వద్వన్ద్వవివర్జితః ।
వర్షాణి కతిచిత్సోఽయం జీర్ణపర్ణాశనోఽభవత్ ॥
కఞ్చిత్కాలం జలాహారో వాయుభక్షః కియత్సమాః ॥ 5

### ఆకాశగఙ్గాతీరే రామానుజతపస్తుష్టభగవదావిర్భావః

అథ తత్తపసా తుష్టో భగవాన్ భక్తవత్సలః ।
ప్రత్యక్షతామగాత్తస్య శఙ్ఖచక్రగదాధరః ॥ 6

వికచామ్బుజపత్రాక్షః సూర్యకోటిసమప్రభః ।
వినతానన్దనారూఢః ఛత్రచామరశోభితః ॥ 7





# పదునొకండవ అధ్యాయము

## రామానుజుడను బ్రాహ్మణుని వృత్తాంతము

శ్రీ సూతుడు -

శౌనకాది మహామునులారా! నైమిశారణ్యమున నివసించువార లారా! ఆకాశగంగాతీర్థ మాహాత్మ్యమును తెలిపెదను. 1

ఆకాశగంగకు సమీపమున సర్వశాస్త్రార్థములనాసాంత మధ్యయన మొనర్చిన వాడును, విష్ణుభక్తుడును, ఇంద్రియములను జయించినవాడునగు రామానుజు డుండెను. 2

అతడు ధర్మపరాయణుడై వైఖానసవ్రతము (వానప్రస్థము) న నుండి ఎండకాలమున పంచాగ్నుల మధ్యనుండి విష్ణువును ధ్యానించుట యందే లగ్నమనస్కుడై 3

అష్టాక్షరీ మంత్రమును జపించుచు మనస్సున శ్రీమన్నారాయణుని ధ్యానించుచు వర్షకాలమున నెల్లపుడాచ్ఛాదనలేకయే ఆకాశము క్రిందనే నిలచుచు చలికాలమున నీటి మధ్యనే పరుండియు. 4

సకలప్రాణులకు మేలునేకోరుచు, అంతరింద్రియములను గూడ జయించి శీతోష్ణాదులను సుఖదుఃఖములను విడచి, కొన్ని సంవత్సరము లెండుటాకులను మాత్రమే భక్షించుచు కొన్ని సంవత్సరములు నీటిని, మరికొన్ని సంవత్సరములు వాయువును మాత్రమే స్వీకరించుచు తపమొనరించెను. 5

### ఆకాశగంగాతీరమున రామానుజుని తపమునకు మెచ్చి భగవంతుడు ప్రత్యక్షమగుట

అంతట రామానుజుని తపమునకు మెచ్చి భక్తులయందు వాత్సల్యముగల శ్రీమన్నారాయణుడు శంఖచక్రముల ధరించి 6

చక్కగా వికసించిన తామర రేకులవంటి నేత్రములుకలిగి కోటిసూర్యులతో సమానమైన కాంతికలిగి గరుత్మంతునిపై నెక్కి, తెల్లని గొడుగు చామరములచే విరాజిల్లుచు 7

హారకేయూరమకుటః కటకాదివిభూషితః ।
విష్వక్సేనసునన్దాది కిఙ్కరైః పరివారితః ॥ 8

వీణావేణుమృదఙ్గాది వాదకైర్నారదాదిభిః ।
గీయమానః సువిభవః పీతామ్బరవిరాజితః ॥ 9

లక్ష్మీవిరాజితోరస్కో నీలమేఘనిభచ్ఛవిః ।
సనకాదిమహాయోగి సేవితః పార్శ్వయోర్ద్వయోః ॥ 10

మన్దస్మితేన సకలం మోహయన్ భువనత్రయమ్ ।
స్వభాసా భాసయన్ సర్వా దిశో దశ విరాజయన్ ॥ 11

సుభక్తసులభో దేవో వేఙ్కటేశో దయానిధిః ।
పునః సన్నిదధే తస్య రామానుజమహామునేః ॥ 12

ఆవిర్భూతం తదా దృష్ట్వా శ్రీనివాసం కృపానిధిమ్ ।
పీతామ్బరధరం దేవం తుష్టిం ప్రాప మహామునిః ।
భక్త్యా పరమయా యుక్తః తుష్టావ జగదీశ్వరమ్ ॥ 13

## రామానుజాఖ్యవిప్రకృతభగవత్స్తుతిః

రామానుజః -

నమో దేవాధిదేవాయ శఙ్ఖచక్రగదాభృతే ।
నమో నిత్యాయ శుద్ధాయ వేఙ్కటేశాయ తే నమః ॥ 14

నమో భక్తార్తిహన్త్రే తే హవ్యకవ్యస్వరూపిణే ।
నమస్త్రిమూర్తయే తుభ్యం సృష్టిస్థిత్యన్తకారిణే ॥ 15

నమః పరేశాయ నమోఽతిభూమ్నే
నమోఽస్తు లక్ష్మీపతయే విధాత్రే ।
నమోఽస్తు సూర్యేన్దువిలోచనాయ
నమో విరిఞ్చాద్యభివన్దితాయ ॥ 16





హారములు భుజకీర్తులు కిరీటముకలిగి, మురుగులు మొదలగు నాభరణములచే నలంకరింపబడిన, విష్వక్సేన సునంద మొదలగు పరిచారబృందముచే చుట్టబడి 8

వీణ. పిల్లనగ్రోవి. మద్దెల మొదలగు వాయిద్యముల చేకొని నారదాదులు కీర్తించు వైభవము కలవాడై పచ్చని పట్టువస్త్రముచే నలంకరించబడి 9

లక్ష్మిచే ప్రకాశించుచున్న వక్షస్థలము కలిగి నీలమేఘమువంటి కాంతి కలిగి. సనకాది మహాయోగులు రెండు పార్శ్వముల యందును నిలబడి సేవించుచుండ 11

చిరునవ్వుచే ముల్లోకములను మోహింపజేయుచు పది దిక్కులను తనకాంతిచే ప్రకాశింపజేయుచు 12

దృఢమగు భక్తిగల భక్తులకు సులభుడై దయాసముద్రుడైన వేంకటేశ్వర స్వామి ఆ రామానుజమునికి ప్రత్యక్షమై దగ్గరించెను. 13

కరుణాసముద్రుడగు శ్రీనివాసుడట్లు ప్రత్యక్షముకాగా పచ్చని పట్టువస్త్రమును ధరించిన యాతనిని గాంచి రామానుజుడు సంతసించి మిక్కిలి భక్తికలిగినవాడై శ్రియఃపతినిట్లు స్తుతించెను. 14

## రామానుజుడు భగవంతుని స్తుతించుట

రామానుజుడు -

బ్రహ్మేంద్రాది దేవతలకు ప్రభువైనస్వామీ ! శంఖచక్ర గదాధరా! నమస్కారము. నిత్యుడవై, పవిత్రుడవైన వేంకటేశా నమస్కారము. 14

భక్తులబాధల పోగొట్టువాడా! దేవతల పితృదేవతల నుద్దేశించి సమర్పించు పదార్థముల స్వాయత్తపరచుకొనువాడా! బ్రహ్మ రుద్రేంద్రులకంతరాత్మయైనవాడా! సృష్టిస్థితిలయముల నొనర్చువాడా! నమస్కారము. 15

పరాత్పరా! సాటిలేని మహత్పరిమాణముకల స్వామీ! శ్రియఃపతీ! సృష్టికర్తా! సూర్యచంద్రులు నేత్రములుగా గలవాడా! బ్రహ్మాదులచే నమస్కరింపబడువాడా! 16

యో నామజాత్యాదివికల్పహీనః సమస్తదోషైరపివర్జితో యః ।
సమస్తసంసారభయాపహారిణే తస్మై నమో దైత్యవినాశకాయ ॥ 17

వేదాన్తవేద్యాయ రమేశ్వరాయ వృషాద్రివాసాయ విధాతృపిత్రే ।
నమో నమః సర్వజనార్తిహారిణేనారాయణాయామితవిక్రమాయ ॥ 18

నమస్తుభ్యం భగవతే వాసుదేవాయ శార్ఙ్గిణే ।
భూయో భూయో నమస్తుభ్యం వేఙ్కటాద్రినివాసినే ॥ 19

ఇతి స్తుత్వా వేఙ్కటేశం శ్రీనివాసం జగద్గురుమ్ ।
రామానుజో మునిస్తూష్ణీం ఆస్తే విప్రవరోత్తమః ॥ 20

శ్రుత్వా స్తుతిం శ్రుతిసుఖాం హరిస్తస్య మహాత్మనః।
అవాప పరమం తోషం వేఙ్కటాచలనాయకః ॥ 21

అథాఽఽలిఙ్గ్య మునిం శౌరిః చతుర్భిర్బాహుభిస్తదా ।
బభాషే ప్రీతిసంయుక్తో "వరం పై వ్రియతా"మితి ॥ 22

తుష్టోఽస్మి తపసా తేఽద్య స్తోత్రేణాపి మహామునే! ।
నమస్కారేణ చ ప్రీతో వరదోఽహం తవాఽఽగతః ॥ 23

రామానుజాఖ్యవిప్రకృతభగవత్ప్రార్థనా

నారాయణ! రమానాథ! శ్రీనివాస! జగన్మయ! ।
జనార్దన! జగద్ధామన్! గోవిన్ద ! నరకాన్తక! ॥ 24

త్వద్దర్శనాత్ కృతార్థోఽస్మి వేఙ్కటాద్రిశిరోమణే !
త్వాం నమస్యన్తి ధర్మిష్ఠా యతస్త్వం ధర్మపాలకః ॥ 25





పేరు, జాతి మొదలగు వికారములు లేనివాడవై, సకలదోష విదూరుడవై అఖిల సంసార భయనాశకుడవై రాక్షససంహారకుడ వైన స్వామీ నీకు వందనము 17

వేదాంతముచే నెఱుంగదగినవాడా! శ్రియఃపతే ! వేంకటాచల నివాసా! బ్రహ్మకును తండ్రియైనవాడా! జనులందరి బాధలను, పరిహరించువాడా! నారాయణా బహు పరాక్రమశాలీ! 18

సకల సద్గుణ సంపూర్ణా! సర్వవ్యాపీ! శార్ఙ్గధారీ! వేంకటాచల నివాసా! నీ కనేక నమస్కారములు. 19

ఇట్లు జగదాచార్యుడగు శ్రీనివాసుని స్తుతించి, బ్రాహ్మణోత్తము డగు రామానుజుడు మిన్నకుండెను. 20

వేంకటాచలమునకు ప్రభువైనట్టియు. భక్తుల పాపములను పోగొట్టునట్టియు శ్రీమన్నారాయణుడు శ్రవణానందకరమగు స్తోత్రమును విని మిక్కిలి ఆనందించెను. 21

నాల్గుభుజములతో రామానుజుని కౌగలించుకొని సంతసముతో 'రామానుజా' వరమును కోరుకొనుమనెను. 22

నీ తపమునకు మెచ్చితిని. స్తోత్రమును విని యానందించితిని, నీ నమస్కారముచే సంతుష్టుడనైతిని. నీకు వరమొసంగుటకై వచ్చితిన'ని పలికెను. 23

రామానుజుడను బ్రాహ్మణు డొనరించిన భగవత్ప్రార్థన

నారాయణా! లక్ష్మీనాధా! శ్రీనివాసా! సర్వవ్యాపకా! దుష్టజన శిక్షణా! ప్రపంచ మంతయును నీయందు ధరించినవాడా! గోవిందా! నరకాసురభంజనా! 24

వేంకటాచలమున కలంకారమైనవాడా! నీ దర్శనముచే కృతార్థుడనైతిని. నీవు ధర్మమును పోషించువాడవగుటంజేసి ధర్మమార్గ తత్పరులు నీకు నమస్కరింతురు.

యన్న వేత్తి భవో బ్రహ్మా యన్న వేత్తి త్రయీ తథా ।
త్వాం వేద్మి పరమాత్మానం కిమస్మాదధికం పరమ్ ॥ 26

యోగినో యం నపశ్య న్తి యం న పశ్యన్తి కర్మఠాః ।
పశ్యామి పరమాత్మానం కిమస్మాదధికం పరమ్ ॥ 27

ఏతేన చ కృతార్థోఽస్మి వేఙ్కటేశ! జగత్పతే! ।
యన్నామస్మృతిమాత్రేణ మహాపాతకినోఽపి చ ॥ 28

ముక్తిం ప్రయాన్తి మనుజాః తం పశ్యామి జనార్దనమ్।
త్వత్పాదపద్మయుగళే నిశ్చలా భక్తిరస్తు మే ॥ 29

భగవాన్ -
మయి భక్తిర్దృఢా తేఽస్తు ! రామానుజ ! మహామతే !
శృణు చాప్యపరం వాక్యం ఉచ్యతే తే మయా ద్విజ ॥ 30

మేషసఙ్క్రమణే భానోః చిత్రానక్షత్రసంయుతే ।
పౌర్ణమాస్యాఞ్చ గఙ్గాయాం స్నానం కుర్వన్తి యే జనాః ॥ 31

తే యాన్తి పరమం ధామ పునరావృత్తివర్జితమ్ ।
వియద్గఙ్గాసమీపే త్వం వస రామానుజ ద్విజ ॥ 32

ఏతత్ప్రారబ్ధదేహాన్తే మత్స్వరూపమవాప్స్యసి ।
బహునా కిమిహోక్తేన వియద్గఙ్గాజలే శుభే ॥ 33

స్నాన్తి యే వై జనాః సర్వే తే వై భాగవతోత్తమాః ।
భవన్తి మునిశార్దూల నాత్ర కార్యా విచారణా ॥ 34





నిన్ను శివుడు బ్రహ్మ యెఱుంగజాలరు. వేదము నిన్ను తెలుసుకొనజాలదు, నేను నిన్ను పరమాత్మవని యెఱుంగుదును. నాకు నీ దర్శనముకంటె గొప్పదేమున్నది? 26

ఎవనిని యోగులు చూడజాలరో, కర్మయోగు లెవనిని గాంచ జాలరో, అట్టి పరమాత్మవగు నిన్ను గాంచుచున్నాను. దీనికంటె కావలసినదేమున్నదీ? 27

వేంకటేశా! జగత్పతీ! నీ దర్శనముచే కృతార్థుడనైతిని. ఎవని నామమును జపించిన మాత్రమున నెంతటి పాపాత్ములైనను 28

ముక్తిని పొందెదరో అట్టి నిన్ను గాంచుచున్నాను. నీ పాదద్వంద్వమునందు నాకు స్థిరమగు భక్తి కలుగునుగాక! అని రామానుజుడు పలికెను. 29

భగవానుడు -
రామానుజా! బుద్ధిశాలీ! నాయందు నీకు నిశ్చలమగు భక్తి కలుగును, నేను మరియొక మాటను తెలిపెదను వినుము. 30

సూర్యుడు మేషరాశియందుండగా చిత్రానక్షత్రముకూడ కూడి యుండు పౌర్ణమితిథియందు గంగలో స్నానమాచరించిన వారు 31

మరల జన్మించనట్టి పరమపదమును పొందుదురు. రామానుజా! నీవు ఆకాశగంగ సమీపముననే యుండుము. 32

ఈ ప్రారబ్ధముననకై ధరించియున్న ఈ శరీరమును వదిలిన పిమ్మట నా సారూప్యము నందగలవు. పెక్కుమాటలేల! పవిత్ర ఆకాశగంగా నదీజలమున 33

స్నానముచేసిన వారందరూ భాగవతోత్తములే యగుచున్నారు. ఇందు సందియమొంద పనిలేద'ని శ్రీనివాసుడనుగ్రహించెను 34

రామానుజః :-

కిం లక్షణా భాగవతాః జ్ఞాయన్తే కేన కర్మణా ।
ఏతదిచ్ఛామ్యహం శ్రోతుం కౌతుహలపరో యతః ॥ 35

## భగవద్వర్ణిత భాగవతలక్షణాని

లక్ష్మభాగవతానాన్తు శృణుష్వ మునిసత్తమ !
వక్తుం తేషాం ప్రభావస్తు శక్యతే నాబ్దకోటిభిః ॥ 36

యే హితాః సర్వజన్తూనాం గతాఽసూయావిమత్సరాః।
జ్ఞానినో నిఃస్పృహాః శాన్తాః తే వై భాగవతోత్తమాః ॥ 37

కర్మణా మనసా వాచా పరపీడాం న కుర్వతే ।
అపరిగ్రహశీలాశ్చ తే వై భాగవతోత్తమాః ॥ 38

సత్కథాశ్రవణే యేషాం వర్తతే సాత్త్వికీ మతిః
మత్పాదామ్బుజభక్తా యే తే వై భాగవతోత్తమాః ॥ 39

మాతాపిత్రోశ్చ శుశ్రూషాం కుర్వతే యే నరోత్తమాః ।
యే తు దేవార్చనరతా యే తు తత్సాధకా నరాః ।
పూజాం దృష్ట్వా తు మోదన్తే తే వై భాగవతోత్తమాః ॥ 40

వర్ణినాఞ్చ యతీనాఞ్చ పరిచర్యాపరాశ్చ యే ।
పరనిన్దామకుర్వాణాః తే వై భాగవతోత్తమా ః ॥ 41

సర్వేషాం హితవాక్యాని యే వదన్తి నరోత్తమాః ।
యే గుణగ్రాహిణో లోకే తే వై భాగవతోత్తమాః ॥ 42

ఆత్మవత్సర్వభూతాని యే పశ్యన్తి నరోత్తమాః ।
తుల్యాః శత్రుషు మిత్రేషు తే వై భాగవతాఃస్మృతాః ॥ 43





రామానుజుడు -

అ మాటలను విని రామానుజుడు “భాగవతుల లక్షణములెవ్వి? వారెట్లు తెలియబడుదురు ? వినకుతూహలమగుచున్నద'ని యడుగగా భగవంతుడిట్లు తెలిపెను. 35

## భగవంతుడు భాగవతుల లక్షణములను వర్ణించుట

మునివర్యా! భాగవతోత్తముల చిహ్నములను తెలిపెదను వినుము, వారి ప్రభావమును తెలుపుటకు కోటి సంవత్సరము లైనను శక్యముగాదు. 36

సర్వప్రాణుల మేలుకోరువారును. అసూయలేనివారును, ఈర్ష్యలేనివారును, జ్ఞానవంతులును, దేనియందు ఆశలేనివారును, శాంతముకలవారును. భాగవతోత్తములు (అసూయయనగా గుణములయందును దోషము నారోపించుట) 37

మనోవాక్కాయములచే పరులనుపీడంపనివారును, ఎవరి యొద్ద గాని దేనికైననుగాని చేతిని జాపనివారును, భాగవతోత్తములు 38

సత్కథలను వినుటలో మంచి సాత్వికబుద్ధి కలవారును, నా పాదపద్మముల యందు భక్తి కలవారును భాగవతోత్తములు 39

తల్లిదండ్రులకు సేవల నొనర్చువారును, నిత్యము తిరువారాధన (దేవపూజ) యొనర్చుటలో నాస క్తి కలవారును, భగవదారాధన ప్రయత్నము కలవారును. భగవత్పూజన ఇతరులు చేయు చుండగాగాంచుచు సంతసించువారును భాగవతోత్తములు. 40

సాధువులకును, యతీశ్వరులకునుపరిచర్యల నొనర్చుటలో నాసక్తి కలవారును. ఇతరులను నిందింపనివారును, భాగవతోత్తములు. 41

అందరకును హితమగు మాటలనే భాషించువారును గుణములనే గ్రహించువారును భాగవతోత్తములు, 42

ఇతరుల సుఖదుఃఖములను తమ సుఖదుఃఖములవలె భావించు వారును, శత్రువులయందు మిత్రులందు సమానభావము కలవారును భాగవతోత్తములు, 43

ధర్మశాస్త్రప్రవక్తారః సత్యవాక్యరతాశ్చ యే ।
తేషాం శుశ్రూషవో యే చ తే వై భాగవతోత్తమాః ॥ 44

వ్యాకుర్వన్తి పురాణాని తాని శృణ్వన్తి యే తథా ।
తద్వక్తరి చ భక్తా యే తే వై భాగవతోత్తమాః ॥ 45

యే గోబ్రాహ్మణశుశ్రూషాం కుర్వన్తి సతతం నరాః ।
తీర్థయాత్రాపరా యే చ తే వై భాగవతోత్తమాః ॥ 46

అన్యేషాముదయం దృష్ట్వా యేఽభినన్దన్తి మానవాః।
హరినామపరా యే చ తే వై భాగవతోత్తమాః ॥ 47

ఆరామారోపణరతాః తటాకపరిరక్షకాః ।
కాసారకూపకర్తారః తే వై భాగవతోత్తమాః ॥ 48

యే వై తటాకకర్తారో దేవసద్మాకుర్వతే ।
గాయత్రీనిరతా యే చ తే వై భాగవతోత్తమాః ॥ 49

యేఽభినన్దన్తి నామాని హరేః శ్రుత్వాఽతిహర్షితాః ।
రోమాఞ్చితశరీరాశ్చ తే వై భాగవతోత్తమాః ॥ 50

తులసీకాననం దృష్ట్వా యే నమస్కుర్వతే నరాః ।
తత్కాష్ఠాఙ్కితకర్ణా యే తే వై భాగవతోత్తమాః ॥ 51

తులసీగన్ధమాఘ్రాయ సన్తోషం కుర్వతే తు యే ।
తన్మూలమృద్ధరా యే చ తే వై భాగవతోత్తమాః ॥ 52

స్వాశ్రమాచారనిరతాః తథైవాతిథిపూజకాః ।
యే చ వేదార్థ వక్తారః తే వై భగవతోత్తమాః ॥ 53





ధర్మశాస్త్రములను చక్కగా చెప్పగలిగినవారును, సత్యము పలుకుటలో దీక్ష కలవారును, అట్టి సజ్జనులను, సేవించువారును భాగవతోత్తములు. 44

పురాణములకు వ్యాఖ్యానములను వ్రాయువారును, వాటిని విను వారును, పురాణములనుచెప్పెడివారియందు భక్తికలవారును భాగవతోత్తములు. 45

ఎల్లపుడు గోబ్రాహ్మణ సేవలనొనర్చువారును, తీర్థయాత్రల నొనరించు వారును భాగవతోత్తములు. 46

ఇతరుల అభివృద్ధినిగాంచి సంతసించువారును, ఎల్లపుడు హరినామస్మరణ చేయువారును, భాగవతోత్తములు. 47

భగవదర్చనకై తోటలను వేయుటయందాసక్తి కలవారును, చెరువులను సంరక్షించు వారును, చెరువులను, బావులను త్రవ్వించువారును భాగవతోత్తములు. 48

పుష్కరిణులను త్రవ్వించువారును, దేవాలయముల నిర్మింప జేయు వారును, గాయత్రిని నిత్యము జపించువారును భాగవతోత్తములు. 49

విష్ణునామముల విని ఆమోదించువారును. సంతసించువారును, వినునపుడు శరీరమున పులకలు కలుగువారును భాగవతోత్త ములు. 50

తులసివనమును గాంచినంతనే నమస్కరించువారును, తులసి పుల్లను చెవిలో ధరించినవారును భాగవతోత్తములు. 51

తులసీదళమును వాసనచూచి సంతసించువారును. తులసి మృత్తికను ధరించు వారును భాగవతోత్తములు. 52

తమ వర్ణాశ్రమధర్మములయందాసక్తికలవారును. అతిథుల పూజించువారును, వేదార్థములను బోధించువారును భాగవతోత్తములు. 53

విదితాని చ శాస్త్రాణి పరార్థం ప్రవదన్తి యే ।
సర్వత్ర గుణభాజో యే తే వై భాగవతోత్తమాః ॥ 54

పానీయదాననిరతా హ్యన్నదానరతాశ్చ యే ।
ఏకాదశీవ్రతపరాః తే వై భాగవతోత్తమాః ॥ 55

గోదాననిరతా యే చ కన్యాదానరతాశ్చ యే ।
మదర్థం కర్మకర్తారః తే వై భాగవతోత్తమాః ॥ 56

మన్మానసాశ్చ మద్భక్తా యే మద్భజనలోలుపాః ।
మన్నామస్మరణాసక్తాః తే వై భాగవతోత్తమాః ॥ 57

బహునాత్ర కిముక్తేన? సజ్క్షేపాత్తే బ్రవీమ్యహమ్।
సద్గుణాయ ప్రవర్తన్తే తే వై భాగవతోత్తమాః ॥ 58

ఏతే భాగవతా విప్రాః కేచిదత్ర ప్రకీర్తితాః ।
మమాపి గదితుం శక్యా నాబ్దకోటిశతైరపి ॥ 59

రామానుజ! మహాభాగ! మద్భక్తానాఞ్చ లక్షణమ్ ।
మయి భక్తే త్వయి ప్రీత్యా హ్యుక్తం కిల మహామతే! ॥ 60

శ్రీ సూతః -
ఏవం వః కథితం విప్రాః శౌనకాద్యా! మహౌజసః ।
వృషాద్రౌ చ వియద్గఙ్గా తీర్థమాహాత్మ్యముత్తమమ్॥ 61

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే ఆకాశగఙ్గామాహాత్మ్య రామానుజవ్రతచర్యాదివర్ణనం నామ ఏకాదశోఽధ్యాయః.





తమకు తెలిసిన శాస్త్రములను పరుల కుపదేశించువారును, సకల సద్గుణోపేతులును భాగవతోత్తములు. 54

జలము నొసంగుటలో దీక్షబూనినవారును అన్నదానమున నాసక్తికలవారును, ఏకాదశీవ్రతమును పాటించువారును భాగవతోత్తములు 55

గోదానముల నాచరించుటలో శ్రద్ధగలవారును, కన్యాదానమున నాసక్తి కలవారును నాప్రీతికైకర్మలనాచరించువారును భాగవతోత్తములు. 56

నాయందే మనస్సుకలవారు, నాకు భక్తులైనవారును, నన్ను భజించుటయందాసక్తి కలవారు నా నామ జపమున శ్రద్ధకల వారు భాగవతోత్తములు 57

పెక్కుమాటలేల? నీకు సంక్షేపముగ తెలిపెదను. సద్గుణములు కలిగినవారే భాగవతోత్తములు. 58

రామానుజా! భాగవతోత్తముల లక్షణములను కొంచెముగా మాత్రమే తెలిపితిని. నే నైనను శతకోటి సంవత్సరములకైనను వారి లక్షణముల పూర్తిగా తెలుపజాలను.

పుణ్యశీల! బుద్ధిమంతుడా! రామానుజా నా భక్తుల లక్షణములను నీవు నా భక్తుడవను ప్రీతితోచెప్పితినని శ్రీనివాసుడు తెలిపెను. 60

**శ్రీసూతుడు -**
తేజశ్శాలురగు శౌనకాది మహామునులారా! వేంకటాచలమున గల ఆకాశగంగా తీర్థ మాహాత్మ్యమిట్లు చెప్పబడినదని సూతుడు శౌనకాదులకు తెలిపెను. 61

**ఇది శ్రీస్కాందపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున ఆకాశగంగా మాహాత్మ్యము, రామానుజుని వ్రతచర్యాదుల తెలుపు పదునొకండవ అధ్యాయము.**

# అథ ద్వాదశోఽధ్యాయః

## దానార్హ సత్పాత్ర నిర్ణయః

ఋషయః-

భగవన్! సూత! సర్వజ్ఞ వేదవేదాన్తకోవిద ।
దానాని కస్మై దేయాని దానకాలశ్చ కీదృశః ॥
కశ్చ తత్ప్రతిగృహ్ణీయాత్ సర్వం నో వక్తుమర్హసి ॥ 1

శ్రీ సూతః -

మహాపుణ్యప్రదే క్షేత్రే వేఙ్కటాఖ్యే ద్విజోత్తమాః ।
సర్వేషామేవ వర్ణానాం బ్రాహ్మణః పరమో గురుః ॥ 2

తస్మై దానాని దేయాని స తారయతి పణ్డితః ॥
బ్రాహ్మణః ప్రతిగృహ్ణీయాత్ వర్జయిత్వా త్వవర్ణకమ్॥ 3

### దానస్య అనర్హబ్రాహ్మణగణనా

షణ్డస్య పుత్రహీనస్య దమ్భాచారరతస్యచ ।
వేదవిద్వేషిణశ్చైవ ద్విజవిద్వేషిణస్తథా ॥ 4

స్వకర్మత్యాగినశ్చాపి దత్తం భవతి నిష్ఫలమ్ ।
పరదారరతస్యాపి పరద్రవ్యరతస్య చ ॥ 5

గాయకస్యాపి విప్రస్య దత్తం భవతి నిష్ఫలమ్ ।
అసూయావిష్టమనసః కృతఘ్నస్య చ మాయినః ॥ 7

జ్ఞానశూన్యస్య విప్రస్య దత్తం భవతి నిష్ఫలమ్ ।
నిత్యం యాచ్ఞాపరస్యాపి హింసకస్యాబలస్య చ॥ 8

నామవిక్రయిణశ్చైవ వేదవిక్రయిణస్తథా ।
స్మృతివిక్రయిణశ్చైవ ధర్మవిక్రయిణస్తథా ॥ 8





# పండ్రెండవ అధ్యాయము

## దానమొసంగ తగిన సత్పాత్రుల నిర్ణయించుట

మహర్షులు -

సర్వము నెఱింగినవాడా! వేదవేదాన్తముల పరిపూర్ణముగా తెలిపిన సూతా! దానము లెవరికీయవలెను? దాన మొనరింప తగిన కాలమెట్టిది? దానినెవరు ప్రతిగ్రహింతురో సర్వము మా కెఱింగింపుమని శౌనకాదులు సూతునడిగిరి. 1

శ్రీ సూతుడు

శౌనకాది మహర్షులారా! అన్ని వర్ణములలోను బ్రాహ్మణుడే ఉత్తముడగు ఆచార్యుడు. మహాపుణ్యమునొసంగు వేంకటా చలక్షేత్రమున 2

దానముల నాతనికే యొసంగవలెను. ఆతడే దాన మొసంగిన వారిని తరింపజేయును. జాతిభ్రష్టుని నుండి తప్ప తక్కినవారి నుండి బ్రాహ్మణుడు దానమును పరిగ్రహింప వచ్చును 3

### దానమే నివ్వదగని బ్రాహ్మణులను చెప్పుట

నపుంసకునకు బిడ్డలు లేనివానికి డాంభికాచారపరులకు, వేదములను ద్వేషించువానికి, బ్రాహ్మణులను ద్వేషించువానికి 4

తన వర్ణధర్మములను విడచినవానికి, చేసిన దానము నిష్ఫలము. ఇతరులభార్యల నాశించువానికి, ఇతరుల ద్రవ్యమును కోరువానికి 5

బ్రాహ్మణుడైన పాటగాని కిచ్చిన దానము నిష్ఫలము. అసూయచే నిండిన మనసు గలవానికి, చేసిన మేలు మరచువానికి, మాయలు చేయువానికి 6

అజ్ఞానుడగు బ్రాహ్మణున కొసంగిన దానము నిరర్థకము. యాచకునకు, ప్రాణులను హింసించువానికి, దుర్బలునకు 7

డబ్బు తీసుకొని భగవద్భజనను చేయువానికి, వేదమును చెప్పి డబ్బు తీసుకొని నేర్పినవానికి స్మృతులను చెప్పి డబ్బు తీసుకొనిన వానికి ధర్మముల నమ్ముకొనిన వానికి (ధనమున కాశించి ధర్మములను వారి కనుకూలముగా చెప్పువానికి)8

పరోపతా శీలస్య దత్తం భవతి నిష్ఫలమ్ ।
యే కేచిత్పాపనిరతా నిన్దితాః సుకృతైస్తథా ॥ 9

న తేభ్యః ప్రతిగృహ్ణీయాత్ న దేయం వాపి కిఞ్చన ।
సత్కర్మనిరతాయైవ శ్రోత్రియాయాऽహితాగ్నయే ॥ 10

వృత్తిహీనాయ వై దేయం దరిద్రాయ కుటుమ్బినే ।
దేవపూజాసు సక్తాయ పురాణకథకాయ చ ॥ 11

దేయం ప్రయత్నతో విప్రాః దరిద్రాయ విశేషతః ।
బహునా కిమిహోక్తేన శృణుధ్వం ద్విజసత్తమాః ॥ 12

సర్వేషాం బ్రాహ్మణానాఞ్చ ప్రదాతుం శక్యతే సదా ।
వన్ధ్యాభర్త్రే ప్రదత్తఞ్చేత్ రాసభో జాయతే నరః ॥ 13

## నమస్కారాయోగ్యపురుష గణనా

నాస్తికం భిన్నమర్యాదం పుత్రహీనం జడం ఖలమ్ ।
స్తేయినం కితవఞ్చైవ కదాచిన్నాభివాదయేత్ ॥ 14

పాషణ్డం పతితం వ్రాత్యం వేదవిక్రయిణం తథా ।
కృతఘ్నం పాపనిరతరం కదాచిన్నాభివాదయేత్ ॥ 15

తథా స్నానం ప్రకుర్వన్తం సమిత్పుష్పకరం తథా ।
ఉదపాత్రధరఞ్చైవ భుఞ్జన్తం నాభివాదయేత్ ॥ 16

వివాదశీలినం చణ్డం వమన్తం జనమధ్యగమ్ ।
భిక్షాన్నధారిణఞ్చైవ శయానం నాభివాదయేత్ ॥ 17

వన్ధ్యాఞ్చ పుష్పిణీం జారాం సూతికాం గర్భపాతినీమ్।
వ్రతఘ్నీఞ్చ తథా చణ్డీ కదాచిన్నాభివాదయేత్ ॥ 18





ఇతరులను పీడించువానికి, ఇచ్చిన దానము నిష్ఫలము. పాపశీలుర నుండియు పుణ్యకర్మల విడచిన వారినుండి 9

దానమును తీసుకొనరాదు. వారికి దానము నీయరాదు. సత్కర్మలయందాసక్తి గలవానికి, వేదవిహితాచారముల నొనర్చు వానికి, నిత్యాగ్నిహోత్రునకు 10

జీవనోపాధి లేనివానికి, దరిద్రునకు బహుసంతానవంతునకు, దేవపూజలయం దాసక్తి కలవానికి పురాణముల చెప్పువానికి 11

సర్వప్రయత్నములచే దరిద్రునకు దానము నిడుటయే శ్రేయస్కరమైనది. శౌనకాదులారా! వేయి మాటలేల? వినుడు. 12

బ్రాహ్మణుల కందరకు దాన మొసంగవచ్చును. కాని గొడ్రాలి భర్తకు దానమొసంగిన అతడు గాడిదయై జనించును. 13

### నమస్కరించ దగని పురుషులను పేర్కొనుట

దేవుడు, వేదములు లేవని వాదించువానికి, కులమర్యాద నెఱుంగనివానికి, పుత్రులు లేనివానికి, మూర్ఖునకు, దుష్టునకు, దొంగతనము చేయువానికి, జూదగానికి ఎన్నడును నమస్కరించ రాదు. 14

పాషండునకు, వర్ణాశ్రమ ధర్మముల వీడినవానికి, సంస్కారము లేనివారికి వేదముల నమ్ముకొనువానికి, చేసిన మేలు మరచిన వానికి, పాపములయం దాసక్తి కలవారికి నమస్కరింపరాదు. 15

స్నానమాచరించుచున్నవానికి, సమిధలు పువ్వులు చేతిలో ధరించినవానికి, చేతిలో నీటిపాత్రను ధరించినవానికి, భుజించు చున్నవానికి నమస్కరింపరాదు. 16

జగడ మొనరించువానికి, మిక్కిలి కోపిష్ఠికి, వాంతిచేసుకొనుచున్న వానికి, జనులమధ్యలోనున్నవానికి, భిక్షాటనమొనరించిన యన్నముచేతిలోనున్నవానికి పండుకొనియున్నవానికిని నమస్కరింపరాదు. 17

గొడ్రాలునకు, రజస్వలయైనదానికి, వేశ్యావృత్తిలోనున్నదానికి, పురిటిలోనున్నదానికి ప్రయత్నపూర్వకముగా గర్భమును పోగొట్టుకొనినదానికి, వ్రతమునుచెరిచినదానికి, మిక్కిలి కోపము కలదానికిని యెప్పుడును నమస్కరింపరాదు. 18

సభాయాం యజ్ఞశాలాయాం దేవతాయతనేష్వపి ।
ప్రత్యేకం తు నమస్కారో హన్తి పుణ్యం పురాతనమ్॥ 19

శ్రాద్ధవ్రతే నియుక్తఇ్చ దేవతాభ్యర్చకం తథా ।
యజ్ఞఇ్చ తర్పణఇ్చైవ కుర్వన్తం నాభివాదయేత్॥ 20

కుర్వతే వన్దనం యస్తు న కుర్యాత్ప్రతివన్దనమ్ ।
నాభివాద్యః స విజ్ఞేయో యథా శూద్రస్తథైవ చ ॥ 21

తస్మాత్సర్వేషు కాలేషు బుద్ధిమాన్ బ్రాహ్మణోత్తమః।
వన్ధ్యాపతిం ద్విజం కౄరం కదాచిన్నాభివాదయేత్ ॥ 22

## ఆకాశగంగా మాహాత్మ్యమ్

శ్రీ సూతః -

అత్రేతిహాసం వక్ష్యామి పుణ్యశీలస్య ధీమతః ।
సనత్కుమారమునయే నారదేన ప్రభాషితమ్ ।
తద్వక్ష్యామి మునిశ్రేష్ఠాః శృణుధ్వం సుసమాహితాః ॥ 23

పురా గోదావరీతీరే సర్వధర్మపరాయణః ।
పుణ్యశీలో ద్విజవరః సత్యవాదీ జితేన్ద్రియః ॥ 24

దయావాన్ సర్వభూతేషు దేవాగ్నిద్విజపూజకః ।
కర్మణా జన్మశుద్ధశ్చ మాతాపితృహితే రతః ॥ 25

గురుభక్తిః సదాక్షిణ్యో బ్రహ్మణ్యః సాధుసమ్మతః ।
ఏతాదృశగుణైర్యుక్తః పుణ్యశీలస్య ధీమతః ॥ 26

గృహం సమ్ప్రాప్తవాన్ విప్రో వేదవేదాఙ్గపారగః ।
ప్రార్థితః పుణ్యశీలేన పితృశ్రాద్ధేఽతివేగతః ॥ 27

తం విప్రం శ్రోత్రియం శాన్తం పితృశ్రాద్ధే నియోజ్య వై।
శ్రాద్ధం చకార ధర్మాత్మా ప్రత్యాబ్దికమనుత్తమమ్ ॥ 28





సభయందున, యజ్ఞశాలయందును, దేవతాగృహముల యందును ప్రత్యేకముగా నొకరికే నమస్కరించిన పూర్వపుణ్య మంతయు నశించును. 19

శ్రాద్ధ మొనర్చినవానికి, దేవతారాధననొనర్చుచున్నవానికి, యజ్ఞ మొనర్చువానికి, తర్పణమును విడచుచున్నవానికి నమస్కరింప రాదు. 20

ఎవరైన నమస్కరించిన మరల నమస్కరింపని వారికి శూద్రునకు వలెనెన్నడు నమస్కరింపరాదు. 21

కావున నెల్లపుడును బుద్ధిమంతుడగు బ్రాహ్మణుడు గొడ్రాలు భర్తకును దుర్మార్గుడగు బ్రాహ్మణునకును ఎన్నడును నమస్కరింపరాదు. 22

## ఆకాశగంగా మాహాత్మ్యమ్

శ్రీ సూతుడు -

సనత్కుమారునకు నారదుడు తెలిపిన బుద్ధిమంతుడగు పుణ్యశీలుని చరితమును మీకు తెలిపెదను. శౌనకాది మునిపుంగవులారా! సావధానముగా వినుడని సూతుడు మరల చెప్పుట కారంభించెను. 23

పూర్వము గోదావరీ తీరమున సర్వధర్మముల నాచరించుటయం దాసక్తి కలవాడై నిజమునే పలుకువాడై ఇంద్రియములను జయించి 24

అన్ని ప్రాణులయందు దయకలిగి దేవ అగ్ని బ్రాహ్మణ పూజల నొనరించుచు కర్మచేతను, జన్మముచేత పరిశుద్ధమైనవాడై తల్లిదండ్రులకు మేలుచేయుటయందే యాసక్తి కలిగి 25

గురుభక్తి కలిగి దయాస్వభావుడై బ్రహ్మనుగూర్చి ధ్యానించువాడై, సజ్జనులచే నాదరింపబడువాడై బ్రాహ్మణశ్రేష్ఠుడగు పుణ్యశీలుడు కలడు. ఇట్టి సద్గుణ సంపన్నుడగు పుణ్యశీలుని 26

గృహమునకు వేదవేదాఙ్గముల చక్కగా నధ్యయన మొనరించిన బ్రాహ్మణుడు చనుదెంచెను. ఆతడు పుణ్యశీలునిచే పితృ శాద్ధమున భోక్తగా నుండుమని ప్రార్థింపబడి యందుల కంగీకరించెను. 27

పుణ్యశీలుడును శ్రోత్రియుడగు నా బ్రాహ్మణుని పితృశ్రాద్ధమున భోక్తగా నుంచి ఆ ధర్మాత్ముడు గొప్పదగు శ్రాద్ధము నాచరించెను. 28

## పుణ్యశీలస్య వన్ధ్యాపతినిమన్త్రణేన గర్ధభముఖత్వప్రాప్తిః

తతః కాలాన్తరే తస్య పుణ్యశీలస్య చాననే ।
వైరూప్యం ప్రాప్తమత్యుగ్రం రాసభాననవత్తదా ॥ 29

తతః ఖిన్నమనా భూత్వా పుణ్యశీలోఽతిధార్మికః ।
నిఃశ్వస్య బహుధా ఖిన్నః ప్రపేదేఽగస్త్యయోగినః ॥ 30

సువర్ణముఖరీతీరే ఋషిసఙ్ఘ నిషేవితే ।
ఆశ్రమం పరమం దివ్యం సర్వకామఫలప్రదమ్ ॥ 31

తత్రాఽఽశ్రమే మునివరైః సేవ్యమానమహర్నిశమ్ ।
దృష్ట్వాఽగస్త్యం మహాత్మానం సర్వలోకహితైషిణమ్॥
ప్రణామమకరోత్తస్మై గార్దభాస్యోఽతిదుఃఖితః ॥ 32

పుణ్యశీలః :-
తపోనిధే నమస్తుభ్యం అగస్త్య మునిసేవిత ।
కుత్సితాస్యం మహాపాపం రక్ష రక్ష దయానిధే ॥ 33

కేన దోషేణ మే చాత్ర ముఖస్యాసీద్విరూపతా ।
మయి ప్రీత్యా మహాభాగ వదస్వ! మునిసత్తమ ॥ 34

ఆగస్త్యః
విప్రవర్య! మహాభాగ! పుణ్యశీల మహామతే ।
ఆననస్య విరూపం వై శృణు నాన్యమనా ద్విజ ॥ 35

## వన్ధ్యాపతేః శ్రాద్ధనిమన్త్రణానర్హత్వ ప్రశంసా

కఞ్చిద్విప్రం గుణనిధిం వేదవేదాఙ్గపారగమ్ ।
శ్రోత్రియం పుత్రరహితం శ్రాద్ధే త్వం వినియుక్తవాన్ ॥ 36





## గొడ్రాలు భర్తను శ్రాద్ధమున భోక్తగా నుంచుటచే పుణ్యశీలునకు గాడిద ముఖము వచ్చుట

కొంతకాలము గడచిన తరువాత పుణ్యశీలుని ముఖమున గాడిద ముఖమువలె యసహ్యమగు రూపము పొడసూపెను. 29

దానివలన పుణ్యశీలుడు నిట్టూర్చి పలువిధముల మనస్సున దుఃఖించుచు, అగస్త్యమహర్షి ఆశ్రమమున కేగెను. 30

మునిగణములచే సేవింపబడుచున్న సువర్ణముఖరీ తీరముగల సకలకోరికల నొసంగు దివ్యమగు నాయాశ్రమమున 31

మునిపుంగవులచే నెల్ల వేళలయందు సేవింపబడుచు సకలలోక కల్యాణము నాశించు మహాత్ముడగు నగస్త్యుని గాంచి గాడిద ముఖముగల నా బ్రాహ్మణుడు మిక్కిలి దుఃఖించుచున్నవాడై నమస్కరించెను. 32

పుణ్యశీలుడు -
మరియు "తపశ్శాలీ! మునిగణ సంపూజితా! అగస్త్యా! దయానిధే! జుగుప్సాకరమగు గార్దభముఖము కలిగి పాపాత్ముడనైయున్న నన్ను రక్షింపుము. 33

ఏదోషమువలన నా ముఖమునకీ కుత్సితరూపము సిద్ధించెనో నాయందు దయయుంచి తెలుపుమ"ని ప్రార్థించెను. 34

అగస్త్యుడు
బ్రాహ్మణశ్రేష్ఠా! పరమపూజ్యా! బుద్ధిశాలీ! పుణ్యశీలా! నీ ముఖమీరూపమున నుండుటకు కారణము తెలిపెదను. సావధానముగా వినుము. 35

## గొడ్రాలు భర్తను శ్రాద్ధమున భోక్తగా నుంచరాదని తెలుపుట

గుణశాలియు, వేదవేదాఙ్గముల నాసాంతమధ్యయనమొనరించిన వాడయ్యును సంతానములేని శ్రోత్రియుని నీవు శ్రాద్ధమున భోక్తగా నుంచితివి. 36

తేన దోషేణ మహతా ముఖే తవ విరూపతా ।
యే లోకే హవ్య వ్యాదౌ వన్ధ్యాయాః స్వామినం ద్విజమ్॥ 37

నియోజయన్తి తే యాన్తి ముఖే గర్దభరూపతామ్ ।
శుభకర్మణి వా విప్ర ! పైతృకే వాపి కర్మణి ॥ 38

వన్ధ్యాపతిం మహాపాపం కదాచిన్న నిమన్త్రయేత్ ।
వన్ధ్యాపతిం మహాక్రూరం వృషలీపతిమేవ వా ॥ 39

శ్రేయస్కామీ హి విప్రేన్ద్ర శ్రాద్ధే తు న నిమన్త్రయేత్।
వేదశాస్త్రాదియుక్తోఽపి కులీనః కర్మఠోఽపి వా॥ 40

వన్ధ్యాభర్తా ద్విజశ్రేష్ఠ! శ్రాద్ధేత్యాజ్యః కథఞ్చన ।
జ్యోతిష్టోమాదియజ్ఞేషు వ్రతేషు చ తపస్సు చ ॥ 41

సమర్థోఽపి ద్విజశ్రేష్ఠః శ్రాద్ధే వన్ధ్యాపతిం త్యజేత్ ।
అలభ్యే తు ద్విజే పాత్రే తన్తుమాత్రోపజీవినమ్ ॥ 42

పుత్రవన్తం సదాచారం శ్రాద్ధార్థన్తు నిమన్త్రయేత్ ।
తదభావే ద్విజశ్రేష్ఠ పుత్రం వాఽనుజమేవ వా ॥ 43

ఆత్మానం వా నియుఞ్జీత శ్రాద్ధే వన్ధ్యాపతిం త్యజేత్ ।
పుణ్యశీల! మహాభాగ! చోద్ధృత్య భుజముచ్యతే ॥ 44

సర్వథా పుత్రహీనన్తు శ్రాద్ధార్థం న నియోజయేత్ ।
వన్ధ్యాపతిం ద్విజం యస్తు శ్రాద్ధకర్తా నియోక్ష్యతి ।
తచ్ఛ్రాద్ధమాసురం జ్ఞేయం కర్తా చ నరకం వ్రజేత్॥ 45

### ఆకాశగంగాస్నానేన పుణ్యశీలస్య తద్వికృతినివృత్తిః

బహు నాత్ర కిముక్తేన తద్దోషవినివృత్తయే ।
ఉపాయం తే ప్రవక్ష్యామి స్వర్ణముఖ్యాస్తటే శుభే ॥ 46





ఆ గొప్ప దోషముచే నీకు ముఖమున గార్దభ రూపము కలిగినది. లోకములో నెవరైనను దేవపితృకార్యములలో గొడ్రాలు భర్తను 37

భోక్తగానుంచిన వారిముఖమున గాడిదరూపము కలుగును. శుభకర్మలలోగాని పితృకర్మలలోగాని 38

గొడ్రాలు భర్తను నియోగించరాదు. గొడ్రాలు భర్తనుగాని, క్రూరుడగు శూద్ర స్త్రీ భర్తనుగాని (శూద్రస్త్రీతో సంపర్కముగల బ్రాహ్మణుని) 39

శ్రేయస్సును కోరు బ్రాహ్మణోత్తముడు శ్రాద్ధమున నియోగించరాదు. వేదశాస్త్రపారంగతుడైనను మంచికులమున పుట్టినవాడైనను నిత్యకర్మల నాచరించువాడైనను 40

గొడ్రాలు భర్త బ్రాహ్మణశ్రేష్ఠుడైనను శ్రాద్ధమున విడువతగినవాడే, జ్యోతిష్టోమాది యజ్ఞములలోను వ్రతములలోను తపస్సునకు 41

సమర్థుడైనను గొడ్రాలు భర్తను విడువలెను. తగిన బ్రాహ్మణుడు లభింపకున్న యజ్ఞోపవీతముచే మాత్రము బ్రాహ్మణుడనని చెప్పుకొని జీవించుచు 42

పుత్రులు కలవాడై, సదాచారవంతుడగు వానిని నియోగించవచ్చును. ఆతడును లభింపకున్న పుత్రునిగాని సోదరునిగాని 43

తననేకాని నియోగించవచ్చును గాని గొడ్రాలు భర్తను మాత్రము నియోగించరాదు. ఇది చేయెత్తి చెప్పబడుచున్నది. (ప్రమాణ పూర్వకముగా చెప్పబడుచున్నది)44

సంతానములేని స్త్రీ భర్తను శ్రాద్ధమున నియోగించిన నాశ్రాద్ధము రాక్షసశ్రాద్ధమే యగును. శ్రాద్ధ మొనరించినవాడు నరకమును పొందును. 45

### ఆకాశ గంగాస్నానముచే పుణ్యశీలునకు గార్దభ ముఖము పోవుట

పలు విధముల భాషణలేల? ఆ దోషము పోవుటకై ఉపాయము తెలిపెదను. వినుము. పవిత్ర స్వర్ణముఖీ నదీతీరమున 46

వర్తతే దేవసఙ్ఘైశ్చ సేవితో వేఙ్కటాచలః ।
మేరుపుత్రో మహాపుణ్యః సర్వకామఫలప్రదః ॥ 47

తస్మిన్ వేఙ్కటశైలేన్ద్రే సురాసురనమస్కృతే ।
వియద్గఙ్గేతి నామ్నా వై తీర్థమస్తి మహత్తరమ్ ॥ 48

సర్వపాపప్రశమనం ఆయురారోగ్యవర్ధనమ్ ।
త్వం గత్వా వేఙ్కటం శైలం స్వామిపుష్కరిణీజలే ॥ 49

స్నాత్వా సఙ్కల్పపూర్వన్తు గఙ్గాతీర్థమనన్తరమ్ ।
గత్వా తీర్థవిధానేన స్నానం కురు మహామతే ॥ 50

స్నానమాత్రాత్తత స్సద్యో ముఖస్యాస్య మహామతే! ।
వైరూప్యం తత్క్షణాదేవ నశ్యత్యేవ న సంశయః ॥ 51

శ్రీ సూతః
ఏవముక్తః పుణ్యశీలో హ్యగస్త్యేన మహాత్మనా ।
తం ప్రణమ్య మహాత్మానం వేఙ్కటాద్రిం తతో యయౌ॥ 52

శ్రీ సూతుడు
తత్ర గత్వా మహాభాగః స్వామిపుష్కరిణీజలే ।
స్నాత్వా నియమపూర్వన్తు వియద్గఙ్గాసమీపగః ॥ 53

తత్ర స్నానేన ధర్మాత్మా కామవక్త్రోపమం ముఖమ్ ।
ప్రాప్తవాన్ పుణ్యశీలస్తు అహో తీర్థస్య వైభవమ్ ॥ 54

ఏవం వః కథితం విప్రాః నారదేన ప్రభాషితమ్ ।
సనత్కుమారమునయే శౌనకాద్యా మహౌజసః ॥ 55

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
ఆకాశగఙ్గామాహాత్మ్యవర్ణనం నామ ద్వాదశోఽధ్యాయః.





దేవతా సమూహములచే సేవింపబడుచు కోరిన కోరికల నొసంగు మేరుపుత్రుడగు పవిత్ర వేంకటాచలము గలదు. 47

దేవరాక్షసులచే నమస్కరింపబడు నా వేంకటాచలమున ఆకాశగంగయను తీర్థరాజము కలదు. 48

అది సర్వపాపములను పోగొట్టును. ఆయురారోగ్యములను వృద్ధిపొందించును. నీవా వేంకటాచలమునకేగి స్వామి పుష్కరిణిలో 49

సంకల్పమును చెప్పుకొని స్నాన మాచరించి ఆకాశగంగకేగి యథాశాస్త్రముగా స్నాన మాచరింపుము. 50

స్నానము చేసినంతనే నీ ముఖమున కీ భయంకర రూపము నశించును. సందియములేదు. 51

శ్రీ సూతుడు
ఇట్లగస్త్యుడు తెలుపగా నా మహాత్మునకు నమస్కరించి వేంకటాచలమునకు జని 52

స్వామిపుష్కరిణిలో నియమముతో స్నానమాచరించి ఆకాశగంగను సమీపించి 53

అందు స్నానమాచరించి మన్మథునివలె నందమగు ముఖమును పొందెను. 54
తీర్థవైభవమెంత యద్భుతమైనది 54

శౌనకాది మహర్షులారా! సనత్కుమారునకు నారదుడు తెలిపిన చరిత్రను నేను మీకు తెలిపితిని. 55

ఇది శ్రీ స్కాందపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున ఆకాశగంగా
మాహాత్మ్యవర్ణనమను పంద్రెండవ అధ్యాయము.

# అథ త్రయోదశోఽధ్యాయః

## చక్రతీర్థమాహాత్మ్యమ్

శ్రీ సూతః -
అథాఽహం సమ్ప్రవక్ష్యామి ద్విజేన్ద్రాస్సత్యవాదినః।
చక్రతీర్థస్య మాహాత్మ్యం సర్వపాపప్రణాశనమ్ ॥ 1

యే శృణ్వన్తి మహాపుణ్యం చక్రతీర్థస్య వైభవమ్ ।
తే యాన్తి విష్ణుభవనం పునరావృత్తివర్జితమ్ ॥ 2

అన్నదానే చ విముఖా జలదానే తథైవ చ ।
గోదానవిముఖా యే చ శుద్ధాస్తేఽత్ర నిమజ్జనాత్ ।
తస్మాత్పుణ్యతమం తీర్థం చక్రతీర్థమనుత్తమమ్ ॥ 3

## పద్మనాభాఖ్య ద్విజకృతతపస్తుష్ట భగవదావిర్భావః

శ్రీ సూతః
పురా శ్రీవత్సగోత్రీయః పద్మనాభో జితేన్ద్రియః ।
చక్రపుష్కరిణీతీరే సోఽ తప్యత మహత్తపః ॥ 4

దయాయుక్తో నిరాహారః సత్యవాదీ జితేన్ద్రియః ।
ఆత్మవత్సర్వభూతాని పశ్యన్ విషయనిస్పృహః ॥ 5

సర్వభూతహితో దాన్తః సర్వద్వన్ద్వవివర్జితః ।
వర్షాణి కతిచిత్సోఽయం జీర్ణపర్ణాశనోఽభవత్ ॥ 6

కఞ్చిత్కాలం జలాహారో వాయుభక్షః కియత్సమాః ।
ఏవం ద్వాదశవర్షాణి పద్మనాభో మహామునిః ॥ 7





# పదమూడవ అధ్యాయము

## చక్రతీర్థ మాహాత్మ్యము

శ్రీ సూతుడు -
సత్యశీలురగు శౌనకాది మహామునులారా! సకల పాపపరిహార మగు చక్రతీర్థ మాహాత్మ్యమును తెలిపెదను వినుడు. 1

మహాపవిత్రమగు ఈ చక్రతీర్థవైభవమును వినినవారు మరల సంసారమున జన్మింపని మోక్షసామ్రాజ్యమును పొందగలరు. 2

అన్నదానమును చేయుటకిష్టపడనివారైనను, జలదాన మొనరింపని వారైనను గోదాన మొనరించు ప్రీతిలేనివారైనను ఇచ్చట మునుగుటచే పవిత్రులగుదురు. కావున చక్రతీర్థము మిక్కిలి పుణ్యప్రదమును శ్రేష్ఠమైనదియునై యున్నది. 3

## పద్మనాభుడను బ్రాహ్మణుని తపమునకు సంతసించి భగవంతుడు ప్రత్యక్షమగుట

శ్రీ సూతుడు
శ్రీవత్స గోత్రీయుడును, ఇంద్రియముల జయించినవాడును, పద్మనాభుడను బ్రాహ్మణుడు చక్రపుష్కరిణీ తీరమున 4

దయకలవాడై, ఆహారమును భుజింపక సత్యమునే పలుకుచు, ఇంద్రియములను జయించి సకల ప్రాణుల సుఖదుఃఖములను తనవిగనే భావించుచు, విషయములయందాసక్తినివీడి 5

ప్రాణుల హితమును కోరువాడై, అంతరింద్రియ నిగ్రహము కలిగి శీతోష్ణాది ద్వంద్వములవీడి కొన్ని వత్సరములు యెండుటాకులను భుజించియు 6

కొన్ని సంవత్సరములు నీటిని మాత్రము త్రాగియు, కొన్ని సంవత్సరములు వాయువునే భుజించి నిట్లు పండ్రెండు సంవత్సరములు 7

అతప్యత తపో ఘోరం దేవైరపి సుదుష్కరమ్ ।
అథ తత్తపసా తుష్టో భగవాన్ కమలాపతిః ॥ 8

ప్రత్యక్షతామగాత్తస్య శఙ్ఖచక్రగదాధరః ।
వికచామ్బుజపత్రాక్షః సూర్యకోటిసమప్రభః ॥ 9

ఉన్మీల్య చక్షుషీ తత్ర దృష్టవాన్ వేఙ్కటేశ్వరమ్ ।
శఙ్ఖచక్రధరం శాన్తం శ్రీనివాసం కృపానిధిమ్ ।
దృష్ట్వా దేవం మహాత్మానం స్తోతుం సముపచక్రమే ॥ 10

## పద్మనాభాఖ్యద్విజకృత శ్రీనివాసస్తుతిః

నమో దేవాధిదేవాయ వేఙ్కటేశాయ శార్ఙ్గిణే ।
నారాయణాద్రివాసాయ శ్రీనివాసాయ తే నమః ॥ 11

నమకల్మషనాశాయ వాసుదేవాయ విష్ణవే ।
శేషాచలనివాసాయ శ్రీనివాసాయ తే నమః ॥ 12

నమః స్త్రైలోక్యనాథాయ విశ్వరూపాయ సాక్షిణే ।
శివబ్రహ్మాదివన్ద్యాయ శ్రీనివాసాయ తే నమః ॥ 13

నమ కమలనేత్రాయ క్షీరాబ్ధిశయనాయ తే ।
దుష్టరాక్షససంహర్త్రే శ్రీనివాసాయ తే నమః ॥ 14

భక్తప్రియాయ దేవాయ దేవానాం పతయే నమః ।
ప్రణతార్తివినాశాయ శ్రీనివాసాయ తే నమః ॥ 15

యోగినాం పతయే నిత్యం వేదవేద్యాయ విష్ణవే ।
భక్తానాం పాపసంహర్త్రే శ్రీనివాసాయ తే నమః ॥ 16

ఏవం స్తుతో మహాభాగః శ్రీనివాసో జగన్మయః ।
పద్మనాభాఖ్యఋషిణా చక్రతీర్థనివాసినా ।
సన్తోషం పరమం ప్రాప్య వేఙ్కటేశో దయానిధిః ॥ 17





దేవతలకైనను శక్యముకాని ఘోరతపము నాచరించెను. ఆ తపమునకు శ్రీమన్నారాయణుడు సంతసించి 8

శంఖచక్రధారియై వికసించిన తామర రేకులవంటి నేత్రములు కలిగి కోటిసూర్య సమానకాంతియుతుడై ప్రత్యక్షమాయెను. పద్మనాభుడు కనులు తెరచి వేంకటాచలపతిని గాంచెను. 9

శంఖచక్రధారియు, శాంతగుణోపేతుడును, దయాసముద్రుడగు శ్రీనివాసుని సందర్శించి 10

## పద్మనాభుడు శ్రీనివాసుని స్తుతించుట

దేవతలకు ప్రభువును శార్ఙ్గమును ధరించిన వేంకటాచలపతికి నమస్కారము. నారాయణాద్రియందు నివసించు శ్రీనివాసునకు నమస్కారములు. 11

పాపముల పరిహరించువాడును, సర్వవ్యాపియు శేషాద్రివాసు డును నగు శ్రీనివాసునకు నమస్కారము. 12

ముల్లోకములకును నాథుడును, విశ్వరూపములో సాక్షీభూత ముగా నున్నవాడును. శివుడు, బ్రహ్మ మొదలైనవారిచే నమస్క రింపబడువాడును అగు శ్రీనివాసా! నీకు నమస్కారములు. 13

తామరపద్మములవంటి నేత్రములు కలవాడును. పాలసముద్రమున పవళించి యుండువాడును. దుష్టరాక్షసులను సంహరించు శ్రీనివాసుడవగు నీకు నమస్కారము. 14

భక్తులకు ప్రియమైనవాడును, దేవతలప్రభువును నమస్కరించిన వారి బాధలను పోగొట్టువాడునగు శ్రీనివాసుడవగు నీకు నమస్కారము. 15

యోగీంద్రులకును ప్రభువైనవాడును వేదములచే తెలియదగిన వాడు, సర్వవ్యాపియు, భక్తుల పాపములను పారద్రోలు శ్రీనివాసునకు నమస్కారము 16

అనియిట్లు సర్వలోక వ్యాపకుడును, దయాసముద్రుడగు శ్రీనివాసుడు చక్రతీర్థమున నివసించు పద్మనాభ మునీంద్రునిచే స్తుతింపబడి మిక్కిలి సంతసించెను. 17

పద్మనాభం ద్విజవరం శాన్తం ధర్మపరాయణమ్ ।
సుధాధారోపమం వాక్యం అబ్రవీత్ పురుషోత్తమః ॥ 18

శ్రీభగవాన్
ద్విజవర్య! మహాభాగ! మత్పాదకమలార్చక! ।
చక్రతీర్థస్య తీరే త్వం ఆకల్పం పూజయన్ వస ॥ 19

ఇత్యుక్త్వా భగవాన్విష్ణుః తత్రైవాన్తరధీయత ।
అన్తర్ధానం గతే దేవే శ్రీనివాసే జగద్గురౌ ॥ 20

చక్రతీర్థస్య తీరే తు వాసం చక్రే మహామతిః ।
తతః కాలాన్తరే కశ్చిత్ రాక్షసో భీమదర్శనః ॥ 21

మునిం తం పద్మనాభాఖ్యం నారాయణపరాయణమ్।
ఆయయౌ భక్షితుం క్రూరః క్షుధయా పరిపీడితః ॥ 22

బ్రాహ్మణం తరసా సోఽయం రాక్షసో జగృహే తదా।
గృహీతస్తరసా తేన విప్రో వేదాఙ్గపారగః ॥ 23

ప్రచుక్రోశ దయామ్భోధిం ఆపన్నానాం పరాయణమ్।
నారాయణం చక్రపాణిం రక్ష రక్షే తి వై ముహుః ॥ 24

వేఙ్కటేశదయాసిన్ధో! శరణాగతపాలక ।
త్రాహి మాం పురుషవ్యాఘ్ర! రక్షోవశముపాగతమ్॥ 25

లక్ష్మీకాన్త! హరే! విష్ణో! వైకుణ్ఠ! గరుడధ్వజ! ।
మాం రక్ష రక్షసాఽఽక్రాన్తం గ్రాహాక్రాన్తం గజం యథా॥ 26

దామోదర! జగన్నాథ! హిరణ్యాసురమర్దన ।
ప్రహ్లాదమివ మాం రక్ష రాక్షేసేనాతిపీడితమ్ ॥ 27





బ్రాహ్మణశ్రేష్ఠుడును, శాంతగుణము కలవాడును, ధర్మమునందాసక్తి కలవాడునగు పద్మనాభునితో అమృత ప్రవాహమువలె మధురమగు వాక్యము నిట్లు పలికెను. 18

**శ్రీ భగవంతుడు**

పుణ్యాత్మా! నా పాదపద్మములనర్చించు బ్రాహ్మణశ్రేష్ఠా! కల్పాంతము వరకును నన్ను పూజించుచు నీవీచక్రతీర్థ తీరముననే నివసింపుము. 19

అని పలికి విష్ణువంతర్ధానమునందెను. శ్రీనివాసుడట్లు అంతర్హితుడు కాగా 20

పద్మనాభుడు చక్రతీర్థ తీరముననే వసించియుండెను. అంత కొంత కాలమునకు చూచుటకు మిక్కిలి భయంకరుడైన రాక్షసుడు ఆకలిబాధ కోర్వజాలక 21

నారాయణ ధ్యానాసక్తుడగు పద్మనాభుని కబళింపనేతెంచి 22

వేగముగా పద్మనాభుని పట్టుకొనెను. వేదాంగముల చక్కగా నధ్యయన మొనరించు పద్మనాభుడట్లు రాక్షసునికి చేజిక్కి 23

దయాసముద్రుడును, ఆపదలోనుండువారిని రక్షించుటలో నాసక్తిగల చక్రపాణి యగు శ్రీమన్నారాయణుని "రక్షింపుము, రక్షింపుమని"మరల పిలచెను. 24

వేంకటేశా! కరుణానిధే! శరణాగత పరిపాలకా! పురుషశ్రేష్ఠా! రాక్షసుని చేతిలో జిక్కిన నన్ను రక్షింపుము. 25

శ్రియఃపతే! విష్ణో! వైకుంఠవాసా! గరుడుడు ధ్వజముగా గలవాడా! మొసలిచే పట్టుకొనబడిన గజేంద్రుని కాపాడినట్లు రాక్షసునికి చేజిక్కిన నన్ను కాపాడుము

దామోదరా! జగన్నాథా! హిరణ్యాసుర సంహారకా! రాక్షసునిచే పీడింపబడు నన్ను ప్రహ్లాదుని కాచినట్లు కాపాడుము. 27

## పద్మనాభహననోద్యుక్తాసురవధాయ భగవత్కృత చక్రప్రేషణమ్

ఇత్యేవం స్తువతస్తస్య పద్మనాభస్య హే ద్విజాః ।
స్వభక్తస్య భయం జ్ఞాత్వా చక్రపాణిర్దయానిధిః ॥ 28

స్వచక్రం ప్రేషయామాస భక్తరక్షణకారణాత్ ।
ప్రేరితం విష్ణుచక్రం తత్ విష్ణునా ప్రభవిష్ణునా ॥ 29

ఆజగామాథ వేగేన చక్రపుష్కరిణీతటమ్ ।
అనన్తాదిత్యసఙ్కాశం అనన్తాగ్నిసమప్రభమ్ ॥ 30

మహాజ్వాలం మహానాదం మహాసురవిమర్దనమ్ ।
దృష్ట్వా సుదర్శనం విష్ణోః రాక్షసోఽథ ప్రదుద్రువే ॥ 31

## భగవత్ప్రేషిత చక్రకృతాసురవధః

ద్రవమాణస్య తస్యాశు రాక్షసస్య సుదర్శనమ్ ।
శిరశ్చకర్త సహసా జ్వాలామాలాదురాసదమ్ ॥ 32

తతో విప్రవరో దృష్ట్వా రాక్షసం పతితం భువి ।
ముదా పరమయా యుక్తః తుష్టావ చ సుదర్శనమ్॥ 33

పద్మనాభః -

విష్ణుచక్ర! నమస్తేఽస్తు విశ్వరక్షణదీక్షిత ।
నారాయణకరామ్భోజ భూషణాయ నమోఽస్తు తే ॥ 34

యుద్ధేష్వసురసంహార కుశలాయ మహారవ ।
సుదర్శన! నమస్తుభ్యం భక్తానామార్తినాశన! ॥ 35

రక్ష మాం భయసంవిగ్నం సర్వస్మాదపి కల్మషాత్ ।
స్వామిన్! సుదర్శన! విభో! చక్రతీర్థే! సదాభవాన్ ॥ 36





## పద్మనాభుని చంపుటకై సిద్ధపడిన రాక్షసుని చంపుటకై భగవంతుడు చక్రమును పంపుట

అని ఇట్లు పద్మనాభుడు స్తుతింపగా తన భక్తుని భయమునెఱింగి కృపాసముద్రుడగు శ్రీమన్నారాయణుడు 28

తన భక్తుని కాపాడుటకై తన చక్రమును పంపించెను. సృష్టికర్త యగు విష్ణునిచే ప్రేరేపింపబడిన విష్ణుచక్రము 29

వేగముగా చక్రతీర్థమునకు చనుదెంచెను. అనేక సూర్యుల వలెను, పెక్కు అగ్నులవలెను కాంతికలిగెను. 30

గొప్ప మంటలుకలిగి పెద్ద ధ్వనికలిగి ఘోర రాక్షసుల ద్రుంచగలిగిన శ్రీమహావిష్ణు సుదర్శనమను చక్రమును గాంచి రాక్షసుడు పరుగెత్తసాగెను. 31

## భగవంతునిచే ప్రేరేపింపబడిన చక్రమువలన రాక్షసుడు చనిపోవుట

మంటల సముదాయముచే దరిజేరనశక్యమైనదై చక్రము, పరుగిడుచున్న రాక్షసుని శిరమును వెంటనే త్రుంచివేసెను. 32

అంతట పద్మనాభుడు రాక్షసుడు భూమిపై పడియుండుటను గాంచి మిక్కిలి సంతసించి చక్రము నిట్లు స్తుతించెను 33

పద్మనాభుడు -

విష్ణుని చేతియందలి చక్రాయుధమా! ప్రపంచ రక్షణమునందు దీక్ష గలవాడా! శ్రీమన్నారాయణుని పద్మమువంటి చేతికలంకార మైనవాడా! నీకు నమస్కారము. 34

యుద్ధములో రాక్షసులను త్రుంచుటలో నేర్పుగలవాడా! భయంకరముగ ధ్వనిచేయువాడా! భక్తుల బాధలను పరిహరించు వాడా! నీకు నమస్కారము. 35

స్వామీ! సుదర్శన మహారాజా! భయావిష్టుడనగు నన్ను పాపజాల మంతటి నుండియు రక్షింపుము. ప్రభూ! సర్వవ్యాపకా! సుదర్శనా! 36

సన్నిధేహి హితాయ త్వం జగతో ముక్తికాఙ్క్షిణః ।
బ్రాహ్మణేనైవముక్తం తత్ విష్ణుచక్రం మునీశ్వరా।
తం ప్రాహ పద్మనాభాఖ్యం ప్రీణయన్నివ సౌహృదాత్॥ 37

## ద్విజప్రార్థనయా చక్రకృతవరదానాదిః

సుదర్శనః
"పద్మనాభ మహాపుణ్యం చక్రతీర్థమనుత్తమమ్ ।
అస్మిన్ వసామి సతతం లోకానాం హితకామ్యయా ।
త్వత్పీడాం పరిచిన్త్యాఽహం రాక్షసేన దురాత్మనా ॥ 38

ప్రేరితో విష్ణునా విప్ర! త్వరయా సముపాగతః ।
త్వత్పీడకోఽపి నిహతో మయాఽయం రాక్షసాధమః॥ 39

మోచితస్త్వం భయాదస్మాత్ త్వం హి భక్తో హరే స్సదా।
చక్రతీర్థే మహాపుణ్యే సర్వపాపహరే ద్విజ ॥ 40

సతతం లోకరక్షార్థం సన్నిధానం కరోమి తే ।
అస్మిన్ మత్సన్నిధానాత్తే తథాఽన్యేషామపి ద్విజ ॥ 41

ఇతః పరం న పీడా స్యాత్ భూతరాక్షససమ్భవా ।
అస్మిన్మత్సన్నిధానాత్స్యాత్ చక్రతీర్థ మితి ప్రథా ॥ 42

స్నానం యేఽత్ర ప్రకుర్వన్తి చక్రతీర్థే విముక్తిదే ।
తేషాం పుత్రాశ్చ పౌత్రాశ్చ వంశజాః సర్వ ఏవ హి ॥ 43

విధూతపాపా యాస్యన్తి త ద్విష్ణోః పరమం పదమ్।
ఇత్యుక్త్వా విష్ణుచక్రం తత్ పద్మనాభస్య పశ్యతః ॥ 44

అన్యేషామపి విప్రాణాం పశ్యతాం సహసా ద్విజాః ।
చక్రపుష్కరిణీం తాం తు ప్రావిశత్ పాపనాశినీమ్ ॥ 45





ముక్తినిగోరు ప్రజల హితమునకై నీవు ఎల్లప్పుడును చక్రతీర్థమున విరాజిల్లు చుండుమ'ని ప్రార్థింపగా విష్ణుచక్ర మా బ్రాహ్మణుని స్నేహముతో సంతసింప జేయుచున్నదివలె నుండి యిట్లు పలికెను. 37

## బ్రాహ్మణుని ప్రార్థనచే చక్రము వరముల నొసంగుట

**సుదర్శనుడు**
పద్మనాభా! పరమ పవిత్రమును, మిక్కిలి గొప్పదగు ఈ చక్ర తీర్థమున లోకములకు మేలు నొనరింపగోరి వసించి యుందును. దుర్మార్గుడగు రాక్షసుడు నీకొనరించిన బాధను విచారించి 38

శ్రీమన్నారాయణునిచే ప్రేరేపింపబడి శీఘ్రముగా నేతెంచితిని. ఈ నీచుడును, నిన్ను నిందించినవాడునగు రాక్షసుడు నాచే, చంపబడెను. 39

నీకీభయము తొలిగినది. నీ వెల్లపుడు విష్ణుభక్తుడవు గదా! సకలపాప సంహారకమగు పుణ్యచక్రతీర్థమున 40

నెల్లవేళలను లోకరక్షణకై నీ సమీపముననే నివసింతును. ఇచ్చట నేను వసించి యుండుటంజేసి నీకు నితరులకును 41

ఇక పై భూతములవలన, రాక్షసులవలన భయముకలుగ జాలదు, నేనిచటంజేసి దీనికి చక్రతీర్థమను ప్రసిద్ధనామము సిద్ధించును. 42

మోక్షము నొసంగు చక్రతీర్థమున స్నానమాచరించినవారి కొడుకులు మనుమలు వారి వంశమువారందరును 43

పాపములు నశించి మోక్షసామ్రాజ్యము నలంకరింతురు." ఇట్లు పలికి పద్మనాభుడు చూచుచుండగా నా విష్ణుచక్రము 44

ఇతరులగు బ్రాహ్మణులందరును చూచుచుండగా పాపముల నశింపజేయు పుష్కరిణిలో ప్రవేశించెను, 45

చక్రతీర్థస్య మాహాత్మ్యం విప్రేన్ద్రాః పాపనాశనమ్ ।
యుష్మాకం కథితం సర్వం శౌనకాద్యాః మహౌజసః ॥ 46

చక్రతీర్థసమం తీర్థం న భూతం న భవిష్యతి ।
అత్ర స్నాత్వా నరో విప్రాః మోక్షభాజో న సంశయ! ॥ 47

కీర్తయే దిమమధ్యాయం శృణుయాద్వా సమాహితః।
చక్రతీర్థాభిషేకస్య ప్రాప్నోతి ఫలముత్తమమ్ ॥ 48

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
చక్రతీర్థమహిమానువర్ణనం నామ త్రయోదశోఽధ్యాయః.

## అథ చతుర్దశోఽధ్యాయః

### సుందరాఖ్యగంధర్వస్య రాక్షసత్వప్రాప్తినివృత్త్యోరుపోద్ఘాతః

ఋషయః-
భగవన్! రాక్షసః కోఽసౌ సూత పౌరాణికోత్తమ! ।
విష్ణుభక్తం మహాత్మానం! యో బ్రాహ్మణమబాధత ॥ 1

శ్రీ సూతః -
వక్ష్యామి రాక్షసం కౄరం తం విప్రాః శృణుతాదరాత్।
యథా చ రాక్షసో జాతో మునీనాం శాపవైభవాత్ ॥ 2

పురా వైకుణ్ఠసదృశే శ్రీరంగే విష్ణుమన్దిరే ।
వసిష్ఠాత్రిముఖా స్సర్వే విష్ణుభక్తా మహౌజసః ॥ 3

శ్రీరంగనాథం దేవేశం భక్తానామభయప్రదమ్ ।
ఉపాసాం చక్రిరే ముక్త్యై శ్రీరంగపురవాసినః ॥ 4





శౌనకాది మహాతేజశ్శాలురగు మునీంద్రులారా! పాపహరమగు చక్రతీర్థ మాహాత్మ్యమును మీ కెఱింగించితిని, 46

చక్రతీర్థమువంటి తీర్థము మున్నులేదు. ముందుండబోదు, ఇచ్చట స్నానమాచరించిన మనుష్యులకు మోక్షము సిద్ధించుట నిస్సంశయము. 47

భక్తితో నీ యధ్యాయమును పఠించినను వినినను చక్రతీర్థస్నాన ఫలము నందగలరు .48

ఇది శ్రీ స్కాందపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
చక్రతీర్థ మహిమను వర్ణించుట అనెడు
పదమూడవ అధ్యాయము.

## పదునాల్గవ అధ్యాయము

### సుందరుడను గంధర్వునకు రాక్షసత్వము కలుగుట; మరల అది పోవుట యనెడు కథాప్రారంభము

ఋషులు -
పురాణకథాచతురా! మహాత్ముడగు బ్రాహ్మణుని బాధించిన యా రాక్షసుడెవరో తెలుపుమని శౌనకాది మహర్షులు సూతునడిగిరి. 1

శ్రీసూతుడు -
సూతుడంతమహర్షులతో "బ్రాహ్మణులారా! కౄరుడగు నా రాక్షసుడు మునుల శాపవశముననెట్లు రాక్షసుడాయెనో తెలిపెదను వినుడు. 2

పూర్వము భూలోక వైకుంఠమనదగు శ్రీరంగనాథుని ఆలయమున వసిష్ఠ అత్రి మొదలగు తేజశ్శాలురగువిష్ణుభక్తులగు మౌనివరు లందరును 3

శ్రీరంగమున నివసించుచున్న వారై భక్తుల కభయము నొసంగు దేవాధిదేవుడగు శ్రీరంగనాథుని ముక్తినిగోరి ధ్యానించిరి. 4

కదాచిత్తత్ర గన్ధర్వో వీరబాహుసుతో బలీ ।
సున్దరో నామ విప్రేన్ద్రాః విటగోష్ఠీపరాయణః ॥ 5

లలనాశతసంయుక్తో వివస్త్రః సలిలాశయే ।
చిక్రీడ స వివస్త్రాభిః సాకం యువతిభిర్ముదా ॥ 6

కవేరజాయాస్తీర్థే తు వసిష్ఠో మునిభి స్సహ ।
మాధ్యాహ్నికం కర్తుమనాః యయౌ శ్రీరఙ్గమన్దిరాత్ ॥ 7

తానృషీనవలోక్యాథ రామాస్తా భయకాతరాః ।
వాసాంస్యాచ్ఛాదయామాసుః సున్దరో న తు సాహసీ!
తతో వసిష్ఠః కుపితః శశాపైనం గతత్రపమ్ ॥ 8

వసిష్ఠః :-
యస్మాత్సున్దర!గన్ధర్వ! దృష్ట్వాఽస్మాన్ లజ్జయా త్వయా।
వాసో నాచ్ఛాదితం శీఘ్రం యాహి రాక్షసతాం తతః ॥ 9

ఏవముక్తే వసిష్ఠేన రామాః ప్రాంజలయస్తదా ।
ప్రణిపత్య వసిష్ఠం తం భక్తినమ్రేణ చేతసా ।
మునిమణ్డలమధ్యే తు వసిష్ఠమిదమబ్రువన్ ॥ 10

రామాః-
భగవన్! సర్వధర్మజ్ఞ! చతురాననసన్దన! ।
దయాసింధోఽవలోక్యాస్మాన్ న కోపం కర్తుమర్హసి ॥ 11

పతిరేవ హి నారీణాం భూషణం పరముచ్యతే ।
పతిహీనా తు యా నారీ శతపుత్రాఽపి సా మునే ॥ 12

విధవేత్యుచ్యతే లోకే తాసాం జన్మనిరర్థకమ్ ।
తత్ప్రసాదం కురు మునే పత్యావస్మాకమాదరాత్॥ 13





ఒకప్పుడు వీరబాహుని పుత్రుడును బలవంతుడునగు సుందరుడను బ్రాహ్మణుడు శృంగారచేష్టలయందాసక్తి గలవాడై 5

దిగంబరులగు నూర్గురు స్త్రీలతోగూడి దిగంబరుడై సరస్సులో సంతోషముతో క్రీడించుచుండెను. 6

ఆ సమయమున వసిష్ఠుడు మునులతో గూడి కావేరీతీర్థమున మధ్యాహ్నసమయమున నొనగూర్పతగిన కృత్యముల నిర్వర్తింప గోరి శ్రీరంగమందిరమునుండి వెడలెను. 7

స్త్రీలంతట నా ఋషులనుగాంచి భయవిహ్వలులై బట్టలను కప్పికొనిరి కాని సాహసముగల నా సుందరుడట్లు చేయజాలకపోయెను. సిగ్గులేని యాసుందరుని గాంచి వసిష్ఠుడు కోపించి 8

వసిష్ఠుడు -
సుందరా! గంధర్వా ! నీవు మమ్ముగాంచియు, వస్త్రమును కప్పికొనక దిగంబరుడవై యుంటివిగాన నీవు వెంటనే రాక్షసుడవగుదువుగాక! యని శపించెను. 9

వసిష్ఠుడిట్లు శపించినంతనే స్త్రీలందరును చేతులు జోడించి భక్తితో గూడిన మనస్సుతో వసిష్ఠునకు నమస్కరించి మునీంద్రుల మధ్య నుండిన యాతనితో 10

స్త్రీలు -
పూజ్యుడా! సకలధర్మకోవిదా! బ్రహ్మపుత్రా! దయాసముద్రా! మమ్ముగాంచియైనను నీవు కోపింపవలదు. 11

స్త్రీలకు పతియే గొప్పదైన యాభరణము. భర్తలేని భార్య నూర్గురు పుత్రులు కలదియైనను 12

“విధవ”యనియే లోకమున పిలవబడుచున్నదికదా! అట్టి స్త్రీలజన్మ నిరర్ధకమేకదా! కావున మా భర్తననుగ్రహింపుము. 13

ఏకో౭పరాధః క్షంతవ్యో మునిభిస్తత్త్వదర్శిభి ః ।
క్షమాం కురు దయాసిన్ధో! యుష్మచ్ఛిష్యే౭త్ర సుందరే॥ 14

శ్రీ సూతః -
వసిష్ఠః ప్రార్థితస్త్వేవం సుందరస్యాఙ్గనాజనైః ।
ప్రోవాచ వచనం భూయః ప్రసన్నః స ద్విజోత్తమః ॥ 15

## సుందరాఖ్యస్య వసిష్ఠోక్తరాక్షసత్వనివృత్త్యుపాయః

వసిష్ఠః :-
న మే స్యాద్వచనం మిథ్యా కదాచిదపి సుభ్రువః! ।
ఉపాయం వః ప్రవక్ష్యామి శృణుధ్వం శ్రద్ధయా సహ॥ 16

షోడశాబ్దావధి శాపో భర్తుర్వై భవితా ధృవమ్ ।
షోడశాబ్దావధౌ చైవ సుందరో రాక్షసాకృతిః ॥ 17

యదృచ్ఛయా వేఙ్కటాద్రిం సర్వపాపహరం శుభమ్।
గత్వా౭సౌ చక్రతీర్థం తత్ గమిష్యతి సురాఙ్గనాః ॥ 18

ఆస్తే తత్ర మహాయోగీ పద్మనాభో మునీశ్వరః ।
భక్షార్థం తం మునిం సో౭యం రాక్షసో౭భిగమిష్యతి॥ 19

తతో బ్రాహ్మణరక్షార్థం ప్రేరితం చక్రముత్తమమ్।
విష్ణునా౭స్య శిరః కాయాత్ హరిష్యతి న సంశయః ॥ 20

తత స్స్వం రూప మాసాద్య శాపాన్ముక్తః స సున్దరః ।
పతిర్వస్త్రిదివం భూయో గన్తా నాస్త్యత్ర సంశయః ॥ 21

తతస్త్రిదివమాసాద్య సుందరో౭యం పతిర్హి వః ।
రమయిష్యతిసున్దర్యో యుష్మాన్ సున్దరవేషభృత్ ॥ 22





జ్ఞానవంతులగు మునులీ యపరాధము నొక్కదానిని క్షమింతురు గాక! ఈ మీ శిష్యుడగు సుందరుని క్షమింపుడ’ని ప్రార్థింపగా 14

శ్రీ సూతుడు -
వసిష్ఠుడిట్లు సుందరుని భార్యలచే ప్రార్థింపబడి యనుగ్రహించి యా సుందరుని భార్యలతో 15

## సుందరునకు రాక్షసత్వముపోవు ఉపాయమును వసిష్ఠుడెఱింగించుట

వసిష్ఠుడు -
సుందరీమణులారా ! నా వాక్కు ఎన్నడును అసత్యము కాజాలదు. మీ కుపాయమును తెలిపెదను శ్రద్ధతో వినుడు. 16

మీ భర్తకు నా శాపము పదునారు సంవత్సరములవరకు అనుభవింప దగినదే కాని పదునారు సంవత్సరములు గడచుసమయమున సుందరుడు రాక్షసాకారముతో

యథాలాభముగా (తలవనితలంపుగా) సకల పాపసంహారక మగు వేంకటాచలమున కేగి యచ్చటి చక్రతీర్థమును సమీపించును. 18

అచ్చట యోగీంద్రుడగు పద్మనాభుడను తపశ్శాలి నివసించుచుండును. అతనిని మ్రింగివేయుటకై సుందరుడాతని వద్దకు వెడలును. 19

అంతటా పద్మనాభుని రక్షించుటకై శ్రీమన్నారాయణునిచే పంపబడిన చక్రము సుందరుని శిరస్సును ఖండించును. సందియము లేదు. 20

అటు పిమ్మట మీ భర్తయగు సుందరుడు శాపమును వీడి తన గంధర్వరూపమునంది తిరిగి స్వర్గమునకు వెడలును. 21

పిమ్మట మిమ్ముల నానందపరచును, సందియ మొందవల” దని శాపవిమోచనమును తెలిపెను. 22

శ్రీసూతః -

ఇత్యుక్త్వా తు వసిష్ఠస్తాః సుందరస్య వరాఙ్గనా ।
స్వాశ్రమం ప్రయయౌ తూర్ణం శ్రీరఙ్గేశ్వరభక్తిమాన్ ॥ 23

అథ రామాస్తమాలిఙ్గ్య సున్దరం పతిమాత్మనః ।
రురుదుః శోకసంతప్తాః దుఃఖసాగరమధ్యగాః ॥ 24

దృశ్యమానాసు తాస్వేవం సున్దరో రాక్షసోఽభవత్ ।
మహాదంష్ట్రో మహాకాయో రక్తశ్మశ్రుశిరోరుహః ॥ 25

తం దృష్ట్వా భయసంవిగ్నాః జగ్ముః రామాః త్రివిష్టపమ్।
తతో రాక్షసవేషోఽయం సుందరో భైరవాకృతిః ॥ 26

భక్షయన్ ప్రాణిన స్సర్వాన్ దేశాద్దేశం వనాద్వనమ్।
భ్రమన్ననిలవేగోఽయం వేఙ్కటాద్రిం నగోత్తమమ్ ॥ 27

ప్రవిశ్యాసౌ మహాపాపీ చక్రతీర్థం తతో యయౌ ।
ఏవం షోడశవర్షాణి భ్రమతోఽస్య యయుస్తదా ॥ 28

తతస్తు షోడశాబ్దాన్తే రాక్షసోఽయం మునీశ్వరాః ।
భక్షితుం పద్మనాభం తం చక్రతీర్థనివాసిమ్ ॥ 29

ఉపాద్రవద్వాయువేగః స చాస్తౌషీజ్జనార్దనమ్ ।
యోగినా చ స్తుతో విష్ణుః తదా చక్రమచోదయత్ ॥ 30

రక్షితుం పద్మనాభం తం రాక్షసేన ప్రపీడితమ్ ।
అథాఽగత్య హరేశ్చక్రం రాక్షసస్య శిరోఽహరత్ ॥ 31

## సున్దరాఖ్యస్య రాక్షసత్వవిముక్తిపూర్వకం స్వస్వరూపప్రాప్తిః

తతోఽయం రాక్షసం దేహం త్యక్త్వా దివ్యకలేబరః ।
విమానవరమారుహ్య సున్దరః పుష్పవర్షితః ॥ 32





శ్రీసూతుడు -

శ్రీరంగనాథునియందు భక్తికలవాడై తన యాశ్రమమునకు వెంటనే వెడలి పోయెను.

స్త్రీలు మిక్కిలి దుఃఖించుచు దుఃఖసాగరమున మునింగి తమ భర్తను కౌగలించుకొని గట్టిగా ఏడ్వసాగిరి. 24

వారట్లాతనిని చూచుచుండగనే సుందరుడు గొప్పకోరలు, పెద్దశరీరము, ఎఱ్ఱని మీసములు జుట్టు కలిగిన రాక్షసు డాయెను. 25

స్త్రీ లాతనిని గాంచి బయపడినవారై స్వర్గమునకు వెడలిపోయిరి, భయంకర రాక్షసవేషధారియగు సుందరుడు 26

ప్రాణులనన్నిటిని భక్షించుచు నొక దేశమునుండి మరియొక దేశమునకు ఒక వనమునుండి మరియొక వనమునకు వాయు వేగముతో సంచరించుచు పర్వతశ్రేష్ఠమగు వేంకటాచలమును 27

ప్రవేశించి ఇట్లు తిరుగుచుండగా పదునారు సంవత్సరములు గడచిపోయెను. అనంతరము ఆ మహాపాపి పర్వత శ్రేష్ఠమగు వేంకటాచలమున 28

ప్రవేశించి చక్రతీర్థమున వసించుచున్న పద్మనాభుని భక్షించుటకై 29

మిక్కిలి వేగముతో పరుగెత్తెను. పద్మనాభుడు శ్రీమన్నారాయణుని స్తుతించినంతనే విష్ణువు రాక్షసునిచే పీడింపబడుచున్న 30

పద్మనాభుని రక్షించుటకై చక్రమును పంపెను. చక్రము రాక్షసుని తలను ద్రుంచెను.

## సుందరునకు రాక్షసరూపముపోయి తన గంధర్వరూపము సిద్ధించుట

వెంటనే సుందరుడు రాక్షస శరీరము వీడి దివ్యరూపమును ధరించి పుష్పవర్షము కురియుచుండగా అందమగు విమానము నధిష్ఠించి 32

ప్రాఞ్జలిః ప్రణతో భూత్వా వవన్దే తత్సుదర్శనమ్ ।
తుష్టావ శ్రుతిరమ్యాభిః వాగ్భిరగ్ర్యాభిరాదరాత్ ॥ 33

సుందరః -
సుదర్శన! నమస్తేఽస్తు విష్ణుహస్తైకభూషణ! ।
నమస్తేఽసురసంహర్త్రే సహస్రాదిత్యతేజసే ॥ 34

కృపావేశేన భవతః త్యక్త్వాఽహం రాక్షసీం తనుమ్।
స్వం రూపమభజం విష్ణోః చక్రాయుధ! నమోఽస్తు తే॥ 35

అనుజానీహి మాం గన్తుం త్రిదివం విష్ణువల్లభ! ।
భార్యా మే పరిశోచన్తి విరహాతురచేతసః ॥ 36

త్వన్మనస్కో భవిష్యామి యావజ్జీవం యథా హ్యహమ్।
తథా రూపం కురుష్వ త్వం మయి చక్రనమోస్తు తే ॥ 37

ఏవం స్తుతం విష్ణుచక్రం సున్దరేణ సభక్తికమ్ ।
అనుజగ్రాహ సహసా తథాఽస్త్వితి మునీశ్వరాః ॥ 38

చక్రాయుధాభ్యనుజ్ఞాతః సున్దరో బ్రాహ్మణోత్తమమ్।
ప్రణమ్య తేనానుజ్ఞాతో గన్ధర్వస్త్రిదివం యయౌ ॥ 39

సున్దరే తు గతే స్వర్గం పద్మనాభో మునీశ్వరః ।
తచ్చక్రం ప్రార్థయామాస "విష్ణ్వాయుధ నమోఽస్తు తే॥ 40

చక్రాయుధ! నమామి త్వాం మహాసురవిమర్దన! ।
సన్నిధానం కురుష్వ త్వం చక్రతీర్థేఽమలే శుభే ॥ 41

త్వత్సన్నిధానాత్సర్వేషాం స్నాతానాం పాపినామిహ ।
పాపనాశం కురుష్వ త్వం మోక్షం చ కురు శాశ్వతమ్ ॥ 42





చేతులు జోడించి వినమ్రుడై యా సుదర్శనమను పేరుగల విష్ణుచక్రమును వినుటకింపగు గొప్ప మాటలతో నిట్లు స్తుతించెను. 33

**సుందరుడు :-**
విష్ణుని చేతియందలంకారమైన సుదర్శనమా! నీకు నమస్కారము. వేయిసూర్యుల వంటి తేజస్సుగల నీకు వందనము 34

నీ దయచే నేను రాక్షస శరీరమును వీడి నా గంధర్వ రూపమును పొందితిని. చక్రాయుధమా! నీకు నమస్కారము. 35

విష్ణుప్రియా! నాకు స్వర్గమునకేగుట కనుజ్ఞనొసంగుము. నా భార్యలు విరహముచే పీడింపబడు మనస్సుగలవారలై నాకై దుఃఖించుచుందురు. 36

నేను బ్రతికియున్నంతకాలము నిన్ను ధ్యానించునట్లు నన్ననుగ్రహింపుము. చక్రమా! నీకు నమస్కారము. 37

ఇట్లు సుందరునిచే విష్ణుచక్రము భక్తితో స్తుతింపబడి "అట్లేయగు గాక!" యని యాతని ననుగ్రహించెను. 38

చక్రాయుధముచే నట్లనుగ్రహింపబడి బ్రాహ్మణోత్తముడగు పద్మనాభునకు నమస్కరించి గంధర్వుడు స్వర్గమున కేగెను. 39

సుందరుడు స్వర్గమున కేగినంతనే పద్మనాభుడు విష్ణుచక్రముతో – "విష్ణున కాయుధమైన వాడా! నీకు నమస్కారము. 40

మహారాక్షస సంహారకా! నీకు నమస్కారము, ఈ నిర్మల పవిత్ర చక్రతీర్థమున నివసింపుము. 41

నీవిందు వసించి ఇందు స్నానమాచరించిన పాపాత్ముల పాపముల నశింపజేసి శాశ్వత మోక్షము ననుగ్రహింపుము. 42

చక్రతీర్థ మితి ఖ్యాతిం లోకేऽస్య పరికల్పయ ।
త్వత్సన్నిధానాదత్రత్య మునీనాం భయనాశనమ్ ॥ 43

ఇతః పరం భవత్వార్య చక్రాయుధ నమోऽస్తుతే ।
భూతప్రేతపిశాచేభ్యో భయం మా భవతు ప్రభో! ॥ 44

ఇతి సమ్ప్రార్థితం చక్రం పద్మనాభేన యోగినా ।
తథైవాస్త్వితి సమ్భాష్య తస్మింస్తీర్థే తిరోహితమ్ ॥ 45

శ్రీ సూతః :-
ఏవం వః కథితం విప్రా రాక్షసస్యోద్భవో మయా ।
మాహాత్మ్యం చక్రతీర్థస్య కథితం చ మలాపహమ్ ।
యచ్ఛ్రుత్వా సర్వపాపేభ్యో ముచ్యతే మానవో భువి॥ 46

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
చక్రతీర్థమహిమానువర్ణనం నామచతుర్దశోऽధ్యాయః.

# అథ పఞ్చదశోऽధ్యాయః

## జాబాలితీర్థమాహాత్మ్యమ్

శ్రీ సూతః :-
భో భో తపోధనా! స్సర్వే! నైమిశారణ్యవాసినః ।
వేఙ్కటాద్రౌ మహాపుణ్యే సర్వపాతకనాశనే ॥ 1

తతో జాబాలితీర్థస్య మాహాత్మ్యం వర్ణయామ్యహమ్।
దురాచారాభిధో యత్ర స్నాత్వా ముక్తోऽభవద్ద్విజాః ॥ 2





లోకమున నీ పుష్కరిణికి చక్రతీర్థమను ప్రసిద్ధనామము కలుగు నట్లొనరింపుము. నీవిచ్చట నివసించుటంజేసి మునులకు భయము తొలగిపోవును. 43

చక్రాయుధమా! భూతములవలన, దయ్యములవలన, పిశాచములవలన భయము కలుగకుండునుగాక!" 44

అని యిట్లు పద్మనాభయోగీంద్రుడు ప్రార్థించినంతనే "అట్లే యగుగాక"యని పలికి చక్రమాతీర్థమున నంతర్హితమాయెను. 45

శ్రీ సూతుడు :-

శౌనకాదులారా! రాక్షసుని పుట్టుకయు మనుజుల పాపములను పరిహరింపజాలు చక్రతీర్థమాహాత్మ్యమును తెలిపితిని. భూమియందు దీనిని మనుజు లన్నిపాపముల నుండియు విముక్తులగుదురని పలికెను. 46

ఇది శ్రీ స్కాందపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
చక్రతీర్థ మహిమను వర్ణించుటయనెడు
పదునాలుగవ అధ్యాయము.

# పదునైదవ అధ్యాయము

## జాబాలితీర్థమాహాత్మ్యమ్

శ్రీ సూతుడు -
సూతుడు మరల నిట్లు చెప్పనారంభించెను. ఓ తపోధనులారా! నైమిశారణ్యవాసులారా! సర్వపాపహరమును పవిత్రమునగు వేంకటాచలమునందలి 1

జాబాలితీర్థమును గురించి తెలిపెదను. దురాచారుడను పేరుగలవా డిందు స్నానమాచరించి ముక్తిని పొందెను. 2

మునయః

దురాచారాభిధః కోఽసౌ సూత! తత్త్వార్థకోవిద!।
కించ పాపం కృతం తేన దురాచారేణ వై మునే ॥ 3

కథం వా పాతకాన్ముక్తః తీర్థేఽస్మిన్ స్నానవైభవాత్ ।
ఏతచ్ఛుశ్రూషమాణానాం విస్తరాద్వద నో మునే ॥ 4

## కావేరీతీరవాసి దురాచారాఖ్యద్విజోదన్తః

శ్రీ సూతః

మునయః శ్రూయతాం తస్య దురాచారస్య పాతకమ్।
జాబాలితీర్థస్నానేన యథా ముక్తశ్చ పాతకాత్ ॥ 5

దురాచారాభిధో విప్రః కావేరీతీరమాశ్రితః ।
కశ్చిదాస్తే ద్విజః పాపీ క్రూరకర్మరతః సదా ॥ 6

## మహాపాతకిభిస్సంగేనదోషకథనమ్

బ్రహ్మఘ్నైశ్చ సురాపైశ్చ స్తేయిభిః గురుతల్పగైః ।
సదా సంసర్గదుష్టోఽసౌ తైస్సాకం న్యవసత్ ద్విజాః ॥ 7

మహాపాతకసంసర్గ దోషేణాస్య ద్విజస్య వై ।
బ్రాహ్మణ్యం సకలం నష్టం నిశ్శేషేణ ద్విజోత్తమాః ।। ॥ 8

మహాపాతకిభిస్సార్ధం దినమేకం తు యో ద్విజః ।
నివసేత్సాదరం తస్య తత్క్షణాద్వై ద్విజన్మనః ॥ 9

బ్రాహ్మణ్యస్య తు చైకాంశో నశ్యత్యేవ సంశయః ।
ద్విదినం సేవనాత్ స్పర్శాత్ దర్శనాచ్ఛయనాత్తథా॥ 10

భోజనాత్సహపంక్తౌ చ మహాపాతకిభిర్ద్విజాః ।
ద్వితీయభాగో నశ్యేత బ్రాహ్మణస్య న సంశయః ॥ 11





మునులు -

అని సూతుడు పలికినంతనే మునులు "సూతా ! తత్వజ్ఞా ! ఈ దురాచారుడనువాడెదు? ఇత నేపాపమునొనర్చెను ? 3

ఈ తీర్థమున స్నానమాచరించి ఈ తీర్థమాహాత్మ్యముచే నెట్లు పాపమునుండి విముక్తుడాయెను ? దీనిని వినవలెనని కుతూహలముగల దానిని విస్తారముగా తెలుపుమని యడిగిరి. 4

## కావేరీతీరమున నివసించు దురాచారుడను బ్రాహ్మణుని వృత్తాంతము

శ్రీ సూతుడు -

సూతుడు వారితో – మునులారా! దురాచారు డొనరించిన పాపమును జాబాలి తీర్థమున స్నానమాచరించుటచే నా పాపము పోయిన వృత్తాంతమును తెలిపెదను.

కావేరీతీరమున క్రూరకార్యముల నొనరించుటలో నాసక్తిగల దురాచారుడను నొక బ్రాహ్మణుడు కలడు. 6

## మహాపాపముల నాచరించిన వారితో సహవసించిన దోషములను చెప్పుట

బ్రాహ్మణులను చంపినవారతోను కల్లు త్రాగినవారితోను, దొంగతనమాచరించిన వారితోను, గురుభార్యను పొందినవారితోను సహవాస మొనరించుటచే తానును దుష్టుడై నివసించు చుండెను. 7

మహాపాపముల నొనరించువారి స్నేహమొనరించు దోషముచే నీతనికి బ్రాహ్మణత్వ మంతయు పూర్తిగా నశించిపోయెను. 8

మహాపాపాత్ములతో స్నేహభావముతో నెవడొక రోజైనను గడుపునో యాతని 9

బ్రాహ్మణత్వములో నొక భాగము వెంటనే నశించుననుటలో సందియములేదు. రెండురోజులు వారితో నివసించుచు, వారిని తాకుట వారిని చూచుట, వారితో పరుండుట 10

వారితో ఒకే పంక్తిలో భుజించుట మొదలగు కృత్యములచే బ్రాహ్మణత్వములో రెండువంతులు నశించును. 11

త్రిదినాచ్చ తృతీయాంశో నశ్యత్యేవ న సంశయః ।
చతుర్దినాచ్చతుర్థాంశో విలయం యాతి హి ధ్రువమ్॥ 12

అతః పరఞ్చ తైస్సాకం శయనాసనభోజనైః ।
తత్తుల్యపాతకీ భూయాత్ మహాపాతకిసఙ్గవాన్ ॥ 13

తేన బ్రాహ్మణ్యహీనోఽయం దురాచారాభిధో ద్విజః।
గ్రస్తోఽభవద్భీషణేన వ్యాలేనేవ బలీయసా ॥ 14

అసౌ పరవశస్తేన వేతాలేనాతిపీడితః ।
దేశాద్దేశం భ్రమన్ విప్రో వనాచ్చైవ వనాన్తరమ్ ॥ 15

పూర్వపుణ్యవిపాకేన దైవయోగేన స ద్విజః !
వేంకటాద్రిం మహాపుణ్యం సర్వపాతకనాశనమ్ ॥ 16

## జాబాలితీర్థస్నానాత్ దురాచార వేతాలయోర్మహాపాతకాదినివృత్తిః

అనుద్రుతః పిశాచేన వేతాలేన ద్విజో యయౌ ।
న్యమజ్జయత్స వేతాలో మహాపాతకనాశనే ॥ 17

జాబాలితీర్థే విప్రేన్ద్రా మహాపాతకిసఙ్గినమ్ ।
ఉదతిష్ఠత్క్షణాదేవ వేతాలేన విమోచితః ॥ 18

ఉత్థితోఽసౌ ద్విజో విప్రాః! తస్మాత్తీర్థాత్తు పావనాత్।
స్వస్థో వ్యచిన్తయత్ కోఽయం స్వర్ణముఖ్యాః సమీపతః ॥ 19

కథం మయాఽగతమహో కావేరీతీరవాసినా!
ఇతి చిన్తాకుల స్సోఽయం జాబాలేస్తీర్థముత్తమమ్ ॥ 20

జాబాలిఞ్చ మహాత్మానం యోగీన్ద్రవరముత్తమమ్ ।
సమాగమ్య ప్రణమ్యాసౌ దురాచారోఽభ్యభాషత ॥ 21





మూడు దినముల సాహచర్యముచే మూడువంతుల బ్రాహ్మణత్వము నశించును. నాల్గుదినముల సహవాసముచే బ్రాహ్మణత్వము నాల్గుభాగములు తప్పక నశించును. 12

ఇంకను పెక్కుదినములు వారితో పరుండుట కూర్చుండుట భుజించుట మొదలగువాటిచే నా పాపాత్ములతో సమానమగు పాపాత్ముడగును. 13

కావున దురాచారుడను బ్రాహ్మణుడట్టి సంసర్గముచే బలవంతమగు పాముచే మ్రింగబడినట్లు గొప్పబలాఢ్యుడైన భేతాళునకు వశుడాయెను. 14

దురాచారుడట్లు భేతాళునిచే పీడింపబడుచు ఒక దేశమునుండి మరియొక దేశమునకు ఒక వనమునుండి మరియొక వనమునకు తిరుగుచు 15

పూర్వజన్మ సుకృతవిశేషముచేతను, దైవవశమున మహా పవిత్రమును సకల పాపపరిహారకమగు వేంకటాచలమునకు 16

## జాబాలి తీర్థమున స్నానమొనరించుటచే భేతాళ దురాచారులకు పాపము నశించుట

పిశాచముచే వెంబడింపబడుచు వెళ్లెను. మహాపాతకములను నశింపజేయు 17

జాబాలి తీర్థమున ఆ భేతాళుడు పాపాత్ములసంపర్కముగల నా దురాచారుని స్నానమొనరింపచేయగా భేతాళుడు వీడి దురాచారుడు 18

పవిత్రమగు నానదినుండి బయటకువచ్చి స్వస్థచిత్తుడై "వీడెవడు? స్వర్ణముఖినదీ సమీపమునకు 19

కావేరీతీర వాసినగు నేనెట్లు వచ్చితి"నని చింతించుచు జాబాలితీర్థమునకు 20

గొప్ప మహాత్ముడగు యోగిపుంగవుడైన జాబాలిమహర్షికిని నమస్కరించి దురాచారుడిట్లడిగెను. 21

న జానే భగవన్విప్ర పర్వతోఽయం వదాధునా ।
కావేరీతీరనిలయో దురాచారాభిధో హ్యహమ్ ॥ 22

కృపయా బ్రూహి మే బ్రహ్మన్! మాయాఽత్ర కథమాగతమ్!
ఇతి పృష్టో మునిస్తేన దురాచారేణ సువ్రతః ।
ధ్యాత్వా ముహూర్తమవదత్ దురాచారం కృపానిధిః ॥ 23

## జాబాలివర్ణితపార్వణశ్రాద్ధాకరణదోషప్రశంసా

మహాపాతకిసంసర్గాత్ దురాచారస్య తే పురా ।
బ్రాహ్మణ్యం నష్టమభవత్ వేతాలస్త్వాం తతోఽగ్రహీత్॥ 24

తేనావిష్టస్త్వమాయాతో వివశోఽత్ర విమూఢధీః ।
న్యమజ్జయత్త్వాం వేతాలః తీర్థేఽస్మిన్నతిపావనే ॥ 25

అత్ర మజ్జనమాత్రేణ విముక్తః పాతకాద్భవాన్ ।
జాబాలితీర్థే యే స్నానం పుణ్యం కుర్వన్తి మానవాః ॥ 26

తేషాం నశ్యన్తి వై సత్యం పఞ్చపాతకసఞ్చయాః ।
సత్కర్మసాధనే పుణ్య తీర్థేఽస్మిన్ స్నానమాత్రతః ॥ 27

మహాపాతకిసంసర్గ దోషస్తే విలయం గతః ।
త్వామగ్రహీద్యో వేతాలఃపురాఽయం బ్రాహ్మణోఽభవత్॥ 28

మృతే ఽహని పితృశ్రాద్ధం నాకరోత్పార్వణేన వై ।
తేన స్వపితృభిః శప్తో వేతాలత్వమగాదయమ్ ॥ 29

సోఽపి జాబాలితీర్థస్య జలే స్నానప్రభావతః ।
వేతాలత్వం విహాయైవ విష్ణులోకమవాప్తవాన్ ॥ 30

న కుర్యాద్యో నర శ్శ్రాద్ధం మాతాపిత్రోర్మృతేఽహని।
వేతాలత్వమవాప్యాఽశు పశ్చాన్నరకమశ్నుతే ॥ 31





అయ్యా! ఈ పర్వతమేమి? కావేరితీర నివాసినగు నాపేరు దురాచారుడందురు. 22

నేనిచ్చటికెట్లు వచ్చితిని? దయతో నెఱింగింపుమని ప్రార్థింపగా నా దయాళుడగు జాబాలి ఒక క్షణకాల మాలోచించి దురాచారునితో 23

## పార్వణదినమున శ్రాద్ధమొనరింపని దోషమును జాబాలి తెలుపుట

మహాపాపాత్ములసంపర్కముచే దురాచారుడవగు నీ బ్రాహ్మణ్యము నశించినది. అందువలన నిన్ను భేతాళుడు లోబరచుకొనెను. 24

నీవాభేతాళునిచే ఆవహింపబడి పరవశుడవై తెలివిలేనివాడవై యిచటి కేతెంచితివి. నిన్ను భేతాళుడు పవిత్రమగు నీ తీర్థమున స్నానమాచరింపచేసెను. 25

ఈ తీర్థస్నానముచే నీ పాపము నశించినది. జాబాలితీర్థమున పవిత్రమగు స్నానమాచరించిన మనుజులకు 26

పంచమహాపాతకములును నశించును, సత్కర్మలు చేయుట కుపయోగించెడి ఈ తీర్థమున స్నానమొనరించిన మాత్రముననే 27

మహాపాపాత్ములతో స్నేహమొనరించిన నీ దోషము నశించినది. నిన్నుపట్టిన ఈ భేతాళుడు పూర్వమొక బ్రాహ్మణుడు 28

తండ్రి చనిపోయినదినమున పితృశ్రాద్ధమును పార్వణ విధానముగా చేయకుండుటచే పితృదేవతలచే శపింపబడి భేతాళుడాయెను. 29

అతడును జాబాలితీర్థ స్నానప్రభావముచే భేతాళశరీరమును వీడి విష్ణులోకమును పొందెను. 30

తల్లిదండ్రులు చనిపోయినదినమున శ్రాద్ధమునొనరింపని మనుజుడు వెంటనే భేతాళుడై అపైననరకమును పొందునని వక్కాణించెను. 31

శ్రీ సూతః-

దురాచారో మహాపాపీ తీర్థేఽస్మిన్ స్నానమాత్రతః ।
ప్రాప్తవాన్ విష్ణులోకం వై పునరావృత్తివర్జితమ్ ॥ 32

ఏవం వః కథితం పుణ్యం దురాచారవిమోక్షణమ్ ।
తస్మాత్పుణ్యతమం తీర్థం సర్వపాపహరం శుభమ్ ॥ 33

యత్ర హి స్నానమాత్రేణ దురాచారో విమోచితః ।
యాని నిష్కృతిహీనాని పాపాన్యపి వినాశయేత్ ॥ 34

శూద్రేణ పూజితం లిఙ్గం విష్ణుం వాయో నమేద్ద్విజః ।
ప్రాయశ్చిత్తం న స్మృతిషు తస్యోక్తం పరమర్షిభిః ॥ 35

నశ్యేత్తస్యాపి తత్పాపం తీర్థే జాబాలిసంజ్ఞకే ।
విప్రనిన్దాకృతాఞ్చైవ ప్రాయశ్చిత్తం న విద్యతే ॥ 36

విశ్వాసఘాతుకానాఞ్చ కృతఘ్నానాఞ్చ నిష్కృతిః ।
భ్రాతృభార్యారతానాఞ్చ ప్రాయశ్చిత్తం న విద్యతే ॥ 37

తేషాం జాబాలితీర్థే వై స్నానాచ్ఛుద్ధిర్భవిష్యతి ।
ఏవం వః కథితం విప్రాః జాబాలేస్తీర్థవైభవమ్ ।
యచ్ఛ్రుత్వా సర్వపాపేభ్యో ముచ్యతే మానవో భువి ॥ 38

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచల మాహాత్మ్యే
జాబాలి తీర్థమహిమానువర్ణనం నామ పఞ్చదశోఽధ్యాయః.





శ్రీ సూతుడు -

మునులారా! మహాపాపాత్ముడైన దురాచారుడు జాబాలి తీర్థస్నానముననే పునర్జన్మలేని మోక్షమును బడసెను. 32

ఇదియే దురాచారుని చరిత్రము. మీకు తెలిపితిని. కావున జాబాలితీర్థము మిక్కిలి పుణ్యప్రదము. సకలపాపవిధ్వంసకము. 33

ఇచ్చట స్నానమొనరించియేకదా దురాచారుడు పాపవిదూరుడాయెను. ప్రాయశ్చిత్తములులేని పాపములు కూడ ఈ జాబాలి తీర్థస్నానముచే నశించును.

శూద్రుడు పూజించు లింగమునుకాని విష్ణువునుకాని నమస్కరించిన బ్రాహ్మణునకు ప్రాయశ్చిత్తము ధర్మశాస్త్రములలో మహర్షులచే చెప్పబడలేదు. 35

కాని జాబాలితీర్థస్నానముచే నట్టి పాపములుగూడ నశించును. బ్రాహ్మణులను నిందించువారికి ప్రాయశ్చిత్తములేదు. 36

నమ్మినవారిని మోసగించిన వారికిని, చేసిన మేలును మరచిన వారికిని, సోదరుని భార్యను పొందినవారికిని ప్రాయశ్చిత్తములేదు. 37

అట్టివారికి జాబాలి తీర్థస్నానముననే శుద్ధి కలుగును. దేనిమాహాత్మ్యమునువినిన మనుజుడు భూలోకమున సకల పాపములనుండి విడువడునో యట్టి జాబాలి తీర్థవైభవమును మీకు తెలిపితిన"ని సూతుడు శౌనకాదులతో పలికెను. 38

ఇది శ్రీస్కాందపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
జాబాలి తీర్థ మహిమను వర్ణించుటయనెడు
పదునైదవ అధ్యాయము.

# అథ షోడశోఽధ్యాయః

## (తుమ్బురు) ఘోణతీర్థమాహాత్మ్యమ్

శ్రీ సూతః -

అత్రాహం సమ్ప్రవక్ష్యామి శౌనకాద్యా మహౌజసః ।
ఘోణతీర్థస్య మాహాత్మ్యం సర్వపాతకనాశనమ్ ॥ 1

తత్ర స్నానం జనానాన్తు జన్మాన్తరతపఃఫలమ్ ।
ఉత్తరఫల్గునీయుక్త శుక్లపక్షీయపర్వణి ॥ 2

తమ్బోస్తీర్థం మీనసంస్థే రవౌ తీర్థాని సర్వశః ।
అపరాహ్ణే సమాయాన్తి గఙ్గాదీని జగత్త్రయే ॥ 3

ఋషయః -

భగవన్! సూత! సర్వజ్ఞ! సర్వశాస్త్రార్థపారగ! ।
గఙ్గాద్యాః సరితః సర్వా ఘోణతీర్థేఽతిపావనే ।
కిమర్థం స్నాన్తి వై తత్ర మీనసంస్థే ప్రభాకరే ॥ 4

శ్రీసూతః-

పాపినో మనుజాః సర్వే హ్యస్మాసు స్నాన్తి యత్నతః।
విసృజ్య పాపజాలాని కృతార్థా యాన్తి వై జనాః ॥ 5

అస్మాకం పాపజాలం తత్ కథం నశ్యతి సర్వతః ।
ఏవమాలోచ్య తీర్థాని గఙ్గాదీని ప్రయత్నతః ॥ 6

సంస్మృత్య బ్రహ్మపుత్రస్య నారదస్య మహాత్మనః ।
వాక్యం మనోహరం దివ్యం సర్వపాపనిషూదనమ్ ॥ 7

గత్వా శ్రీవేఙ్కటం శైలం । బ్రహ్మహత్యాదిశోధకమ్ ।
తత్ర స్నాత్వా తీర్థవర్యే । స్వామిపుష్కరిణీజలే ॥ 8





# పదునారవ అధ్యాయము

## (తుంబురు) ఘోణతీర్థ మాహాత్మ్యము

శ్రీసూతుడు -

శౌనకాదులారా! సర్వకల్మషహరమగు ఘోణతీర్థ మాహాత్మ్యమును తెలిపెదను. 1

అచ్చట పూర్వజన్మసుకృతమున్ననేకాని ఘోణతీర్థస్నానము లభింపదు. ఉత్తరాఫల్గునీ నక్షత్రముతో గూడిన శుక్లపక్షమున 2

సూర్యుడు మీనరాశియందుండగా మధ్యాహ్నసమయమున ముల్లోకములందలి తీర్థములును గంగాదినదులన్నియు తుంబురు తీర్థమున వచ్చి జేరునని సూతుడు తెలుపగా 3

మహర్షులు -

ఋషులందరును "సూతా! సర్వశాస్త్రతత్వజ్ఞా! గంగాది నదులన్నియు పరమ పవిత్రమగు ఘోణతీర్థమున సూర్యుడు మీనరాశి యందుండగా నెందులకు స్నానమొనరించుచున్నవో తెలుపుమని యడిగిరి. 4

శ్రీసూతుడు -

అంత సూతుడు వారితో–గంగాదితీర్థము లొకానొక సమయ మున "పాపాత్ములగు మనుజులందరును మనయందు స్నానమా చరించి పాపములను విడిచి కృతకృత్యులై పోవుచున్నారు. 5

వారు మనయందు విడచిన పాపములన్నియు నెట్లు నశించు'నని గంగాదితీర్థములు ప్రయత్నపూర్వకముగా వారు నాలోచించి 6

బ్రహ్మపుత్రుడు పూజ్యుడునగు నారదుని వాక్యమును తలంచుకొని సుందరమును విలక్షణమును సకలపాపహరమును 7

బ్రహ్మహత్యాదిపాపవినాశకమునగు శ్రీ వేంకటాచలమునకేగి యచటి స్వామి పుష్కరిణిలో స్నానమాచరించి 8

అనన్తరం తతో విప్రాః ఘోణతీర్థే ఽతిపావనే ।
ఉత్తరాఫల్గుణీయుక్త శుక్లపక్షీయపర్వణి ॥ 9

స్నాన్తి తీర్థాని సర్వాణి మీనసంస్థే ప్రభాకరే ।
తస్య తీర్థస్య మాహాత్మ్యం కో వేత్తి భువనత్రయే? ॥

## ఘోణతీర్థస్నాన విముఖానాం మహాదోషవర్ణనమ్

తస్మాత్పుణ్యతమం తీర్థం ఘోణతీర్థం ద్విజోత్తమాః! ॥ 10

## ఘోణ తీర్థ స్నానవర్ణన దోష కథన వ్యాజేన బహుతరాకృత్యకథనమ్

ఆరామచ్ఛేదకం కౄరం కన్యాతురగవిక్రయమ్ !
ఘోణస్నానపరిత్యక్తం తమాహుర్బ్రహ్మఘాతుకమ్॥ 11

దేవద్రవ్యాపహర్తారం తథా దత్తాపహారకమ్ ।
ఘోణస్నానపరిత్య క్తం తమహుర్బ్రహ్మఘాతుకమ్॥ 12

తటాకసేతుభేత్తారం పరస్త్రీసఙ్గలోలుపమ్ ।
ఘోణస్నానపరిత్యక్తం తమాహుః స్తేయినం బుధాః ॥ 13

"దదామీ"తిద్విజాయోక్త్వా పశ్చాద్యో నాస్తికోఽధమః ।
ఘోణస్నానపరిత్యక్తం సురాపం తం విదుర్బుధాః ॥ 14

గురువిప్రజనద్వేష్యం ఆత్మస్తుతిపరాయణమ్ ।
ఘోణస్నానపరిత్యక్తం త మాహుః స్తేయినంబుధాః ॥ 15

అసంస్కృతాన్నభోక్తారం పితృశేషాన్నభోజినమ్ ।
ఘోణస్నానపరిత్యక్తం తమాహుఃస్తేయినం ద్విజాః ॥ 16

పితృశేషాన్నదాతారం భ్రాతృభార్యరతిప్రియమ్ ।
పితృ శేషాన్నదాతారం మాతాపితృవిరోధినమ్ ।
ఘోణస్నానపరిత్యక్తం తమాహుః స్తేయినం బుధాః ॥ 17





అనంతరము పరమపవిత్రమగు ఘోణతీర్థమున ఉత్తరాఫల్గుణీ నక్షత్రముతో కూడిన శుక్లపక్షమున 9

సూర్యుడు మీనరాశియందుండగా స్నానమాచరించెను. ఆ ఘోణతీర్థమాహాత్మ్యమును ముల్లోకములయందు నెవరు తెలియగలరు?

## ఘోణతీర్థమున స్నానమాచరింపనివారలకు సంభవించు ఘోరపాపములను వర్ణించుట

కావున ఘోణతీర్థ మత్యుత్తమ పుణ్యప్రదమగు తీర్థము. 10

## ఘోణతీర్థమున స్నానము చేయకుండుటవలన కలుగుదోషములను చెప్పుట అను మిషతో అనేక పాపములను పేర్కొనుట

ఫలపుష్పభరితమగు తోటను ధ్వంసమొనరించినట్టి కౄరుని, కన్నియగు గుఱ్ఱము నమ్మిన వానిని, ఘోణస్నానము నొనరింపని వానిని బ్రహ్మఘాతకుడందురు. 11

దేవునిద్రవ్యము నపహరించినవానిని, దేవునకిచ్చిన వస్తువును తీసివేసికొనిన వానిని, ఘోణస్నానమొనరింపనివానిని బ్రహ్మఘాతుకుడని యందురు. 12

చెరువుగట్లను బ్రద్దలుకొట్టినవానిని, ఇతరుల స్త్రీలను కలయగోరు వానిని. ఘోణస్నానమొనరింపని వానిని దొంగయని ప్రాజ్ఞులు వక్కాణింతురు. 13

బ్రాహ్మణున కిచ్చెదనని పలికి మరల యొసంగని నీచాతినీచుని. ఘోణస్నానమొనరింపని వానిని, కల్లు త్రాగినవానితో సమానుడని పండితులు నుడివెదరు. 14

ఆచార్యుని, బ్రాహ్మణులను ద్వేషించువానిని, తనను తాను స్తుతించు కొనువానిని ఘోణస్నానము నొనరింపనివానిని దొంగగా విజ్ఞులు గణింతురు. 15

పితరులారగించగా మిగిలిన దానిని తినువానిని, ఘోణస్నాన మొనరింపని వానిని దొంగగా విజ్ఞులు లెక్కింతురు. 16

పితరులారగించగా మిగిలిన యన్నమునిచ్చువానిని, తల్లిదండ్రులతో కలహించు వానిని, ఘోణస్నానమును వీడినవానిని సజ్జనులు దొంగగా లెక్కింతురు. 17

పరస్త్రీ సజ్జనిరతం భ్రాతృభార్యారతి ప్రియమ్ ।
ఘోణస్నానపరిత్యక్తం తమాహుర్గురుతల్పగమ్ ॥ 18

చణ్డాలభాషిణం విప్రం సదైవాదర్భపాణికమ్ ।
ఘోణస్నానపరిత్యక్తం తత్సంసర్గం తు పఞ్చమమ్ ॥ 19

రజస్వలాశ్వచణ్డాల ధ్వనిం శ్రుత్వాఽన్నభోజినమ్ ।
ఘోణస్నాన పరిత్యక్తం తత్సంసర్గస్తు పఞ్చమమ్ ॥ 20

పురాణోద్వాహమౌఞ్జ్యాది ధర్మాణాం విఘ్నకారకమ్ ।
ఘోణస్నానపరిత్రక్తం తమాహుః పశుఘాతుకమ్ ॥ 21

శరణాగతహన్తారం సర్వతీర్థపరాఙ్ముఖమ్ ।
ఘోణస్నానపరిత్యక్తం త మాహుః భ్రూణహం బుధాః ॥ 22

పితృయజ్ఞపరిత్యాగం త్యక్తభార్యం కులాధమమ్ ।
ఘోణస్నానపరిత్యక్తం తమాహుర్గోవిఘాతుకమ్ ॥ 23

మహాపాపసమానాని క్షుద్రపాపాని యాని చ ।
ఘోణస్నానపరిత్యక్తం ఆశ్రయన్తి ద్విజోత్తమాః ॥ 24

## ఘోణస్నానస్య సర్వపాపాపనోదకత్వవర్ణనమ్

మహాపాపరతం విప్రాః శ్వపచం వా కులాధమమ్ ।
కౄరం కులాన్తకం కష్టం అదత్తం కర్మవర్జితమ్ ॥ 25





ఇతరుల భార్యల కలయికయం దాసక్తి కలవానిని సోదరుని భార్యతో రమింపగోరువానిని ఘోణస్నానమును వీడినవానిని గురుని భార్యను పొందిన పాపాత్మునిగా పరిగణింతురు. 18

చండాలులతో సంభాషించు బ్రాహ్మణుని, ఎల్లపుడును దర్భలు చేతియందులేక సంచరించువానిని, ఘోణస్నాన మొనరింపని వానిని, అట్టివానితో స్నేహమాచరించు వానిని, 19

రజస్వలయగు స్త్రీ, గుఱ్ఱము, చండాలుల ధ్వనిని వినుచు భోజన మొనరించువానిని ఘోణస్నానము నాచరింపనివానిని, అట్టివానితో, స్నేహమొనరించువానిని 20

పురాణ, వివాహ, ఉపనయనాదిధర్మ కార్యములకు విఘ్నమొనరించువానిని, ఘోణ స్నానము నాచరింపనివానిని పశువులను చంపు కటికవానినిగా వక్కాణింతురు 21

శరణుపొందినవారిని చంపినవానిని, సకల పుణ్యతీర్థముల యందు పెడమొగమై యుండువానిని (పుణ్యతీర్థస్నానమొనరింపని వానిని) ఘోణతీర్థములయందు పెడమొగమై యుండువానిని (పుణ్యతీర్థస్నాన మొనరింపనివానిని) ఘోణతీర్థస్నానమును చేయనివానిని చంటిబిడ్డను చంపిన పాపాత్మునితో సమానుడని పెద్దలు వచింతురు. 22

పితృకార్యమును వదలినవానిని, భార్యను వీడినవానిని, కులమును చెరుపబుట్టిన వానిని ఘోణస్నానమును వీడినవానిని గోవును చంపిన పాపాత్మునితో సమానుడందురు. 23

మహాపాపములతో సమానమైనవియు, నీచాతినీచపాపములను, ఘోణ స్నానమాచరింపని వానిని నాశ్రయించును. 24

**ఘోణస్నానమువలన సకల పాపములు పరిహరింపబడునని వర్ణించుట**

గొప్ప పాపముల నాచరించుటయందాసక్తి కలవానిని, ఛండాలుని, కులమును చెరుప పుట్టిననీచుని, కౄరుని, కులమును నశింపజేసినవానిని ఆచారదూరునికి ఎన్నడును దాన మొనరింపని వానిని స్వకులాచారముల వీడినవానిని 25

పశుఘ్నఞ్చ పరద్రోహ మాశ్రితం పిశునం తథా ।
అసత్యభాషిణం దమ్భం పరపాకరతం తథా ॥ 26

మిత్రద్రోహం కృతఘ్నఞ్చ భ్రూణహం చాతిపాతకమ్।
పరదారరతం పాపం పరాణామర్థసూచకమ్ ॥ 27

అనృతం కృషికర్మాణం స్వామిద్రోహఞ్చ వఞ్చకమ్।
సలోభం పితృహన్తారం సర్వదేవపరాఙ్ముఖమ్ ॥ 28

ఆత్మప్రశంసాం కుర్వాణం ధర్మవిఘ్నకరం శఠమ్ ।
అపాత్రవ్యయకర్తారం । సానుకూల్యవిభేదకమ్ ॥ 29

సుపల్లవఫలోపేత వృక్షవిచ్ఛేదకారకమ్ ।
విశ్వాసఘాతుకఞ్చైవ వీరహత్యాపరాయణమ్ ॥ 30

అనగ్నికమపుత్రఞ్చ విషకర్మప్రయోగిణమ్ ।
గురుద్వేషకరంపాపం దమ్పత్యోర్విరసావహమ్ ॥ 31

గ్రామాధిపత్యం కుర్వాణం తథా దేవాలయస్య చ ।
భృతకాధ్యాపకం విప్రం క్రూరకర్మపరాయణమ్ ॥ 32

ప్రకటీకృతపాపౌఘం గుహ్యాఘౌఘపరాయణమ్ ।
అజ్ఞానాదఘకర్తారం జ్ఞానాద్దుష్కర్మకారకమ్ ॥ 33

ఏతాన్ సర్వాంశ్చ విప్రేన్ద్రాః! ఘోణతీర్థం మనోహరమ్।
పునాతి స్నానపానాద్యైః అహో! తీర్థస్య వైభవమ్ ॥ 34





పశువులను చంపినవానిని, ఇతరులకు ద్రోహము నొనరించిన వానిని, కొండెములు చెప్పువానిని, అబద్ధములు చెప్పువానిని, డంబములు పలుకువానిని, ఇతరులు వండిపెట్టిన దానిని భుజించుటలో నాశగలవానిని 26

స్నేహితులకు ద్రోహము నొనరించినవానిని చేసినమేలును మరచినవానిని కడుపులోని శిశువును చంపిన మహాపాపము చేసినవానిని, ఇతరుల భార్యను నాశించువానిని చెప్పకూడని రహస్యము ఇతరులకు చెప్పువానిని 27

అసత్యవాదిని, తన కర్తృతలేని వ్యవసాయమొనరించువానిని, యజమానికి ద్రోహమొనరించువానిని, మోసగానిని, పిసినారిని, తండ్రిని చంపువానిని, ఏ దేవతలయందు నాసక్తి లేనివానిని 28

తనను తాను పొగడుకొనువానిని, ధర్మమునకు విఘ్నమొనరించు వానిని, మోసగానిని, తగనివారికై ధనమును వెచ్చించువానిని, అనుకూలముగా నున్నవారికి కలహములు కల్పించి విడదీయు వానిని 29

చక్కని చిగురులు, ఫలములతో కూడిన వృక్షమును ఛేదించు వానిని, నమ్మిన వారిని మోసగించువానిని, గార్హస్థ్యాగ్నిని విడచిన వానిని 30

అగ్నిహోత్రము నాచరింపనివానిని, పుత్రులు లేనివానిని, విషకర్మల నొనరించువానిని (మందులు పెట్టుట, చేతబడులు చేయుట) ఆచార్యుని ద్వేషించువానిని, దంపతులకు కలహములను పెట్టువానిని 31

గ్రామమునకు దేవాలయమునకధికారిని జీతము తీసికొని వేదాదివిద్యల నేర్పువానిని, క్రూరకర్మల నాచరించువానిని 32

తెలిసియనేక పాపముల నొనరించినవానిని, రహస్యముగా మహాపాపముల నొనరించినవానిని, తెలియక పాపముల నొనరించిన వానిని తెలిసియు చెడ్డకర్మల నాచరించువానిని 33

మనోహరమగు ఘోణతీర్థము తనయందు స్నానమాచరించుట, తన నీటిని స్నానము చేయుటలద్వారా పవిత్రమొనరించుచున్నది. ఈ తీర్థవైభవమెంత యాశ్చర్యకరమైనదోకదా ! 34

## తుమ్బురాఖ్యగన్ధర్వచరితమ్

శ్రీ సూతః
అత్రేతిహాసం వక్ష్యామి పురాణం పాపనాశనమ్ ।
సర్వపాపప్రశమనం అపవర్గఫలప్రదమ్ ॥ **35**

పురా గార్గ్యో మహాతేజాః సర్వవిద్యావిశారదః ।
సర్వజ్ఞో నీతిమాన్విప్రః ప్రాహ చేత్థం జితేన్ద్రియః ॥ **36**

దేవలఞ్చ మహాత్మానం నమస్కృత్య ప్రసన్నధీః ।
కథయస్వ మహాభాగ మయి కారుణికో భవ !
ఘోణతీర్థస్య మాహాత్మ్యం సర్వపాపహరం శుభమ్॥ **37**

దేవలః :-
తుమ్బురు ర్నామ గన్ధర్వో భార్యాం శప్త్వా పతివ్రతామ్।
అత్ర స్నాత్వా సమభ్యర్చ్య వేఙ్కటేశం దయానిధిమ్।
ప్రాప్తవాన్ విష్ణులోకం వై పునరావృత్తివర్జితమ్ ॥ **38**

గార్గ్యః
కిమర్థం దేవల! ఋషే భార్యాం రూపవతీం స్త్రియమ్।
తుమ్బురుర్నామ గన్ధర్వః సర్వవిద్యావిశారదః ॥ **39**

శప్తవాన్ కేన దోషేణ భార్యాం సర్వగుణాన్వితామ్ ।
తద్వదస్వ మహాభాగ! శ్రోతుం కౌతూహలం హి మే॥ **40**

### స్వభార్యాయై తుమ్బురూపదిష్టమాఘస్నానవిధిప్రకారః

దేవలః
తుమ్బురుర్నామగన్ధర్వో భార్యాం ప్రీత్యా హ్యువాచ హ।
మాఘత్రయే మయా సాకం స్నానం కురు మలాపహమ్ ॥ **41**





## తుంబురుడను గంధర్వుని చరిత్రము

**శ్రీ సూతుడు**
శౌనకాదులారా! పురాతనమును, సంచిత పాపహరమును ఆగామి సకలపాపపరిహారకమును, మోక్షము నొసంగు చరిత్ర నొకదానిని తెలిపెదను వినుడు. 35

పూర్వము మహాతేజశ్శాలియు, సకల విద్యాపారంగతుడును, సర్వజ్ఞుడును, నీతిగల వాడును, బ్రాహ్మణుడును, ఇంద్రియముల జయించినవాడునగు గర్గమహర్షి36

మహాత్ముడగు దేవలునకు నమస్కరించి నిర్మలమగు మనస్సుతో- పరమపూజ్యా! నాయందు దయయుంచి సర్వపాపహరమును పుణ్యప్రదమునగు ఘోణతీర్థ మాహాత్మ్యము నెఱింగింపుమని యడిగెను. 37

**దేవలుడు**
దేవలుడిట్లు చెప్పుట కారంభించెను తుంబురుడను గంధర్వుడు పతివ్రతయగు భార్యను శపించి ఘోణతీర్థమునస్నానమాచరించి కరుణాసముద్రుడగు శ్రీశ్రీనివాసుని పూజించి పునర్జన్మ రహితమగు విష్ణులోకమును పొందెను. 38

**గర్గుడు**
అని దేవలుడు తెలుపగా గర్గమహర్షి దేవలా! మహర్షే! అందమైన దియు సర్వగుణశోభితయగు భార్యను సకల విద్యాపారంగతుడగు తుంబురుడు 39

ఏ దోషముచే శపించెనో దానిని నా కెఱింగింపుము. వినకుతూ హలమగుచున్నదని యడిగెను. 40

### తన భార్యకు తుంబురుడు మాఘస్నాన నియమములనుపదేశించుట

దేవలుడిట్లు తెలిపెను-ఒకానొకతరి తుంబురుడు తన భార్యతో ప్రీతిపూర్వకముగా మూడు మాఘమాసములు వరు సగా నాతో గూడ కల్మషహరమగు మాఘస్నాన మాచరింపుము. 41

మాఘమాస్యుదితే సూర్యే సర్వకల్మషనాశనే ।
తీరేఽస్మిన్ విష్ణుపూజార్థం గోమయాలేపనం కురు॥ 42

రఙ్గవల్ల్యాదిభిః శుభ్ర పద్మస్వస్తికధాతుభిః ।
శుశ్రూషాం కురు మే విష్ణోః మాసేఽస్మిన్ మఙ్గళప్రదే॥ 43

మాఘేఽస్మిన్ మాధవస్యాస్య కురు త్వం దీపవర్తికామ్।
సధూపం పావకం భక్త్యా సమర్పయ హరేః పురః ॥ 44

కురు పాకం శుచిర్భూత్వా మాధవాయ మహాత్మనే।
ప్రదక్షిణనమస్కారైః భక్త్యా మాఘే మయా సహ ॥ 45

కురుష్వ దేవదేవస్య సపర్యాం విష్ణవేఽన్వహమ్ ।
పురాణశ్రవణం విష్ణోః కురు నిత్యమతన్ద్రితః ॥ 46

నిత్యం స్నాత్వా ప్రయత్నేన పిబ పాదోదకం హరేః ।
కృష్ణ! విష్ణో! ముకున్దేతి నారాయణ! జనార్దన! ॥ 47

అచ్యుతానన్త! విశ్వాత్మన్! ఇతి కీర్తయ సన్తతమ్ ।
క్రోధమాత్సర్యలోభాదీన్ త్యక్త్వాత్వం వ్రతమాచర ।
తేన తే జాయతే ముక్తిః విష్ణులోకశ్చ శాశ్వతః ॥ 48

### భార్యాం ప్రతి తుమ్బురుదత్తశాపతద్విముక్తిప్రకారౌ

ఇత్థం సా భర్తృగదితం శ్రుత్వా గన్ధర్వవల్లభా ।
భర్తారమబ్రవీత్కోపాత్ అసహ్యం దుర్గతిప్రదమ్ ॥ 49

మాఘే చోద్భూతశీతే తు ప్రాతర్మన్దోదితే రవౌ ।
కథం నిమజ్జయేదస్మిన్ మాఘే శీతార్తిదేఽనఘ ॥ 50

యత్త్వయోక్తాని కర్మాణి న శక్యాని మయాఽసకృత్।
న కరోమి పతే స్నానం ప్రాతః కాలే త్వయా సహ ॥ 51





మాఘమాసమున సకల పాపముల పారద్రోలజాలు సూర్యభగవా నుదుదయించు సమయమునకే ఘోణతీర్థతీరమున విష్ణుపూజకై ఆవుపేడతో నలుకుము. 42

ముగ్గులతోను స్వచ్ఛమగు పద్మరాగములతోను మంగళప్రదములగు గైరికాది ధాతువులతోను, మంగళకరమగు నీ మాఘ మాసమున నా శ్రీమన్నారాయణునకు సేవల నొనరింపుము. 43

ఈ మాఘమాసమున శ్రీమన్నారాయణునకు వత్తులతో నమర్చిన దీపము నమర్చుము. సాంబ్రాణిధూపముతో నగ్నిని శ్రీమన్నారాయణుని ఎదుట నుంచుము.

నీవు పరిశుద్ధురాలవై భగవదర్చనకై వంటచేయుము. నాతో గూడ మాఘమాసమున ప్రదక్షిణ నమస్కారముల నాచరింపుము. 45

ప్రతిదినమిట్లు మాఘమాసమంతయు శ్రీమన్నారాయణునకు శుశ్రూష నొనరింపుము. ప్రతిదినము సావధానచిత్తముతో పురాణము నాకర్ణింపుము. 46

ప్రతిదినమును చక్కని శ్రద్ధతో స్నానమాచరించి విష్ణుచరణామృతమును (పాదప్రక్షాళన మొనరించిన తీర్థమును) పానము చేయుము. కృష్ణా!విష్ణో!ముకుందా! నారాయణా! జనార్దనా! 47

అచ్యుతా! అనంతా! విశ్వాత్మా! యనికీర్తించుచుండుము. కోపమును అసూయను, లోభమునువీడి వ్రతము నాచరింపుము. దానివలన నీకు సంసారవిముక్తియును నిత్యమగు పరమపదము లభింపగలదు. 48

### తుంబురుడు భార్యను శపించి మరల శాపవిమోచనము నెఱింగించుట

ఇట్లు తుంబురుడు తెలుపగా నా గంధర్వకాంతయగు భార్య కోపముతో కర్ణకఠోరములును, నరకము నొసంగు మాటలతో 49

పాపరహితా! మిక్కిలి చలిగాలి వీచుచుండ, సూర్యుడు మెల్లమెల్లగా నుదయించు చుండ చలిబాధ నొసంగెడు మాఘమాసమున నెట్లు స్నానమాచరింపగలను? 50

నీవు విధించిన కృత్యముల నెన్నటికిని నే నాచరింపజాలను. ప్రాతఃకాలమున నీతో స్నానమొనరింపజాలను. 51

మృతే శీతాతిపాతేన న చ మే రక్షకో భవాన్ ।
ఇత్యేవముదితం శ్రుత్వా పతిర్గన్ధర్వవల్లభః ॥ 52

స శాన్తోఽపి శశాపాథ భార్యాఞ్చాప్రియవాదినీమ్।
"పుత్రఞ్చ ధర్మవిముఖం భార్యాఞ్చాప్రియభాషిణీమ్॥ 53

అబ్రహ్మణ్యఞ్చ రాజానం సద్యః శాపేన దణ్డయేత్।
ఇతి న్యాయం విచిన్త్యాసౌ శశాపేత్థం సతీం తదా ॥ 54

వేఙ్కటాద్రౌ మహాపుణ్యే సర్వపాతకనాశనే ।
ఘోణతీర్థసమీపే చ పిప్పలద్రుమకోటరే ॥ 55

తత్రామ్బురహితే మూఢే! మణ్డూకా భవ కేవలమ్ ।
ఇత్యేవం భర్తృవాక్యం తత్ శ్రుత్వా గన్ధర్వవల్లభా ॥ 56

పతిత్వా పాదయోస్తస్య తుమ్బురుం ప్రార్థయత్సతీ।
విశాపమవదత్పశ్చాత్ భర్తా వై తుమ్బురుస్తదా ॥ 57

అగస్త్యో వై మహాభాగః తపస్వీ విజితేన్ద్రియః ।
ఘోణతీర్థవరే స్నాత్వా పౌర్ణమాస్యాం మహాతిథౌ ॥ 58

శిష్యేభ్యో వై యదా తస్మిన్ అశ్వత్థద్రుమసన్నిధౌ ।
ఘోణతీర్థస్య మాహాత్మ్యం వక్తి వై బ్రాహ్మణోత్తమః ॥ 59

తదా పిప్పలవృక్షస్య కోటరే త్వం సమాహితా ।
శ్రుత్వా వై ఘోణతీర్థస్య మాహాత్మ్యం మోక్షదాయకమ్॥ 60

విధూయ సర్వపాపాని మయా సాకం రమిష్యసి।
ఇత్యుక్త్వా విరరామాథ ధర్మపత్నీ పతివ్రతా ॥ 61

భర్తృశాపాన్మహాఘోరాత్ మణ్డూకతనుమాశ్రితా ।
శేషాద్రిశిఖరే తస్మిన్ ఘోణతీర్థస్య దక్షిణే ॥ 62





నేను చలిబాధచే చనిపోయిన నీవు రక్షింపజాలవు అని యిట్లు పలుకగా తుంబురు
డా మాటలను విని 52

శాంతగుణము కలవాడైనను పరుషభాషణములు భాషించుచున్న భార్యను
"ధర్మకార్యముల నొనరించుటయం దాసక్తిలేని పుత్రుని, పరుషభాషణములు పలుకు
భార్యను 53

బ్రాహ్మణుల నాదరింపని రాజును, వెంటనే శాపమొసగి దండింపవలె"నను
న్యాయమును తలంచి ఇట్లు శపించెను. 54

మూఢురాలా! మహాపవిత్రమును, సకలదురితహరమగు వేంకటాచలమున
ఘోణతీర్థసమీపమునున్న రావిచెట్టుయొక్క తొఱ్ఱలో 55

నీరులేని ప్రదేశమున కప్పవైపడియుండుము అని తుంబురుడు శపింపగా శాపమును
విని భార్య 56

అతని పాదములపైబడి ప్రార్థించెను. అంత భర్తయగు తుంబురుడు 57

ఇంద్రియములను జయించిన తపశ్శాలియు పరమపూజ్యుడును బ్రాహ్మణోత్త
ముడునునగు అగస్త్యుడు పౌర్ణమిదినమున ఘోణతీర్థమున స్నానమాచరించి 58

రావిచెట్టు క్రింద శిష్యులకు ఘోణతీర్థమాహాత్మ్యమును తెలుపు చుండును. 59

అప్పుడు నీవు రావిచెట్టు తొఱ్ఱలోనుండి సావధానవై మోక్షము నొసంగు
ఘోణతీర్థమాహాత్మ్యమును విని 60

సకల పాపములను పోగొట్టుకొనినాతో సుఖింపగలవ'ని శాప విమోచనమును
చెప్పి ఊరుకొనెను. పతివ్రతయగు తుంబురుని భార్య 61

మహా భయంకరమగు భర్త శాపముచే కప్పరూపమున వేంకటాచల మునందలి
ఘోణతీర్థ దక్షిణదిగ్భాగమునందలి 62

శనైశ్శనైర్గతా నారీ పిప్పలద్రుమకోటరమ్ ।
అబ్దాయుతం గతం తస్యాః అశ్వత్థద్రుమకోటరే ॥ 63

తతః కాలాన్తరేఽగస్త్యో శ్రీవేఙ్కటాద్రిం మనోహరమ్।
గత్వా శ్రీస్వామితీర్థే చ స్నాత్వా నియమపూర్వకమ్ ॥ 64

వరాహస్వామినం దేవం నత్వా తీర్థస్య దక్షిణే ।
వేఙ్కటేశాలయం గత్వా శ్రీనివాసం కృపానిధిమ్ ॥ 65

వేదవేద్యం విశాలాక్షం దేవదేవం సనాతనమ్ ।
నత్వాఽగస్త్యోమహాభాగో ఘోణతీర్థం తతో యయౌ॥ 66

తత్ర స్నాత్వా తీర్థవర్యే స్వశిష్యైఃయోగినాం వరః ।
పిప్పలద్రుమఛాయాయాం శిష్యేభ్యో భక్తిపూర్వకమ్॥ 67

ఘోణతీర్థస్య మాహాత్మ్యం బ్రహ్మహత్యావినాశకమ్।
సర్వమఙ్గళదం పుణ్యం సర్వసమ్పత్ప్రదాయకమ్ ।
ఉక్తవాన్ యోగినాం శ్రేష్ఠో హ్యగస్త్యో భగవానృషిః ॥ 68

### ఘోణతీర్థేఽగస్త్యదర్శనేన తుమ్బురుపత్న్యాః వర్షాభూత్వనివృత్తిః

తదా శ్రుత్వా తు వర్షాభూః పాదయోస్తస్య యోగినః ।
పతిత్వా జ్ఞానదీపేన విదిత్వా వైభవం మునేః ॥ 69

పూర్వరూపం సమాసాద్య నారీరూపం మనోహరమ్।
అగస్త్య! యోగినాం శ్రేష్ఠ రక్ష ! రక్ష! దయానిధే ! ॥ 70

మాం రక్ష ! దయయా బ్రహ్మన్ ! పతివాక్యవిరోధినీమ్।
ఇత్యుక్త్వా తం విశాలాక్షీ విరరామ తతః పరమ్ ॥ 71

అగస్త్యః :-
కా త్వం సుశ్రోణి ! భద్రం తే భేకజన్మప్రదాయకమ్।
పాపం పూర్వభవే చాసీత్ తద్వదస్వ చ మా చిరమ్॥ 72





రావిచెట్టుతొఱ్ఱను మెల్లగా జేరెను. ఆ తొఱ్ఱలో అనేకవేల సంవత్సరములు గడచి పోయెను. 63

అంత చాలకాలమునకు అగస్త్యుడు మనోహరమగు వేంకటా చలమునకేగి స్వామిపుష్కరిణిలో విధివిధానముగా స్నానమాచరించి 64

స్వామికి నమస్కరించి ఆ పుష్కరిణికి దక్షిణముననున్న వేంకటేశుని ఆలయమునకు జని దయాసముద్రుడును, 65

వేదములచే నెఱుంగతగినవాడును, విశాలనేత్రుడును, దేవాది దేవుడును, అనాదిపురుషుడునగు శ్రీనివాసునకు నమస్కరించి ఘోణతీర్థమున కేగెను. 66

తన శిష్యులతో గూడ ఘోణతీర్థమున స్నానమాచరించి రావిచెట్టు నీడలో తన శిష్యులకు భక్తితో 67

యోగిశ్రేష్ఠుడగు నా మహర్షి బ్రహ్మహత్య నంతరింపజేయునదియు, సకల మంగళములు నొసంగునదియు సమస్త సంపదల చేకూర్చునదియు ఘోణతీర్థ మాహాత్మ్యమును తెలుపుచుండెను. 68

### ఘోణతీర్థమున అగస్త్య దర్శనముచే తుంబురుని భార్యకు కప్పరూపము పోవుట

కప్పరూపముననున్న తుంబురునిభార్య ఆ మాహాత్మ్యమును విని ఆ మునీంద్రుని పాదములపై బడి జ్ఞానముకలదై యాతని మాహాత్మ్యము నెఱింగి 69

తన పూర్వపు సుందర స్త్రీ రూపమును ధరించి "అగస్త్యా! యోగీంద్రా! దయాసముద్రా! రక్షింపుము, రక్షింపుము. 70

భర్తృవచన తిరస్కారమొనరించిన నన్ను దయతో రక్షింపుము'ని ప్రార్థించి మిన్నకుండెను. 71

అగస్త్యుడు :-
అగస్త్యుడా నారీలలామనుగాంచి సుందరీ! నీ వెవతెవు? నీకీ కప్పజన్మ కలుగుటకు పూర్వజన్మమున నీవాచరించిన దుష్కృత్య మేమి? తొందరగా తెలుపు'మని యడిగెను. 72

తుమ్బురుర్నామ గన్ధర్వః సర్వవిద్యావిశారదః ।
తస్య భార్యాఽస్మ్యహం విప్ర! హ్యగస్త్య! మునిసేవిత॥ 73

భర్తా మే సర్వధర్మజ్ఞః తుమ్బురుర్మునిసత్తమః ।
సర్వధర్మాన్ మనోజ్ఞా త్వం కురు నిత్యం మయా సహ॥ 74

పతివాక్యం తదా శ్రుత్వా పరలోకోపకారకమ్ ।
అసహ్యం వాక్యమత్యుగ్రం దుర్గతిప్రదమేవ హి ।
మయా చోక్తం హి దుర్బుద్ధ్యా హే తాత !మునిసత్తమ!॥ 75

## అగస్త్యకథిత పతివ్రతాధర్మాః

అగస్త్యః :-

కుశాగ్రబుద్ధిస్తే భర్తా శశాప త్వాం రుషా ఽన్వితః ।
ఏవం శాపో యుక్త ఏవ పతివాక్యవిరోధినీమ్ ॥ 76

పతివాక్యమనాదృత్య స్వేచ్ఛయా వర్తతే తు యా ।
సా నారీ నిరయే ఘోరే పతత్యా చన్ద్రతారకమ్ ॥ 77

న స్వాతన్త్ర్యం తు నారీణాం నోల్లంఘ్యం పతిభాషణమ్।
పాతివ్రత్యేన పుణ్యేన పతిశుశ్రూషణేన చ ॥ 78

స్త్రియో విష్ణుపదం యాన్తి న చాన్యైరపి సువ్రతైః ।
పతిర్మాతా పతిర్విష్ణుః పతిర్బ్రహ్మా పతిః శివః ॥ 79

పతిర్గురుః పతిస్తీర్థం ఇతి స్త్రీణాం విదుర్బుధాః ।
పతివాక్యమపాకృత్య యా నారీ సుకృతైః పరైః ॥ 80

సదైవ యుజ్యతే సాఽపి నైవ శుద్ధా భవేత్సకృత్ ।
పతిహీనా తు యా నారీ గురుభిః ధర్మవిత్తమైః ॥ 81





ఆ మాటల కాసుందరి “అగస్త్యా! సకల యోగివంద్యా ! సకలవిద్యాపారంగతుడగు తుంబురుడను గంధర్వుని భార్యను. 73

సకల ధర్మవేత్తయగు నాతడు నన్ను తనతో సకలధర్మముల ననుష్ఠింపుమని యాజ్ఞాపింపగా 74

పరలోకప్రాప్తి కుపాయమగు భర్తమాటను తిరస్కరించి దుర్బుద్ధితో కర్ణకఠోరమును, పరుషమును దుర్గతినొసంగు మాటలనాడితిన'ని పలికెను. 75

## అగస్త్యుడు తెలిపిన పతివ్రత ధర్మములు

అగస్త్యుడు :-

సూక్ష్మబుద్ధియగు నీ భర్త నీ మాటలకు కోపించి నిన్ను శపించెను. భర్త కెదురాడు భార్యలకిట్టి శాపము తగియేయున్నది. 76

పతివాక్యము నాదరింపక స్వైరవిహారమొనర్చు యువతి చంద్ర నక్షత్రములున్నంత దనుక ఘోరనరకము ననుభవించుట తథ్యము. 77

స్త్రీలు స్వతంత్రముగానుండరాదు. భర్తమాటల తిరస్కరింపరాదు. పాతివ్రత్యమునను, పతి శుశ్రూషవలనను 78

స్త్రీలు మోక్షసామ్రాజ్యమునలంకరింతురు. ఇతర వ్రతములచే నా మోక్షము లభింపజాలదు. స్త్రీకి పతియే తల్లి, పతియే విష్ణువు, పతియే బ్రహ్మ, పతియే శివుడు. 79

పతియే గురువు, పతియే పుణ్యతీర్థమని పెద్దలు వక్కాణింతురు. పతివచనమును తిరస్కరించి ఇతరపుణ్యవ్రతములచే 80

పుణ్యమును సంపాదింపగోరు యువతి పవిత్రతనందజాలదు. భర్తలేని స్త్రీ ధర్మశాస్త్రము నెఱింగిన మహనీయులచే 81

సా కృతజ్ఞా విదధ్యాత్తు వ్రతం ధర్మఫలప్రదమ్ ।
పతినా ప్రేరితా సైవ పతిబుద్ధిపరాయణా ॥ 82

పతిపాదాబ్జతీర్థేన యా స్నాతా సా హరిప్రియా ।
సా స్నాతా సర్వతీర్థేషు గఙ్గాదిషు న సంశయః ॥ 83

తస్మాత్త్వత్కృతదోషస్తు త్వామాయాతీతి తత్ఫలమ్।
భుఙ్క్ష్వాస్త్రేఽత్ర శృణ్వన్త్యా ఘోణతీర్థస్య వైభవమ్।
ముక్తిరాసీచ్ఛుభాఙ్గం తత్ నారీరూపం పునర్యథా ॥ 84

శ్రీ సూతః :-
తస్మాద్ఘోణస్య తీర్థస్య తుమ్బుతీర్థమితీహ వై ।
లోకే ప్రసిద్ధిరభవత్ అహో! తీర్థస్య వైభవమ్ ॥ 85

## ఘోణతీర్థస్నాతౄణాం నానావిధఫలప్రాప్తిః

ఘోణతీర్థే మహాపుణ్యే సర్వపాపవినాశిని ।
స్నాన్తి యే పౌర్ణమాస్యాం వై శౌనకాద్యా మహౌజసః ॥ 86

తేషాం క్రతుఫలం పుణ్యం తీర్థాయుతఫలం భవేత్।
కపిలాగోసహస్రన్తు యో దదాతి దినే దినే ॥ 87

తత్ఫలం సమవాప్నోతి స్నానాత్తుమ్బురుతీర్థకే ।
రత్నకోటిసహస్రాణి యో దదాతి దినే దినే ॥ 88

మత్తేభానాం సహస్రాణి తథైవాశ్వాయుతాన్యపి !
తత్ఫలం సమవాప్నోతి ఘోణతీర్థావగాహనాత్ ॥ 89

కన్యాకోటిప్రదానేన యత్ఫలం ఋషిభిః స్మృతమ్।
తత్ఫలం సమవాప్నోతి ఘోణతీర్థాచ్చ పావనాత్ ॥ 90





ధర్మములనెఱింగి ధర్మఫలమునొసంగు వ్రతమునాచరింప వచ్చును. భర్తచే ప్రేరేపింపబడి భర్త సిద్ధాంతమునందే మనస్సు కలదై 82

భర్త పాదోదకముచే స్నానమాచరించిన యంగన శ్రీమన్నారాయణుని ప్రీతి పాత్రమగుచున్నది. ఆమెకు సర్వతీర్థములయందు గంగాదిమహానదులయందు స్నానమొనరించినఫలము తప్పక సిద్ధించుచున్నది. సందేహములేదు. 83

కావున నీవు చేసిన పాపఫలితమే నిన్ననుసరించి వచ్చినది. ఆ ఫలము ననుభవించుచు ఘోణతీర్థవైభవమును వినుటచే యా రూపమునుండి విముక్తియు సుందరనారీ రూపమును సిద్ధియు లభించినవని పలికెను. 84

కావున శౌనకాది మహర్షులారా! ఈ వృత్తాంతముచే ఘోణ తీర్థమునకు తుంబురు తీర్థమను పేరు కలిగినది. ఈ తీర్థవైభవము వచింప శక్యముకానిది. 85

## ఘోణతీర్థమున స్నాన మాచరించినవాని కనేక ఫలములు కలుగుట.

మహాపవిత్రమును పాపపరిహారకమునగు ఘోణతీర్థమున పౌర్ణమి దినమున స్నాన మాచరించినవారికి 86

యజ్ఞముల నొనరించిన ఫలితమును అనేకవేల తీర్థరాజస్నాన ఫలమును లభించును. ప్రతిదినమునను వేలకొలది కపిలగోవు లచే దాన మొనరించిన ఫలితమును 87

తుంబురుతీర్థస్నానముచే బడయవచ్చును. కోట్లకొలది రత్నముల దానమొనరించుటవలన లభించు ఫలితమును 88

వేలకొలది ఏనుగులను, అనేకవేల గుఱ్ఱములను దానమొన రించిన ఫలితమును తుంబురు తీర్థ స్నానమాత్రముననే లభించును. 89

కోటి కన్యాదానములకు ఋషులచే నే ఫలితము చెప్పబడినదో దానిని తుంబురు తీర్థావగాహనమున లభింపవచ్చును. 90

హేమామ్బరసహస్రం యః కురుక్షేత్రే ప్రయచ్ఛతి ।
తత్ఫలం సమవాప్నోతి ఘోణతీర్థస్య వైభవాత్ ॥ 91

గుర్వర్థే బ్రాహ్మణార్థే వా స్వామ్యర్థే యస్త్యజేత్తనుమ్ ।
తత్ఫలం సమవాప్నోతి ఘోణతీర్థస్య వైభవాత్ ॥ 92

ఆపన్నార్తిహరాణాఞ్చ తీర్థసేవాపరాత్మనామ్ ।
సత్యవ్రతానాం యత్పుణ్యం ఘోణతీర్థాచ్చ తద్భవేత్॥ 93

యత్ఫలం శ్రాద్ధకర్తౄణాం పితౄణామిన్దుసఙ్క్షయే।
తత్ఫలం సమవాప్నోతి ఘోణతీర్థాద్ధి పావనాత్ ॥ 94

గఙ్గాయాం నర్మదాయాం చ సరయూచన్ద్రభాగయోః ।
సర్వేషు పుణ్యతీర్థేషు యః స్నానం కురుతే నరః ॥ 95

తత్ఫలం సమవాప్నోతి ఘోణతీర్థాద్ధి పావనాత్ ।
తస్మాత్పుణ్యతమం తీర్థం ఘోణతీర్థం విదుర్బుధాః ॥ 96

య ఇమం శ్రుణుతేఽధ్యాయం సర్వపాపనిబర్హణమ్ ।
వాజపేయఫలం తస్య విష్ణులోకశ్చ శాశ్వతః ॥ 97

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
తుమ్బురుతీర్థమాహాత్మ్యవర్ణనం నామ షోడశోఽధ్యాయః.





కురుక్షేత్రమున బంగారు వస్త్రదానమున లభించు ఫలితము ఘోణతీర్థ స్నానముచే బడయవచ్చును. 91

ఆచార్యులకొఱకుకాని, బ్రాహ్మణులకొఱకుకాని, యజమాని కొఱకుగాని శరీరమును విడచినఫలము ఘోణతీర్థస్నాన వైభవ మున పొందవచ్చును. 92

కష్టములోనున్నవారి కష్టములను పోగొట్టుటవలన లభించు ఫలమును, తీర్థయాత్రల సేవించుటలో నాసక్తికలవారి పుణ్య ఫలమును, సత్యమును నియమముగ పాలించు వాని ఫలము ఘోణతీర్థ స్నానమున సిద్ధించును. 93

అమావాస్య సమయమున పితృతర్పణ శ్రాద్ధాదుల నొనరించిన ఫలితము ఘోణతీర్థ స్నానముచే లభింపవచ్చును. 94

గంగా, నర్మదా, సరయూ, చంద్రభాగాది సకలపుణ్యతీర్థ స్నాన ఫలితమును 95

పవిత్రఘోణనదీ స్నానమున సిద్ధించును. కావున ప్రాజ్ఞులు ఘోణతీర్థమత్యుత్తమ తీర్థమని పలుకుదురు. 96

సకల కల్మషహరమగు నీ అధ్యాయమును వినినవారు వాజపేయ యాగ మొనరించిన ఫలితమును శాశ్వతవిష్ణు లోకమును నందుదురు. 97

ఇది శ్రీ స్కాందపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున
తుంబురు తీర్థమాహాత్మ్యవర్ణనమను పదునారవ అధ్యాయము.

# అథ సప్తదశోఽధ్యాయః

## శ్రీవేఙ్కటాచలస్య సర్వపుణ్యతీర్థాధారత్వవర్ణనమ్

ఋషయః :-

వేఙ్కటాద్రౌ మహాపుణ్యే సర్వసఙ్కటనాశనే ।
సన్తి వై కతి తీర్థాని సూత! పౌరాణికోత్తమ ॥ 1

తేషాం సంఖ్యాఞ్చ మే బ్రూహి! కతి ముఖ్యాని? తత్ర వై!
తత్రాప్యత్యన్తముఖ్యాని! వద నో మునిసత్తమ ! ॥ 2

సద్ధర్మరతిదాన్యత్ర కతి ముఖ్యాని? తాని చ ।
కాని చ జ్ఞానదాన్యత్ర భక్తివైరాగ్యదాని చ? ।
ముక్తిప్రదాని కాన్యత్ర? తాని మే వద సువ్రత ॥ 3

శ్రీ సూత: -

షట్షష్టికోటితీర్థాని పుణ్యాన్యత్ర నగోత్తమే ।
అష్టోత్తరసహస్రాణి తేషు ముఖ్యాని సువ్రత ॥ 4

సద్ధర్మరతిదాన్యత్ర సన్తి చాష్టోత్తరం శతమ్ ।
సహస్రేభ్యశ్చ ముఖ్యాని పృథక్ తేభ్యశ్చ తాని చ ॥
భక్తివైరాగ్యదాన్యత్ర షష్టిరష్టోత్తరే శతే ॥ 5

ముక్తిదాన్యత్ర షట్ చైవ వేఙ్కటాచలమూర్ధని ।
స్వామిపుష్కరిణీ చైవ వియద్గఙ్గా తతః పరమ్ ॥ 6

పశ్చాత్పాపవినాశఞ్చ పాణ్డుతీర్థమతః పరమ్ ।
కుమారధారికాతీర్థం తుమ్బోస్తీర్థమతః పరమ్ ॥ 7





# పదునేడవ అధ్యాయము

## శ్రీ వేంకటాచలపర్వతమన్ని తీర్థరాజములకాధారమని వర్ణించుట

మహర్షులు :-

ఓ ఉత్తమ పురాణవేత్తా! సూతా! మహాపవిత్రమును సకల బాధలను పోగొట్టు వేంకటాచలముననెన్నితీర్థములుకలవో? 1

వాటి సంఖ్య ఎంతయో? అందెన్ని ముఖ్యమైనవో? ఆ ముఖ్యమగు వానిలో మరల మిక్కిలి ముఖ్యమైనవెన్నియో మాకు సెలవిమ్ము. 2

మరియు మంచిధర్మముల నాచరించుటయం దాసక్తి కలిగించున వెన్నియో అందు ముఖ్యమైనవియును, జ్ఞానమునొసంగున వెన్నియో, భక్తిని, వైరాగ్యమును, ముక్తి నొసంగున వెన్నియో, మాకెఱింగింప మని శౌనకాది మహర్షులు పురాణములు చెప్పుటలో నేర్పుగల సూతుని ప్రశ్నించిరి. 3

**శ్రీ సూతుడు**

సూతు డిట్లు చెప్పదొడంగెను. శ్రీ వేంకటాచలమున అరువది యారు కోట్లతీర్థములు గలవు. వాటిలో వేయిఎనిమిది తీర్థములు ముఖ్యమైనవి. 4

ఆ వేయి తీర్థములలో నూట ఎనిమిది తీర్థములు సద్ధర్మాను ష్ఠానమున నాసక్తిని కలిగించునవి. మరల ఆ నూటయెనిమిది తీర్థములలోను భక్తివైరాగ్యముల నొసంగునవి యారు తీర్థములు. 5

వేంకటాద్రిపై మోక్షము నొసంగునట్టి తీర్థరాజములు 1. స్వామి పుష్కరిణి 2. ఆకాశగంగ 6

(3) పాపవినాశము 4) పాండుతీర్థము 5) కుమారధారికా తీర్థము 6) తుంబురు తీర్థము అను ఈ యారుతీర్థములును (వేంకటా చలమున విలసిల్లుచున్నవి) 7

## స్వామిపుష్కరిణ్యాది షట్తీర్థ స్నానకాలనిర్ణయః

కుమ్భమాసే పౌర్ణమాస్యాం మఘాయోగో యదా భవేత్।
కుమారధారికాం యాన్తి సర్వతీర్థాని హే ద్విజాః ॥ 8

తత్ర యః స్నాతి విప్రేన్ద్రాః రాజసూయఫలం లభేత్ ।
ముక్తిశ్చ భవితా తత్ర నాత్ర కార్యా విచారణా ॥ 9

అన్నదానవిధిస్తత్ర సార్ధం దక్షిణయా ద్విజాః ।
ఉత్తరాఫల్గుణీయుక్త శుక్లపక్షీయపర్వణి ॥ 10

తుమ్బోస్తీర్థం మీనసంస్థే రవౌ తీర్థాని సర్వశః ।
అపరాహ్ణే సమాయాన్తి తత్ర స్నాతో న జాయతే ॥ 11

మౌఞ్జీబన్ధం వివాహఞ్చ కారయేత్ ద్రవ్యదానతః ।
మేషసఙ్క్రమణే భానౌ చిత్రానక్షత్రసంయుతే ॥ 12

పౌర్ణమాస్యాం సమాయాన్తి వియద్గఙ్గాం తథైవ చ ।
తత్ర స్నాత్వా నరః సద్యః శతక్రతుఫలం లభేత్ ॥ 13

సువర్ణం తత్ర దాతవ్యం కన్యాదానం విశేషతః ।
వృషభస్థే రవౌ విప్రాః ద్వాదశ్యాం హరివాసరే ॥ 14

శుక్లే వాఽపృథ కృష్ణే వా భౌమేనాపి సమన్వితే ।
పాణ్డుతీర్థం సమాయాన్తి గఙ్గాదీని జగత్త్రయే ॥ 15

తత్ర స్నాత్వా చ గాం దత్వా ముచ్యతే ప్రతిబన్ధకాత్ ।
ఆశ్వయుక్ఛుక్లపక్షే చ సప్తమ్యాం భానువాసరే ॥ 16

ఉత్తరాషాఢయుక్తాయాం తథా పాపవినాశనమ్ ।
ఉత్తరాభాద్రయుక్తాయాం ద్వాదశ్యాం వా సమాగతః ॥ 17





## స్వామిపుష్కరిణి మొదలగు నారు తీర్థములలో స్నానమొనరింప వలసిన కాలనిర్ణయము.

కుంభమాసమున పౌర్ణమిదినమున మఖానక్షత్రమున కుమార ధారికలో నన్నితీర్థములును వచ్చి కలియును. 8

ఆ సమయమున నందు స్నాన మాచరించిన రాజసూయ యాగఫల మును, మోక్షమును సిద్ధించును. ఇందు సందియమొంద నవసరములేదు. 9

దక్షిణలతో నన్నదానమునాచరింపవలెను. ఉత్తరాఫల్గుణీ నక్షత్రముతో గూడిన శుక్లపక్షమునందు 10

సూర్యుడు మీనరాశియందుండగా తుంబురుతీర్థమున మధ్యాహ్న సమయమున తీర్థములన్నియు వచ్చి చేరును. అందు స్నానమా చరించిన పునర్జన్మ కలుగనేరదు. 11

పైన చెప్పిన సమయమున తుంబురుతీర్థమున స్నానమాచరించి బీదలకు ఉపనయన వివాహముల ద్రవ్యమును వెచ్చించి యొనర్చ వలెను. సూర్యుడు మేషరాశియందుండగా చిత్రానక్షత్రము ప్రాప్తించి యుండగా 12

పౌర్ణమి తిథియందు ఆకాశగంగలో అన్ని తీర్థములు వచ్చి చేరును. అందు స్నానమా చరించిన మనుజుడునూరు క్రతువు లొన రించిన ఫలితమును బడయవచ్చును. 13

ఆ సమయమున నచ్చట సువర్ణదానమును అంతకంటె కన్యా దానము నొనర్చుట యత్యుత్తమమైనది. సూర్యుడు వృషభరాశి యందుండగా ఏకాదశియందు కాని ద్వాదశి తిథియందు కాని 14

శుక్లపక్షమునగాని కృష్ణపక్షమునగాని మంగళవారమున ముల్లోకములయందలి గంగాదితీర్థములు పాండుతీర్థమున వచ్చి కలియును. 15

అచ్చట స్నానమాచరించి గోదానము నొనరించిన ప్రతిబంధక ములు తొలగిపోవును. ఆశ్వీజమాసమున శుక్లపక్షమున సప్తమీ ఆదివారమున 16

ఉత్తరాషాఢ నక్షత్రమున పాపవినాశనతీర్థమున స్నానమాచరింప వలెను. ద్వాదశీ దినమున ఉత్తరాభాద్ర నక్షత్రముందునపుడును వచ్చి 17

సాలగ్రామశిలాం దత్వా స్నాత్వా చ విధిపూర్వకమ్ ।
ముచ్యతే సర్వపాపైశ్చ జన్మకోటిశతోద్భవైః ॥ 18

ధనుర్మాసే సితే పక్షే ద్వాదశ్యామరుణోదయే ।
ఆయాన్తి సర్వతీర్థాని స్వామిపుష్కరిణీజలే ॥ 19

తత్ర స్నాత్వా నర స్సద్యో ముక్తిమేతి న సంశయః ।
యస్య జన్మసహస్రేషు పుణ్యమేవార్జితం పురా ॥ 20

తస్య స్నానం భవేద్విప్రాః నాన్యస్య త్వకృతాత్మనః ।
విభవానుగుణం దానం కార్యం తత్ర యథావిధి ।
సాలగ్రామశిలాదానం గాం దద్యాచ్చ విశేషతః ॥ 21

## పురాణశ్రవణస్య విశేషతః ప్రాశస్త్యవర్ణనమ్

యే శృణ్వన్తి కథాం విష్ణోః సదా భువనపావనీమ్ ।
తే వై మనుష్యలోకేఽస్మిన్ విష్ణుభక్తా భవన్తి హి ॥ 22

యద్యశక్తస్సదా శ్రోతుం కథాం భువనపావనీమ్ ।
ముహూర్తం వా తదర్ధం వా క్షణం వా విష్ణుసత్కథామ్ ॥ 23

యః శృణోతి నరో భక్త్యా దుర్గతిర్నాస్తి తస్య హి ।
యత్ఫలం సర్వయజ్ఞేషు సర్వదానేషు యత్ఫలమ్ ॥ 24

సకృత్పురాణశ్రవణాత్ తత్ఫలం విన్దతే నరః ।
కలౌ యుగే విశేషేణ పురాణశ్రవణాదృతే ॥ 25

నాస్తి ధర్మః పరః పుంసాం నాస్తి ముక్తిప్రదం పరమ్ ।
పురాణశ్రవణం విష్ణోః నామసఙ్కీర్తనం పరమ్ ॥ 26





యథావిధిగా స్నానమాచరించి సాలగ్రామమును దానమొన రించిన కోటిజన్మల నుండి సంభవించిన పాపములన్నియు నశించును. 18

ధనుర్మాసమున శుక్లపక్షమున ద్వాదశిదినమున సూర్యోదయ మునకు ముందుగా తీర్థములన్నియు స్వామి పుష్కరిణిలో వచ్చి చేరును. 19

అందు స్నానమొనరించినవారికి వెంటనే మోక్షము సిద్ధించును. వేయి జన్మల నుండి పుణ్యము సంపాదించుకొనియున్నవానికే 20

ఆసమయమున స్నానము లభించును కాని పాపాత్ములకు లభింపనేరదు. స్నానమొనరించినపిమ్మట తన యైశ్వర్యము నకు తగినట్లుగా దానమొనరింపవలెను. సాలగ్రామమును గాని గోవునుకాని దానమొనరించుట ముఖ్యము. 21

## పురాణమును వినుటలో గల గొప్పతనమును వర్ణించుట

భూలోకమును పవిత్ర మొనరింపజాలు విష్ణుకథను వినినవారే మనుష్యలోకమున విష్ణుభక్తులగుదురు. 22

భూమిని పవిత్రమొనరించు కథ నెల్లపుడు వినుటకు శక్తిలేకు న్నను ముహూర్తకాలముగాని, అందు సగము కాలము కాని క్షణకాలముగాని విష్ణుకథను 23

వినునట్టి మనుజునకు నరకము సంభవింపజాలదు. సర్వ యజ్ఞములవలనను, సకల దానములవలనను లభించు ఫలము 24

ఒక పర్యాయము పురాణము వినుటవలననే మనుజుడు బడయ వచ్చును. ముఖ్యముగా కలియుగమున పురాణ శ్రవణముకన్న 25

మిన్నయగు ధర్మముకాని మోక్షదాయకముకాని లేదు. విష్ణుకథలను వినుట, నామమును కీర్తించుట 26

ఉభే ఏవ మనుష్యాణాం పుణ్యద్రుమమహాఫలే ।
పిబన్నేవామృతం యత్నాత్ ఏకస్స్యా దజరామరః
విష్ణోః కథామృతం కుర్యాత్ కులమేవాజరామరమ్ ॥ 27

## పురాణవక్తుః సర్వపూజనీయత్వవర్ణనమ్

బాలో యువాఽథ వృద్ధో వా దరిద్రో దుర్భగోఽపి వా।
పురాణజ్ఞః సదా వన్ద్యః స పూజ్యః సుకృతాత్మభిః ॥ 28

నీచబుద్ధిం న కుర్వీత పురాణజ్ఞే కదాచన ।
యస్య వక్త్రోద్గతా వాణీ కామధేనుః శరీరిణామ్ ॥ 29

భవకోటిసహస్రేషు భూత్వా భూత్వాఽవసీదతామ్ ।
యో దదాత్యపునర్వృత్తిం కోఽన్యస్తస్మాత్పరో గురుః ॥ 30

వ్యాసాసనసమారూఢో యదా పౌరాణికో ద్విజః ।
ఆసమాప్తేః ప్రసఙ్గస్య నమస్కుర్యాన్న కస్యచిత్ ॥ 31

న దుర్జనసమాకీర్ణే న శూద్రశ్వాపదావృతే ।
దేశే న ద్యూతసదనే వదేత్ పుణ్యకథాం సుధీః ॥ 32

సుగ్రామే సుజనాకీర్ణే సుక్షేత్రే దేవతాలయే ।
పుణ్యే వాఽథ నదీతీరే వదేత్ పుణ్యకథాం సుధీః ॥ 33

శ్రద్ధాభక్తిసమాయుక్తాః నాన్యకార్యేషు లాలసాః ।
వాగ్యతాః శుచయోఽవ్యగ్రాః శ్రోతారః పుణ్యభాగినః ॥ 34

అభక్త్యా యే కథాం పుణ్యాం శృణ్వన్తి మనుజాధమాః ।
తేషాం పుణ్యఫలం నాస్తి దుఃఖం జన్మని జన్మని ॥ 35

పురాణం యే తు సమ్పూజ్య తామ్బూలాద్యైరుపాయనైః ।
శృణ్వన్తి చ కథాం భక్త్యా న దరిద్రా న పాపినః ॥ 36





యను రెండును మనుష్యుని పుణ్యమను వృక్షమునకు ఫలించు ఫలములు. అమృతమును పానముచేసిన త్రాగినవాడొకడు మాత్రమే ముసలితనము మృత్యువులేకయుండును. కాని విష్ణుకథా మృతమును త్రాగిన కులమునంతను జరామరణములు లేకుండ రక్షించును. 27

## పురాణమును చెప్పువాని నందరు పూజింపవలెనని చెప్పుట

పురాణము నెఱింగినవాడు బాలుడైనను యువకుడైనను ముసలి వాడైనను దరిద్రుడైనను దుర్భాగ్యుడైనను పుణ్యాత్ములందరిచేతను పూజింపబడ తగినవాడే యగుచున్నాడు. 28

పురాణవేత్తయందెప్పుడును తక్కువబుద్ధి యుంచరాదు. పురాణ జ్ఞాని నోటినుండి వెలువడిన మాట మనుజులకు కామధేనువు వంటిది. 29

వేలకొలది, కోట్లకొలది జన్మల నెత్తుచు దుఃఖించువారికి పునర్జన్మను నశింపజేయు పురాణకథకునికంటె గొప్ప గురువొకడుండునా? 30

పురాణకథకుడు వ్యాసుని ఆసనమున కూర్చునియుండి పురాణమును చెప్పునపుడది సమాప్తియగువరకు ఎవరికిని నమస్కరింపరాదు. 31

దుర్జనులతో నిండినట్టియు, శూద్రులతోను కుక్కలతోను నిండి యుండునట్టియు, జూదమాడుస్థలముననను, ప్రాజ్ఞుడు పురాణమును చెప్పరాదు. 32

మంచి గ్రామమున సజ్జనులు నిండియున్న మంచి ప్రదేశమున కాని, దేవాలయముల యందు కాని పవిత్ర నదీతీరమున కాని విష్ణుకథలను చెప్పవలెను. 33

శ్రద్ధ భక్తి కలిగినవారు, వినునపుడితర కృత్యములయందాసక్తి లేనివారు, వాఙ్నియమము కలవారు, శుచిగానుండువారు, ఇతర చింతలులేని పుణ్యాత్ములే విష్ణుకథలను విననర్హులు. 34

భక్తిలేక పుణ్యకథలను విను నీచమానవులకు పుణ్యము కలుగనే రదు. ప్రతిజన్మయందు దుఃఖమే సంభవించును. 35

తాంబూలాది కానుకలచే పురాణమును పూజించి యా పురాణ మును భక్తితో వినునట్టి మనుజులు దరిద్రులుగా కాని పాపాత్ములుగా కాని కాజాలరు. 36

కథాయాం కథ్యమానాయాం యే గచ్ఛన్త్యన్యతో నరాః ।
భోగాన్తరే ప్రణశ్యన్తి తేషాం దారాశ్చ సమ్పదః॥ 37

సోష్ణీషమస్తకా యే చ కథాం శృణ్వన్తి పావనీమ్ ।
తే బాలకాః ప్రజాయన్తే పాపినో మనుజాధమాః ॥ 38

తామ్బూలం భక్షయన్తో యే కథాం శృణ్వన్తి పావనీమ్ ।
శ్వవిష్ఠాం భక్షయన్త్యే తే నరకే చ పతన్తి హి॥ 39

యే చ తుఙ్గాసనారూఢాః కథాం శృణ్వన్తి దామ్భికాః ।
అక్షయ్యాన్నరకాన్ భుక్త్వా తే భవన్త్యేవ వాయసాః॥ 40

యే చ వీరాసనారూఢా యే చ సింహాసనస్థితాః ।
శృణ్వన్తి సత్కథాం తే వై భవన్త్యర్జునపాదపాః ॥ 41

అసమ్ప్రణమ్య శృణ్వన్తో విషవృక్షా భవన్తి హి ।
తథా శయానాః శృణ్వన్తో భవన్త్యజగరా హి తే॥ 42

యః శృణోతి కథాం వక్తుః సమానాసనసంస్థితః ।
గురుతల్పసమం పాపం సమ్ప్రాప్య నరకం వ్రజేత్ ॥ 43

యే నిన్దన్తి పురాణజ్ఞం సత్కథాం పాపహారిణీమ్ ।
తే వై జన్మశతం మర్త్యాః శునకాశ్చ భవన్తి హి॥ 44

కథాయాం కీర్త్యమానాయాం యే వదన్తి దురుత్తరమ్ ।
తే గర్దభాః ప్రజాయన్తే కృకలాసాస్తతః పరమ్॥ 45

కదాచిదపి యే పుణ్యాం న శృణ్వన్తి కథాం నరాః ।
తే భుక్త్వా నరకాన్ ఘోరాన్ భవన్తి వనసూకరాః॥ 46

కథాయాం కీర్త్యమానాయాం విఘ్నం కుర్వన్తి యే నరాః।
కోట్యబ్దం నరకాన్ భుక్త్వా భవన్తి గ్రామసూకరాః॥ 47





పురాణమును చెప్పుచుండగా మరియొక స్థలమునకేగు మనుష్యుల సంపదలు, భార్యాపుత్రులు సుఖము ననుభవించుచుండగనే మధ్యలో నశించిపోవుదురు. 37

తలపాగనుగాని, టోపీనిగాని ధరించి పవిత్రకరమైన పురాణమును వినునట్టి పాపులగు నీచమానవులు బాలిశులై పుట్టుదురు. 38

పవిత్రవిష్ణుకథను తాంబూలమును నములుచు వినువారు కుక్కలను భక్షించుచు నరకమున పడిపోవుదురు. 39

ఏ మనుజులు దంభముతో నెత్తగుయాసనమున కూర్చుండి పురాణమును విందురో వారు తరగని నరకములననుభవించి కాకులై పుట్టుదురు. 40

గరుడులవలె కూర్చుండికాని, సింహాసనముపై కూర్చుండికాని పుణ్యకథను వినిన మద్దివృక్షమై పుట్టును. 41

పురాణకథకునకు నమస్కరింపక కూర్చుండి కథను వినువారు విషవృక్షమై పుట్టుదురు. పడుకొని వినినవారు కొండచిలవలై పుట్టుదురు. 42

పురాణకథకునితో సమానమైన ఆసనమున కూర్చుండి విను వారికి గురుభార్యను పొందిన దోషము కలిగి నరకమును పొందును. 43

పురాణకథకుని గాని, పాపములను పరిహరించు విష్ణుకథనుకాని నిందించువారు నూరు జన్మలు కుక్కగా పుట్టుదురు. 44

పురాణమును చెప్పుచుండగా చెడ్డసమాధానముల నొసంగువారు గాడిదలుగా పుట్టి తరువాత తొండలుగా పుట్టుదురు. 45

ఒకప్పుడునూ పుణ్యకథను వినని మనుజులు ఘోరనరకముల ననుభవించి పందులుగా పుట్టుదురు. 46

పురాణమును చెప్పుచుండగా దానికి విఘ్నము నాచరించువారు కోటి సంవత్సరములు నరకముననుభవించి గ్రామమునందలి పందులై పుట్టుదురు. 47

యే కథామనుమోదన్తే కీర్త్యమానాం నరోత్తమాః।
అశృణ్వన్తోఽపి తే యాన్తి శాశ్వతం పదమవ్యయమ్॥ 48

యే శ్రావయన్తి మనుజాః పుణ్యాం పౌరాణికీం కథామ్।
కల్పకోటిశతం సాగ్రం తిష్ఠన్తి బ్రహ్మణః పదే॥ 49

ఆసనార్థం ప్రయచ్ఛన్తి పురాణజ్ఞస్య యే నరాః ।
కమ్బలాజినవాసాంసి తథా మఞ్చకమేవ వా॥ 50

స్వర్గలోకం సమాసాద్య భుక్త్వా భోగాన్ యథేప్సితాన్ ।
స్థిత్వా బ్రహ్మాదిలోకేషు పదం యాన్తి నిరామయమ్॥ 51

పురాణస్య ప్రయచ్ఛన్తి యే చ సూత్రం నవం వరమ్।
భోగినో జ్ఞానసమ్పన్నాః తే భవన్తి భవే భవే ॥ 52

యే మహాపాతకైర్యుక్తా హ్యుపపాతకినశ్చ యే ।
పురాణశ్రవణాదేవ తే యాన్తి పరమం పదమ్ ॥ 53

వేఙ్కటాద్రేస్తు మాహాత్మ్యం శ్రుత్వా తే ఋషయస్తతః ।
వ్యాసప్రసాదసంపన్నం సూతం పౌరాణికోత్తమమ్ ।
పూజయిత్వా యథాన్యాయం ప్రహర్షమతులం గతాః॥ 54

ఇతి శ్రీస్కాందపురాణే శ్రీవేంకటాచలమాహాత్మ్యే
సర్వతీర్థమహిమోపసంహార పూర్వకపురాణశ్రవణక్రియాద్యనువర్ణనంనామ
సప్తదశోఽధ్యాయః.





పురాణము చెప్పుచుండగా నెవరు దానిని ఆమోదింతురో (ఆ కథ నిర్విఘ్నముగా బాగుగా జరుగవలెనని సంతసముతో నంగీకరింతురో) వారు కథను వినకున్నను నిత్యమగు మోక్షమును బడయుదురు. 48

పవిత్రమగు పురాణకథను వినుపించువారు కోటినూర్ల కల్పము లంతయు బ్రహ్మలోకమున చివరవరకునుండి సుఖింతురు. 49

పురాణకథకునకు కంబళ్లను, కృష్ణాజినమును, బట్టలను, మంచమును ఆసనమునకై యొసంగువారు 50

స్వర్గలోకమును పొంది అభీష్టములగు కోర్కెల ననుభవించి బ్రహ్మాదిలోకములలో నుండి మోక్షము నందుదురు. 51

పురాణకథకునకు నూతన యజ్ఞోపవీతము నొసంగువారు భోగము లనుభవించువారై జ్ఞానముకలవారుగా ప్రతిజన్మయందును పుట్టు చుందురు. 52

మహాపాతకులైనను, ఉపపాతకులైనను పురాణశ్రవణముచే పరమపదము నలంకరింతురని సూతుడు తెలుపగా 53

ఋషులందరును శ్రీ వేంకటాచలమాహాత్మ్యమును విని వ్యాసుని యనుగ్రహపాత్రుడగు పురాణకథకులలో శ్రేష్ఠుడగు సూతుని యథారీతిగా పూజించి మిక్కిలి సంతసించిరి. 54

ఇది శ్రీ స్కాందపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున సకల తీర్థమహిమలను చెప్పి
ముగించుచు పురాణమును వినుటలోగల విధులను
వర్ణించుటయనెడు పదునేడవ అధ్యాయము.

# అథ సప్తత్రింశోధ్యాయః

## కటాహతీర్థ మాహాత్మ్యమ్

ఋషయః :-

సూతః సర్వార్థతత్వజ్ఞ! వేదవేదాన్తపారగః ।
శ్రీవేఙ్కటాచలే తీర్థం కటాహాఖ్యం సుపావనమ్ ॥ 1

శ్రూయతే తస్య మాహాత్మ్యం! ఘుష్యతే చ జగత్త్రయే ।
అస్మాకమేతత్ బ్రూహి త్వం కృపయా వ్యాసశాసిత ॥ 2

పురా వై నారద శ్రీమన్ బ్రహ్మపుత్రో మహాన్ ఋషిః ।
దృష్ట్వా వై నైమిశారణ్యం సమ్ప్రాప్తో ద్విజసత్తమః ॥ 3

తదానీం బ్రహ్మపుత్రం తం అర్ఘ్యపాద్యాదిభిశ్శుభైః ।
పూజయిత్వా యథాన్యాయం పవిత్రే చ కుశాసనే ॥ 4

సన్నివేశ్య మహాభక్త్యా వినయానతకన్ధరాః ।
ప్రణమ్య ప్రార్థయామాసుః ఇమే సర్వే మహర్షయః ॥ 5

త్వాం వినా నారద! శ్రీమాన్! అస్మాకం భువనత్రయే ।
ధర్మోపదేశకః కశ్చిత్ నాస్తి నాస్తి మహర్షిషు ॥ 6

వేఙ్కటాద్రౌ మహాపుణ్యే సర్వదేవనిషేవితే ।
వైకుణ్ఠాదాగతే దివ్యే సిద్ధగన్ధర్వసేవితే ॥ 7

కటాహతీర్థ మాహాత్మ్యం వర్ణయాద్య వనౌకసామ్ ॥ 8

శ్రీ నారదః :-

శృణుధ్వమృషయ స్సర్వే శౌనకాద్యా మహౌజసః ।
కటాహతీర్థమాహాత్మ్యమ్ కో వేత్తి భువనత్రయే ॥ 9





# ముప్పది ఏడవ అధ్యాయము

## కటాహతీర్థ మాహాత్మ్యము

ఋషులు : -

సకలశాస్త్రవిశారదా! వేదవేదాంతకోవిదా! శ్రీ వేంకటాచలమున కటాహ తీర్థమను పవిత్రతీర్థము కలదుగదా! 1

దాని మాహాత్మ్యము ముల్లోకములయందు వినబడుచున్నది. పోషింపబడుచున్నది. వ్యాసానుగ్రహముకలవాడవై దయతో నీవు మాకు దానిని తెలుపుము. 2

పూర్వము బ్రహ్మమానస పుత్రుడగు భక్తియుక్తుడైన నారదుడు నైమిశారణ్యమును గాంచి శౌనకాదిమహర్షులవద్దకు చనుదెంచెను. 3

ఈమునీంద్రులందరును నాతనిని అర్ఘ్యపాద్యాదులచే యథా శాస్త్రముగా పూజించి పవిత్రమగు దర్భాసనమున 4

కూర్చుండజేసి మిక్కిలిభక్తితో శిరస్సులనువంచి, నమస్కరించి వీరందరును యిట్లు ప్రార్థించిరి. 5

నారదా! ముల్లోకములయందును నీవుతప్ప మాకు మహర్షులలో ధర్మోపదేశము నొనరించు వారెవరునులేరు. ఇది నిశ్చయము. 6

సకలదేవసంసేవ్యమును, వైకుంఠమునుండి వచ్చినదియు సిద్ధగంధర్వులచే సేవింపబడు వేంకటాచలమునందలి దివ్యమైన 7

కటాహతీర్థ మాహాత్మ్యమును ఋషీశ్వరులమగు మాకు తెలుపమని యడిగిరి. 8

**శ్రీ నారదుడు :-**

నారదుడిట్లు చెప్పుట కారంభించెను. ఋషులారా! వినుడు. కటాహతీర్థ మాహాత్మ్యము ముల్లోకములయందును తెలియ జాలినవాడెవడు? 9

మహాదేవో విజానాతి తస్య తీర్థస్య వైభవమ్ ।
యాని కాని చ పుణ్యాని బ్రహ్మాణ్డాన్తర్గతాని వై ॥ 10

తాని గఙ్గాదితీర్థాని స్వపాపపరిశుద్ధయే ।
కటాహతీర్థసేవాఞ్చ కుర్వన్తి ద్విజసత్తమాః ॥ 11

బ్రాహ్మణాః క్షత్రియాః వైశ్యాః । శూద్రాశ్చేతరజాతయః ।
స్పృశన్తి తజ్జలమితి న పిబేద్యో విమూఢధీః ॥ 12

స హి చణ్డాలతాం ప్రాప్య కుమ్భీపాకే । పతిష్యతి ।
బ్రహ్మచారీ గృహస్థో వా వానప్రస్థో యతీశ్వరః ॥ 13

సేవయా తస్య తీర్థస్య ప్రాప్నోతి పరమం పదమ్ ।
శ్రుతిస్మృతిపురాణేషు తస్య తీర్థప్రశంసనమ్ ॥ 14

బహుధా వర్ణ్యతే పఞ్చ మహాపాతకనాశనమ్ ।
అత్యద్భుతతరం విప్రాః సర్వలోకైకపావనమ్ ॥ 15

బ్రహ్మహత్యాఽయుతం చాపి సురాపానాఽయుతం తథా।
అయుతం గురుదారాణాం గమనం పాపకారణమ్ ॥ 16

స్తేయాయుతం సువర్ణానాం తత్సంసర్గాశ్చ కోటయః ।
శీఘ్రం విలయమాయాన్తి తస్య తీర్థస్య సేవయా ॥ 17

యాని నిష్కృతిహీనాని పాపాని వివిధాని చ ।
తాని సర్వాణి నశ్యన్తి తీర్థస్యాస్య నిషేవణాత్ ॥ 18

ఇదం తీర్థం మహాపుణ్యం భగవత్పాదనిస్సృతమ్ ।
కుష్ఠాదిరోగయుక్తో యః ప్రత్యహఞ్చ పిబేదిదమ్ ॥ 19

సోఽ పి రోగవిహీన స్సన్ విష్ణులోకఞ్చ గచ్ఛతి ।
భగవాన్ శఙ్కరో దేవో రహస్యానుభవే పురా ॥ 20





ఆ తీర్థవైభవమును మహాదేవుడుమాత్రమే తెలియగలుగుచున్నాడు. బ్రహ్మాండము నందలి పవిత్రములగు పుణ్యవంతములైన 10

గంగాది నదులన్నియు తమ పాపము పోవుటకై కటాహ తీర్థమును సేవించుచున్నవి.

బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు, ఇతర జాతివార లును కటాహతీర్థము నందలి జలమును తాకుదురని ఆ జలమును త్రాగని వివేకహీనుడు, 12

చండాలుడై కుంభీపాకనరకమున పడును. బ్రహ్మచారిగాని, గృహస్థుకాని, వానప్రస్థు గాని, సన్యాసిగాని, 13

కటాహతీర్థమును సేవించిననే మోక్షమునందును. శ్రుతుల యందును. పురాణముల యందును కటాహతీర్థమును గుఱించి మహిమ 14

మిక్కిలి వర్ణింపబడుచున్నది. కటాహతీర్థము గొప్పగొప్ప పాతకము లను నశింప చేయును. మిక్కిలి యద్భుతమైనది. సకలలోకములను పవిత్ర మొనరించునది. అద్వితీయమైనది. 15

అనేక బ్రహ్మహత్యలును, పెక్కు సురాపాన పాపములును, గురు భార్యను పొందిన పాపములు, 16

బంగారమును దొంగిలించిన పాపములు, (ఈ ఐదున్ను మహాపాత కములు) అట్టి చోరులతో స్నేహమొనరించుట వలన వచ్చిన కోట్లకొలది పాపములును కటాహ తీర్థస్నానముచే నశించును. 17

ప్రాయశ్చిత్తముచే శాంతించనియనేకపాపములును కటాహతీర్థ స్నానముచే నశించును. 18

ఈ మహాపవిత్రమగు పుణ్యనది భగవంతుని పాదములనుండి బయలువెడలినది. కుష్ఠు మొదలగు భయంకర రోగపీడితులును ఈనీటిననుదినమును త్రాగవలెను. 19

అట్లాచరించిన రోగము శమించును. చనిపోయినపిమ్మట విష్ణు లోకమునందును భగవంతుడగు శంకరుడు రహస్యముగా విహరించునపుడు 20

పార్వత్యై కథయామాస తస్య తీర్థస్య వైభవమ్ ।
ఉక్తేష్వేతేషు సన్దేహో న కర్తవ్యః కదాచన ॥ 21

## కటాహతీర్థమహిమ శ్రద్ధాశూన్యానాం మహానరకప్రాప్తిః

అర్థవాదోఽయమితి చ న వక్తవ్యం కదాచన ।
యేఽర్థవాదమిదం బ్రూయుః తేషాం వై నాస్తికాత్మనామ్॥ 22

జిహ్వాగ్రే పరశుం తప్తం ప్రక్షిపన్తి చ కిఙ్కరాః ।
తస్మాత్కటాహతీర్థన్తు సేవనీయం ప్రయత్నతః ॥ 23

సర్వదుఃఖప్రశమనం అపవర్గఫలప్రదమ్ ।
యత్ర పీత్వా నరో భక్త్యా సర్వాన్ కామానవాప్నుయాత్॥ 24

ఏవముక్త్వా మహాభాగః కాశీం త్రైలోక్యపావనీమ్ ।
సమ్ప్రాప్తో నారద శ్రీమాన్ సూతః పౌరాణికోత్తమః ॥ 25

సఙ్క్షేపతశ్చ భగవాన్ నైమిశే హ్యుక్తవాన్ ఖలు ।
ఇదానీం శ్రోతుమిచ్ఛామః కటాహస్య చ వైభవమ్ ।
సువిస్తరేణ చాస్మాకం వద సూత! కృపావశాత్ ॥ 26

## కటాహతీర్థపానక్రమః

శ్రీ సూతః-
భో! భో! స్తపోధనాస్సర్వే! నైమిశారణ్యవాసినః ।
కటాహతీర్థమాహాత్మ్యం శృణుధ్వం ద్విజసత్తమాః ॥ 27

కటాహతీర్థం భో! విప్రాః! సర్వలోకేషు విశ్రుతమ్ ।
సర్వసమ్పత్కరం శుద్ధం సర్వపాపప్రణాశనమ్॥ 28

దుఃస్వప్ననాశనం హ్యేతత్ మహాపాతకనాశనమ్ ।
మహావిఘ్నప్రశమనం మహాశాన్తికరం నృణామ్॥ 29





పార్వతికీ కటాహతీర్థ వైభవమును తెలిపెను. ఈ చెప్పిన విషయములలో సంశయింపరాదు. 21

## కటాహతీర్థవైభవమున శ్రద్ధలేనివారికి మహానరకము సిద్ధించుననుట

ఈ కటాహతీర్థమునుగురించి తెలిసినదంతయు పొగడ్త మాత్రమేయని పలుకరాదు. దీనిని పొగడ్తమాత్రమేయని వచించు నాస్తికుల 22

నాలుకపై యమకింకరులు మిక్కిలి కాలిన ఇనుపఊచ నుంచెదరు. కావున శ్రమపడియైనను కటాహతీర్థమును సేవింపవలెను. 23

సకల దుఃఖముల పోగొట్టునదియు, మోక్షదాయకమునగు కటాహ తీర్థజలమును త్రాగి మనుష్యుడన్ని కోరికలను పొందగలుగు చున్నాడు. 24

అని యిట్లు తెలిపి నారదుడు ముల్లోకములను పవిత్రమొనరించు కాశీక్షేత్రమున కేగెను. పురాణకథనమున నేర్పుగల సూతా! 25

కటాహతీర్థమాహాత్మ్యమును నైమిశారణ్యమున నారదుడు సంగ్రహముగా తెలిపెను. దానిని నీ విపుడు విస్తారముగా మాకు దయతో తెలుపుము. వినవలెనను కుతూహలముగా నున్నదని ఋషులు సూతు నడిగిరి. 26

## కటాహతీర్థోదకమును త్రాగుప్రకారము

**సూతుడు**

ఋషుల కోరికపై సూతుడు వారితో 'తపోధనులారా! కటాహతీర్థ మాహాత్మ్యమును వినుడ'ని యిట్లు తెలిపెను. 27

కటాహతీర్థమాహాత్మ్యము ముల్లోకములయందు ఖ్యాతిగొనియు న్నది. సకల సంపదల నొసంగునది, సకల పాపవిధ్వంసకమైనది. 28

చెడ్డకలలవలన కలుగు ఫలితమును నశింపజేయును. పాపముల నిర్మూలించును. గొప్ప విఘ్నములనైనను పారద్రోలును. మనుజులకు మిక్కిలి శాంతిని చేకూర్చును. 29

స్మృతిమాత్రేణ యత్పుంసాం సర్వపాపనిషూదనమ్ ।
మన్త్రేణాష్టాక్షరేణైవ పిబేత్తీర్థం మనోహరమ్॥ 30

అథవా కేశవాద్యైశ్చ నామభిర్వా పిబేజ్జలమ్ ।
యద్వా నామత్రయేణాఽపి పిబేత్తీర్థం శుభప్రదమ్ ॥ 31

ఆహోస్విద్వేఙ్కటేశస్య మన్త్రేణాష్టాక్షరేణ వై ।
పిబేత్కటాహతీర్థం తత్ భుక్తిముక్తిప్రదాయకమ్ ॥ 32

వినా మన్త్రేణ యో విప్రః సమ్పిబేత్తీర్థముత్తమమ్ ।
పాపం మే నాశయ క్షిప్రం జన్మాన్తరకృతం మహత్ ॥ 33

ఇత్యుక్త్వా స పిబేన్నిత్యం మోక్షమార్గైకసాధనమ్ ।
స్వామిపుష్కరిణీస్నానం వరాహశ్రీశదర్శనమ్ ॥ 34

కటాహతీర్థపానఞ్చ త్రయం త్రైలోక్యదుర్లభమ్ ।
బహునా కిమిహోక్తేన బ్రహ్మహత్యాదినాశనమ్ ॥ 35

## కేశవాఖ్యద్విజవృత్తాన్తః

పురా కశ్చిద్ద్విజో మోహాత్ కేశవాఖ్యో బహుశ్రుతః।
హత్వా ఖడ్గేన దుర్బుద్ధ్యా బ్రహ్మహత్యామవాప్తవాన్ ॥ 36

సోఽపి తస్మిన్ మహాతీర్థే పీత్వా జలమనుత్తమమ్ ।
కేశవాఖ్యో మహాపాపీ విముక్తో బ్రహ్మహత్యయా ॥ 37

ఋషయః :-
కస్య పుత్రః కేశవాఖ్యః కథం ప్రాప్తో భయఙ్కరీమ్ ।
బ్రహ్మహత్యామతిక్రూరాం అస్మాకం వక్తుమర్హసి ॥ 38





తలచినంతనే మనుజుల పాపముల నివారించును. ఈ కటాహ తీర్థమును అష్టాక్షరీ మహామంత్రోచ్చారణముతో త్రాగవలెను 30

లేక కేశవాది నామములతో కాని జలమును త్రాగవలెను. లేక కేశవ, నారాయణ, మాధవ యను మూడునామముల నుచ్చరించు చునే మంగళప్రదమగు తీర్థమును త్రాగవలెను. 31

లేక శ్రీ వేంకటేశుని "ఓం నమో వేఙ్కటేశాయ" అను అష్టాక్షరీ మంత్రముతోనైనను త్రాగవలెను. అట్లొనరించిన ఆ తీర్థము ఇహలోకమున భోగములను తుదకు మోక్షమును ఇచ్చునదై యుండును. 32

మంత్రము నుచ్చరింపకమును తీర్థమును త్రాగు బ్రాహ్మణుడును "ఓ తీర్థరాజమా! శీఘ్రముగా నా పూర్వ జన్మమున నొనర్చిన గొప్పపాపమును నశింపజేయుమ'ని 33

ఉచ్చరించుచు మోక్షమునకు ముఖ్యసాధనమగు తీర్థమును త్రాగవలెను. స్వామి పుష్కరిణీ స్నానము, వరాహస్వామి దర్శనము 34

కటాహతీర్థమును త్రాగుట యను నీ మూడును ముల్లోకముల యందును పొందరానివి. పెక్కుమాటలేల, ఈ తీర్థము బ్రహ్మ హత్యాదుల నశింపచేయును. 35

## కేశవుడను బ్రాహ్మణుని వృత్తాంతము

పూర్వము మిక్కిలి పండితుడగు కేశవుడను బ్రాహ్మణుడు ఖడ్గముతో నొక బ్రాహ్మణుని మోహాంధుడై సంహరించి బ్రహ్మహత్యా పాపమును పొందెను. 36

మహాపాపాత్ముడగు నాతడును కటాహతీర్థమున శ్రేష్ఠమగు జలమును త్రాగి బ్రహ్మహత్యనుండి విముక్తు డాయెను. 37

మహర్షులు

ఇట్లు సూతుడు తెలుపగా ఋషులు – కేశవు డనువా డెవ్వనికి పుత్రుడు? మిక్కిలి క్రూరమును భయంకరమగు బ్రహ్మహత్యనెట్లు పొందెనో మాకు తెలుపుమ'ని యడిగిరి. 38

## గణికాలమ్పటస్య కేశవద్విజస్య బ్రహ్మహత్యా ప్రాప్తిక్రమః

శ్రీ సూతః :-

తుఙ్గభద్రాతటే రమ్యే గన్ధర్వైరుపసేవితే ।
అగ్రహారో మహానాసీత్ "వేదాఢ్య" ఇతి నామతః ॥ 39

తస్మిన్ వేదపురే రమ్యే బ్రాహ్మణా వేదపారగాః ।
శబ్దశాస్త్రపరాస్సర్వే జ్యోతిశ్శాస్త్రప్రవర్తకాః ॥ 40

మీమాంసాతర్కశాస్త్రజ్ఞాః సర్వే వేదాన్తవేదినః ।
ధర్మశాస్త్రేషు నిరతాః అన్నదానపరాస్సదా ॥ 41

పుత్రవన్తశ్చ తే సర్వే హ్యగ్రహారే మహాజనాః ।
వేదాఢ్యేఽప్యగ్రహారే వై పద్మనాభ ఇతి శ్రుతః ॥ 42

తస్య పుత్రః కేశవాఖ్యః సర్వకర్మబహిష్కృతః ।
మాతరం పితరం త్యక్త్వా భార్యామపి పతివ్రతామ్ ॥ 43

సర్వదా గణికాసక్తో వేశ్యాగారం వివేశ హ ।
దినద్వయే చ తాం వేశ్యాం అనుభూయ ద్విజస్తతః ॥ 44

నిష్కద్వయం ప్రదాతవ్యం హస్తే దత్వా గతస్సుఖమ్ ।
వేశ్యయా చాధనస్త్యక్తః తత్సంయోగైకతత్పరః ॥ 45

ఇతస్తతశ్చోరయిత్వా బహుద్రవ్యాణి సన్తతమ్ ।
దత్వా తయా చిరం రేమే తత్ గృహే బుభుజే చ సః ॥ 46

ఏకేన చషకేణాసౌ తయా సహ సురాం పపౌ ।
స కదాచి త్కిరాతైస్తు ద్రవ్యం హర్తుం యయౌ ద్విజః ॥ 47





## వేశ్యాసాంగత్యసక్తుడగు కేశవుడను బ్రాహ్మణునకు బ్రహ్మహత్య కలిగిన విధము

**శ్రీ సూతుడు**

సూతుడిట్లు చెప్పుట కారంభించెను. గంధర్వులు నివసించు రమ్యమగు తుంగభద్రా నదీతీరమున "వేదాఢ్య"మను నగ్రహారము కలదు. 39

ఆ వేదపురాగ్రహారమున బ్రాహ్మణులందరును వేదమును సాంతము చదివినవారు. వ్యాకరణశాస్త్రము నధిగమించిన వారు. జ్యోతిశ్శాస్త్రనిపుణులు. 40

మీమాంసాతర్కశాస్త్రపారంగతులు, సకల వేదాంత కోవిదులు, ధర్మశాస్త్రముల యందాసక్తికలవారు, నిరతాన్నదాననిరతులు. 41

ఆ యగ్రహారమున నుండువా రందరును - బహుపుత్ర సంతాన వంతులై విరాజిల్లుచుండిరి. వేదములచే మిక్కిలి గొప్పదగు వేద ధ్వనితో మారుమ్రోగు నా యగ్రహారమున పద్మనాభుడను బ్రాహ్మణుడు ఖ్యాతిగాంచియుండెను. 42

అతనికి కేశవుడను పుత్రుడు కలడు. అతడన్ని సత్కర్మల కనర్హుడై తల్లిదండ్రులను పతివ్రతయగు భార్యను విడిచి, 43

ఎల్లప్పుడును వేశ్యాలంపటుడై వేశ్యాగృహమున ప్రవేశించి రెండు దినములా వేశ్యననుభవించి యా పైన 44

ఈయవలసిన రెండు మాడల నొసంగి సుఖముగా వెడలిపోవు చుండెడివాడు. కాని కొంతకాలమునకు ధనములేకుండుటచే వేశ్యయాతని విడనాడెను. కేశవుడా వేశ్యకాంతకై అలమటించుచు 45

వీలగు స్థలములయందు చాలద్రవ్యముల నెల్లప్పుడు దొంగిలించి తెచ్చి యిచ్చి ఆమెతో చాలకాలము క్రీడించుచు నామె గృహముననే భుజించెను. 46

ఒక పాత్రమున నామెతో కల్లు త్రావెను. ఒక పర్యాయ మాతడు కిరాతులతో దొంగతనము కేగెను. 47

విప్రస్య కస్యచిద్గేహే సో౽పి కైరాతవేషధృక్ ।
కేశవో విప్రబన్ధుర్వై సాహసీ ఖడ్గహస్తవాన్ ॥ 48

తద్గృహస్వామినం విప్రం హత్వా ఖడ్గేన సాహసాత్ ।
సమాదాయ బహుద్రవ్యం వేశ్యాగారం వివేశ హ ॥ 49

తం యాన్తమనుయాతి స్మ బ్రహ్మహత్యా భయఙ్కరీ ।
నీలవస్త్రధరా భీమా భృశం రక్తశిరోరుహా ॥ 50

గర్జన్తీ సాట్టహాసం సా కమ్పయన్తీ చ రోదసీ ।
అనుద్రుతస్తయా విప్రో బభ్రామ జగతీతలే ॥ 51

ఏవం భ్రమన్ ధరాం సర్వాం విప్రబన్ధుర్దురాత్మవాన్ ।
స్వగ్రామం ప్రయయౌ భీత్యా శౌనకాద్యాః మహౌజసః ॥ 52

అనుద్రుతస్తయా భీతః ప్రయయౌ స్వనికేతనమ్ ।
బ్రహ్మహత్యా౽ప్యనుద్రుత్య తేన సాకం గృహం యయౌ॥ 53

జనకం "రక్ష రక్షే" తి కేశవః శరణం యయౌ ।
'మాభైషీ ' రితి స ప్రోచ్య పితా రక్షితుముద్యతః ।
క్రూరైనం బ్రహ్మహత్యా సా జనకం ప్రత్యభాషత ॥ 54

## స్వసుతరక్షణాద్యుక్తే పద్మనాభే బ్రహ్మహత్యోక్తిః

బ్రహ్మహత్యా :-
మైనం త్వం ప్రతిగృహ్ణీష్వ పద్మనాభ ద్విజోత్తమ ।
అయం సురాపీ స్తేయీ చ బ్రహ్మహా చాతిపాతకీ॥ 55

మాతృద్రోహీ పితృద్రోహీ భార్యాత్యాగీ చ దుష్టధీః ।
గణికాసక్తచిత్తశ్చ హ్యేనం ముఞ్చ దురాత్మకమ్॥ 56





ఒకానొక బ్రాహ్మణుని గృహమున కిరాతవేషముతో సాహసోపేతుడై ఖడ్గమును చేతియందు బూని యాదుర్బ్రాహ్మణుడు, 48

ప్రవేశించి ఖడ్గముతో నాతనిని చంపి చాలద్రవ్యమును స్వీకరించి వేశ్యాగృహమున ప్రవేశించెను. 49

బ్రాహ్మణుడయ్యు బ్రాహ్మణకృత్యవ ఖలులేక దుర్మార్గుడగు నాకేశవుని నల్లని వస్త్రమును ధరించి మిక్కిలి యెఱ్ఱనగు తలవెంట్రుకలు కలిగి భయంకరమైన బ్రహ్మహత్య 50

పెద్దపెట్టున నవ్వుతో గర్జించుచు, భూమ్యాకాశముల గజగజ లాడించుచు వెంబడింపగా నా దుర్మార్గుడు పృథివియందంతటను తిరిగి భయముతో 51

తన గ్రామమునందలి స్వగృహమునకు చేరెను. తేజోవంతులగు మహర్షులారా! 52

బ్రహ్మహత్యము నాతనిని వెంబడించుచు నాతనితో నా యింటిలోనికే ప్రవేశించ. 53

తండ్రిని "రక్షింపు రక్షింపు"మని శరుణుజొచ్చెను. "భయపడవల"దని పలికి తండ్రి యాతనిని రక్షించుటకు సంసిద్ధుడాయెను. క్రూరమగు నా బ్రహ్మహత్య కేశవుని తండ్రితో 54

## తన పిల్లవానిని రక్షింపనెంచిన పద్మనాభునితో బ్రహ్మహత్య పలికిన పలుకులు

బ్రహ్మహత్య :-
బ్రాహ్మణోత్తమా! పద్మనాభా! నీ వూరకుండుము. ఈతడు కల్లు త్రాగినవాడు, దొంగతనమునొనరించినవాడు, బ్రహ్మహత్య నొనరించిన మహాపాపాత్ముడు. 55

తల్లిదండ్రులకు ద్రోహమొనర్చినవాడు, భార్యనువదలినవాడు, దుష్ట బుద్ధికలవాడు, వేశ్యా వ్యామోహ కలుషితమానసుడు. ఇట్టి దుర్మార్గుని విడిచిపెట్టుము. 56

గృహ్ణాసి చేత్సుతం విప్ర మహాపాతకినం వృథా ।
త్వద్భార్యామస్య భార్యాఞ్చ త్వాఞ్చ పుత్రమిమం ద్విజ॥ 57

భక్షయిష్యామి వంశఞ్చ తస్మాన్మఞ్చ దురాత్మకం ।
ఇమం త్యజసి చేత్పుత్రం యుష్మాన్ ముఞ్చామి సామ్ప్రతమ్॥ 58

నైకస్యార్థే కులం హన్తుం అర్హసి త్వం మహామతే ।
ఇత్యుక్తః స తయా తత్ర పద్మనాభోఽబ్రవీచ్చ తామ్॥ 59

పద్మనాభః :-
బాధతే మాం సుతస్నేహః కథం పుత్రం పరిత్యజే ।
బ్రహ్మహత్యా తదాకర్ణ్య పద్మనాభం తమబ్రవీత్ ॥ 60

బ్రహ్మహత్యా :-
పుత్రోఽయం పతితోఽ భూత్తే వర్ణాశ్రమబహిష్కృతః ।
పుత్రేఽస్మిన్ మా కురు స్నేహం నిన్దితం తస్య దర్శనమ్ ॥ 61

ఇత్యుక్త్వా బ్రహ్మహత్యా సా పద్మనాభస్య పశ్యతః ।
హస్తేన ప్రజహారాస్య సుతం కేశవనామకమ్ ॥ 62

రురోద "తాత తాతే"తి జనకం ప్రబ్రువన్ ముహుః ।
రురుదుర్జనకో మాతా భార్యా తస్య దురాత్మనః ॥ 63

తస్మిన్కాలే మహాభాగో భరద్వాజో మహామునిః ।
దిష్ట్యా సమాయయౌ యోగీ శౌనకాద్యా మహౌజసః ॥ 64

పద్మనాభోఽథ తం దృష్ట్వా భరద్వాజం మహామునిమ్।
స్తుత్వా ప్రణమ్య శరణం యయాచే పుత్రకారణాత్ ॥ 65

### పద్మనాభం ప్రతి భరద్వాజకథిత బ్రహ్మహత్యా విముక్త్యుపాయః

భరద్వాజ మహాభాగ సాక్షాద్విష్ణ్వంశకో భవాన్ ।
త్వద్దర్శనమపుణ్యానాం భవితా న కదాచన ॥ 66





ఈ పాపాత్ముని నీవు రక్షింపనెంచిన నీ భార్యను, ఈతని భార్యను, నిన్ను, నీపుత్రుని 57

మీవంశమును తినివేయుదును. ఈనీ పుత్రుని నీవు వీడిన మిమ్ములను నేను విడుతును. 58

ఒక్కనికొఱకై నీవు నీకులమును చెరుపుకొనవలదని పలుకగా పద్మనాభుడామెతో 59

పద్మనాభుడు :-

నన్ను పుత్రవాత్సల్యము బాధించుచున్నది. వీని నెట్లు విడతు ననెను. బ్రహ్మహత్య ఆ మాటను విని 60

ఈ నీపుత్రుడు చండాలునితో సమానుడు. తన జాతి, తన గృహస్థాశ్రమ ధర్మముల వీడినవాడు. ఈతనిని చూచినంతనే పాపములు సంభవించును. కావున నీతనియందు నీకు స్నేహము వలదని పలికి 61

పద్మనాభుడు చూచుచుండగా నాతని పుత్రుడగు కేశవుని అరచేతితో గట్టిగా కొట్టెను. 62

"తండ్రీ! తండ్రీ!" యని తండ్రిని తలచుచు పుత్రుడు గట్టిగా ఏడ్చెను. అతనిని గాంచి తల్లిదండ్రులును అతని భార్యయు గట్టిగా విలపించిరి. 63

ఆ సమయమున ఓ మహర్షులారా ! పరమపూజ్యుడగు భరద్వాజ మహర్షి వారి అదృష్టమున నచటి కేతెంచెను. 64

పద్మనాభుడామహానుభావుడగు భరద్వాజమహర్షిని గాంచి స్తుతించి నమస్కరించి పుత్రుని నిమిత్తముగా శరణుజొచ్చెను. 65

### పద్మనాభునకు భరద్వాజుడు బ్రహ్మహత్య విడువడునుపాయము నెఱింగించుట.

మహానుభావా! నీవు సాక్షాత్తుగా శ్రీమన్నారాయణుని యంశమున నవతరించిన వాడవు. సుకృతముల నొనరింపనివారికి నీ దర్శనభాగ్య మెన్నటికిని కలుగనేరదు. 66

బ్రహ్మహా చ సురాపీ చ స్తేయీ చాభూత్సుతో మమ ।
పుత్రం ప్రహర్తుమాయాతా బ్రహ్మహత్యా భయఙ్కరీ ॥ 67

భూయాద్యథా మే పుత్రోఽయం మహాపాతకమోచితః ।
ఘోరేయం బ్రహ్మహత్యా చ యథా శీఘ్రం లయం వ్రజేత్॥ 68

తముపాయం వదస్వాద్య మమ పుత్రే దయాం కురు।
ఏక ఏవ హి పుత్రో మే నాన్యోఽస్తి తనయో మునే॥ 69

సుతే మృతే తు వంశో మే సముచ్ఛిద్యేత మూలతః ।
తతః పితృభ్యః పిణ్డానాం దాతాఽపి న భవేద్ధ్రువమ్ ॥ 70

తతః కృపాం కురుష్వ త్వం అస్మాసు భగవన్మునే! ।
ఇత్యుక్తః స భరద్వాజః సాక్షాన్నారాయణాంశకః ।
ధ్యాత్వా తు సుచిరం కాలం పద్మనాభం వచోఽబ్రవీత్॥ 71

భరద్వాజః -
పద్మనాభ కృతం పాపం అతిక్రూరం సుతేన తే ।
నాస్య పాపస్య శాన్తిస్స్యాత్ ప్రాయశ్చిత్తాయుతైరపి ॥ 72

తథాఽపి తే సుతస్యాహం అస్య పాపస్య శాన్తయే ।
ప్రాయశ్చిత్తం వదిష్యామి పద్మనాభ! శృణు ద్విజ ॥ 73

గఙ్గాయా దక్షిణే భాగే ద్విశతీయోజనే ద్విజ ! ।
పూర్వామ్భోధేః పశ్చిమే తు పఞ్చభిర్యోజనైర్మితే ॥ 74

సువర్ణముఖరీతీరే చోత్తరే క్రోశమాత్రకే ।
వేఙ్కటాద్రిరితి ఖ్యాతః సర్వలోకనమస్కృతః ॥ 75

మేరుపుత్రో మహాపుణ్యః సర్వదేవాభివన్దితః ।
వైకుణ్ఠలోకాదానీతో విష్ణోః క్రీడాచలో మహాన్ ॥ 76





నాపుత్రుడు బ్రహ్మహత్య నొనరించినవాడు, కల్లు త్రాగినవాడు, దొంగతనము నాచరించిన వాడు నగుటచే భయంకరమగు బ్రహ్మహత్య యాతనిని చంపుట కేతెంచినది. 67

నాపుత్రుడు మహాపాతకమునుండి విముక్తుడగునట్లును, ఈ భయంకరమగు బ్రహ్మహత్య వెంటనే నశించునట్టి 68

ఉపాయమును నాపుత్రునియందు దయయుంచి తెలియజేయుము. నా కొకడే పుత్రుడుకదా! నాకు మరియొక పుత్రుడు లేడు. 69

ఈ పుత్రుడు చనిపోయినచో నావంశము మూలమునుండియు నశించిపోవును. పితృదేవతలకు శ్రాద్ధముల నొనరించువాడొకడు నుండజాలడు. 70

కావున నీవు మమ్ము ననుగ్రహింపుమ"ని ప్రార్థించెను. శ్రీమన్నారాయణాంశమున నావిర్భవించిన భరద్వాజుడు చాల కాలము ధ్యానించి పద్మనాభునితో 71

**భరద్వాజుడు :-**
పద్మనాభా! నీ పుత్రుడతి ఘోరమగు పాపము నాచరించి యున్నాడు. అనేకవేల ప్రాయశ్చిత్తములచేతనైన నీతని పాపమునకు శాంతి కలుగనేరదు. 72

అయినను నీపుత్రుని పాపశాంతికై ప్రాయశ్చిత్తమును తెలిపెదను వినుము. 73

గంగకు దక్షిణ దిగ్భాగమున రెండువందల యోజనముల దూరమున తూర్పు సముద్రమునకు పడమటిదిశయందైదు యోజనముల దూరమున 74

సువర్ణముఖరీ నదీతీరమున కుత్తరముగా రెండు మైళ్ళలో సకలలోక సంపూజ్యమై 75

మహాపవిత్రమై, సకలదేవసంస్తుత్యమైన 76

గరుత్మతా వేగవతా స్వర్ణముఖ్యాస్తటే శుభే ।
వర్తతే దేవసఙ్ఘైశ్చ ఋషిసఙ్ఘైశ్చ పూజితః ॥ 77

తస్మిన్ వేఙ్కటశైలేన్ద్రే సాక్షాన్నారాయణస్స్వయమ్ ।
లక్ష్మీదేవ్యా  చ భూదేవ్యా నీలాదేవ్యా సమాగతః ॥ 78

వర్తతే వేఙ్కటేశస్సః సాక్షాన్మోక్షప్రదాయకః ।
తస్య వేఙ్కటనాథస్య హ్యాలయస్య తథోత్తరే ॥ 79

కటాహతీర్థం విప్రేన్ద్ర! వర్తతే మఙ్గళప్రదమ్ ।
బ్రహ్మహత్యాదిపాపఘ్నం వాఞ్ఛితార్థప్రదాయకమ్ ॥ 80

సుతేన సాకం విప్రేన్ద్ర! పిబ తీర్థం మనోహరమ్ ।
భరద్వాజస్య వాక్యం తత్ శ్రుత్వా వై వేదసమ్మితమ్ ।
శిరసా తం ప్రణమ్యాऽథ యయౌ వేఙ్కటపర్వతమ్ ॥ 81

## భరద్వాజోక్త్యా కటాహతీర్థపానేన కేశవస్య బ్రహ్మహత్యావిముక్తిః

తం గత్వా వేఙ్కటం శైలం స్వామిపుష్కరిణీజలే ।
సుతేన సాకం విప్రేన్ద్రః సస్నౌ నియమపూర్వకమ్ ॥ 82

వరాహస్వామినం నత్వా శ్రీనివాసాలయం గతః ।
ప్రదక్షిణం తతః కృత్వా విమానం సమ్ప్రణమ్య చ ॥ 83

పద్మనాభోऽథ పుత్రేణ కేశవేన దురాత్మనా ।
పపౌ కటాహతీర్థం తత్ బ్రహ్మహత్యావినాశకమ్ ॥ 84

తదానీం బ్రహ్మహత్యా సా శీఘ్రమేవ లయం గతా ।
అనన్తరం తతో గత్వా వేఙ్కటేశం కృపానిధిమ్ ॥ 85

పుత్రేణ సహ విప్రేన్ద్రః పద్మనాభో దదర్శ సః ।
తదా ప్రాదురభూద్దేవో వేఙ్కటేశో దయానిధిః ।
కటాహతీర్థపానేన తోషితో వాక్యమబ్రవీత్ ॥ 86





మిక్కిలి వేగముకల గరుత్మంతునిచే వైకుంఠమునుండి తీసికొని రాబడినదై శ్రీమన్నారాయణుని క్రీడాచలము స్వర్ణముఖీనదీ తీరమున వేంకటాచలమను పేరుతో దేవతలచేతను, ఋషుల చేతను పూజించబడుచు విరాజిల్లుతున్నది. 77

ఆ వేంకటాచలమున సాక్షాత్తుగా శ్రీమన్నారాయణుడు శ్రీదేవి, భూదేవి, కళాదేవులతోగూడి 78

మోక్షము నొసంగువాడై విలసిల్లుచున్నాడు. ఆ వేంకటేశుని ఆలయమున కుత్తరమున

శుభకరమగు కటాహతీర్థము కలదు. ఆ తీర్థము బ్రహ్మహత్యాది పాపముల హరించును. కోరిన కోర్కెల నొసంగును. 80

నీవు హృద్యమగు నా తీర్థమును నీ పుత్రునితో పానమొనరింపుమని తెలుపగా వేదమువలె గౌరవింపతగిన యావాక్యమును విని పద్మ నాభుడాతనికి సాష్టాంగముగ నమస్కరించి వేంకటాచలమున కేగెను. 82

## భరద్వాజుడు తెలుపగా కటాహతీర్థమును త్రాగిన కేశవునకు బ్రహ్మహత్య నశించుట

అచ్చట పుత్రునితో శాస్త్రోక్త ప్రకారము స్వామిపుష్కరిణిలో స్నానమొనరించి83

వరాహస్వామికి నమస్కరించి శ్రీనివాసుని ఆలయమునకు జని ప్రదక్షిణ మాచరించి విమానమునకు సాష్టాంగముగా నమస్కరించి 84

బ్రహ్మహత్యను నశింపజేయు కటాహతీర్థమును దుర్మార్గుడగు తన కుమారునితో నా కటాహతీర్థమును త్రాగెను. 84

వెంటనే బ్రహ్మహత్య నశించిపోయెను. అటుపిమ్మట దయాసముద్రుడగు వేంకటేశుని పుత్రునితో గూడ 85

సందర్శించగా కరుణాసముద్రుడగు నా శ్రీనివాసుడప్పుడు సాక్షాత్కరించి కటాహతీర్థమును గ్రోలుటచే సంతసించి 86

ప్రహ్మహత్యావిముక్తసుతేన సహితం పద్మనాభం ప్రతి భగవదుక్తిః

పద్మనాభ! మహాబుద్ధే! వేదవేదాన్తపారగ! ।
భరద్వాజస్య వాక్యేన ప్రాప్య వేఙ్కటపర్వతమ్ ॥ 87

కటాహతీర్థం త్వం పీత్వా కృతార్థోఽసి న సంశయః ।
తవ పుత్రః కేశవాఖ్యో విముక్తో బ్రహ్మహత్యయా ॥ 88

తస్మాత్కటాహతీర్థన్తు సేవనీయం ప్రయత్నతః ।
తస్మిన్ తీర్థే మహాభాగ 'పీత్వా జలమనుత్తమమ్ ॥ 89

పాపినోఽపి కృతార్థాస్స్యుః సత్యం సత్యం న సంశయ।
మామకం లోకమాగత్య సుఖీ భవ మహామతే! ।
ఇత్యుక్త్వా వేఙ్కటేశోఽసౌ అన్తర్ధానం గతస్తతః ॥ 90

శ్రీ సూతః :-
తస్మాత్తపోధనా! స్సర్వే శౌనకాద్యా మహౌజసః! ।
కటాహతీర్థమాహాత్మ్యం ఇతిహాససమన్వితమ్ ।
యథాశ్రుతం మయా సమ్యక్ తథోక్తం భవతాం ద్విజాః ॥ 91

ఇతి శ్రీ స్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
సూతశౌనకసంవాదే కటాహ ద్వితీర్థప్రశంసనం నామ
సప్తత్రింశోఽధ్యాయః.





బ్రహ్మహత్య విడిచిన పుత్రునితోగూడిన పద్మనాభునితో శ్రీనివాసుడు పలుకుట.

పద్మనాభా! మహాప్రాజ్ఞా! వేదవేదాంత శాస్త్రవిశారదా! భరద్వాజునిచే తెలుపబడి వేంకటాచలమున కేతెంచి 87

కటాహతీర్థమును త్రావి కృతార్థుడవైతివి. సందియములేదు. కేశవుడను నీ పుత్రుడు బ్రహ్మహత్యచే విడువబడినాడు. 88

కావున కటాహతీర్థము ప్రయాసపడియైనను సేవింపతగినది. ఆ తీర్థమునందలి జలమును త్రావి 89

ఎంతటి పాపాత్ములైనను కృతార్థులగుదురు. సందియములేదు. నీవు నాలోకమునకు వచ్చి సుఖింపు"మనిపలికి యంతర్హితు డాయెను. 90

**శ్రీ సూతుడు :-**
కావున మహాత్ములగు శౌనకాదులారా! చరిత్రలతో గూడ కటాహతీర్థమాహాత్మ్యమును నేను వినినదాని నెఱింగించితినని సూతుడు పలికెను. 91

ఇది శ్రీస్కాందపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున
సూతశౌనక సంవాదమున కటాహతీర్థ మాహాత్మ్యమును వర్ణించుటయనెడు
ముప్పదిఏడవ అధ్యాయము.

# అథ ప్రథమోఽధ్యాయః

## అర్జునతీర్థయాత్రాక్రమః

పావనే నైమిశారణ్యే శౌనకాద్యా మహర్షయః ।
చక్రిరే లోకరక్షార్థం సత్రం ద్వాదశవార్షికమ్ ॥ 1

తానభ్యగచ్ఛత్ కథకో వ్యాసశిష్యో మహామతిః ।
మునిరుగ్రశ్రవా నామ రోమహర్షణసమ్భవః ॥ 2

సమ్యగభ్యర్చితస్తేషాం సూతః పౌరాణికోత్తమః ।
కథయామాస తద్దివ్యం పురాణం స్కాన్దనామకమ్ ॥ 3

సృష్టిసంహారవంశానాం వంశానుచరితస్య చ ।
కథాం మన్వన్తరాణాం చ విస్తరాత్ స న్యవేదయత్ ॥ 4

తథా తీర్థప్రభావాంస్తు శ్రుత్వా తే మునిపుఙ్గవాః ।
ఊచిరే వచనం సూతం కథాశ్రవణకాఙ్క్షయా ॥ 5

ఋషయః :-

తీర్థానామిహ సర్వేషాం ప్రభావః కథితస్త్వయా ।
నదీనాం పర్వతానాఞ్చ క్షేత్రాణాం సరసామపి ॥ 6

నిదేశాత్పద్మగర్భస్య సువర్ణముఖరీనదీ ।
నీతా భువమగస్త్యేన వ్యాఖ్యాతా భవతాऽనఘ ॥ 7

తదుత్పత్తిప్రభావఞ్చ తీర్థౌఘాంస్తత్సమాశ్రయాన్ ।
శ్రోతుం సమ్ప్రీతిరుత్పన్నా తన్నో వక్తుం త్వమర్హసి ॥ 8

ప్రణమ్య శమ్భుం నన్దీశం షడాస్యం వ్యాసమేవ చ ।
మునిభిః ప్రార్థితస్సూతః తదా వక్తుం ప్రచక్రమే ॥ 9





# మొదటి అధ్యాయము

## అర్జునుని తీర్థయాత్రా విధము

పవిత్రమగు నైమిశారణ్యమున శౌనకాదిమహర్షులు లోకసంరక్షణార్థమై పంద్రెండు సంవత్సరములు యజ్ఞము నాచరించిరి. 1

బుద్ధిమంతుడును రోమహర్షుని వలన జన్మించినవాడును, ఉగ్రశ్రవుడను పేరు గల పౌరాణికుడగు సూతుడు వారివద్దకు చనుదెంచెను. 2

ఋషులచే చక్కగా పూజింపబడి పురాణకథనమున చతురుడగు సూతుడు వారలకు స్కాందపురాణమును 3

సృష్టిని సంహారమును, వంశములను, ఆ వంశములోనివారి చరిత్రములను మనువు, వారివంశమువారి కథలను విస్తారముగా తెలుపగా (ఇవి పురాణపంచలక్షణములు)

మునిశ్రేష్ఠులు తీర్థప్రభావములను విని మిగిలిన కథను విన కౌతూహలముతో సూతునిగూర్చి

**మహర్షులు:-**

నీవు తీర్థరాజముల ప్రభావమును తెలిపితివి. నదుల పర్వతముల పుణ్యభూముల పుష్కరిణుల మాహాత్మ్యము నెఱింగించితివి. 6

చతుర్ముఖుని ఆజ్ఞచే సువర్ణముఖరీనది అగస్త్యునిచే భూమికి కొనిరాబడినదని తెలిపితివి.

అది పుట్టిన విధమునుగాని ప్రభావమునుగాని నాశ్రయించిన తీర్థరాజములను విన కుతూహలమగు చున్నది. మాకు దానిని తెలుపుమ”ని యడిగిరి. 8

వారిచే నట్లు ప్రార్థింపబడి సూతుడు ఈశ్వరుని, నందీశ్వరుని, కుమారస్వామిని వ్యాసుని నమస్కరించి చెప్పుటకు ప్రారంభించెను. 9

శ్రీ సూతః :-

సాధు పృష్టం మహాభాగాః భవద్భిర్మఙ్గళావహమ్ ।
ఆఖ్యానమేతదామ్నాయ శ్రవణోద్భూతసిద్ధిదమ్ ॥ 10

శృణుతావహితా దివ్యాం కథాం కల్మషనాశినీమ్ ।
భరద్వాజేన కథితాం పార్థాయ కథయామి వః ॥ 11

అవాప్య ద్రుపదాత్ ప్రాజ్ఞాత్ యాజ్ఞసేనీం పృథాసుతాః ।
ధృతరాష్ట్రనిదేశేన జగ్ముః కరిపురం శుభమ్ ॥ 12

భీష్మేణ చామ్బికేయేన తత్ర సమ్మానితాస్తదా ।
దుర్యోధనాదిభిస్సార్ధం న్యవసన్ పఞ్చవత్సరాన్ ॥ 13

తతోఽనుశిష్టో భీష్మాద్యైః ధృతరాష్ట్రో మహాయశాః ।
సర్వేషాం కులవృద్ధానాం వాసుదేవస్య చాగ్రతః ॥ 14

ప్రదదౌ పాణ్డుపుత్రేభ్యః తత్సేవాహృష్టమానసః ।
సార్ధరాజ్యం పురవరం ఖాండవప్రస్థసంజ్ఞికమ్ ॥ 15

ఆమన్త్ర్య పాణ్డుతనయాః ధృతరాష్ట్రాదికాన్ కురూన్ ।
జగ్ముస్తత్ఖాణ్డవప్రస్థం పురం కృష్ణసమన్వితాః ॥ 16

ఇన్ద్రప్రస్థాహ్వయే తత్ర రచితే విశ్వకర్మణా ।
వసన్ పురేఽశిషత్ పృథ్వీం సానుజో ధర్మనన్దనః ॥ 17

గతే కృష్ణే నిజపురం నారదస్యానుశాసనాత్ ।
ప్రతిజ్ఞాం చక్రిరే పార్థాః ధర్మజ్ఞా ద్రౌపదీం ప్రతి ॥ 18

యథాక్రమేణ సా కృష్ణా వర్షమేకైకమాదరాత్ ।
ఏకైకస్య గృహే తిష్ఠేత్ ప్రతినిర్ణయపూర్వకమ్ ॥ 19





శ్రీ సూతుడు:-

మహాత్ములారా! మంగళప్రదమగు చక్కని కథ నడిగితిరి. ఈ చరిత్ర వేదమును
వినుటవలన కలిగిన ఫలితము నొసంగజాలును. 10

మీ కందరకును పాపహరమును, అర్జుననకు భరద్వాజుడు తెలిపిన దివ్యచరితమును
తెలిపెదను. సావధానముగా వినుడు. 11

మున్ను పాండవులు బుద్ధిమంతుడగు ద్రుపదరాజువలన ద్రౌపదిని పొంది ధృతరాష్ట్ర
నాజ్ఞచే హస్తినాపురి కరిగిరి. 12

భీష్ముడు ధృతరాష్ట్రుడు దుర్యోధనాదు లందరు గౌరవించుచుండగా నచ్చట అయిదు
సంవత్సరములు నివసించిరి. 13

అనంతరము కీర్తిమంతుడగు ధృతరాష్ట్రుడు భీష్మాదులచే నిర్దేశింపబడి కులపెద్దలందరు
గాంచుచుండగా శ్రీకృష్ణభగవానుని సమక్షమున 14

పాండుపుత్రుల శుశ్రూషలచే సంతసించి పాండుపుత్రులకర్ధ రాజ్యమును
ఖాండవప్రస్థమను పట్టణము నొసంగెను. 15

పాండవులు ధృతరాష్ట్రాది కౌరవులయొద్ద సెలవు తీసుకొని కృష్ణునితోగూడ
ఖాండవప్రస్తమున కేగిరి. 16

ధర్మరాజు విశ్వకర్మ నిర్మితమగు ఇంద్రప్రస్థపురమున తమ్ములతో నుండి భూమిని
పాలించెను.

కృష్ణుడు తన పట్టణమున కేగినంతనే నారదుని యాజ్ఞచే పాండవులు ద్రౌపదీ
విషయమున

ద్రౌపది క్రమముగానొక్కొక్క సంవత్సర మొక్కొక్కరి గృహమున నాదరముతో నుండ
వలయును. 19

యః పశ్యేత్తాం పరగృహే స్థితాం పాఞ్చాలనన్దినీమ్ ।
తేనైకహాయనమితం విధేయం తీర్థసేవనమ్ ॥ 20

ఏవం కృతప్రతిజ్ఞాస్తే ప్రాణ్డుభూపాలనన్దనాః ।
వ్యాపారైర్లోకసామాన్యై నిన్యుః కాలమతన్ద్రితాః ॥ 21

అథ జానపదో విప్రో రాజగేహాఙ్గణే స్థితః ।
చుక్రోశ బహుధా "ధేనుః హృతా మే తస్కరై"రితి ॥ 22

సమాశ్వాస్య చ తం విప్రం ప్రవివేశ ధనఞ్జయః ।
ఆయుధాని సమానేతుం త్వరయా శస్త్రమన్దిరమ్ ॥ 23

తత్రాపశ్యత్ సమాసీనౌ పాఞ్చాలీధర్మనన్దనౌ ।
జానన్నపి ప్రతిజ్ఞాం సః ధనుర్జగ్రాహ సేషుధి ॥ 24

స గత్వా తస్కరానాజౌ నిహత్య నృపనన్దనః ।
నివర్త్య ధేనుం తాం తస్మై దదౌ విప్రాయ సాదరమ్ ॥ 25

అథ విజ్ఞాపయామాస ఫాల్గుణో ధర్మనన్దనమ్ ।
'తీర్థయాత్రా మయా కార్యా సమయోల్లఙ్ఘనా దితి ॥ 26

అనుజస్య వచ శ్శ్రుత్వా సర్వధర్మవిదాం వరః ।
ఉవాచ వచనం ధీరః సాదరం ధర్మనన్దనః ॥ 27

గవార్థం బ్రాహ్మణార్థం చ యద్వదేదనృతం వచః ।
యదాచరేదసత్కర్మ తత్సత్యం తత్సమఞ్జసమ్ ॥ 28

బ్రాహ్మణార్థం గవార్థఞ్చ త్వయా కర్మేదృశం కృతమ్ ।
తదసద్భావమాప్నోతి కథం కథయ సువ్రత ॥ 29

ప్రజాపాలనకృత్యస్య చోరోపేక్షణశిక్షణైః ।
నూనం ఫలం భవేద్రాజ్ఞో బ్రహ్మహత్యాశ్వమేధజమ్ ॥ 30





ఒకరి గృహముననుండగా మరియొకరా ద్రౌపదిని గాంచిన వారొక సంవత్సరమువరకు తీర్థయాత్రల గావింపవలయునని ప్రతిజ్ఞ నొనరించుకొనిరి. 20

ఇట్లు పాండవులు నియమముల నేర్పరచుకొని సంసారిక కృత్యము లలో జాగరూకులై సావధానముగా కాలమును గడపిరి. 21

ఒక దినమున పల్లెవాసియగు బ్రాహ్మణుడు రాజగృహ ప్రాంగణమున 'నా ఆవును దొంగలు దొంగిలించిర'ని అనేక విధముల నేడ్వసాగెను. 22

అర్జునుడాతని నోదార్చి ఆయుధములను తెచ్చుటకై ఆయుధా గారమున తొందరగా ప్రవేశించెను. 23

ఆ సమయమున నచ్చట ద్రౌపది ధర్మరాజులు కూర్చునియుండగా తన ప్రతిజ్ఞ నెఱింగి యుండియు నర్జునుడు అంబులపొదితోగూడిన తన ధనువును తీసికొనెను. 24

అర్జునుడంతట చోరులను యుద్ధమున సంహరించి ఆవును మరలించి తెచ్చి ఆదరముతో బ్రాహ్మణునకు దానిని ఇచ్చివేసెను. 25

మరియు ధర్మనందనుని దరికేగి మనము నిర్ణయించుకొనిన నియమము నుల్లంఘించుటం జేసి నేను తీర్థయాత్ర నాచరింప వలసియున్నది. 26

అని పలుకగా సకలశాస్త్రవిచక్షణుడగు ధర్మనందను డాదరముతో నర్జుననింగాంచి 27

గోవులకొఱకును, బ్రాహ్మణులకొఱకు నబద్ధములాడినను, కూడని పనుల నాచరించినను నది సత్యమును సద్ధర్మమే యగుచున్నది. 28

బ్రాహ్మణులకొరకును గోవులకొరకును నీ వాచరించిన ఈ పని దుష్కర్మగా నెట్లు పరిగణింప బడును? 29

ప్రజలనుపాలించు విషయమున రాజునకు దొంగల నుపేక్షించుటచే బ్రహ్మహత్యా పాతకమును, దొంగలను శిక్షించుటచే అశ్వమేధ యాగఫలమును సిద్ధించుచున్నవి. 30

అసాధ్యాన్ వైరిణో జ్ఞాత్వా ఉ పృవనీశో న భద్రభాక్ ।
స్వదేశోపప్లవకరాః తస్కరా యద్యశిక్షితాః ॥ 31

అస్మాకం భూభుజాం లోక జాలస్య చ హితం హి యత్ ।
త్వయేదృశం కృతం కర్మ నాస్తి దోషో హ్యతస్తవ ॥ 32

శ్రీ సూతః :-
ధర్మపుత్రస్య వచనం ఆకర్ణ్య రచితాఞ్జలిః ।
పునర్విజ్ఞాపయామాస ధర్మనిత్యో ధనఞ్జయః ॥ 33

అర్జునః :-
మైవం భూపాల ! వాదీస్త్వం స్వప్రతిజ్ఞాతిలఙ్ఘనమ్ ।
జానతా ధర్మసర్వస్వం ఉల్లసద్ధర్మమూర్తినా ॥ 34

కృత్యాకృత్యవిదా దక్షే ణాఉ త్మనా ప్రాక్ సమీరితా ।
నోల్లఙ్ఘనీయా సతతం ప్రతిజ్ఞా పురుషేణ హి ॥ 35

అశక్తానాం గతిస్సేయం యద్బన్ధుగురువాక్యతః ।
ధర్మం త్యజన్తి సమయం త్యక్త్వా ప్రాక్ స్వం సమీరితమ్॥ 36

కృపయా తీర్థ గమనాత్ ఆర్యో యది నివర్తయేత్ ।
హతప్రతిజ్ఞం మాం లోకాన్ జల్పతః కో నివారయేత్ ॥ 37

మమాపి తీర్థయాత్రాయాం కౌతుకోత్తరలం మనః ।
కర్తవ్యఞ్చ స్మృతం రాజన్! నారదాదిష్టశాసనమ్ ॥ 38

తత్ప్రసీద మహారాజ! యత్తీర్థగమనోద్యమే ।
సమ్మాననీయాః ప్రభుభిః స మయా హ్యనుజీవినామ్ ॥ 39

తథేతి భ్రాతృభిస్సార్ధం కృతానుమతిరర్జునః ।
అగ్రజం తోషయామాస ప్రణామప్రశ్రయాదిభిః ॥ 40





శత్రువులను బలశాలులని యెఱింగియుండియు తన దేశమునకు బాధను కలిగించు చోరులను శిక్షింపకున్నచో నారాజు శుభములను బడయజాలడు. 31

క్షత్రియులమగు మనకును ప్రపంచమునకును, హితకరమైన సత్కృత్యమునే నీవాచరించితివి. కావున నీకు దోషము కలుగనేరదు. 32

శ్రీ సూతుడు :-
ఇట్లు ధర్మజుడు తెలుపగా చేతులు జోడించి ధర్మమార్గప్రవర్తకుడగు నర్జునుడు33

అర్జునుడు :-
రాజా! మీరిట్లు మీ ప్రతిజ్ఞ నతిక్రమించి మాటలాడవలదు. ధర్మసార మును చక్కగా నెఱింగినట్టియు, శరీరము ధరించిన ధర్మస్వరూపులై నట్టియు, 34

మంచిచెడుగుల నెఱింగినట్టియు, సమర్థుడైనట్టి పురుషుడు తాను మున్నుగావించిన ప్రతిజ్ఞ నతిక్రమింపజనదు. 35

బంధువుల యానతియనియు గురుని యాజ్ఞయనియు తాము మున్ను ప్రతిజ్ఞ నొనరించిన నియమమును ధర్మమును వీడుట దుర్బలు లొనరించు కృత్యము. 36

పూజ్యులగు మీరు తీర్థయాత్రలనుండి దయతో నన్ను మరలింతురేని. నన్ను గూర్చి ప్రతిజ్ఞ నుల్లంఘించినవాడవని లోకులు పలుకు నిందల నెవ రడ్డగింపగలరు. 37

తీర్థయాత్రల నొనరింపలయునని నా మనస్సత్యంత ముచ్విళ్ళూరుచున్నది. అదియునుంగాక నారదుని యాజ్ఞ యనుసరణీయము కదా! 38

కావున ధర్మజా! నా తీర్థయాత్రగమన ప్రయత్నము కొనసాగునటుల ననుగ్రహింపుము. తమ ననుసరించి జీవితమును గడుపువారి నియమముల పెద్దలచే గౌరవింపబడవలెను కదా! 39

అని ప్రార్థించి ధర్మజునిచేతను తక్కిన అన్నదమ్ములచేత ననుమతింపబడి నమస్కారనమ్రతలచే సోదరుని సంతసింపజేసి 40

యథార్హం భీమసేనాదీన్ భ్రాతౄనామన్త్ర్య పాణ్డవః ।
కృతస్వస్త్యయనో భవ్యైః నిర్యయౌ ధరణీసురైః ॥ 41

పౌరాణికా జ్యోతిషికాః భిషజో ధరణీసురాః ।
అనుజగ్ముర్భృత్యగణాః శిల్పినః సూతమాగధాః ॥ 42

యుధిష్ఠిరాజ్ఞయా తస్య భోగత్యాగక్షమం ధనమ్ ।
గృహీత్వాఽనుయయుః స్నిగ్ధాః సభ్యాః కోశాధికారిణః ॥ 43

## అర్జునస్య గంగాదితీర్థావగాహన పూర్వకం సువర్ణముఖర్యాగమనమ్

స రాజపుత్రః ప్రథమం ప్రాప్య భాగీరథీం నదీమ్ ।
గఙ్గాద్వారం ప్రయాగఞ్చ సిషేవే కాశికామపి ॥ 44

పశ్యంస్తీర్థాని జాహ్నవ్యాః తత్తీరోపాన్తవర్త్మనా ।
ఆససాద సముత్తుఙ్గ కల్లోలం దక్షిణోదధిమ్ ॥ 45

మహానదీం మహాపుణ్యాం ప్రసిద్ధం పురుషోత్తమమ్ ।
సింహాచలఞ్చ సంవీక్ష్య ప్రాప్తవాన్ కృతకృత్యతామ్ ॥ 46

తతో దదర్శ కౌన్తేయః పుణ్యాం గోదావరీం నదీమ్ ।
సమస్తదురితవ్రాత శాతనోత్తీర్ణగౌరవామ్ ॥ 47

కృతాభిషేకస్తత్తోయైః విధివత్ పాణ్డునన్దనః ।
ప్రమోదం వివిధైర్దానైః అకరోద్భూసువర్ణకైః ॥ 48

నదీం మలాపహాఖ్యాఞ్చ దృష్ట్వామోదం యయౌ శుభమ్।
తత స్సమాససాదాసౌ కృష్ణవేణీం సరిద్వరామ్ ॥ 49

శివస్య నియతావాసం చతుర్ద్వారసమన్వితమ్ ।
నానాతీర్థగణాకీర్ణం శ్రీపర్వతమవైక్షత ॥ 50





ఉచితరీతిని భీమసేనాది సోదరులచే ననుమతింపబడి పూజ్యులగు బ్రాహ్మణోత్తముల వలన మంగళాశీశ్శులను పొంది బయలుదేరెను. 41

పురాణములను చెప్పువారు, జ్యోతిష్కులు, వైద్యులు, బ్రాహ్మణోత్త ములు, సేవకా సందోహములు, చిత్రకళానిపుణులు, రథమును నడుపువారు, వంశానుకీర్తనము నొనరించువారు, నాతనిని వెంబడించి జనిరి. 42

ధర్మజుని యాజ్ఞచే స్నేహశీలురును, ధనాగారరక్షకులు నగు కొందరు నాగరికులు భోగముల ననుభవించుటకును, దానముల నొనరించుటకును చాలినంత ధనమును తీసికొని వెంట జనిరి. 43

## అర్జునుడు గంగాతీర్థమున స్నానమాచరించి పిమ్మట సువర్ణముఖరీనది వద్ద కేతెంచుట

అర్జునుడు మొదట గంగానదిని సమీపించి గంగాద్వారమును, ప్రయాగను, వారణాశిని సేవించెను. 44

తీర్థముల దర్శించుచు జాహ్నవీనదీతీరసమీపమార్గమున మిక్కిలి యెత్తగు నట్టియు విజృంభించుచున్న తరంగములుగల దక్షిణ సముద్రమును, 45

మిక్కిలి పవిత్రమగు మహానదిని, ప్రసిద్ధమైన జగన్నాథమును దర్శించి, సింహాచలమును గాంచి జన్మతరించినవాడయ్యెను. 46

అనంతరము సకల పాపజాలమును నశింపజేయుటవలన గౌరవమునందిన పవిత్ర గోదావరి నదిని సందర్శించి 47

అందు యథాశాస్త్రముగా స్నానమాచరించి భూదాన సువర్ణదానాది యనేక దానములచే జనులను సంతసపరచి 48

"మలాపహ" మను పేరుగల పవిత్ర నదిని గాంచి సంతసించెను. పిమ్మట నదీశ్రేష్టమగు కృష్ణవేణిని వీక్షించి 49

శివునకు నిత్యనివాసమైనట్టియు నాల్గు ద్వారములచే నిండియున్నట్టి శ్రీశైలమును గాంచెను. 50

నదీం పినాకినీం తీర్త్వా గత్వా దేవర్షిసేవితమ్ ।
నారాయణప్రియావాసం అపశ్యద్వేఙ్కటాచలమ్ ॥ 51

శృఙ్గే ఽస్య భూభృతస్తుఙ్గే స్థితం లోకైకనాయకమ్ ।
అపూజయద్ధరిం భక్త్యా ప్రసిద్ధం శుభసిద్ధయే ॥ 52

అవరుహ్య వేఙ్కటమహాద్రిశృఙ్గతః
స దదర్శ సిద్ధమునిసఙ్ఘసేవితామ్ ।
కలశోద్భవేన మునినా సమాహృతాం
తటినీం సువర్ణముఖరీసమాహ్వయామ్ ॥ 53

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే సువర్ణముఖరీమాహాత్మ్యే
అర్జునతీర్థయాత్రాగమనం నామ ప్రథమోఽధ్యాయః.

# అథ ద్వితీయోఽధ్యాయః

## సువర్ణముఖరీవర్ణనమ్

తథా సర్వాణి తీర్థాని సమాలోక్యాగతస్య చ ।
ముదం ప్రగుణయాఞ్చక్రే సా పార్థస్య మహాపగా ॥ 1

యస్యాస్తటనికుఞ్జేషు మోదన్తే వనితాసఖాః ।
సిద్ధాస్సంసేవితా వాతైః శీకరాసారశీతలైః ॥ 2

యా సముద్యతహస్తేవ గఙ్గామాకాశవాహినీమ్ ।
ఆలిఙ్గితుం సముత్తుఙ్గైః కల్లోలైరభ్రసఙ్గిభిః ॥ 3

ధూమైరాహుతిసంభూతైః తరుశాఖోపలమ్బిభిః ।
వల్కలైశ్చ విరాజన్తే యత్రతాశ్రమభూమయః ॥ 4





పిమ్మట పినాకినీ(పెన్న)నదినిదాటి దేవర్షులచే సేవింపబడు చున్నట్టియు నారాయణునకు ప్రియమగు వాసభూమియైన శ్రీ వేంకటాచలమును సందర్శించి 51

ఆ పర్వతపు ఎత్తగు శిఖరముననున్న సర్వలోకనాయకుడగు శ్రీనివాసుని మంగళప్రాప్తికై భక్తితో పూజించి 52

యా పర్వత శిఖరమునుండి దిగి మునిసమూహములచే సేవింప బడుచున్నట్టియు అగస్త్యునిచే కొనిరాబడినట్టి సువర్ణముఖరీ యను పేరుగల నదిని గాంచెను. 53

ఇది శ్రీస్కాందపురాణమున తీర్థఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
సువర్ణ ముఖరీ మాహాత్మ్యమున అర్జునుడు తీర్థయాత్రకు
వెడలుట అనెడు మొదటి అధ్యాయము.

# రెండవ అధ్యాయము

## సువర్ణముఖరీవర్ణనము

అట్లన్నితీర్థములను సేవించి వచ్చిన యర్జునునకా మహానది మిక్కిలి సంతోషమును కలిగించెను. 1

ఆ నదీతీరమునందలి పొదరిండ్లలో తుంపరల జడివానచే చల్లనగు వాయువుచే సేవింపబడుచు సిద్ధులు తమ భార్యలతో విహరింతురు. 2

ఆ మహానదియొక్క మిక్కిలి ఎత్తుగానుండి ఆకాశమునంటు తరంగములగాంచిన ఆ నది తాను చేతులనెత్తి ఆకాశగంగను కౌగిలించుకొన కోరుచున్నట్లుండెను. 3

ఆ నదీతీరము నందలి యాశ్రమప్రదేశములు యజ్ఞములయందు హోమముల వలన కలిగిన పొగలచేతను, చెట్లకొమ్మలయందు వ్రేలాడు నారబట్టలచేతను ప్రకాశించుచుండును. 4

మునీన్ద్రై స్సురవర్యైశ్చ స్థాపితాని సమన్తతః ।
యత్తటద్వితయే భాన్తి దివ్యలిఙ్గాని శూలినః ॥ 5

యదీయసైకతావాస విశ్రాన్తా మానసం సరః ।
న స్మరన్తి నిజావాసం మరాలా విహగోత్తమాః ॥ 6

శమితావగ్రహాతఙ్కైః కుల్యాముఖవినిర్గతై ః ।
పుష్ణాతి తోయైః సస్యాని లోకరక్షాక్షమాణి యా ॥ 7

చక్రవాకకుచోత్తుఙ్గ వీచివల్లీవిభూషితా ।
ఆవర్తనాభివిలసత్ సైకతశ్రోణిమణ్డలా ॥ 8

ప్రఫుల్లపద్మవదనా చలన్మీనయుగేక్షణా ।
విలసత్ఫేనవసనా హంసయానమనోహరా ॥ 9

జలపక్షిరవాలాపా నయనానన్దకారిణీ ।
అపూర్వకామినీరూపా యా విభాత్యమ్బుధిప్రియా ॥ 10

రోధస్యన్తరవాహిన్యాః నద్యాః ప్రాచ్యాం ధనఞ్జయః।
దదర్శ శైలముత్తుఙ్గం కాళహస్తిసమాహ్వయమ్ ॥ 11

ఉదగ్రశిఖరాభోగో ల్లిఖితాకాశమణ్డలమ్ ।
సప్తపాతాళమూలాధో రూఢమూలోపలాఞ్చితమ్ ॥ 12

## అర్జునస్య స్వర్ణముఖరీతీరస్థ శ్రీకాళహస్తీశ్వరాదిసేవాప్రాప్తిః

స్నాత్వా తస్యాం మహానద్యాం తస్మిన్ శైలే సురార్చితమ్।
అపశ్యదర్జునో దేవం కాళహస్తీశనామకమ్ ॥ 13

సమ్పూజ్య చ మహాదేవం నాగేన్ద్రతనయాసఖమ్ ।
మనసా భక్తియుక్తేన కృతార్థత్వముపేయివాన్ ॥ 14





ఆ నది రెండు తీరములయందంతటను, మునీంద్రులచేతను, దేవతాశ్రేష్ఠుల చేతను ప్రతిష్ఠింపబడిన శివలింగములు ప్రకాశించు చుండును. 5

ఆ మహానది యొక్క ఇసుకతిన్నెలయందు విశ్రమించుచున్న రాజ హంసలు తమ నివాసమగు మానససరోవరమును తలంచ కుండును. 6

ఈ నదీనిర్నిరోధముగా తూములనుండి ప్రవహించు జలములచే అనావృష్టి దోషములను పోగొట్టి ప్రజలను కాపాడ జాలినవైన పంటలను పోషించుచుండెను. 7

చక్రవాక పక్షులనెడు ఉన్నత కుచములుకలదై, తరంగములనెడు వళులుకలదై సుడిగుండము లనెడు బొడ్డుకలదై ఇసుకతిన్నెలనెడు పిరుదులచే నలంకరింప బడినది.

చక్కగా వికసించిన పద్మములనెడు ముఖముకలదై, నీటియందు కదలుచున్న చేపలనెడు రెండు కండ్లుకలదై ప్రకాశించు నురుగనెడి చీరనుధరించినదై, హంసల సంచారమనెడు నడకలచే హృద్యమైనదై 9

నీటిపక్షుల ధ్వనులనెడు మాటలుకలదై, నేత్రములకు సంతోష మును కలిగించునదై దివ్యాంగనను బోలిన సౌందర్యము కలదై సముద్రుని ప్రియురాలై 10

భూమ్యాకాశమధ్యభాగములయందు ప్రవహించు సువర్ణముఖరీ నదికి తూర్పుభాగమున కాళహస్తి యను పేరుగల ఎత్తగు పర్వతమును గాంచెను. 11

ఆ పర్వతము మిక్కిలి ఎత్తగు తన శిఖరముల అంచులచే నాకాశమండలమును రాసికొనుచు, ఏడు పాతాళలోకముల క్రింద స్థిరముగనుండు పునాదిరాళ్లచే నొప్పునదై యుండెను. 12

## అర్జునుడు సువర్ణముఖరీ తీరమునందలి శ్రీకాళహస్తీశ్వరుడు మొదలగు దేవతలనర్చించుట

అర్జునుడా మహానదిలో స్నానమొనరించి ఆ పర్వతమున దేవతలచే నర్చింపబడుచున్న కాళహస్తీశ్వరుని గాంచి 13

భక్తికల మనస్సుతో హిమవత్పర్వత పుత్రికయగు పార్వతీదేవికి పతియగు మహాదేవుని పూజించి కృతార్థుడయ్యెను. 14

తతో మహాగిరౌ తస్మిన్ అద్భుతైకనికేతనే ।
చచారాభూతపూర్వాణాం విశేషాణాం దిదృక్షయా ॥ 15

సిద్ధానాలోకయామాస వసతో గిరిసానుషు ।
గాయతో దేవదేవస్య చరిత్రాణ్యబలాయుతాన్ ॥ 16

అప్సరోలలనాజుష్టాన్ పుష్పాసవమదాకులాన్ ।
నికుఞ్జేషు సమాసీనాన్ గన్ధర్వానైక్షతాஉదరాత్ ॥ 17

వివిక్తేషు ప్రదేశేషు శివధ్యానపరాయణాన్ ।
అపశ్యద్యోగినో దివ్యాన్ ఆదరానన్దశాలినః ॥ 18

ప్రశాన్తాన్యాశ్రమపదా న్యవైక్షత సమన్తతః ।
బలినీవారవిలసత్ ద్వారభూమీశ్చ పాణ్డవః ॥ 19

నిరాహారాన్ వాయుభుజః పర్ణాదానాతపాశనాన్ ।
శాన్తానాలోకయామాస మునీన్నియమితేన్ద్రియాన్ ॥ 20

ముదం వితేనిరే తస్య నేత్రయోః కమలాకరాః ।
పుల్లసౌగన్ధికామోద సంవాసితదిగన్తరాః ।
మృగయాసమ్భృతధియః చరతో ఉ_ధిజ్యకార్ముకాన్ ॥ 21

## అర్జునస్య సువర్ణముఖరీతీరస్థ భరద్వాజాశ్రమగమనమ్

దదర్శాన్వేషితమృగాన్ కిరాతాన్ వనితాయుతాన్ ।
తతో దక్షిణదిగ్భాగే చరన్నద్రేర్మనోహరే ॥ 22

## భరద్వాజాశ్రమ వర్ణనమ్

పుణ్యమాశ్రమమద్రాక్షీత్ భరద్వాజస్య కౌరవః ।
కదలీనారికేళామ్ర కోలచమ్పకచన్దనైః ॥ 23





అనంతరము ఆశ్చర్యముల కాకరమగు నా గొప్ప పర్వతమున మున్నెన్నడు కనివిని యెఱుంగని విశేషముల జూచువేడ్కతో సంచరించెను. 15

గిరి చర్యలయందు నివసించుచు తమ స్త్రీలతో గూడ దేవదేవుని చరిత్రను గానము చేయుచున్న సిద్ధులను గాంచెను. 16

అప్సరాంగనలచే కూడియుండి పుష్పముల యందలి మధువును త్రాగి మదించి పూపొదరిండ్లలో కూర్చునియుండిన గంధర్వుల నాదరముతో వీక్షించెను. 17

జనులు లేని ప్రదేశములయందు శివుని ధ్యానమునందే లగ్నచిత్తులై ఆనందించుచున్న దివ్యయోగులను గాంచెను. 18

మిక్కిలి శాంతియుతములగు నాశ్రమప్రదేశములను ఏపగు నీవారధ్యానముచే ప్రకాశించు ద్వారప్రదేశములను జూచెను. 19

ఆహారమును భుజింపక వాయువును మాత్రమే సేవించుచు, ఆకులను, ఎండను మాత్రమే భుజించుచు శాంతులై ఇంద్రియము లను జయించిన మునుల నవలోకించెను. 20

వికసించిన సౌగంధికపుష్ప పరిమళముచే మిక్కిలి పరిమళించుచున్న దిక్కు చివర భాగములుకలవైన పద్మసరస్సులు అర్జునునకు సంతసమును కలుగజేసెను. వేటయందాసక్తికల బుద్ధికలవారై ధనువుల నెక్కుపెట్టి సంచరించుచు 21

## అర్జునుడు సువర్ణముఖరీ తీరమునందలి భరద్వాజాశ్రమమునకు వెళ్ళుట

మృగములను వెదకుచున్న స్త్రీలతోగూడిన కిరాతులను చూచెను. అనంతరము సుందరమగు పర్వతమునకు దక్షిణదిక్కున 22

## భరద్వాజమహర్షి ఆశ్రమమును వర్ణించుట

భరద్వాజుని యాశ్రమమును గాంచెను. అది అరటి, కొబ్బరి, మామిడి, రేగి, సంపంగి, చందన వృక్షములతోను 23

తక్కోలాశోకహిన్తాల తాలకేతకిదాడిమైః ।
జమ్బూకదమ్బకతక ఖదిరార్జునపాటలైః ॥ 24

నాగపున్నాగసరళ దేవదారుకరఞ్జకైః ।
లవఙ్గలుఙ్గలవలీ ప్రియఙ్గుతిలకైరపి ॥ 25

బిభీతశ్రీఫలాశ్వత్థ మధూకప్లక్షకేసరైః ।
పూగజమ్బీరనారఙ్గ నిమ్బాఽమలకకౌశికైః ॥ 26

అన్యైశ్చ ఫలపుష్పాఢ్యైః శోభితం ధరణీరుహైః ।
వాసన్తీ కున్దజాత్యాది లతాభిః పరివేష్టితమ్ ॥ 27

అపూర్వసౌరభాకృష్ట భ్రమరీభిః సమన్తతః ।
చక్రవాకబకక్రౌఞ్చ హంసకారణ్డవాశ్రయైః ॥ 28

సౌగన్ధికోత్పలామ్భోజ కైరవౌఘవిరాజితైః ।
సరోభిరమృతస్యన్ది మధురస్ఫారవారిభిః ॥ 29

సమాపాదితలక్ష్మీశం కౌతుకైకనికేతనమ్ ।
సింహదన్తావలవ్యాఘ్ర తరక్షురురురఙ్కుభిః ॥ 30

మృగైరన్యై స్సమాకీర్ణం అన్యోఽన్యహితకారిభిః ।
జితచైత్రరథోద్యానం అధరీకృతనన్దనమ్ ॥ 31

అతివాఙ్మనసోదారం పరమానన్దకారణమ్ ।
శివాగమానాం దివ్యానాం అర్థజాతమనుత్తమమ్ ॥ 32

ప్రకాశయన్తి శాబానాం యత్ర మఞ్జుగిరః శ్శుకాః ।
యస్మిన్ హుతాశనోదార ధూమశ్యామలితం నభః ॥ 33

అకాలజలదభ్రాన్తిం ఆతనోతి శిఖణ్డినామ్ ।
యస్మిన్ విహారశ్రాన్తానాం సింహానాంస్వేచ్ఛయా గతాః ॥ 34





తక్కోలచెట్లు, అశోకవృక్షములు, గిఱకతాటిచెట్లు, తాడి, మొగలి, దానిమ్మ, నేరేడు, కడిమి, ఇందుగ, చంద్ర, ఏఱుమద్ది, పాటలి వృక్షములతోను, 24

తాండ్రచెట్లు, మారేడు, రావి, ఇప్ప, జువ్వి, సురపొన్న, పోక, నిమ్మ, నారింజ, వేప, ఉసిరి, గుగ్గిల వృక్షములతోను 25

ఇంకను అనేకములగు పండ్లతోను, పుష్పములతోను సమృద్ధిగనుండి వృక్షములచే ప్రకాశించుచున్నట్టియు, అడవిమొల్ల మల్లె మొదలగు తీగెలచే నలముకొన్నట్టియు,27

మునుపెన్నడు నెఱుంగని పరిమళముచే నాకర్షింపబడిన తుమ్మెద లంతటను వ్యాపించియున్న, చక్రవాకములు, కొంగలు, క్రౌంచ పక్షులు, హంసలు, కన్నెలేడియను పక్షులచే నాశ్రయింప బడిన, 28

చెంగల్వ, నల్లకలువ, తామర, తెల్లకలువల సముదాయములచే ప్రకాశించునట్టి అమృతమును స్రవింపజేయు మిక్కిలి మధురములగు నీరుగల సరస్సులు కలిగినట్టియు,

శ్రియఃపతి కునికిపట్టగునట్టియు, మిక్కిలి ఉత్సాహమును కలిగించు ప్రదేశమైనట్టియు, సింహములు, ఏనుగులు, పెద్దపులులు, సివంగులు, నల్లచారల దుప్పులు, తెల్లని వెంట్రుకలు, మెత్తనితోలును గల లేళ్ళు, 30

ఒకదానికొకటి వేలు నొనరించుకొనుచుండెడి యితర మృగములచే వ్యాపింపబడినట్టియు, కుబేరుని ఉద్యానవనమును, ఇంద్రుని నందనవనమునుకూడ ధిక్కరింపజాలు ఉద్యానవనములు కలదియు, 31

వాక్కుచేతను, మనస్సుచేతను చెప్పుటకు తలచుటకు నలవికాని గొప్పతనము కలిగినట్టియు, మిక్కిలియానందము నొసంగు నదియు, దివ్యములగు శివరములగు శాస్త్రముల గొప్ప అర్థములను 32

మధురవాక్కులుగల చిలుకలు తమ పిల్లలకు బోధించునట్టియు, అగ్నిహోత్రపు దట్టమగు పొగలచే నల్లబడిన యాకాశము 33

వేళకాని వేళలయందు మేఘములను భ్రాంతిని నెమళులకు కలిగించుచున్నట్టియు విహరించి యలసిపోయిన సింహముల అవయవములకు తమంతటతామే వచ్చి34

నిర్వాపయన్తి గాత్రాణి కరిణః కరశీకరైః ।
తదాశ్రమపదం పశ్యన్ విస్మయాక్రాంతమానసః ॥ 35

ప్రభావం పాణ్డుతనయః ప్రశశంస తపస్వినామ్ ।
నివార్య తత్ర తత్రైవ సకలాననుజీవినః ॥ 36

మిత్రైః విప్రవరై స్సార్ధం ప్రవివేశ తమాశ్రమమ్ ।
అగ్రే దదర్శ కౌన్తేయః స్ఫురత్పావకతేజసమ్ ॥ 37

భరద్వాజం మునివరైః అనేకైః పరివారితమ్ ।
భస్మానులిప్తసర్వాఙ్గం మృగచర్మోత్తరీయకమ్ ॥ 38

నవవారిదసంవీతం కైలాసమివ భాస్వరమ్ ।
జటాభిర్లమ్బమానాభిః భాస్వన్తం స్వర్ణకాన్తిభిః ॥ 39

స్థిరవిద్యుల్లతాకీర్ణం ఇవ శారదనీరదమ్ ।
శ్రుతిస్మృతిపురాణార్థైః ఏకీభూయ సమాగతైః ॥ 40

అఙ్గీకృతమివాకారం దివ్యజ్ఞానశుభాస్పదమ్ ।
ధృతిక్షాన్తిదయాతుష్టి శాన్తిభిర్నిత్యసేవితమ్ ॥ 41

ప్రియాభిరివ రక్తాభిః అఖణ్డబ్రహ్మవర్చసమ్ ।
ఉపగమ్య శనైః పార్థః తత్పాదామ్బుజయోః పురః ।
చక్రే ప్రణామం సాష్టాఙ్గం సమాలిఙ్గితభూతలమ్ ॥ 42

## అర్జునం ప్రతి భరద్వాజకృతాతిథ్యప్రకారః

తమాగతం పృథాపుత్రం ఉత్థాప్య మునిపుఙ్గవః ।
ఆశీర్భిరేధయాఞ్చక్రే ప్రహర్షోత్ఫుల్లమానసః ॥ 43

సమ్పూజ్య చ యథాన్యాయం తమర్ఘ్యాద్యైః ప్రియాతిథిమ్।
వినిర్దిష్టాసనాసీనం తమపృచ్ఛదనామయమ్ ॥ 44





తమ తొండములయందలి చల్లని నీటిచే అలసటను బాపునట్టి ఏనుగులు కలది యునగు భరద్వాజుని ఆశ్రమమునుగాంచి ఆశ్చర్యభరితమగు మనస్సుకలవాడై35

తపశ్శాలుర ప్రభావమును మిక్కిలి కొనియాడెను. తనను వెంబడించు వారి నచ్చటచ్చటనే యుంచి రావలదని వారించి 36

స్నేహితులతోను, బ్రాహ్మణులతోను, ఆ ఆశ్రమమున ప్రవేశించి మందుచున్న అగ్నిహోత్రములవలె తేజశ్శాలియై 37

అనేకులగు మునీంద్రులచే చుట్టబడి దేహమునం దంతటను రాసికొని జింక చర్మమును ధరించి 38

నూతన మేఘజాలముచే కూడిన కైలాస పర్వతమువలె ప్రకాశించుచు, బంగరు రంగు గల్గి వ్రేలాడుచున్న జటలచే 39

నశించకనిలచిన మెరపుతీగలచే నిండిన శరత్కాలమేఘమువిలె విరాజిల్లుచు, వేదములు, స్మృతులు, పురాణములన్నియు నొకటైవచ్చి 40

శరీరము ధరించెనో యనునటుల, దివ్యజ్ఞానమునకు నిలయమై, ధైర్యము, ఓర్పు, దయ, తృప్తి శాంతి మొదలగు గుణములచే 41

గాఢానురాగముగల స్త్రీలచేవలె నిత్యము సేవింపబడుచు మహాబ్రహ్మ వర్చస్సుచే దీప్తించు భరద్వాజుని మెల్లగా సమీపించి భూమిపైబడి సాష్టాంగముగా నాతని పాద పద్మముల కెదురుగా నమస్కరించెను. 42

## అర్జునునకు భరద్వాజుడాతిథ్యము నొసంగుట

ఆ విధముగా చనుదెంచిన యర్జునుని భరద్వాజమహర్షి లేవనెత్తి సంతోషముచే వికసించిన మనస్సు కలవాడై ఆశీర్వాదములచే వర్ధిల్లునట్లుగా చేసి 43

ఆ ప్రియమగు నతిథిని అర్ఘ్యాదులచే యథారీతిగా పూజించి తాను చూపిన యాసనముపై కూర్చుని పిమ్మట ఆరోగ్యమునుగూర్చి ప్రశ్నించెను (కుశల ప్రశ్నములడిగెను) 44

సమ్మానమవాప్యాస్మాత్ మునేః పాణ్డవమధ్యమః ।
ప్రియైర్వాక్యైః మునిపతేః అకరోన్మనసో ముదమ్ ॥ 45

సస్మారాథ భరద్వాజః స్వర్ధేనుం కామదోహినీమ్ ।
సా వితేనేఽతిమహతీం భక్ష్యభోజ్యాదికల్పనామ్ ॥ 46

భుక్త్వా పార్థః సానుచరః తముపాస్య తపోనిధిమ్ ।
దినశేషం కథాలాప కౌతుకేనాత్యవాహయత్ ॥ 47

తతః సాయన్తనీం సన్ధ్యాం ఉపాస్య హుతపావకః ।
విప్రైరమాత్యైః సహితో యయౌ తస్య కుటీగృహాన్ ॥ 48

తత్రాఽఽసీనో మునిపతేః ఆశీర్భిరభినన్దితః ।
ఆనన్ద్యమానో ముముదే తన్నదీశీతలానిలైః ॥ 49

సప్రాపితా కేన భువః ప్రభూతా
కస్మాన్మహీధ్రాదధికప్రభావా ।
ఇతి ప్రభావం పరిపృచ్ఛ్య నద్యాః
శ్రోతుం మునీన్ద్రాన్మతిరస్య జజ్ఞే ॥

*ఇతి శ్రీస్కాన్దపురాణే తీర్థఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే సువర్ణముఖరీ*
*మాహాత్మ్యే భరద్వాజాశ్రమవర్ణనం నామ ద్వితీయోఽధ్యాయః.*





అర్జునుడట్లు భరద్వాజునిచే చక్కగా నాదరింపబడి ప్రియవాక్యము లను వినిపించి అతని మనస్సు ఆనందింప జేసెను. 45

అనంతరము భరద్వాజుడు కోరిన కోరికల నొసంగు కామధేనువును తలంచినంతనే అది భక్ష్య భోజ్యాదిసురుచిరాహారము నొసంగెను. 46

అర్జునుడు తనపరివారముతో భుజించి మునీంద్రుని సేవించి తక్కిన దినమంతయు సత్కథాశ్రవణ కుతూహలముతో గడపివేసెను. 47

అనంతరము సాయం సంధ్య నొనరించి అగ్నిహోత్రమును చేసుకొని బ్రాహ్మణులతో కూడి భరద్వాజుని పర్ణశాలలను చూడ నేగెను. 48

అచ్చట కూర్చుండి మునీంద్రుని ఆశీర్వాదములచే సంతసింప చేయ బడి ఆ నదినుండివచ్చు చల్లని గాలులచే ఆహ్లాదము నందెను. 49

ఈ గొప్పనది ఎవరిచే భూలోకమునకు కొనిరాబడినది? పర్వతము కంటె దీనికి కల గొప్పతనమేమి? యని ఆ నదీప్రభావమును మునీంద్రు నడిగి వినవలెనని యర్జునునకు తలంపు కలిగెను. 50

*ఇది శ్రీస్కాందపురాణమున తీర్థఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున*
*సువర్ణముఖరీ మాహాత్మ్యమున భరద్వాజుని ఆశ్రమమును*
*వర్ణించుటయనెడు రెండవ అధ్యాయము.*

# అథ తృతీయోఽధ్యాయః

## సువర్ణముఖరీప్రభావశుశ్రూషయా భరద్వాజం ప్రత్యర్జునప్రశ్నః

శ్రీసూతః :-

కృతసాయన్తనవిధిం హుతాశనసమద్యుతిమ్ ।

సుఖాసీనం మునిపతిమ్ ప్రణమ్య భరతర్షభః ॥ 1

తదీయశీతలామోద సుధాపూరానుమోదితః ।

గమ్భీరం ప్రశ్నయోపేతం ఇదం వచనమబ్రవీత్ ॥ 2

అర్జునః :-

మునిపుఙ్గవ! లోకే ఽస్మిన్ ధన్య ఏకోఽహమేవ హి ।

పుత్రావిశేషం భవతా యదేవం సమ్యగాదృతః ॥ 3

భవదాదరసఞ్జాత కౌతుకం మమ మానసమ్ ।

భవద్వాక్యామృతం!దివ్యం పాతుం త్వరయతీవ మామ్॥ 4

కస్మాచ్ఛైలాదియం జాతా కేనాఽనీతా మహానదీ ।

కిం పుణ్యం స్నానదానాద్యైః కృతైస్తత్రోపలభ్యతే ॥ 5

అస్యాః ప్రభావం ప్రభవం ప్రహ్వస్య మమ సన్మునే ! ।

వక్తుమర్హసి కార్యో హి భక్తానుగ్రహ ఏవ తే ॥ 6

అర్జునస్య వచః శ్రుత్వా భరద్వాజో ద్విజోత్తమః ।

తదాననం సమాలోక్య వాక్యం వాక్యవిదబ్రవీత్ ॥ 7

భరద్వాజః :-

త్వమర్జున! మహాబాహో! కౌరవాన్వయపావనః ।

విశేషాన్మమ మాన్యోఽసి ధర్మపుత్రానుజో యతః ॥ 8





# మూడవ అధ్యాయము

## సువర్ణముఖరీ ప్రభావమును వినుకోరికతోనర్జునుడు భరద్వాజుని ప్రశ్నించుట

శ్రీ సుతుడు:-

సాయంకాల విధులను నిర్వర్తించి యగ్నిహోత్రునివలె ప్రకాశించుచు సుఖోపవిష్టుడైయున్న భరద్వాజుమహర్షికి నమస్కరించి భరతవంశ శ్రేష్ఠుడైన అర్జునుడు 1

అతని చల్లనియనుగ్రహామృతముచే సంతసించుచు అతి వినయముతోగూడిన గంభీరమైన మాట నిట్లు పలికెను. 2

అర్జునుడు :-

మునీంద్రా! తమచే పుత్రునివలె నిట్లు చక్కగా నాదరింపబడుటచే నీ లోకమున నేను మాత్రమే ధన్యుడను. 3

తమ ఆదరముచే కలిగిన కౌతూహలము తమ అమృతతుల్యము లగు దివ్య వాక్కులను గ్రోలవలెనని నన్ను త్వరపెట్టుచున్నది. 4

ఈ నది ఏ పర్వతమునుండి పుట్టినది? ఎవరిచే కొనిరాబడినది? ఆ నదిలో స్నానమాచరించిన, దానమొనరించిన నెట్టి పుణ్యము లభించును? 5

దీని ప్రభావమును, పుట్టుకను వినమ్రుడనగు నాకు తెలుపుము. భక్తులను అనుగ్రహించుటయే తమకర్తవ్యము కదా! 6

ఇట్లు ప్రశ్నించు నర్జునుని మాటలను విని భరద్వాజుడర్జునుని ముఖమునుజూచి మాటలాడురీతిని లెస్సగ నెఱింగిన నాఋషి పుంగవుడిట్లు పల్కెను. 7

భరద్వాజుడు :-

అర్జునా! భుజబలశాలీ! నీవు కురువంశమును పవిత్రమొనరించు వాడవు. నీవు ధర్మనందనుని సోదరుడవగుటచే నాకు గౌరవనీయుడవు. 8

అనేకే భూమిపా దృష్టాః న తే త్వమివ ఫాల్గుణః ।
లీలార్జవదయౌదార్య ధైర్యగామ్భీర్యశాలినః ॥ 9

కులం విద్యా ధనఞ్చైవ బలినాం మదకారణమ్ ।
భవాదృశానాం భవ్యానాం తాని ప్రశ్రయకారణమ్ ॥ 10

ప్రాజ్యేషు రాజ్యభోగేషు విద్యామానేషు కౌరవ! ।
ఋతే భవన్తం కో వాऽన్యో నోపైతి వికృతేర్వశమ్ ॥ 11

పరవానస్మి కౌన్తేయ! గుణైః లోకోత్తరైస్తవ ।
కిమస్త్యకథనీయం తే కౌతుకోపేతమానసః ॥ 12

శృణు రాజన్! కథాం దివ్యాం మయా మునిముఖాచ్ఛ్రుతామ్।
యాం శ్రుత్వా పాతకాతఙ్కాత్ ముచ్యన్తే సర్వజన్తవః ॥ 13

### భరద్వాజకథితశఙ్కరవివాహప్రక్రియా

పూర్వం దాక్షాయణీదేవీ జనకేనావమానితా ।
త్యక్త్వా తనుం తాం నీహార గిరేరభవదాత్మజా ॥ 14

సప్తర్షిభిరుపాగమ్య ప్రార్థితో ధరణీధరః ।
మృత్యుఞ్జయాయ స్వాం పుత్రీం వివాహే దాతుముద్యతః ॥ 15

వృషభాఙ్కో జగత్స్వామీ వివోఢుం సర్వమఙ్గళామ్ ।
ప్రాప్తో హిమవదావాసం ఓషధీప్రస్థనామకమ్ ॥ 16

తచ్ఛాసనాత్ సమాజగ్ముః స్థావరాణి చరాణి చ ।
భూతాని భూతనాథస్య కల్యాణమభినన్దితుమ్ ॥ 17

తద్భూరిభారసమ్మగ్నా భూమిరుత్తరసంశ్రయా ।
నిమ్నతామాయయౌ తావత్ యావత్పాతాళమాస్థితా ॥ 18





నే ననేక రాజులను జూచితినిగాని నీవలె ఋజుప్రవర్తన, దయ, ఔదార్యము (ఎంత ఇచ్చినను ఇంకను ఈయలేకపోతిమని సిగ్గుపడుట) ధైర్య, గాంభీర్యములు కలవారెవరును లేరు. 9

గొప్ప కులము, విద్య ధనము బలవంతులకు మదము నొసంగు టకు కారణములగు చున్నవి. నీవంటి యోగ్యులకవి వినయము నొసంగుచున్నవి. 10

గొప్ప రాజ్యభోగములున్నను నీవుతక్క నెవరు విపరీత వికారములకు వశము కాకుందురు?

అర్జునా! నీ లోకవిలక్షణములైనయద్భుత గుణములకు వశుడనైతిని. కుతూహల చిత్తుడవగు నీకు తెలుపరాని దేముండును? 12

రాజా! నేను మునులవలన వినిన దివ్యమగు చరిత్రను తెలిపెదను వినుము. ఈ చరిత్రను వినుటవలన సకల ప్రాణులును పాపపీడనుండి విడువబడుదురు. 13

### భరద్వాజుడు శంకరుని వివాహవిధానమును తెలుపుట

పూర్వము దక్షప్రజాపతి కుమార్తెయగు దాక్షాయణీదేవి తండ్రిచే నవమానింపబడి ఆ శరీరమును విడచి హిమవత్పర్వత పుత్రికయై జన్మించెను. 14

హిమవంతుడు సప్తర్షులువచ్చి ప్రార్థింపగా తన పుత్రికను శంకరున కిచ్చి వివాహము చేయ సమకట్టెను. 15

వృషభమే చిహ్నముగాగల జగదీశ్వరుడగు శంకరుడు పార్వతిని పరిణయమాడగోరి ఓషధి ప్రస్థమను హిమవత్పర్వతస్థానమున కేతెంచెను. 16

అతని యాజ్ఞచే స్థావరములగు పర్వత వృక్షములు, తిరిగెడు ప్రాణులన్నియును ఈశ్వరుని కల్యాణమునుజూచు వేడ్కతో నరుదెంచెను. 17

వారి భరింపరాని బరువుచే ఉత్తర భాగమునందలి భూమి యంతయు పాతాళ లోకమువరకు క్రిందకు దిగిపోయెను. 18

నిర్భారలాఘవాదస్మాత్ భృశం దక్షిణగామినీ ।
ఊర్ధ్వం గతా చతద్దృష్ట్వా సర్వేషామభవద్భయమ్ ॥ 19

జ్ఞాత్వా తాం వికృతిం భూమేః దృష్ట్వాఽగస్త్యం మహేశ్వరః।
ఇత ఏహి మహాప్రాజ్ఞే” త్యుక్త్వా వచనమబ్రవీత్ ॥ 20

ఆగతేషు సమస్తేషు భూతేష్వత్ర వసున్ధరా! ।
తద్భారేణ సమాక్రాన్తా వికృతిం సముపాగతా ॥ 21

తద్భువః సామ్యకరణే త్వమర్హసి మహామతే ।
ఋతే త్వామత్ర హి త్వత్తః పరేణైతత్ కథం భవేత్ ॥ 22

మత్తేజస్సమ్భవో హి త్వం లోకసంరక్షణోద్యతః ।
తస్మాన్మద్వచనాద్వత్స! భువమేతాం సమీకురు ॥ 23

మత్పాణిగ్రహణాల్లోక కౌతుకాయత్తబుద్ధిషు ।
ఆగతేషు సమస్తేషు స్థాతవ్యం భవతాఽపి చ ॥ 24

త్వం న తిష్ఠసి చేదత్ర న కశ్చిద్వికృతిం భువః ।
అపనేతుం హి శక్నోతి తద్గన్తవ్యం త్వయాఽనఘ ॥ 25

ఇమాం గిరిసుతాపాణి గ్రహకల్యాణభాసురామ్ ।
మూర్తిం ప్రదర్శయిష్యామి యత్ర తిష్ఠసి తత్ర తే ॥ 26

### భూసామ్యకరణాయాగస్త్యస్య హిమాద్రేర్దక్షిణదిగ్గమనమ్

ఇత్యుక్త్వా తం పరిష్వజ్య విససర్జ మహేశ్వరః ।
“తథేతి”తం ప్రణమ్యాసౌ యయౌ యామ్యాం దిశం మునిః॥ 27

విన్ధ్యాద్రిం సమతిక్రమ్య దక్షిణామాగతే దిశమ్ ।
అగస్త్యే మునిశార్దూలే మహీ సామ్యముపాయయౌ ॥ 28





బరువులేకుండుటచే తేలికయగు దక్షిణ భాగమునందలి భూమి మిక్కిలిపైకి లేచిపోయెను. ఆ పరిస్థితిని గాంచియందరును భయపడిపోయిరి. 19

ఈశ్వరుడాభూమి పరిస్థితి నాలోకించి అగస్త్యునితో “బుద్ధిశాలీ! ఇటు రమ్మ”ని పిలచి యాతనితో 20

సకల భూతము లీ పర్వతమునకు వచ్చుటంజేసి భూమి యాభార ముచే మిక్కిలి తారుమారగుచున్నది. 21

ఈ భూమిని సమపరచవలెనననిన బుద్ధిశాలివగు నీవే తగుదువు. నీవు తప్ప ఇతరులు దీనిని చక్కబరుపజాలరు. 22

నీవు నా అంశమున నవతరించినవాడవు. లోకసంరక్షణ దక్షుడవు. కావున నాయనా! నా యాజ్ఞచే భూమిని సమానముగా నొనరింపుము. 23

నా వివాహమును జూచు వేడ్కపడు మనస్సుకలిగి వచ్చినవారితో నీవును ఇచ్చట ఉండతగినవాడవే కాని 24

నీవు వెళ్ళకుండినచో భూమి మార్పు నెవరును పోగొట్టజాలరు. కావున నీవు వెళ్ళియే తీరవలెను. 25

ఈ పార్వతీ కల్యాణమును నీవు వసించు స్థలముననే నీకు నేను ఉజ్వల రూపముతో చూపగలను. 26

### భూమిని సమముగా నొనర్చుటకై అగస్త్యుడు హిమాద్రినుండి దక్షిణదిక్కున కేగుట

అని పలికి యాతని నాలింగన మొనర్చుకొని వదిలివేసెను. అగస్త్యుడు నట్లే యాతనికి నమస్కరించి దక్షిణదిక్కున కేగెను. 27

వింధ్యాద్రిని దాటి దక్షిణదిక్కున అగస్త్యుడు వచ్చినంతనే భూమి సమానమయ్యెను. 28

భువోఽపనీయ వికృతిం స్థితం కలశజం మునిమ్ ।
తుష్టువుర్హర్షతరలాః సురగన్ధర్వకిన్నరాః ॥ 29

స దదర్శ తతో గత్వా కఞ్చిచ్ఛైలం సమున్నతమ్ ।
వితతైర్ధరిణీం పాదైః ధృత్వా సంస్థితమగ్రతః ॥ 30

మహౌషధీనాం రత్నానాం అశేషాణాం స్వయమ్భువా।
అఖణ్డతేజోదీప్తానాం వినిర్మితమివాకరమ్ ॥ 31

సమున్నతైర్యశ్శిఖరైః నిపతద్వ్యోమ భూతలే ।
ఉదారధారాసమ్పన్నైః దధాతీవ నిరన్తరమ్ ॥ 32

శనైరారుహ్య తం శైలం అగస్త్యో మునిపుఙ్గవః ।
నివాసాయ మతిం చక్రే రమ్యే తచ్ఛిఖరస్థలే ॥ 33

తస్యామృతోపమేయస్య పద్మోత్పలకులశ్రియః ।
నానాద్రుమపరీతస్య కాసారస్యోత్తరే తటే ॥ 34

మనోహరే మహీభాగే విధాయాశ్రమముత్తమమ్ ।
ఆరాధ్య పితృదేవర్షీన్ విధివద్వాస్తుదేవతామ్ ॥ 35

ఉవాస సుచిరం తత్ర మునిసఙ్ఘసమన్వితః ।
దేవతాసిద్ధగన్ధర్వా ప్సరోజుష్టమహీధరే ॥ 36

తపస్సమావేశితచిత్తవృత్తౌ తపోవనే తిష్ఠతి కుమ్భజాతే ।
ప్రశస్తసౌభాగ్యసమన్వితోఽద్రిః అగస్త్యశైలాహ్వయమాససాద॥ 37

ఇతి శ్రీస్కాన్దపురాణే తీర్థఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
సువర్ణముఖరీమాహాత్మ్యే అర్జున భరద్వాజసంవాదే
శఙ్కరవివాహాగస్త్యదక్షిణదిగ్గమన వర్ణనం నామ తృతీయోఽధ్యాయః.





భూమియొక్క హెచ్చుతగ్గులను పోగొట్టియున్న అగస్త్యుని దేవగంధర్వ కిన్నరులు ఆనందపరవశులై స్తుతించిరి. 29

అనంతర మగస్త్యుడు వెళ్ళి విశాలమైన తన ప్రత్యంతపర్వతములచే భూమిని ధరించి ఎదురుగా నిలచియున్నట్టియు మిక్కిలి ఎత్తగునట్టియు 30

గొప్ప కాంతిచే ప్రకాశించు మహౌషధులకు రతనములకు ఆధారముగా బ్రహ్మ సృష్టించెనో యనునటులున్నట్టియు 31

గొప్ప ధారలచే కూడియుండిన మహోన్నత శిఖరములచే భూమి యందు పడుటకు సిద్ధముగానున్న ఆకాశము ననవరతము వహించుచున్నదో యనునటులున్నట్టి పర్వతమును గాంచి 32

మెల్లగా దానిపై నధిరోహించి అందమగు నాశిఖరముపై తన నివానము నేర్పరచుకొనుటకు సంకల్పించెను. 33

ఆపర్వతమునందలి, అమృతసమానమైన రుచిగల జలముకలిగి, తామరలు కలువలకాంతికలిగి, తీరమునననేక వృక్షములు కలిగిన సరోవరమున కుత్తరతీరమున

పితృదేవతలను, ఋషులను పూజించి యధావిధిగా వాస్తుదేవత నారాధించి గొప్ప పర్ణశాలను నిర్మించుకొని 35

చాలకాల మచ్చట మునిగణములతో కూడియుండెను. దేవ సిద్ధ గంధర్వ అప్సరలచే సేవింపబడుచున్న అ పర్వతమున 36

తపము నాచరించుకొనుటలో మనస్సునుంచి యా పర్వత తపోవనమున నగస్త్యుడుండుటం జేసి గొప్ప సౌభాగ్యము కలిగినదగు నాపర్వతము "అగస్త్య పర్వత" మను నామమును బడసెను. 37

ఇది శ్రీస్కాందపురాణమున తీర్థఖండమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమునందలి
సువర్ణముఖరీ మాహాత్మ్యమున అర్జున భరద్వాజ సంవాదమున శంకరుని వివాహము,
అగస్త్యుడు దక్షిణదిక్కున కేగుటయనెడు మూడవ అధ్యాయము.

# అథ చతుర్థోఽధ్యాయః

## నద్యుత్పాదనాయ అగస్త్యం ప్రతి అశరీర్యుక్తిః

భరద్వాజః :-
స కదాచిన్మునివరః కృతపౌర్వాహ్ణికక్రియః ।
వివేశ దేవతాగారం సమారాధయితుం శివమ్ ॥ 1

అదృశ్యరూపా వాగ్దేవీ తత్రాశ్రావి మహాత్మనా ।
తేనాద్భుతోపపన్నేన వ్యక్తవర్ణసముజ్జ్వలా ।
ఆకాశవాణ్యువాచైనం అగస్త్యం జపతాం వరమ్ ॥ 2

ఆకాశవాణీ :-
నదీహీనో హ్యయం దేశః ప్రసిద్ధోఽపి న శోభతే ।
జ్ఞానవిజ్ఞానవిముఖః సాకార ఇవ భూసురః ॥ 3

దీక్షేవ దక్షిణాహీనా జ్యోత్స్నాహీనేవ శర్వరీ ।
న విభాతి నదీహీనా పృథ్వీయం భూసురోత్తమ! ॥ 4

ప్రవర్తయ నదీం కాఞ్చిత్ లోకానాం హితకామ్యయా ।
అగాధదురితోద్భూత భీతిమోచనశాలినీమ్॥ 5

హితమేతత్సురౌఘానాం ఏతన్మునివరార్థితమ్ ।
భద్రమేతన్మనుష్యాణాం ఏతదాచర సువ్రత! ॥ 6

దేవానామృషివర్యాణాం భూజనానాం హితావహామ్ ।
పాపపఙ్కప్రశమనీం ప్రవర్తయ మహానదీమ్ ॥ 7

భరద్వాజః :-
తదాకర్ణ్య వచో విప్రః క్షణం చిన్తాపరాయణః ।
సమాప్య దేవతాపూజాం బహిర్వేద్యాముపావిశత్ ॥ 8





# నాల్గవ అధ్యాయము

## నది నవతరింపచేయమని అశరీరవాణి అగస్త్యునితో పలుకుట

భరద్వాజుడు :-
అంతట నొకనాడగస్త్యుడు మాధ్యాహ్నిక క్రియల నాచరించి శివునర్చించుటకై దేవతాగృహమున ప్రవేశించగనే 1

మహాత్ముడును, ఆశ్చర్య శక్తిసంపన్నుడునైన అగస్త్యమునిచే సుస్పష్టము లగు నక్షరములతో విలసిల్లు నాకాశవాణి వినబడెను. ఆ వాణి మునిశ్రేష్ఠుడును జపితలలో నగ్రగణ్యుడగు నగస్త్యునితో 2

ఆకాశవాణి :-
నదిలేని యీ దేశము ప్రఖ్యాతినొందిననదైనను ఆధ్యాత్మిక జ్ఞానము, లౌకిక జ్ఞానమును లేక సుందరరూపము మాత్రమేకల బ్రాహ్మణునివలెను, 3

దక్షిణ నొసంగని యజ్ఞజపాది దీక్షవలెను, వెన్నెలలేని రాత్రివలెను కాంతిహీనమై యున్నది. బ్రాహ్మణోత్తమా! అగస్త్యా ! నదిలేని ప్రదేశమెట్లు శోభిల్లును? 4

ఘోరపాపములవలన కలిగిన భయమును పోగొట్టజాలినదియగు నది నొకదానిని లోకులకు హితము నొనరింపగోరి ఇచ్చట ప్రవహింపజేయుము. 5

నియమనిష్టా! ఇది దేవతాగణములకు హితము నొనగూర్చునది, మునీంద్రులచే కోరబడినది. మనుజులకు శుభమును చేకూర్చునది. కావున దీని నాచరింపుము. 6

దేవతలకును, మునీంద్రులకును, భూలోకవాసులకును హితము నొనగూర్చు నదియు, పాపమనెడు బురదను ఎండింపజేయు నదియునగు మహానదిని ప్రవర్తింపజేయుము. 7

భరద్వాజుడు :-
అని పలుకగా నామాటలను విని అగస్త్యుడు క్షణకాల మాలోచించి దేవతారాధన మును ముగించి బయటనున్న తిన్నెపై కూర్చుండెను. 8

ఆనాయయామాస తదా తదాశ్రమగతాన్మునీన్ ।
తేషామకథయచ్చాసౌ దివ్యవాణీరితం వచః ॥ 9

తదద్భుత ముపశ్రుత్య మునయో హృష్టమానసాః ।
అభివన్ద్య మునిశ్రేష్ఠం మైత్రావరుణిమబ్రువన్ ॥ 10

### సువర్ణముఖర్యుత్పాదనాయా గస్త్యం ప్రతి మహర్షి ప్రార్థనా

మునయః :-

ఆశ్చర్యాణాం మహాశ్చర్యం మఙ్గళానాంచ మఙ్గళమ్ ।
తవైవ శోభతే దివ్యం త్వచ్చరిత్రం కృపానిధేః ॥ 11

తవ హుఙ్కారమాత్రేణ భ్రష్టో దేవాధిరాజ్యతః ।
నహుషః కీటతాం ప్రాప తతశ్చిత్రం న విద్యతే ॥ 12

సమావృతధరాచక్రః కల్లోలాతాడితామ్బరః ।
కిన్వ్వతో విద్యతే చిత్రం యదబ్ధిశ్చులలుకీకృతః ॥ 13

సూర్యమార్గనిరోధార్థం ప్రవృత్తో విన్ధ్యభూధరః ।
త్వయా ప్రశాన్తిం గమితః కిన్న్వతో విద్యతే పరమ్ ॥ 14

తవాద్భుతాని కర్మాణి కః స్తోతుం ప్రభవేద్భువి ।
మన్మహాభాగ్యయోగాత్త్వం ప్రాప్తోఽసీతి శరీరిణామ్ ॥ 15

వయం కృతార్థా స్సఞ్జాతాః త్రైలోక్యే యన్మహామునే! ।
నివసామోఽత్ర భవతా సనాథా హ్యాశ్రమస్థలే ॥ 16

వర్ణ్యో హి యామ్యతో దూరే విషయోఽయం ద్విజోత్తమ! ।
సమస్తవస్తుపూర్ణోఽపి నదీహీనో న రాజతే ॥ 17

కిమలబ్ధం నదీస్నానే నామునా హతజన్మనా ।
అనదీకే జనపదే వాసాదజననం వరమ్ ॥ 18





తన యాశ్రమమునందలి మునులను రావించి ఆకాశవాణి పలికిన పలుకులను
తెలిపెను. 9

ఆ యాశ్చర్యమును విని మునీంద్రులు సంతసించి మిత్రావరుణుని పుత్రుడును,
మునివర్యుడునగు నగస్త్యుని స్తుతించి 10

### సువర్ణముఖీనది నావిర్భవింపజేయుటకై మహర్షులగస్త్యుని ప్రార్థించుట

మునులు:-

ఆశ్చర్యమైనవాటిలో మిక్కిలి యాశ్చర్యమును కలిగించునదియు, మంగళప్రదములలో
మంగళకరమైనదియు నగు నీ చరిత్రము నకే తగియున్నది. 11

నహుషుడను నరేంద్రుడు నీ హుంకారముచే మాత్రమే దేవతా ప్రభుత్వము నుండి
భ్రష్టుడై కొండచిలవాయెను. దానికి మించిన విచిత్రమేమున్నది? 12

భూమండలమునంత నాక్రమించి తరంగములచే నాకాశమును స్పృశించు సాగరము
నీచే పుడిసిలిగా చేయబడినదికాదా! ఇంతకంటె విచిత్ర మెద్ది కలదు? 13

సూర్యుని మార్గము నడ్డగింపగోరి పెరుగుచున్న వింధ్యాద్రి నీచే శాంతింపబడినది
కదా! ఇంతకంటె నాశ్చర్యకర మెద్ది కలదు? 14

నీ యద్భుతకృత్యముల భూలోకమున నెవడు స్తుతింపజాలి యున్నాడు? మా
యొక్కయు ప్రాణులయొక్క మహద్భాగ్యముచే నీవు లభించితివి. 15

మేమును, ముల్లోకములవారును కృతార్థులమైతిమి. ఈ యాశ్రమమున నీ
సహాయమువలననే నివసించుచున్నాము. 16

దక్షిణదిశయందీ ప్రదేశము వర్ణింపదగినదికదా! సమస్త వస్తువు లచే నిండియున్నను
నదిలేని ఈ దేశము కళాహీనమైయున్నది. 17

పనికిమాలిన నీ ప్రాణికి నదీస్నానముచే లభించని పురుషార్థ మేమున్నది? నదిలేని
గ్రామమున నివసించుటకంటె పుట్టకుండు టయే మేలు. 18

పరిపాకస్తు భాగ్యానాం అస్మాకం సముపస్థితః ।
యదాదిష్టోఽసి విబుధైః ప్రవర్తయ మహానదీమ్ ॥ 19

ప్రవర్తితాయాం దేశేఽస్మిన్ మహానద్యాం తవానఘ! ।
కదా ను ఖలు యాస్యామః కృతస్నానాః కృతార్థతామ్ ॥ 20

కిం వితర్కేణ బహునా ప్రయత్నః క్రియతాం ధ్రువమ్ ।
సమానేతుం జగద్వన్ద్యాం శరణ్యాం సరిదుత్తమామ్ ॥ 21

భరద్వాజః :-
స తేషాం వదనం హృద్యం మానయిత్వా మహాద్విజః ।
సమానేష్యామి సరితం ఇతి చక్రే వినిశ్చయమ్ ॥ 22

## సువర్ణముఖర్యావిర్భావాయ అగస్త్యకృతతపఃప్రకారః

మునీశ్వరైరనుజ్ఞాతః తానభ్యర్చ్య సురానపి ।
విశేషపూజాం విధివత్ విధాయ పురవిద్విషః ॥ 23

అఙ్గీకృత్య వ్రతం గాఢం బహుళక్లేశదుస్సహమ్ ।
అనన్యసులభం యత్నాత్ 'చకార సుమహత్తపః ॥ 24

ఘోరేషు ఘర్మదివసే ష్వన్తరస్థో హవిర్భుజామ్ ।
చతుర్ణాం సవితృన్యస్త దృష్టిః నాపయయౌ క్లమమ్ ॥ 25

వార్షికేషు దినేషూగ్ర వాయుసమ్పాతదుస్సహైః ।
అసారైస్తాడ్యమానోఽపి నోద్వేగమగమద్ధృది ॥ 26

హేమన్తే సమయే తిష్ఠన్ కణ్ఠదఘ్నేషు వారిషు ।
జపధ్యానపరో భూత్వా న కిఞ్చిద్వికృతిం యయౌ ॥ 27

తతః స్వమీహితార్థస్య విలమ్బమవలోక్య సః ।
పునర్గాఢతరాం నిష్ఠాం ప్రపేదే లోకభీషణామ్ ॥ 28





దేవతలు మహానదిని ప్రవహింప జేయుమని యాదేశించుట మా అదృష్టము ఫలించురోజు సమీపించెను. గొప్పనదిని ప్రహింప జేయుము. 19

పాపరహితా! ఈ దేశమున నీవు మహానదిని ప్రవర్తింపజేయగా మేము స్నానము నాచరించి కృతార్థులమగుట యెన్నడోకదా 20

ఎక్కువగా నాలోచింపక లోకములచే సేవింపబడ తగినట్టియు రక్షించుటలో దక్షమైన నదీశ్రేష్ఠమును తీసికొనివచ్చు ప్రయత్న మొనరింపుమని పలుకగా 21

**భరద్వాజుడు:-**
అగస్త్యుడు వారి మనోహరమగు మాటలకు సమ్మతించి 'నదిని తీసికొనివచ్చెదనని' నిశ్చయించుకొనెను. 22

## సువర్ణముఖి నవతరింపజేయుటకై అగస్త్యుడొనరించిన తపోవిధానము

మునీంద్రులచే ననుమతింపబడి వారిని దేవతలను పూజించి యీశ్వరునకు యథాశాస్త్రముగా విశేషపూజలొనర్చి 23

అనేక కష్టములచే సహింప తరముకాని గొప్పదీక్ష నవలంబించి ప్రయత్నము వలననైనను ఇతరు లాచరింప శక్యముగాని ఘోర తపము నాచరించెను 24

భరింపనలవికాని ఎండకాలమున నాల్గుఅగ్నిహోత్రముల మధ్య నుండియు సూర్యునివైపు దృష్టినిలిపియును అలసటచెందక నిలచెను. 25

వర్షపు రోజులలో భయంకరమగు వాయువు వీచుటచే సహింప శక్యముకాని వర్షధారలచే కొట్టబడుచుండియు మనస్సులోనైనను క్లేశపడకుండెను. 26

హేమంత ఋతువులో కంఠమువరకు నీటిలో నిలచి జపమును ధ్యానము నొనరించుచు ఏ విధముగానైనను వికారమును చెందకుండెను. 27

అప్పటికిని తా నభిలషించిన ఫలితమున కాలశ్యమగుచుండుటచే మరలమిక్కిలి గాఢమగులోకభయంకరమగునిష్ఠ నవలంబించెను. 28

నిగృహ్యా మానసీం వృత్తిం నిరాహారో జితేన్ద్రియః ।
అవిజ్ఞాతబహిర్వృత్తిః తస్థౌ పాషాణవత్తదా ॥ 29

ఏవం తపస్యతస్తస్య సర్వాఙ్గేషు హుతాశనః ।
అభ్రంలిహో జ్వలజ్జ్యోతిః నిశ్చక్రామ భయఙ్కరః ॥ 30

తతో ఉద్ధృతశిఖాజాలైః ఆవృతాస్సర్వతో దిశః ।
సముదగ్రభయోద్విగ్నాః జనౌఘాః పరిచుక్రుశుః ॥ 31

తదా తథావిధం ఘోరం జగత్సంక్షోభమాగతమ్ ।
దేవా విజ్ఞాపయామాసుః నమస్కృత్యాబ్జజన్మనే ॥ 32

## అగస్త్యాశ్రమం ప్రతి చతుర్ముఖాగమనమ్

తానాశ్వాస్య తతో బ్రహ్మా సిద్ధగన్ధర్వసేవితః ।
ప్రాదురాసీత్కుమ్భభువః పురోభాగే తపస్యతః ॥ 33

తమాగతం సమాలోక్య బ్రహ్మాణం పరమం ద్విజః ।
ప్రణమ్య వివిధైస్స్తోత్రైః తోషయామాస తన్మనాః ॥ 34

తతస్తం వినయానమ్రం అగస్త్యం వీక్ష్య పద్మభూః ।
ప్రసాదసుముఖో భూత్వా పూతాం గిరముపాదదే ॥ 35

బ్రహ్మో :-
పరితుష్టోఽస్మి తపసా దుశ్చరేణ తవానఘ! ।
వృణీష్వ యద్యదిష్టం తే తత్తద్దాస్యామి సువ్రత! ॥ 36

అగస్త్యః :-
తవ ప్రసాదాత్సకలం ఉపపన్నం మమ ప్రభో! ।
సమ్ప్రయచ్ఛసి చేత్కామం యాచే నిశ్శఙ్కయా ధియా ॥ 37





మనోవ్యాపారము నరికట్టి (నిశ్చలమానసుడై) ఆహారమును భుజింపక ఇంద్రియములను జయించి బాహ్యవ్యాపారముల నెఱుంగక శిలవలెనిలచెను. 29

ఇట్లు తపమాచరించుచున్న యాతని యవయవములన్నిటి నుండియు అగ్నిహోత్రు డాకాశమునంటు జ్వాలాకాంతిచే భయంకరుడై బయలు వెడలెను. 30

అద్భుతమగు జ్వాలలచే నన్నిదిక్కులు వ్యాపింపబడినంతనే మిక్కిలి భీతి చెందినవారై ప్రజలు బిగ్గరగ నరచుట కారంభించిరి. 31

ఈ విధముగా ప్రపంచమును కల్లోలపరచు ప్రకారమునుగాంచి దేవతలు చతుర్ముఖునకు నమస్కరించి విన్నవించిరి. 32

## అగస్త్యాశ్రమమునకు బ్రహ్మ చనుదెంచుట

బ్రహ్మవార నూరడించి సిద్ధులచేతను, గంధర్వులచేతను సేవింప బడుచున్న వాడై తపమాచరించుచున్న అగస్త్యుని ఎదుట ప్రత్యక్ష మాయెను. 33

అగస్త్యు డట్లు వచ్చిన బ్రహ్మనుగాంచి నమస్కరించి శ్రద్ధగల మనస్సు కలవాడై అనేక స్తోత్రములచే సంతోషపరచెను. 34

అనంతరము చతుర్ముఖుడు వినయ వినమితుడగు అగస్త్యునిగాంచి అనుగ్రహించిన వాడై 35

బహ్మ:-
పాపరహితా! నీ ఘోరతపముచే సంతసించితిని. నీ కిష్టమగు దానిని కోరుకొనుము. ఒసంగగల'నని పవిత్రమగు మాటలతో పలికెను. 36

అగస్త్యుడు:-
ఆ మాటలను విని అగస్త్యుడు ప్రభూ! మీ అనుగ్రహముచే నాకు సర్వమును సిద్ధించియున్నది. నీవు నాకోరిక నొసంగుదువేని సందియమొందని మనస్సుతో వేడుకొందును. 37

నదీహీనమిమం దేశం దృష్ట్వా ఖిద్యతి మే మనః ।
అర్థావబోధరహితం శ్రుతిపాఠమివాధికమ్ ॥ 38

ఉర్వీం పావయితుం దక్షాం రక్షితుఞ్చ మహానదీమ్ ।
ప్రసాదం కురు దేవేశ! మమేష్టమిదమేవ హి ॥ 39

భరద్వాజః :-
అగస్త్యస్య వచశ్శ్రుత్వా భూయా దేవ' మితి బ్రువన్ ।
సస్మార మనసా బ్రహ్మా సురవర్మాఽఽశ్రయాం నదీమ్ ॥ 40

అథోపేత్య వియద్గఙ్గా పురస్తాత్ పరమేష్ఠినః ।
అతిష్ఠన్ముకుటన్యస్త ప్రశస్తాఞ్జలిభాసురా ॥ 41

స్వశాసనాత్సమాయాతాం వినయానతమస్తకామ్ ।
తాం సర్వజగతాం ధాత్రీం ఇదం వచనమబ్రవీత్ ॥ 42

బ్రహ్మా:-
గఙ్గే! మయానుశాస్యాఽసి కార్యే లోకోపకారకే ।
తవా పి లోకరక్షాయాం మమేవ నియతా స్థితిః ॥ 43

దేశే నదీవిహీనేఽత్ర ప్రవర్తయితుమాపగామ్ ।
హితార్థం సర్వలోకానాం కుమ్భజన్మా సమీహతే ॥ 44

తస్మాత్త్వమవతీర్యోర్వీం స్వాంశేనైకేన భూజనాన్ ।
పునీహి గచ్ఛ వసుధాం ఏతద్దర్శితవర్త్మనా ॥ 45

భూలోకే సమ్ప్రవృత్తే తు ప్రవాహే సిద్ధికాఙ్క్షిణః ।
సేవిష్యన్తే సురవరా మునివర్యాశ్చ సన్తతమ్ ॥ 46

నదీషూత్తమతాం యాహి త్రాహి త్వత్సంశ్రయాన్ జనాన్।
కురు ప్రియమగస్త్యస్య గచ్ఛ భద్రే! యథాసుఖమ్ ॥ 47





అర్థ జ్ఞానములేని వేదపాఠమువలె నది లేని యీ దేశమును గాంచి నా మనస్సు ఖేదము నొందుచున్నది. 38

భూమిని పవిత్ర మొనరించుటకును, ప్రజలను రక్షించుటకును సమర్థమైన మహానది ననుగ్రహింపుము. అదియే నా యభీష్ట" మని ప్రార్థించెను. 39

భరద్వాజుడు :-
అగస్త్యుని ప్రార్థనను విని చతురానను"డట్లేయగుగాక" యని పలుకుచు ఆకాశగంగను తన మనమున తలపోసెను. 40

అంతలో నాకాశగంగ పితామహుని మ్రోల శిరమున చేతులు జోడించి నిలచెను. 41

తన యాజ్ఞచే వచ్చియున్నట్టియు వినయవినమిత శిరస్కయగు సకల జగన్మాతయగు గంగాదేవితో నిట్లు పలికెను. 42

బ్రహ్మ:-
గంగా! లోకోపకారమునకై నిన్ను ప్రేరేపించుచున్నాను. నీకును నావలెనే లోకరక్షణ మవశ్యకర్తవ్యమైయున్నది. 43

నది లేని యీ దేశమున నదిని ప్రవహింపజేయవలెనని సకలలోక హితమునకై యగస్త్యుడభిలషించుచున్నాడు. 44

కావున నీవు భూలోకమున నీ యొక్క అంశముచే నవతరించి భూలోకవాసుల పవిత్రమొనర్పుము. అగస్త్యుడు చూపు మార్గముగా నేగుము. 45

నీవు భూలోకమున కేగినంతనే సిద్ధినికోరు దేవతలును, మునీంద్రులును నిన్ను సేవింతురు. 46

మంగళప్రదురాలా! నదులలో శ్రేష్ఠత్వము నందుము. నిన్నాశ్రయించిన జనులను కాపాడుము. అగస్త్యునకు ప్రియము నొనగూర్చుము. సుఖముగా వెళ్ళు" మని 47

## అగస్త్యసమీపే స్వాంశత్వేన గంగాకృతనద్యుత్పత్త్యభ్యుపగమః

భరద్వాజః :-

ఇత్యుక్త్వాన్తర్దధే బ్రహ్మా తయా నద్యా చ తేన చ ।
ప్రణామపూజనస్తోత్రైః విశేషైరభినన్దితః ॥ 48

అథ గఙ్గా మునిపతేః పురస్తాత్స్వాంశసమ్భవామ్ ।
దివ్యతేజోమయీం మూర్తిం దర్శయిత్వా వచోఽబ్రవీత్ ॥ 49

గఙ్గా :-

మదీయాంశోఽయమవనీం సమ్ప్రాప్య మునివల్లభ! ।
పూరయిష్యతి తేఽభీష్టం నదీరూపం సమాశ్రితః ॥ 50

భరద్వాజః :-

ఇత్యుక్త్వా సిద్ధవాహిన్యాం గతాయాం తత్ప్రయుక్తయా ।
గన్తవ్యం వర్త్మనా కేనే త్యుక్తో మునిరువాచ తామ్ ॥ 51

అగస్త్యః :-

గచ్ఛన్ పురస్తాత్కల్యాణి త్వదీయగమనోచితమ్ ।
అహం ప్రదర్శయిష్యామి మార్గం త్వం మామనువ్రజ ॥ 52

ఇత్యుక్తా మునినా తేన సమ్ప్రహృష్టా తవానఘ! ।
యదిష్టం తత్కరిష్యేఽహ మితి ప్రోవాచ సా శుభా ॥ 53

అథ మునిరవతార్య తాం నగేన్ద్రాత్
ధృతతటినీతనుమభ్రసఙ్గిశృఙ్గాత్ ।
ముదితతరమనా యయౌ పురస్తాత్
తదభిమతాం పదవీం ప్రదర్శయన్ సః ॥ 54

ఇతి శ్రీస్కాన్దపురాణే తీర్థఖణ్డే శ్రీసువర్ణముఖరీ మాహాత్మ్యే
సువర్ణ ముఖర్యావిర్భావవర్ణనం నామ చతుర్థోఽధ్యాయః.





## అగస్త్యుని సమీపమున గంగ తనయంశచే నదిని పుట్టించి పంపించుట

**భరద్వాజుడు :-**

పలికి బ్రహ్మ అగస్త్యుని చేతను, ఆ నదిచేతను నమస్కార పూజాస్తోత్రములచే పూజింపబడి అంతర్హితుడాయెను. 48

అటుపిమ్మట గంగ అగస్త్యుని కెదురుగా తన యంశచే పుట్టిన దివ్యమగు తేజోరూపమును చూసి యిట్లు పలికెను. 49

**గంగ :-**

మునివరా! ఈ నా అంశమున పుట్టిన యీ నది భూమండలమున కేగి నీ కోర్కెను తీర్చగల"దని 50

**భరద్వాజుడు :-**

తెలిపి వెడలినంతనే దానిచే పంపబడిన నది యగస్త్యునితో – నే నేమార్గమున నేగవలె' నని యడుగగా 51

**అగస్త్యుడు :-**

శుభప్రదే! నీ నడకకు తగినట్లు నీకు ముందుగా నేగుచు నీకు మార్గమును చూపించెదను. నీవు నన్ననుసరించు' మని 52

అగస్త్యుడు పలికినంతనే యా మంగళకరమైన నది 'పాపరహితా! సంతసించితిని. నీయిష్టప్రకార మాచరించగల' నని పలికెను. 53

అగస్త్యమహర్షి నదీరూపమును దాల్చిన యా గంగాంశను ఆకాశమునంటు శిఖరముగల పర్వతమునుండి దింపి తనకిష్టమగు మార్గమును జూపుచు సంతసించు మనస్సుతో ముందుగా వెళ్ళుచుండెను. 54

ఇది శ్రీస్కాందపురాణమున తీర్థఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమునందలి సువర్ణముఖరీమాహాత్మ్యమున సువర్ణముఖరీ నది యవతరించుట యనెడు నాల్గవ అధ్యాయము.

# అథ పఞ్చమోఽధ్యాయః

## సువర్ణముఖరీం ప్రతి శక్రాదిస్తుతిః

భరద్వాజః :-

తదా దివ్యవిమానస్థాః శక్రముఖ్యా దివౌకసః ।
అగస్త్యమనుయాన్తీం తాం అనుజగ్ముర్మహాపగామ్ ॥ 1

నవావతారాం తాం దివ్యాం సర్వే చ మునిపుఙ్గవాః ।
కృతాఞ్జలిపుటాస్స్తోత్రైః అనుయాతాః సిషేవిరే ॥ 2

సిద్ధచారణగన్ధర్వాః సమ్భూతాశ్చ సహస్రశః ।
తాం నదీం తం మునీన్ద్రఞ్చ ప్రశశంసుః శుభైస్తవైః ॥ 3

సుధోపమానమమలం దిష్ట్యా లబ్ధమిదం జలమ్ ।
ఇత్యౌత్సుక్యరసాయత్తాః ననన్దుర్ధరణీజనాః ॥ 4

తదా నిదేశాద్దేవస్య పద్మయోనేః సమీరణః।
శృణ్వతాం సర్వదేవానాం ఇదం వచనమబ్రవీత్ ॥ 5

## వాయుకథితసువర్ణముఖరీ నామనిష్పత్తిః

వాయుః :-

సువర్ణమివ లోకానాం భాగధేయాదియం నదీ ।
నీతా భువమగస్త్యేన ముఖరీకృతదిఙ్ముఖా ॥ 6

తస్మాద్యాస్యతి విఖ్యాతిం సర్వలోకాభినన్దితామ్ ।
సువర్ణముఖరీనామ్నా ధామ్నా కైవల్యసమ్పదః ॥ 7

ఏషా సువర్ణముఖరీ సరిత్సు సకలాస్వపి ।
విశిష్టా సేవనీయా చ బ్రహ్మణో వచనం త్విదమ్ ॥ 8





# ఐదవ అధ్యాయము

## సువర్ణముఖరీనదిని దేవేంద్రాదులు స్తుతించుట

భరద్వాజుడు :-

నది యట్లగస్త్యుని వెంబడించి యేగుచుండగా దేవేంద్రాది దేవతలు దివ్య విమానములతో నా మహానది ననుసరించిరి. 1

మునిశ్రేష్ఠులందరును నూతనముగా నవతరించిన యా పుణ్యనదిని చేతులు జోడించి స్తుతించుచు వెంబడించి సేవించిరి. 2

వేలకొలది సిద్ధులు, చారణులు, గంధర్వులు నచ్చటచేరి ఆ నదిని, దాని రాకకు కారణభూతుడగు నగస్త్యుని మంగళకరములగు స్తోత్రములచే స్తుతించిరి. 3

భూలోకవాసులందరును అమృతసమానమును, నిర్మలమునునగు నీ జలము మన యదృష్టముచే లభించెనను కుతూహలముకల మనస్సు కలవారై సంతసించిరి. 4

అపుడు చతురాననుని యానతిపై వాయువు దేవతలందరు వినుచుండగా నిట్లు పల్కెను. 5

## వాయువు సువర్ణముఖరీనదికా పేరును పెట్టుట

వాయువు :-

ఈ నది లోకుల యదృష్టముచే దిగంతరాలములు ప్రతిధ్వనింపజేయుచు బంగారమువలె నగస్త్యునిచే కొనరాబడుటచే 6

సువర్ణముఖరీ యను పేరుతో ముల్లోకములు కొనియాడదగిన కైవల్యము నొసంగునదియై ప్రఖ్యాతిగాంచగలదు. 7

ఈ సువర్ణముఖరీనది సకల నదులలో శ్రేష్ఠమైనది. నదులన్నిటి కంటెను సేవింపతగినది. ఇది చతుర్ముఖుని యాజ్ఞయని 8

## సువర్ణముఖర్యా స్సముద్రసమాగమవర్ణనమ్

భరద్వాజః :-
శ్రుత్వేత్థం పవనేనోక్తం వచనం కుమ్భసమ్భవః ।
తుతోష విస్మయాక్రాన్తః స్వాన్తః పులకితాఙ్గకః ॥ 9

ఏవమేషా దివ్యనదీ స్నానపానాదికల్పనైః ।
సౌఖ్యావహా మనుష్యాణాం ప్రతిష్ఠామగమద్భువి ॥ 10

ఆజ్ఞయా పద్మగర్భస్య తటిన్యాకాశవాహినీ ।
సువర్ణముఖరీనామ్నా పునాత్యాత్మైకసంశ్రయాన్ ॥ 11

బహూన్ గిరీన్ద్రాన్ వనమణ్డలఞ్చ దేశానసేకాన్ సరిదుత్తమేయమ్।
క్రమాదతిక్రమ్య నిషేవ్యమాణా మహానదీభిర్గిరిసమ్భవాభిః ॥ 12

రోగాహతానామధికాతురాణాం అనామయైకప్రతిపాదకాని।
అన్తర్బహిఃసమ్భృతభూరితాప నివారణాని ప్రియకారణాని॥ 13

విహారలోలద్విరదప్రకాణ్డ శుణ్డామహాఘాతరయోత్థితేన।
పుష్పోపహారం పృషతోత్కరేణ హర్షాత్ దదాతీవ దివాకరస్య॥ 14

సౌగన్ధికామ్భోరుహకైరవాణాం సౌరభ్యసంవాసితదిఙ్ముఖానామ్ ।
ద్విరేఫభాగ్యైకనికేతనానాం ఆధారభూతాన్యతినిర్మలాని ॥ 15

లీలావగాహోత్సుకనాకనారీ సీమన్తసిన్దూరరజోరుణాని।
తత్కేశపాశచ్యుతపారిజాత ప్రసూనగన్ధైరధివాసితాని ॥ 16

సా బిభ్రతీ సమ్భృతమఙ్గలాని స్వాదూన్యపఙ్కాన్యతినిర్మలాని ।
సుధోపమానాని సురేన్ద్రసూనో పయాంసి పాపప్రతిఘాతుకాని ॥ 17





## సువర్ణముఖరీనది సముద్రముతో కలియుట

భరద్వాజుడు :-
ఇట్లు వాయువు తెలుపగా విని అగస్త్యుడు మిక్కిలి యాశ్చర్యముతో నిండిన మనస్సుకలవాడై ఒడలంతయు గగుర్పాటును చెందుచుండ మిక్కిలి సంతసించెను. 9

ఇట్లే యీ దివ్యనది స్నానపానాదులకు యోగ్యమైనదై మనుజులకు సుఖమును కలిగించుచు భూలోకమున సుప్రసిద్ధమాయెను. 10

ఆకాశగంగ చతుర్ముఖుని యాజ్ఞచే సువర్ణముఖరీనది యను పేరుతో తన నాశ్రయించిన వారలను పవిత్రమొనరించుచున్నది. 11

ఈ నదీరాజము పర్వతమునందు బుట్టిన గొప్పనదులచే సేవింపబడుచు ననేక శైలేంద్రములను విపినజాలములను పలురకముల దేశములను దాటుచు 12

రోగగ్రస్తులకు, అధికబాధాపూరితులకు నారోగ్యము నొసంగు నట్టియు, లోపల బయట నిండియుండు మహాతాపహరములై నట్టియు, ప్రియమొసంగునట్టియు, 13

జలక్రీడా విహారమునందాసక్తిగల గజేంద్రుని తొండపు దెబ్బల వేగముచే పైకి వెదజల్లబడిన నీరు (సువర్ణముఖరీనది) సంతోష ముగా బిందుసముదాయములతో సూర్యునకు పుష్పకానుకల నొసంగుచున్నదియాయనునటులతో చూచునట్టియు

తుమ్మెదల అదృష్టమునకు నిలయములైన సౌగంధికమై పుష్పములు, పద్మములు, ఎఱ్ఱకలువలకును పరిమళములచే ఘుమఘుమాయ మానమగు నలుగడలకును, ఆధారములైన మిక్కిలి నిర్మలము లైనట్టియు, 15

వినోదముగా జలక్రీడల నాడుటలో కుతూహలముకల దేవాంగనల పాపిటల యందలి సిందూరపరాగముచే నెఱ్ఱనైనట్టియు, వారి కొప్పులనుండి జారిన పారిజాత పుష్పముల పరిమళములచే పరిమళించుచున్నట్టియు, 16

మంగళప్రదములను, తియ్యని, బురదలేని మిక్కిలినిర్మలమై, యమృతతుల్యమై, పాపపరిహారకమగు జలముకలవై ఓ అర్జునా! 17

అగస్త్యశైలాత్ సమవాప్తజన్మా నీతా భువం కుమ్భసముద్భవేన ।
ప్రశస్తతీర్థౌఘవిరాజమానా సమాయయౌ దక్షిణవారిరాశిమ్ ॥ 18

శీకరాక్షతవిన్యాసైః రత్నదీపార్పణైరపి ।
ప్రత్యుద్యయుస్తామమ్భోధేః వీచయోఽభిముఖాగతాః ॥ 19

తరఙ్గహస్తైరాలిఙ్గ్య సమ్భావ్యైనాం సమాగతామ్ ।
చకార సరితాం నాథః ప్రియమాఘోషభాషణైః ॥ 20

ప్రాప్తాయామనుకులాయాం తదా తస్యామపాం నిధేః ।
ప్రహృష్టేన తరఙ్గేణ జీవనం వవృధేతరామ్ ॥ 21

ఇత్థం సంసృజ్య సరితం అగస్త్యస్తాముదన్వతా ।
స్తుత్వా యయౌ సమామన్త్ర్య కృతకృత్యో యదృచ్ఛయా॥ 22

అర్జునః :-
త్వయైష కథితో బ్రహ్మన్ మహానద్యాస్సముద్భవః ।
అస్యాః ప్రభావం భగవన్ ఇదానీం శ్రోతుముత్సహే ॥ 23

## భరద్వాజవర్ణిత సువర్ణముఖరీ మాహాత్మ్యమ్

భరద్వాజః :-
అహో నిబర్హణం సర్వ శ్రేయసామేకకారణమ్ ।
శృణు మాహాత్మ్యమస్యాస్తే కథయిష్యామి పాణ్డవ! ॥ 24

పాశ్చాత్యం జన్మ సమ్ప్రాప్య జ్ఞానినాం కర్మణః క్షయే ।
సువర్ణముఖరీస్నానం సిద్ధేర్బ్రహ్మత్వకారణమ్ ॥ 25





అగస్త్యశైలమునపుట్టి అగస్త్యునిచే భూలోకమునకు కొనిరాబడి తీర్థరాజసముదాయములచే ప్రకాశించుచునదై దక్షిణ సముద్రమున కేతెంచెను. 18

సముద్రతరంగము లట్లేతెంచిన సువర్ణముఖరీనదిని తుంపరులను నక్షతలనువేసి రత్నములను హారతుల నొసంగి ఎదురేగెను. 19

అంత సముద్రుడు తన సమీపమున కేతెంచిన సువర్ణముఖరీనదిని తరంగములనెడు చేతులతో కౌగిలించుకొని గౌరవించి సముద్ర ఘోషయనెడు మాటలచే ప్రియమునొనగూర్చెను. 20

అనుకూలవతియగు సువర్ణముఖరీనదీ సమాగమమున మిక్కిలి సంతసించి తరంగించగా నీరు మిక్కుటముగా పొంగెను. (అనుకూలమైన భార్యాసంగమము వలన భర్తయొక్క ఆనందము తరంగించి జీవనము సార్థకమై వృద్ధి పొందును). 21

ఈ విధముగా నగస్త్యుడా సువర్ణముఖరీ నదిని సముద్రునితో చేర్చి స్తుతించి దానినుండి యనుమతిని బడసి తన కార్యము సఫలత నొందుటంజేసి తన యిష్టానుసారమరిగెను. 22

**అర్జునుడు:-**
ఇట్లు భరద్వాజుడు తెలుపగా విని యర్జునుడు స్వామీ ! మీరు మహానదీ యవతారమును తెలిపితిరి. ఇపుడు దీనిప్రభావమును విన కుతూహలమగుచున్నదని యడుగగా 23

## భరద్వాజుడు సువర్ణముఖరీ ప్రభావమును వర్ణించుట

**భరద్వాజుడు :-**
పాపమును పోగొట్టునదియు, సకల శ్రేయములకు ముఖ్యకారణమైనదియునగు సువర్ణముఖరీ మాహాత్మ్యమును తెలిపెదను వినుము. 24

జ్ఞానులకు కర్మ నశించినంతనే మరల జన్మించినచో పరబ్రహ్మ సారూప్యము నొసంగు సువర్ణముఖరీ స్నానము లభించును. 25

ఏతాం సువర్ణముఖరీం యోజనానాం శతైరపి ।
స్మృత్వా మనుష్యః పాపేభ్యో ముచ్యతే నాత్ర సంశయః॥ 26

నిక్షిప్తమస్థి జన్తూనాం సువర్ణముఖరీజలే ।
సోపానతాం సమాయాతి బ్రహ్మలోకాధిరోహణే ॥ 27

స్మరన్తః స్వర్ణముఖరీం యత్ర కుత్రాపి మానవాః ।
తోయాన్తరేషు స్నాత్వా ఽపి లభన్తే ఫలముత్తమమ్ ॥ 28

తావదేవాభిభూయన్తే నరాః పాతకకోటిభిః ।
సువర్ణముఖరీస్నానం యావత్తల్లభ్యతే శుభమ్ ॥ 29

దివ్యాన్తరిక్షభౌమాని తీర్థాని నిజసిద్ధయే ।
స్మరన్త్యహరహః ప్రాతః సువర్ణముఖరీం నదీమ్ ॥ 30

అగస్త్యాచలసమ్భూతా దక్షిణోదధిగామినీ ।
పాపాని స్వర్ణముఖరీ స్మరణాదేవ నాశయేత్ ॥ 31

సువర్ణముఖరీస్నాన లోలుపేనాన్తరాత్మనా ।
వాఞ్ఛన్తి మర్త్యతామేవ దేవాః శక్రపురోగమాః ॥ 32

సువర్ణముఖరీతోయ పుష్టసస్యాన్నభోజినః ।
న లిప్యన్తే మహాపాపైః దుర్భోజనశతోద్భవైః ॥ 33

అపి నిష్కమితం పీతం సువర్ణముఖరీజలమ్ ।
నాశయేదద్రితుల్యాని హ్యాశు పాపాని దేహినామ్ ॥ 34

ప్రాప్యాఽపి మానుషం జన్మ సువర్ణముఖరీజలే ।
యే వా స్నానం న కుర్వన్తి తేషాం జన్మ నిరర్థకమ్ ॥ 35





మనుజుడు సువర్ణముఖరీ నదిని నూరు యోజనముల దూరమునుండి తలంచినను పాపములనుండి విడివడు ననుటలో సందియములేదు. 26

సువర్ణముఖరీ జలములో నుంచబడిన ఎముక బ్రహ్మలోకమున కేగునపుడు మెట్టువలె నుపయోగించును. 27

ఎచ్చటనుండి యైనను సువర్ణముఖరీనదిని తలంచుచు ఇతర తీర్థములయందు స్నానమాచరించినను నుత్తమ ఫలమును పొందుదురు. 28

మంగళకరమైన సువర్ణముఖరీ స్నానము లభించువరకే మనుజులు కోట్లకొలది పాపములచే పీడింపబడుదురు. 29

ఆకాశమునందలి భూమియందలి దివ్యతీర్థములును తమ పవిత్రతకై ప్రతిదినము ప్రాతఃకాలమున సువర్ణముఖరీనదిని తలంచుచుందును. 30

అగస్త్య పర్వతమునుండి పుట్టినదియు, దక్షిణసముద్రమున ప్రవేశించినదియునగు సువర్ణముఖరీనది తనను తలచినంతనే పాపములను నశింపజేయును. 31

దేవేంద్రాది దేవతలును సువర్ణముఖరీ స్నానలగ్నచిత్తులై తామును భూలోకమున మనుజులుగా పుట్టవలెనని కోరుచుందురు. 32

సువర్ణముఖరీనది యందలి ఉదకముచే పోషింపబడిన పొలములో పండినపంటను తినువారు దుష్టాన్నమును భుజించుట వలన కలిగిన నూర్లకొలది పాపములచేతను నంటబడకుందురు. 33

ఒక మాడఎత్తు (ఇది ఒక తూక ప్రమాణము) సువర్ణముఖరీ జలమును గ్రోలినను ప్రాణుల పర్వతములవంటి పాతకములను వెంటనే నశింపజేయును. 34

మనుష్య జన్మమును పొందియు సువర్ణముఖరీ జలమున స్నానమొనరింపని వారి జీవితము నిరర్థకమైనదే అగుచున్నది. 35

సువర్ణముఖరీస్నానం యదేకం విధినా కృతమ్ ।
జాహ్నవీస్నానకోటీనాం సమం భవతి పర్వసు ॥ 36

గోవిన్ద ఇవ దేవేషు నక్షత్రేష్వివ చన్ద్రమాః ।
నరేష్వివ మహీపాలో భూరుహేష్వివ కల్పకః ॥ 37

మహాభూతేష్వివ వియత్ మాయేవాఖిలశక్తిషు ।
గాయత్రీవ చ మన్త్రేషు వజ్రం దేవాయుధేష్వివ ॥ 38

తత్త్వేష్వివాత్మనస్తత్త్వం రుద్రాధ్యాయో యజుష్వివ।
అనన్త ఇవ నాగేషు హిమాచల ఇవాద్రిషు ॥ 39

పోత్రిక్షేత్రమివ క్షేత్రే ష్విన్ద్రియేష్వివ మానసమ్ ।
నదీష్వపి చ సర్వాసు సువర్ణముఖరీ వరా ॥ 40

నిత్యం స్మరేన్నమస్కుర్యాత్ కీర్తయేన్మనసాఽర్చయేత్।
శుద్ధిక్షేమశివాపేక్షీ సువర్ణముఖరీం శుభామ్ ॥ 41

## పుణ్యనదీస్నాన పఠనీయసూక్తం

అగస్త్యాచలసమ్భూతాం పూర్వోదధిగామినీమ్ ।
సమస్తపాపహన్త్రీం త్వాం సువర్ణముఖరీం శ్రయే ॥ 42

మహాపాతకవిప్లుష్టం గాత్రం మమ తవోదకైః ।
క్షాలయామి జగద్ధాత్రి! శ్రేయసా యోజయస్వ మామ్ ॥ 43

ఇతి సూక్తద్వయం సమ్య గుచ్చార్య నియతో నరః ।
సువర్ణముఖరీతోయే స్నాత్వా శుద్ధః ప్రమోదతే ॥ 44

బ్రహ్మణా నిర్మితా పూర్వం అగస్త్యేన సమాహృతా ।
స్వయం మన్దాకినీ మూర్తా సువర్ణముఖరీ వరా ॥ 45





పర్వదినములలో సువర్ణముఖరీ స్నానమొకటియైనను యథాశాస్త్రముగా నాచరించినచో కోటిగంగాస్నానముల సదృశమగుచున్నది. 36

దేవులలో గోవిందుడువలెను, నక్షత్రములలో చంద్రుడువలెను, మనుష్యులలో రాజువలెను, వృక్షములలో కల్పవృక్షమువలెను. 37

పంచమహాభూతములలో నాకాశమువలెను, శక్తులన్నిటిలో మాయాశక్తివలెను, మంత్రములలో గాయత్రివలెను, దేవతల ఆయుధములలో వజ్రాయుధమువలెను. 38

తత్త్వములలోనాత్మతత్త్వమువలెను, యజుస్సులలో రుద్రాధ్యాయమువలెను, సర్పములలో ననంతుడువలెను, పర్వతములలో హిమవంతుడువలెను, 39

పుణ్యక్షేత్రములలో వరాహక్షేత్రమువలెను, ఇంద్రియములలో మనస్సువలెను, నదులన్నిటిలోను సువర్ణముఖరీనది శ్రేష్టమైనది. 40

పవిత్రతను, క్షేమమును, మంగళమును నభిలషించువారు పవిత్ర సువర్ణముఖరీనది ననుదినమును తలంచవలెను. నమస్కరించ వలెను, స్తుతింపవలెను మనస్సులో పూజింపవలెను. 41

## పవిత్రమైన సువర్ణముఖరిలో స్నానము చేయునపుడు పఠింపదగిన సూక్తము

ఓ సువర్ణముఖరీనదీరాజమా ! అగస్త్యపర్వతమున పుట్టినట్టియు, తూర్పు సముద్రమున చొచ్చినట్టియు, సకల పాపసంహారకమునగు నిన్ను ఆశ్రయింతును. 42

ఘోరపాపపంకిలమగు నా శరీరమును ఓ లోకమాతా! నీ నీటిచే ప్రక్షాళన మొనర్చు కొనుచున్నాను. నాకు శుభముల నొనగూర్చు' మని 43

పై రెండు మంత్రములును మానవుడు జితేంద్రియుడై చక్కగా నుచ్చరించి సువర్ణముఖరీనదీ జలమున స్నానమునొనరించి పవిత్రుడై సంతసించుచున్నాడు. 44

సువర్ణముఖరీనది పూర్వము బ్రహ్మచే నిర్మింపబడి, అగస్త్యునిచే కొనిరాబడి, స్వయముగా నాకాశగంగయే శరీరమును ధరించిన నదీరాజము. 45

ఏవంప్రభావా దివ్యేయం కీర్తనీయా శుభార్థిభిః ।
మనసా భక్తియుక్తేన స్నాతవ్యా శుభకాఙ్క్షిభిః ॥ 46

సోమసూర్యోపరాగేషు స్నానదానాదికం కృతమ్ ।
స్యాదమేయఫలం పార్థ! సువర్ణముఖరీతటే ॥ 47

సఙ్క్రాన్త్యావయనే పుణ్యే వ్యతీపాతేఽథ వాసరే ।
సువర్ణముఖరీస్నానం కులకోటిం సముద్ధరేత్ ॥ 48

జన్మర్క్షే జన్మదివసే సువర్ణముఖరీజలే ।
స్నాత్వా విధివదాప్నోతి క్షేమారోగ్యసుఖశ్రియః ॥ 49

దుఃస్వప్నవిఘ్నజం భూత గ్రహదుఃస్థానజం తథా ।
సువర్ణముఖరీతోయే స్నాత్వా తరతి కిల్బిషమ్ ॥ 50

సువర్ణముఖరీతీరే గోపాదప్రమితాం భువమ్ ।
దత్త్వా సర్వమహీదానాత్ యత్ఫలం తదవాప్నుయాత్ ॥ 51

ధేనుం సవస్త్రాలఙ్కారాం సువర్ణముఖరీతటే ।
దత్త్వా విప్రాయ విధివత్ యాతి బ్రహ్మ సనాతనమ్ ॥ 52

పుణ్యకాలేషు దానాని విధేయాన్యఖిలాన్యపి ।
ఇహాముత్ర ఫలప్రాప్త్యై సువర్ణముఖరీతటే ॥ 53

జపో హోమస్తపోదానం పితృకర్మ సురార్చనమ్ ।
కృతం భవేచ్ఛతగుణం సువర్ణముఖరీతటే ॥ 54

అన్యత్తే కథయిష్యామి విధేయం వ్రతముత్తమమ్ ।
సువర్ణముఖరీతీరే ప్రతివర్షం సుఖార్థిభిః ॥ 55





ఈ విధమగు మాహాత్మ్యముగల యీ దివ్య సువర్ణముఖరీనది శ్రేయఃకాములకు స్తుతింపదగినది. భక్తితో గూడిన మనస్సుతో స్నానమొన రింప తగినదియైయున్నది. 46

అర్జునా! సువర్ణముఖరీనదీ తీరమున చంద్రసూర్య గ్రహణ సమయములలో చేసిన స్నానము దానము మొదలగునవి యనేక రెట్లుగా ఫలము నొసంగుచున్నవి. 47

సంక్రాంతియందు, ఉత్తరాయణమునను, ఒక గ్రహయోగ సమయమునను చేసిన సువర్ణముఖరీ స్నానము కోటి కులములను పవిత్రమొనరించును. 48

పుట్టిన నక్షత్రమున, పుట్టిన దినమున సువర్ణముఖరీ స్నానమును యథాశాస్త్రముగా నాచరించి క్షేమ, ఆరోగ్య, సుఖసంపదలను బడయును. 49

దుఃస్వప్నమువలనను, విఘ్నములవలనను, భూతములవవలనను, గ్రహములు చెడ్డస్థలములలో నుండుటవలనను కలిగిన పాపము లను సువర్ణముఖరీనదీస్నానముచే పరిహరింపు కొనవచ్చును. 50

సువర్ణముఖరీతీరమున గోపాదమంత భూమిని దానమొనరించినను సకలభూదానము లొనరించినంతటి ఫలమును బడయ కలుగును. 51

సువర్ణముఖరీనదీతీరమున వస్త్రములతోను అలంకారములతోను నలంకరించిన గోవును బ్రాహ్మణునకు యథాశాస్త్రముగా దానమొనరించిన సనాతనమగు బ్రహ్మపదవి లభించును. 52

ఇహపరలోకఫలసిద్ధికై పుణ్యకాలములలో సువర్ణముఖరీతీరమున సమస్త దానముల నొసంగవలెను. 53

సువర్ణముఖరీతీరమున నొనర్చిన జపము హోమము తపము దానము శ్రాద్ధతర్పణములు దేవతాపూజలు నూరు రెట్లుగా ఫలితము నిచ్చునవగుచున్నవి. 54

సుఖము నభిలషించు మనుజులు ప్రతి సంవత్సరమును సువర్ణముఖరీ తీరమున ననుష్ఠింపదగిన మరియొక వ్రతమును తెలిపెదను. 55

మేఘకాలే రవికరైః తిరోధానముపాగతః ।
యదుదేతి ముని శ్రీమాన్ మిత్రావరుణనన్దనః ॥ 56

తస్మిన్ దినే యే నియతాః స్నానమస్యాం ప్రకుర్వతే ।
తైః కల్పం చ సురావాసే స్థీయతే కురునన్దన! ॥ 57

తథాఽగస్త్యస్య యద్రూపం సువర్ణేన వినిర్మితమ్ ।
విధినా దదతే పార్థ! తే యాన్తి బ్రహ్మ శాశ్వతమ్ ॥ 58

అర్జునః:-
విధినా కేన కర్తవ్యం వ్రతమేతన్మహామునే! ।
తన్మమాచక్ష్వ సకలం జిజ్ఞాసోస్తు మహాత్మనః ॥ 59

## అగస్త్యప్రతిమాదానవిధిః

భరద్వాజః :-
అగస్త్యస్యోదయదినం జ్ఞాత్వా నియతమానసః ।
స్వశక్త్యా కారయేద్రూపం తస్య హేమ్నా మహామునేః ॥ 60

సువర్ణభాస్వరచ్ఛాయం జటాబన్ధమనోహరమ్ ।
దధానం కరపద్మాభ్యాం అక్షమాలాం కమణ్డలుమ్ ॥ 61

వసానం మృదులం వల్కం మృగచర్మోత్తరీయకమ్ ।
సౌమ్యం భస్మాంకరుచిరం రుద్రాక్షకృతభూషణమ్ ॥ 62

ఏవం విధాయ తద్రూపం స్నాత్వా నియతమానసః ।
ఆచార్యం గన్ధపుష్పాద్యైః అలఙ్కృత్య యథావిధి ॥ 63

శాలేయతణ్డులానాం తాం ఆఢకస్యోపరి స్థితామ్ ।
వస్త్రద్వయసమాయుక్తాం ప్రతిమాం ప్రతిపూజయేత్ ॥ 64





వర్షకాలమున మిత్రావరుణుని పుత్రుడగు అగస్త్యుడు సూర్యకిరణములచే నావరింపబడి మరల ప్రత్యక్షమగునట్టి 56

దినమున నింద్రియజయము కలిగినవారై సువర్ణముఖరీనది యందు స్నానమాచరించిన వారు అర్జునా! కల్పాంతమువరకు నమరలోకమున నుందురు. 57

అట్లే సువర్ణముఖరీనదియందు స్నానమాచరించి బంగారముతో నిర్మింపబడిన అగస్త్యప్రతిమను యథాశాస్త్రముగా దానమొనరించిన మోక్షసామ్రాజ్యము నలంకరింతురని భరద్వాజుడు తెలుపగా 58

అర్జునుడు:-
మౌనీంద్రా! నిర్మలాంతఃకరుణుడనై తెలిసికొనగోరుచున్న నాకా వ్రతము నేప్రకారముగా నాచరింపవలెనో యెఱింగింపుమని యడిగెను. 59

## అగస్త్యుని ప్రతిమను దానమొనరించు విధానము

భరద్వాజుడు:-
అంత భరద్వాజు డిట్లు తెలిపెను అగస్త్యు డావిర్భవించుదినము నెఱింగి జితేంద్రియుడై తన శక్త్యానుసారము 60

ప్రకాశించు బంగరువర్ణము కలిగి జటాజూటముచే నందమైనదై రెండు చేతుల యందు జపమాలను కమండలమును ధరించి, 61

మెత్తని నారవస్త్రమును ధరించి కృష్ణాజినమును ఉత్తరీయముగా ధరించి శాంతమూర్తియై విభూతిచే నొప్పుచు రుద్రాక్షమాలను చక్కగా చేతియందాభరణముగా ధరించిన 62

అగస్త్యప్రతిమను తయారుకావించి మనోనిగ్రహముకలిగి స్నానమునాచరించి ఆచార్యుని గంధపుష్పాదులచే యథాశాస్త్రముగా నలంకరించి 63

తూముబియ్యముపై రెండు నూతనవస్త్రములను ధరింపజేసి పైప్రతిమనుండి యా ప్రతిమను పూజింపవలెను. 64

విన్ధ్యసంస్తమ్భనో వార్ధి చులుకీకృతపేశలః ।
బ్రహ్మాదిసర్వదేవానాం తేజసా సుప్రకాశితః ॥ 65

అగస్త్యః కుమ్భసమ్భూతో దేవాసురనమస్కృతః ।
ప్రీతిమాప్నోతు మహతీం దానేనానేన మే ప్రభుః ॥ 66

ఇమం మన్త్రం సముచ్చార్య ధారాపూర్వం సదక్షిణమ్ ।
దత్త్వా విముక్తః పాపేభ్యో యాతి బ్రహ్మ సనాతనమ్ ॥ 67

జన్మాన్తరకృతైర్నూనం ఇహజన్మకృతైరపి ।
మహాపాపోపపాపౌఘైః ముచ్యతే నాత్ర సంశయః ॥ 68

బ్రహ్మాద్యాః సకలా దేవాః సనకాద్యా మహర్షయః ।
చరాచరాణి భూతాని ప్రీతిం యాన్తి న సంశయః ॥ 69

కృత్వా వ్రతమిదం పుణ్యం అగస్త్యస్య చ సన్మునేః ।
ప్రీత్యర్థం భోజయేద్విప్రాన్ యథాశక్తి సదక్షిణమ్ ॥ 70

తస్మిన్ కర్మణి చాశక్తో యథాశక్తి మహీసురాన్ ।
స్వర్ణధాన్యాదిదానేన తోషయేద్భక్తిసంయుతః ॥ 71

తిథిం న వితథీకుర్యాత్ తాం యత్నేన సమాచరేత్ ।
యత్కిఞ్చిదపి చావశ్యం కర్మ నిర్మలపూరుషః ॥ 72

మహామునేరగస్త్యస్య పరిపక్వం తపః ఫలమ్ ।
నదీ సువర్ణముఖరీ కీర్తనీయా సురాసురైః ॥ 73

ఏవం తే కథిత స్సమ్యక్ మహానద్యాః సముద్భవః ।
ప్రభావశ్చ తదాచక్ష్వ యద్భూయః శ్రోతుమిచ్ఛసి ॥ 74

ఇతి శ్రీస్కాన్దపురాణే తీర్థఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
సువర్ణముఖరీప్రభావ ప్రశంసా నామ పఞ్చమోఽధ్యాయః.





విన్ధ్యాద్రిని పెరుగకుండ నరికట్టినవాడును సముద్రమును పుక్కిటపట్టిన మృదు స్వభావుడును, బ్రహ్మ మొదలగు సకల దేవతల కాంతిచే నొప్పువాడును. 65

దేవతలచేతను రాక్షసులచేతను నమస్కరింపబడువాడును కుంభము నుండి పుట్టిన అగస్త్యుడీ నా దానముచే మిక్కిలి ప్రీతినొందునుగాక యను 66

మంత్రము నుచ్చరించుచు జలదానపూర్వకముగా దక్షిణతోగూడ ప్రతిమను దానమొనరించిన సకల పాపములచే విడువబడి శాశ్వత బ్రహ్మలోకము లభించును. 67

ఇట్లొనరించిన పూర్వజన్మకృతములనుండియు ఈ జన్మలో నాచరించిన మహా పాపసముదాయములనుండి విముక్తుడగు ననుటలో సందియము లేదు. 68

బ్రహ్మాది సకలదేవతలును, సనకాది మహర్షులును, జంగమస్థావర ప్రాణులును, సంతసించు ననుటలో సందియములేదు 69

పవిత్రమగు నీ అగస్త్యవ్రతము నాచరించి యాతని ప్రీతికై బ్రాహ్మణు లకు భోజనము నొసంగి యథాశక్తిగా దక్షిణ నొసంగవలెను. 70

అట్లు వ్రతము నొనర్పజాలనిచో భక్తితో బ్రాహ్మణులకు బంగారము ధాన్యము మొదలగు దానములనొసంగి సంతుష్టులను చేయవలెను. 71

పాపరహితుడగు మానవుడు అగస్త్యోదయదినమును వ్యర్థపరుపక ఎటులైన దాని నొనర్పవలెను. పూజనీయుడగు అగస్త్యునిగూర్చి యొనర్చిన కర్మ కొంచమైనను 72

పూర్ణమగు తపోఫలము నొసంగును. దేవతలచేతను రాక్షసులచేతగూడ సువర్ణముఖరీనది కొనియాడతగినది. 73

అర్జునా! ఇట్లు నీకు సువర్ణముఖరీ యవతారమును, దాని ప్రభావమును చెప్పితిని. ఇంకను యేమి వినగోరుదువో తెలుపు'మని యడిగెను. 74

ఇది శ్రీస్కాందపురాణమున తీర్థఖండమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున సువర్ణముఖరీ ప్రభావమునుస్తుతించుటయనెడు అయిదవ అధ్యాయము.

# అథ షష్ఠోఽధ్యాయః

## అగస్త్యతీర్థాగస్త్యేశ్వరయోః ప్రభావః

అర్జునః :-

శ్రోత్రాఞ్జలిభ్యాం పీత్వాఽపి భవద్వాక్యామృతం ముహుః ।
మనో నోపైతి మే తృప్తిం భూయః శ్రవణకాఙ్క్షయా ॥ 1

క్రియాసమభిహారో మే త్వద్వాక్యాకర్ణనైషిణః ।
మనః ఖేదాయ మాభూత్తే కరుణాభరితాత్మనః ॥ 2

ఇదానీం శ్రోతుమిచ్ఛామి నద్యామస్యాం మహామునే! ।
కుత్ర కుత్ర సమర్థాని తీర్థాన్యఘనిబర్హణే ॥ 3

కాః కాః పుణ్యతరఙ్గిణ్యః సఙ్గతా అనయా మునే! ।
కుత్ర స్నానేన కృత్తాఘాః నోపయాన్తి యమాద్భయమ్ ॥ 4

హరాచ్యుతాదిదేవానాం పుణ్యాన్యాయతనాని చ ।
యాని యాని చ పుణ్యాని తిష్ఠన్త్యస్యాస్తటద్వయే ॥ 5

తేషు క్షేత్రేషు మనుజైః యత్ఫలం సమవాప్యతే ।
విహితైర్విధివత్స్నాన దానాదిశుభకర్మభిః ॥ 6

సోపాఖ్యానమిదం సర్వం వేదితుం వేదవిత్తమ! ।
సఞ్జాతా మహతీ ప్రీతిః విస్తారాచ్చక్ష్వ మే క్రమాత్ ॥ 7

భరద్వాజః :-

యత్పృష్టం భవతా పార్థ! క్రమాద్విస్తార్య కథ్యతే ।
ఆరభ్యాగస్త్యతీర్థేన్ద్రాత్ అస్యాస్తీర్థౌఘవైభవమ్ ॥ 8

అఖణ్డజ్ఞానరూపేణ సర్వలోకహితైషిణా ।
సురాసురాణాం సమ్పూజ్యే నాగస్త్యేన మహాత్మనా ॥ 9





# ఆరవ అధ్యాయము

## అగస్త్యతీర్థ అగస్త్యేశ్వరుల ప్రభావము

**అర్జునుడు :-**

భారద్వాజుడట్లడుగగా నర్జునుడు మునిశ్రేష్ఠా! తమ వాక్యామృతమును చెవులనెడు దోసిళ్ళతో త్రాగియు ఇంకను వినవలెనను కుతూహలముతో నామనసు తృప్తి నొందకున్నది. 1

మీ మాటలను వినవలెనని కుతూహలపడుచున్న నాయొక్క పదేపదే ప్రశ్నించుట మీ మనమును కలతపరచకుండునుగాక! 2

మునీంద్రా! ఇపుడు సువర్ణముఖరీనదిలో పాపపరిహారము నొనర్పజాలిన తీర్థములు ఎచ్చటెచ్చట నున్నవో 3

పుణ్యనదీరాజము లేవేవి ఈ నదితో కలిసియున్నవో ఏ నదియందు స్నానమొనర్చిన పాపసముదాయములు నశించి యమునివలన భయము నందజాలరో 4

ఈశ్వరునియొక్కయు శ్రీమన్నారాయణునియొక్కయు, ఇంకను దేవతాంతరముల యొక్కయు పవిత్రాలయములు ఈ స్వర్ణముఖరీ తీర్థరాజతీరములిరుప్రక్కల యందునున్నవో 5

ఆయా పుణ్యతీర్థములయందు యథాశాస్త్రముగా స్నానదానాది పుణ్యకర్మల నాచరించి మనుజు లేయేఫలముల నందుదురో 6

వాటిని ఉదాహరణ కథలతో చరిత్రాత్మకముగా తెలిసికొనవలెనని నా కెంతయో ప్రీతి కలుగుచున్నది. దానిని వరుసగ సవిస్తారముగా నెఱింగింపుడ'ని యడిగెను. 7

**భరద్వాజుడు :-**

అంత భరద్వాజమహర్షి అర్జునా! అగస్త్యతీర్థరాజము నారంభించి దీనియందలి తీర్థములన్నిటివైభవమును నీవడిగిన దంతయు క్రమముగా విస్తరించి నెఱింగింతును. 8

జ్ఞానము శరీరము ధరించెనో యనునటుల ప్రకాశించునట్టియు, సకలలోక శుభాకాంక్షియు, దేవాసురపూజ్యుడైన మహానుభావుడగు నగస్త్యునిచే 9

వసుధామవతీర్ణాయాం ప్రథమం తద్ధరాధరాత్ ।
స్నాత్వా యత్ర మహానద్యాం సమ్ప్రాప్నోతి కృతార్థతామ్ ॥ 10

అగస్త్యతీర్థమిత్యుక్తం పావనం తజ్జగత్త్రయే ।
తత్ర స్నానేన శుద్ధి స్స్యాత్ మహాపాతకినామపి ॥ 11

అనేకజన్మాచరిత మహాపాతకసంహతిమ్ ।
నిరస్య దివి మోదన్తే తత్ర స్నానరతా జనాః ॥ 12

యే తత్ర తీర్థే యతినః కృతస్నానా యతేన్ద్రియాః ।
గోభూతిలహిరణ్యాది మహాదానాని కుర్వతే ॥ 13

తే ప్రాప్నువన్తి సమ్పూర్ణం గఙ్గాద్వారే సమాహితైః ।
విహితానాం శతగుణం దానానాం ఫలమర్జున! ॥ 14

అత్రాస్తి భగవానీశః ఖ్యాతో ఉ_గస్త్యేశసంజ్ఞయా ।
స్థాపితోఉ_గస్త్యమునినా లోకానన్దవిధాయినా ॥ 15

స్నాత్వా తస్యాం మహానద్యాం తల్లిఙ్గం పూజయన్తి యే ।
దశానామశ్వమేధానాం ఫలం సమ్ప్రాప్నువన్తి తే ॥ 16

## సువర్ణముఖరీస్నానకాలనిర్ణయః

ధనూరాశిం పరిత్యజ్య యదా మకరమంశుమాన్ ।
విశేత్తదయనం పుణ్యం ఉత్తరం పరికీర్తితమ్ ॥ 17

తస్మిన్ దినే యే నియతా నద్యాం స్నాత్వా సమాహితాః ।
పశ్యన్తి పార్వతీనాథం అగస్త్యేశం సురార్చితమ్ ॥ 18

అగ్నిష్టోమసహస్రస్య వాజపేయశతస్య చ ।
ఫలం సమ్ప్రాప్య మోదన్తే దివి దేవగణార్చితాః ॥ 19





అగస్త్యపర్వతమునుండి భూలోకమునకు కొనిరాబడిన మహానదిలో స్నానమాచరించిన వారిజన్మ చరితార్థము. 10

ముల్లోకములను పవిత్రమొనరింపజాలిన అగస్త్యతీర్థస్నానమున గొప్ప పాపాత్ములకైనను పవిత్రత చేకూరును. 11

అగస్త్యతీర్థస్నానమున శ్రద్ధగల మనుజులు పలుజన్మలలో నాచరించినఘోర పాపసమూహములనైనను పోగొట్టుకొని స్వర్గమున నానందింతురు. 12

నియమోపేతులై ఇంద్రియములను జయించి అగస్త్యతీర్థస్నానమొన రించి గోవులను, భూములను, బంగారమును మొదలగు గొప్పదాన ముల నొనరించిన 13

గంగాతీరమున నిర్మలచిత్తులై యొనరించిన దానములకంటె నూరురెట్లు సంపూర్ణమైన ఫలితము నందగలరు. 14

లోకముల కానందము నొనర్పగోరిన అగస్త్యమునిచే నిచ్చట "అగస్త్యేశు"డను పేరుతో నీశ్వరుడు ప్రతిష్ఠింపబడి ప్రసిద్ధి గాంచియున్నాడు. 15

అగస్త్యనదిలో స్నానమొనరించి ఆలింగమును పూజించిన పదియశ్వమేధముల నొనరించిన ఫలమును బడయుదురు. 16

## సువర్ణముఖరీస్నానము నొనరించుటకు కాలమును నిర్ణయించుట

సూర్యుడు ధనూరాశినివదలి మకరరాశియందు ప్రవేశించు నుత్తరాయణము ముఖ్యమైనదిగా చెప్పబడుచున్నది. 17

ఆ దినమున నియమములతో కూడి నిర్మలాంతఃకరణులై నదిలో స్నానము నాచరించి దేవతలచే పూజింపబడు నగస్త్యేశుడను నీశ్వరుని దర్శించినవారు. 18

వేయి అగ్నిష్టోమముల ఫలితమును, నూరు అశ్వమేధ యాగముల ఫలితమును పొంది స్వర్గమున దేవతాబృందముచే పూజింపబడుచు సంతసింతురు. 19

మృగసఙ్క్రమవేలాయాం పురుషైర్మఙ్గళార్థిభిః ।
అవశ్యమేవ కర్తవ్యం అగస్త్యేశస్య దర్శనమ్ ॥ 20

## దేవర్షిపితృతీర్థమాహాత్మ్యమ్

ఐశాన్యాం తస్య తీర్థస్య దేశే క్రోశమితేఽర్జున! ।
అస్తి తీర్థత్రయం ఖ్యాతం దేవర్షిపితృనామభిః ॥ 21

దేవర్షిపితరస్తత్ర మునినా తేన పూజితాః ।
ప్రదదుర్హృష్టమనసః సర్వాన్ సమభివాఞ్ఛితాన్ ॥ 22

తదా దేవర్షిపితృభిః ఇదం తీర్థత్రయం క్రమాత్ ।
అస్మన్నామభిరీడ్యం స్యాత్ ఇత్యుక్తం తస్య సన్నిధౌ ॥ 23

తస్మింస్తీర్థత్రయే యే తు స్నాత్వా విహితతర్పణాః ।
ఋణత్రయవినిర్ముక్తాః తే యాన్తి దివమక్షయామ్ ॥ 24

## వేణాసువర్ణముఖరీసంగమవర్ణనమ్

తతః ప్రాగుత్తరక్షోణ్యాః యోజనద్వయసీమని ।
ప్రాప్తా సువర్ణముఖరీం వేణా నామ మహానదీ ॥ 25

సముద్రగ్రరయాఽఘాత నిపాతితతటద్రుమా ।
కుల్యానిర్గతవాఃపూర సమాప్లావితకాననా ॥ 26

ఉత్తుఙ్గపులినోత్సఙ్గ ఖేలత్కోకకులాకులా ।
అమ్బుజామోదలోలాలి మాలాలీలారవాన్వితా ॥ 27

అతిక్రమ్య సముత్తుఙ్గాన్ అనేకాన్ ధరణీధరాన్ ।
ప్రభూతతోయరుచిరా సువర్ణముఖరీం గతా ॥ 28

నదీద్వయవ్యతికరే కృతస్నానా యథావిధి ।
దశానామశ్వమేధానాం అఖణ్డం ప్రాప్నుయుః ఫలమ్ ॥ 29





సింహసంక్రమణకాలమున మంగళము నాశించు పురుషుల గస్త్యేశుని తప్పక దర్శించవలెను. 20

## దేవతలు, ఋషులు, పితృతీర్థముల మాహాత్మ్యము

ఆ తీర్థమున కీశాన్యదిశలో క్రోశమాత్రదూరమున దేవ ఋషి పితృ తీర్థములను మూడు తీర్థములున్నవి. 21

అచ్చట అగస్త్యమునీంద్రునిచే దేవఋషిపితృదేవతలు పూజింపబడి సంతసించిన వారై సకలకామితముల నిచ్చిరి. 22

వారిచే నీ దేవ, ఋషి, పితృతీర్థములు మూడును వరుసగా మా మూడు పేరులతో స్తుతింపబడునని అగస్త్యుని సన్నిధిలో చెప్పబడెను. 23

ఆ తీర్థములు మూడింటిలోను స్నానము నొనరించి తర్పణముల నాచరించి దేవ, ఋషి, పితృఋణములనుండి విడువబడినవారై నాశరహితమగు స్వర్గమును పొందుదురు. 24

## వేణానది సువర్ణముఖరీనదుల సమాగమమును వర్ణించుట

దానికి ఉత్తరప్రదేశమున కెదురుగా రెండు యోజనముల దూరమున వేణాయను మహానది సువర్ణముఖరీనదితో కలిసెను. 25

పెద్దగా ధ్వనికలదై, తన ప్రవాహవేగముచే తీరమునందలి వృక్షము లను పడవేయుచు కాలవలనుండి వెలువడిన నీటిచే నడవులను తడుపుచు 26

ఎత్తగు నిసుకతిన్నెలమధ్యలో చక్రవాకసముదాయమాడుచుండ, తనయందు వికసించిన తామరపుష్ప పరిమళమున సక్తమగు తుమ్మెదగుంపుల మనోహర ఝుంకారపూరితమై 27

మిక్కిలి ఎత్తగు పర్వతరాజములను దాటి నిండిన నీటిచే నందమై యొప్పుచు సువర్ణముఖరీనదియందు ప్రవేశించెను. 28

రెండు నదులు కలియుచోటున యథాశాస్త్రముగా స్నానము నాచరించి పదియశ్వమేధయాగముల ఫలితమును బడయవచ్చును. 29

సజ్గతా వేణయా పుణ్యా సువర్ణముఖరీ నదీ ।
గిరిదుర్గమమార్గేణ యయావుత్తరవాహినీ ॥ 30

మధ్యగేన మహీధ్రాణాం మార్గేణ విషమేణ సా ।
గత్వా విరేజే తటినీ యోజనానాం చతుష్టయమ్ ॥ 31

పూర్వతస్తస్య దేశస్య విషయే సార్ధయోజనే ।
ఉదక్కూలే మహానద్యాః ప్రాగ్వాహిన్యాః మనోహరే ॥ 32

అగస్త్యేశ్వరనామాఽఽస్తే ఖ్యాతం లిజ్గం పురద్విషః ।
స్మరణం దేవమర్త్యానాం సమస్తాఘనివారణమ్ ॥ 33

తత్ర స్నాత్వా మహానద్యాం యే నరా నియతేన్ద్రియాః ।
పశ్యన్తి పార్వతీనాథం అగస్త్యేన ప్రతిష్ఠితమ్ ॥ 34

అనేకైః పూర్వజననైః ఆర్జితం పాపసఞ్చయమ్ ।
తే నిరస్య సురావాసే మోదన్తే కాలమక్షయమ్ ॥ 35

తత స్సోదఙ్ముఖీ భూత్వా సువర్ణముఖరీ యయౌ ।
యోజనార్ధమిదం దేశం తీర్థసఙ్ఘసమన్వితా ॥ 36

## సువర్ణముఖర్యాః వ్యాఘ్రపదాహ్వయనదీసంగమః

తస్మిన్ దేశే తు హిన్తాల తాలసాలమనోరమే ।
గతా సువర్ణముఖరీం నదీ వ్యాఘ్రపదాహ్వయా ॥ 37

దుర్వారభూరిదురిత వినివారణపేశలా ।
నీరన్ధ్రతీరవానీర వనమణ్డలమణ్డితా ॥ 38

సిద్ధగన్ధర్వలలనా లీలాగాహనశాలినీ ।
తపస్వికన్యానిక్షిప్త బలిపుష్పవిరాజితా ॥ 39





సువర్ణముఖరీనది పవిత్రమగు వేణానదితో కూడినదై చొరశక్యము కాని పర్వత మార్గమున నుత్తరదిక్కుగా ప్రవహించెను. 30

పర్వతములమధ్యనుండు హెచ్చుతగ్గుమార్గములలో నాల్గుయోజన ములు ప్రవహించి ప్రకాశించెను. 31

ఆ దేశమునకు తూర్పుగా నొకటిన్నర యోజనముల దూరమున తూర్పుగా ప్రవహించు మహానది అందమైన ఉత్తరదిక్కున 32

అగస్త్యేశుడను పేరుతో నీశ్వరుని లింగము కలదు. దానిని తలచిన దేవతలకును, మనుష్యులకును సకల దురితములు నశించును. 33

ఇంద్రియనిగ్రహము కలిగి ఆ మహానదిలో స్నానమొనరించి అగస్త్యునిచే ప్రతిష్ఠింపబడిన ఈశ్వరుని దర్శించినవారికి 34

అనేక పూర్వజన్మములయం దాచరించిన పాపసముదాయము లన్నియు నశించి చాలకాలము స్వర్గమున సంతసింతురు. 35

అనంతరము సువర్ణముఖరీనది తూర్పుగా అర్ధయోజనదూరము వరకు తీర్థరాజములతో కూడి నీ దేశమున ప్రవహించెను. 36

## సువర్ణముఖరీనది వ్యాఘ్రునదితో కలయుట

గిఱకతాడి, తాడి, మద్దిచెట్లతో మనోహరమగు నాదేశమున వ్యాఘ్రపదనది సువర్ణముఖరితో కలిసెను. 37

పోగొట్ట శక్యముగాని గొప్ప పాపములను పోగొట్టజాలినదియు, దట్టముగా తీరముననుండిన ప్రబ్బలి యడవులచే నలంకరింపబడి 38

సిద్ధ, గంధర్వకాంతల విలాస జలక్రీడల కాకరమై, తపస్వికన్యకలచే నుంచబడిన పూజాపుష్పముచే శోభిల్లుచు 39

హంసకారణ్డవక్రౌఞ్చ కులకోలాహలాకులా ।
ప్రాక్ప్రవాహా సమాగత్య శైలాన్తరగతాధ్వనా ॥ 40

సఙ్గమే సరితోస్తత్ర కృతస్నానా నరోత్తమాః ।
సమగ్రమశ్వమేధానాం దశానాం ప్రాప్నుయుః ఫలమ్ ॥ 41

## శంఖతీర్థ వర్ణనమ్

తత్ర వ్యాఘ్రపదాఽఖ్యాయాః తటే లోకమలాపహే ।
అనఘం సర్వపాపఘ్నం శఙ్ఖతీర్థం విరాజతే ॥ 42

బ్రహ్మర్షినియతావాసం సురగన్ధర్వసేవితమ్ ।
దర్శనస్నానపానాద్యైః అమితానన్దదాయకమ్ ॥ 43

తత్రాఽస్తే భగవానీశః శఙ్ఖేశో నామ ఫాల్గున! ।
శఙ్ఖనామ్నా మునీన్ద్రేణ లిఙ్గరూపం ప్రతిష్ఠితమ్ ॥ 44

యే తత్ర తీర్థే సుస్నాతాః పశ్యన్తి వృషవాహనమ్ ।
దశాశ్వమేధజం పుణ్యం లబ్ధ్వా యాన్తి సురాలయమ్ ॥ 45

యుక్తా తయా వ్యాఘ్రపదాభిధానయా
గత్వా తతో యోజనసమ్మితాం భువమ్ ।
యయౌ మునీన్ద్రై ర్వృషభాచలా న్తికం
సంసేవ్యమానా శుభనిర్మలోదాకా ॥ 46

ఇతి శ్రీస్కాన్దపురాణే తీర్థఖణ్డే శ్రీసువర్ణముఖరీమాహాత్మ్యే
అగస్త్యతీర్థాది వర్ణనం నామ షష్ఠోఽధ్యాయః.





హంసలు, బెగ్గురుపక్షులు, క్రౌంచపక్షుల గుంపుల కలకలధ్వనులచే నిండినదై తూర్పుదిశగా ప్రవహించునదై, కొండల మధ్యభాగము నందలి మార్గముగా నేతెంచి సువర్ణముఖరీనదితో కలిసెను. 40

ఆ రెండు నదులు కలసిన స్థలమున స్నానమాచరించిన మనుజులు పది యశ్వమేధ యాగముల ఫలితమును పూర్తిగా పొందజాలుదురు. 41

## శంఖతీర్థవర్ణనము

జనుల పాపజాలములను హరింపజేయు వ్యాఘ్రనదీతీరమున పాపరహితమును, సకలదోషహరమునునగు శంఖతీర్థమున్నది. 42

అది బ్రహ్మర్షులకు నివాసప్రదేశమును, దేవతలచేతను గంధర్వులచేతను సేవించబడు నట్టియు, చూచినను, స్నానమాచరించి నను త్రావినను, మహానందము నొసంగుచు శంఖతీర్థము ప్రకాశించుచున్నది. 43

అచ్చట శంఖు డను మునీంద్రునిచే లింగరూపముగా ప్రతిష్ఠ చేయబడిన శంఖేశుడను నీశ్వరుడు విరాజిల్లుచున్నాడు. 44

ఆ తీర్థమున స్నానమాచరించి వృషభవాహనుడగు రుద్రుని గాంచిన నూరు అశ్వమేధయాగములవలన కలుగు పుణ్యమును బడసి దేవలోకము నందుదురు. 45

సువర్ణముఖరీనది వ్యాఘ్రపదతీర్థరాజముతో గూడి ఒక యోజన దూరమువరకు భూలోకమున ప్రవహించి మునీంద్రులచే సేవింపబడుచు పవిత్రమును, నిర్మలమునగు జలముకలదై శ్రీ వేంకటాచలము సమీపమున కేగెను. 46

ఇది శ్రీస్కాందపురాణమున తీర్థఖండమున
శ్రీవేంకటాచల మాహాత్మ్యమున అగస్త్యతీర్థాదులను
వర్ణించుటయనెడు ఆరవ అధ్యాయము.